ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక
OFFICIAL REPORT

★★★★★

**శుక్రవారము, 8 సెప్టెంబర్, 2000**

**వాల్యూం -VII నంబరు -3**

**శకసంవత్సరము - 1922, భాద్రం - 17**

FRIDAY, THE 8th SEPTEMBER, 2000
VOL -VII, NO. - 3
17 - BHADRA, 1922 - S.E.

#

శాసనసభ సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు - **500 004.**

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ
ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. చంద్రశేఖరరావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ పి. రాములు |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ బి. వి. శర్మ |
| | | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఆర్. భాస్కరన్ |
| | | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. జయకుమారి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీమతి ఇందిరాగాంధి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్ధిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

**( మూడవ సమావేశము : ఇరవై ఒకటవ రోజు )**

**శుక్రవారము, 8 సెప్టెంబర్, 2000**

**సభ ఉ. 8.30 గం.లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )**

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. నక్షత్రపు గురులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు

4. జీరో అవర్

5. అర్జీల సమర్పణ

6. ప్రభుత్వ బిల్లు

2000, ఆంధ్రప్రదేశ్ పురపాలక చట్టాల (3వ సవరణ) బిల్లు 2000

7. 304వ నియమము క్రింద ప్రస్థావించబడిన అంశములు

1. రాష్ట్రంలో పంటల భీమా పథకము అమలు గురించి
2. వెనకబడిన తరగతులకు చెందిన విధ్యార్థులకు 1999 – 2000 విద్యా సంవత్సరానికి స్కాలర్‌షిప్‌ల మంజూరు గురించి

8. అనధికార కార్యక్రమము

1. అనధికార బిల్లులు
   అ. 2000, సమాచార హక్కు – అవినీతి నియంత్రణకై ప్రజల అధికారం బిల్లు
   ఆ. 2000, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికుల సమగ్ర సంక్షేమ బిల్లు
2. అనధికార తీర్మానము
   ఆచార్య ఎన్.జి. రంగా శతజయంతి ఉత్సవాల నిర్వహణకై ప్రభుత్వానికి సిఫారసుచేస్తూ

9. 2000 – 2001 సం . నకు వార్షిక ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు)

గ్రాంట్ల కొరకు అభ్యర్థన

| | | |
|---|---|---|
| అభ్యర్థన నెం . | V | – రెవన్యూ మరియు దిల్లాపరిపాలన |
| అభ్యర్థన నెం . | VI | – స్టాంపులు మరియు రిజిస్ట్రేషను |
| అభ్యర్థన నెం . | XXIX | – ప్రకృతి వైపరీత్యాల కారణంగా సహాయం |
| అభ్యర్థన నెం . | XLVI | – సర్వేలు మరియు గణాంకాలు |
| అభ్యర్థన నెం . | VIII | – వాణిజ్య పన్నుల నిర్వహణ |
| అభ్యర్థన నెం . | VII | – ఆబ్కారీ నిర్వహణ |
| అభ్యర్థన నెం . | XXX | – మత సంబంధ దేవాదాయాల నిర్వహణ |

(మంజూరు చేయబడినవి)

★★★

## సభా కార్యక్రమము

శ్రీ ఎస్ విజయ రామరాజు (నాగూరు) ః మేడమ్ స్పీకర్, One small suggestion.

మేడమ్ స్పీకర్: విజయ రామరాజు గారూ కూర్చోండి . ఎడ్జర్నమెంట్ మోషన్ గురించి చెప్పనివ్వండి .

శ్రీ ఎస్ విజయ రామరాజు ః దయచేసి వినండి . వినకపోతే ఎట్లా ? డెప్యూటీ స్పీకర్ ఏమయ్యారు ? కిడ్నాప్ అయ్యారా ఏమయ్యారు ? మాకు తెలియడం లేదు . సభ్యులం చాలా ఆందోళనగా ఉన్నాము . దయచేసి ఎనౌన్స్ చేయండి .

MADAM SPEAKER: First let met read out the Adjournment Motions.

I. Adjournment Motion given notice of by:

1. Dr.Y.S.Rajasekhar Reddy
2. Sri D.Srinivas
3. Dr.P.Sankara Rao
4. Sri J.C.Diwakar Reddy
5. Dr.M.V.Mysura Reddy
6. Dr.G.Chinna Reddy
7. Dr.P.Jagan Mohan Rao
8. Sri K.R.Suresh Reddy
9. Sri N.Raghuveera Reddy

10. Sri J.Rama Mohan Rao
11. Smt.K.Surekha
12. Sri T.Jeevan Reddy
13. Sri P.Govardhan Reddy
14. Sri N.Varadarajula Reddy
15. Sri D.Prasada Rao
16. Sri P.Ramachandra Reddy
    and
17. Sri K.Surya Pratap Reddy

with regard to the need to discuss the World Bank document related to power tariff laid on the Table of the House which goes against the interest of people of the State is disallowed.

II. Adjournment Motion given notice of by

1. Sri Nomula Narsimhaiah
2. Sri Sunnam Rajaiah

regarding implications of the agreements made by the Government of A.P. with the World Bank as indicated in the documents placed on the Table of the House which are very serious and will be affecting almost all facets of human activity like economic, social and political, of the people in the State resulting in far reaching and serious consequences is disallowed. Let them come in another form.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

MADAM SPEAKER: Question No.121(433) is postponed at the request of the Minister as she is sick.

శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి ( బాలకొండ) : ఈ రోజు మినిస్టరుగారు సిక్ . నిన్న మా శాసనసభ్యులు సిక్ అవుతున్నారు ఇది ఇక్కడి వాతావరణమా లేక వర్క్ ప్రెషరా దయచేసి పరిశీలించండి .

MADAM SPEAKER: Because of cold climiate they fell become sick. It is but natural.

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి (మలక్‌పేట) : ఆరోగ్యమంత్రిగారికి అనారోగ్యం .

మేడమ్ స్పీకర్: సమయం అలా వస్తుంది ఆరోగ్యమంత్రి అయినంత మాత్రాన అనారోగ్యం రాకూడదా ? Questioon No.122(726) is postponed at the request of the Member. ప్రశ్న నెం 678 మినిస్టర్ ఫర్ రోడ్స్ అండ్ బిల్డింగ్స్

## బాపట్ల – ఒంగోలు మధ్యన గల హైవే రోడ్డు పరిస్థితి

ప్రశ్న నెం . 123 (678)

శ్రీ కె . హరిబాబు,         గౌరవనీయులైన రోడ్లు భవనాల శాఖమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

ఎ        బాపట్ల– ఒంగోలు మధ్య గల రాష్ట్ర రహదారుల రోడ్డు అధ్వాన్నస్థితిలో వున్న మాట వాస్తవమేనా ?

బి        అయితే, వాటిని మరమ్మతు చేయడానికి ప్రభుత్వం తీసుకొన్న చర్యలేమిటి ?

**రోడ్లు, భవనాలు, ఓడరేవుల శాఖమంత్రి ( శ్రీ కె .విజయ రామారావు)**

ఎ.        అవునండీ . ఈ రోడ్డులో కొన్నిభాగాలు అధ్వాన్నస్థితిలో వున్నమాట వాస్తవం .

బి.        రోడ్డు బాగుచేయడానికి ఎ .పి . ఎకనమిక్ రీ కనస్ట్రక్షన్ ప్రాజెక్టు క్రింద , ఎ పి హైలీ మెయిన్‌టెనెన్స్ వరల్డ్‌బ్యాంకు క్రింద మొత్తం అన్ని కిలోమీటర్లు చీరాల నుండి ఒంగోలు వరకు మొదటి ప్యాకేజి 17 కిలోమీటరు,, రెండవ ప్యాకేజి ఇంకొక 17 కిలోమీటర్లు మూడవ ప్యాకేజి క్రింద మిగిలినది మొత్తం 52 కిలోమీటర్లు ప్రాజెక్టు నిర్వహణ లక్ష్యాలను సరిదిద్దడం జరుగుతుంది   ఇది 2001 మార్చి వరకు పూర్తవుతుంది .

గుంటూరు – చీరాల రోడ్డు కూడా  ఎ పి స్టేట్ హైవే మెయిన్‌టెనెన్స్ ప్రాజెక్టు క్రింద ఆ వివరాలు  ఇవ్వడం జరిగింది   గుంటూరు నుండి చీరాల వరకు రు 455 లక్షల ఖర్చుతో టెండర్లు ఖరారు చేసి 2001 డిసెంబరు వరకు పూర్తిచేయడం జరుగుతుంది  వారు చెప్పిన రోడ్లు మొత్తం కూడా సుమారు రు 12  కోట్ల పైగా 15.8 కోట్ల ఖర్చుతో కంప్లీట్‌గా రిపేర్ చేయబడుతుంది .

శ్రీ కె . హరిబాబు (విశాఖపట్టణం) ః అధ్యక్షా,  రోడ్లు ఏ దేశానికయినా, రాష్ట్రానికయినా నాగరికతకు చిహ్నం . అభివృద్ధికి సూచిక  అటువంటి  రోడ్లు ఇంతటి అధ్వాన్న పరిస్థితిలో వున్నపుడు మనం మన  నాగరికతను అభివృద్ధి ఎట్లా చేసుకొంటాము అనేది అనుమానాస్పదంగా వుంటుంది . నేను ఆరేడు నెలల క్రితం  ఈ రోడ్డు మీద ప్రయాణం చేశాను   ఒంగోలు చేరుకొన్న వెంటనే నా శరీరం అంటా అలసిపోయి జ్వరం వచ్చింది . వెంటనే ఈ ప్రశ్న రాయడం జరిగింది  ఇప్పుడే చెబుతున్నారు  ఇప్పటివరకు ఆరోగ్య శాఖమంత్రిగారు ఆరోగ్యంగా లేరు  సభ్యులు ఆరోగ్యంగా లేరు రోడ్డు మీద ప్రయాణం చేస్తే  ఆరోగ్యం దెబ్బతినే పరిస్థితి వస్తే ఈ రోడ్లు ఏవిధంగా బాగు చేయాలనే ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది .  చీరాల – ఒంగోలు రోడ్డు మాత్రమే కాకుండా ఇతర రోడ్లు కూడా  చాలా అధ్వాన్న పరిస్థితిలో వున్నాయి .. వీటిని త్వరితగతిన అభివృద్ధి  చేయడం కోసం ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకొంటున్నది . దీనికి కావలసిన నిధులు ఏ విధంగా సమకూర్చుకొంటున్నది ? మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను .

శ్రీ కె . విజయ రామారావు ః గుంటూరు నుండి బాపట్ల మీదుగా చీరాల వెళ్లి చీరాల నుండి ఒంగోలు కు వారు 7 నెలల క్రితం వెళ్లి వుంటారు .  వారికి ఇబ్బంది కలిగింది అని చెప్పారు  నేను కూడా 7 నెలల క్రితం స్థానిక ఎంపి రామానాయుడు గారు, స్థానిక శాసనసభ్యులందరితో కలిసి మొత్తం ప్రయాణం చేశాము  మరి మాకు జ్వరం గిరం ఏమీ రాలేదు   రోడ్డు చాలా చెడిపోయిన మాట వాస్తవం .  దీనిని బెస్ట్ ఎవైలెబుల్ ప్యాకేజి క్రింద  రిపేర్ చేయడం జరుగుతుంది .  అక్కడ చిలకలూరిపేట దగ్గర వంతెన పడిపోయినందున చీరాల నుండి ఒంగోలు రోడ్డు ఇంకా ఎక్కువగా గత వర్షాలలోనూ,  ఈ మధ్య కురిసిన వర్షాల వలన మరికొంత  దెబ్బతింది ఇవన్నీ ప్రోగ్రస్‌లో వున్నాయి .  2001 నాటికి అక్కడ చాలా చక్కటి రోడ్డు నిర్మితమవుతుంది .  అప్పటివరకు ముఖ్యంగా ప్యాచ్ వర్క్, పాట్‌హోల్స్ ఫిలింగ్, బర్న్స్ సెక్షనింగ్ చేస్తున్నాము .

ఉ.8.40

అవే కాకుండా వారు అడిగిన ప్రశ్న రాష్ట్రంలో వున్న రో డ్లన్నీ కూడా వేరియస్ ప్రాజక్ట్‌ల క్రింద అభివృద్ధి చేయడం జరుగుతుంది. మనకు 66,000 కి.మీ.కు పైగా రోడ్లు వున్నాయి. ఉన్న వనరులను సక్రమంగా వినియోగించుకుంటూ, ఏ రోడ్లయితే మంచి పరిస్థితులలో లేవో, ఏ రోడ్లయితే ట్రాఫిక్ రద్దీతో వుంటున్నాయో, ఏ రోడ్లయితే 9, 10 ఏళ్ల నుంచి మెయిన్టెనెన్స్‌కు నోచుకోకుండా వున్నాయో, వాటిని యుద్ధ ప్రాతిపదిక మీద, వేరియస్ ప్రాజక్ట్‌ల క్రింద టేకప్ చేస్తున్నాము. తప్పకుండా ఆ వివరాలన్నీ కూడా డిమాండ్స్ వచ్చినపుడు చెప్పగలను. వారికి నేను ఒకటే చెప్పదలచుకున్నాను. ఈ రోడ్డుకు మాత్రం, దానికి కావలసిన వనరులను ఏర్పాటు చేసి చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ **నోముల నరసింహయ్య(నక్రెకల్)** : అధ్యక్షా, మంత్రిగారు రోడ్ల విషయంలో మరి కొన్ని విషయాలను చెప్పారు, ఈ ప్రాజక్ట్ పూర్తవుతుందని చెప్పారు. నిన్న పడ్డ వర్షాలకు ఆర్ అండ్ బి రోడ్లపై బస్సులు ఆగిపోవడంవల్ల ప్రజలకు ఇబ్బంది కలుగుతోంది.

MADAM SPEAKER : This is pertaining to Bapatla - Ongole roads.

శ్రీ **నోముల నరసింహయ్య** : రోడ్ల మెయిన్టెనెన్స్‌కు సంబంధించినంత వరకు ఒక లెటర్ వ్రాసి, ఫలానా చోట గొయ్యి పడిందని సాంకేతిక నిపుణులకు పంపిస్తే, వారు పూర్తి చేసామని మాకు పంపించారు. తీరా చూస్తే అవి అలాగే వున్నాయి. వ్రాతపూర్వకంగా వ్రాసి పంపించినా వారు మమ్మల్ని తప్పుదోవ పట్టిస్తున్నారు. మంత్రిగారు శ్రద్ధ తీసుకుని ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలి. ఆర్ అండ్ బి శాఖకు సంబంధించిన ఇంజనీరింగ్ సిబ్బంది ఏ రకమైన పద్ధతిలో ప్రవర్తిస్తున్నారో మంత్రిగారు ఆలోచించవలసిన అవసరం వుంది. ఇప్పుడు వారు చెబుతున్నది కూడా ఆకుకు అందకుండా, పోకకు పొందకుండా వుంది కాని ప్రజల ఇబ్బందులను తీర్చేలా లేవు. మంత్రిగారు దీనిని పాజిటివ్‌గా తీసుకోవాలని కోరుతున్నాను.

**డా. ఎం .పెదరత్తయ్య (ప్రత్తిపాడు)**: అధ్యక్షా, ఈ గుంటూరు, చీరాల మధ్య కొన్ని మేజర్ డ్రెయిన్స్ మీద వున్న బ్రిడ్జెస్ దాదాపు చాలా ఓల్డ్ అయిపోయి, కొలాప్సింగ్ స్టేజ్‌లో వున్నాయి. వాటికి కూడా తగు నిధులను కేటాయించి పునర్నిర్మాణం చేయిస్తారా? రోడ్లకు కొన్ని కాజ్‌వే లు వుండడంవల్ల వర్షాలు వచ్చినపుడు, వరదలు రావడం, కొన్ని యాక్సిడెంట్‌లు జరగడం, బస్సులు ఆగిపోవడం జరుగుతోంది. అవన్నీ హైవే బ్రిడ్జెస్‌గా చేయడానికి ఆలోచిస్తారా?

శ్రీ **కె. విజయరామారావు** : గౌరవ సభ్యులు నరసింహయ్యగారు బస్సుల గురించి చెప్పారు. తరువాత రోడ్ల మీద గోతుల గురించి చెప్పారు. బస్సులు ఏ ఏ రోడ్లలో ఆగిపోతున్నాయో, ఆ సమాచారం ప్రతిరోజూ ఆర్.టి.సి.వారి నుంచి ఇక్కడకు తీసుకురావడం, వాటిని వెంటనే పునరుద్ధరించడానికి తగిన ఏర్పాటు చేయడం, మానిటరింగ్ చేయడం జరుగుతోంది. మొన్న వర్షాలు వచ్చినపుడు దగ్గర దగ్గర 120 బస్సు రోడ్లు, బస్సులు పోనటువంటి వాటిని 15, 20 కి

తగ్గించడం జరిగింది. ఇంకా కొన్ని రోడ్లను రిస్టోర్ చేయడం జరుగుతుంది. వెంటనే హోల్స్‌ను ఫిల్ చేసి, వారు చెప్పిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

గౌరవ సభ్యులు పెద రత్తయ్యగారు మాట్లాడుతూ, బ్రిడ్జెస్, కల్వర్ట్స్, లో లెవెల్ బ్రిడ్జెస్, ఫ్లడ్స్ వచ్చినపుడు మునిగిపోతున్నాయి, రాకపోకలకు అంతరాయం కలుగుతోంది, వాటినన్నిటినీ పునర్నిర్మాణం చేయాలని అన్నారు. అటువంటి వాటినన్నిటినీ కూడా దశల వారీగా పునర్నిర్మించడం జరుగుతుంది.

## శ్రీకాకుళం జిల్లాలో ఇద్దివాని పాలెం వద్ద సముద్రపు కోత

ప్రశ్న 124 (787)

**శ్రీ ఎం .వి.కృష్ణారావు(ఇచ్ఛాపురం):** గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమం, మత్స్య పరిశ్రమల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(ఎ) శ్రీకాకుళం జిల్లా, కవిటి మండలంలో సముద్ర తీర మత్స్యకారుల గ్రామమయి న ఇద్దివానిపాలెం గ్రామం సముద్ర నీటి మూలంగా కోత ప్రమాదాన్ని ఎదుర్కొంటున్న విషయం నిజమేనా?

(బి) అయితే, దానిని నివారించడానికి తీసుకున్న చర్య ఏమిటి?

(సి) మత్స్యకారులకు సురక్షిత ప్రాంతంలో గృహాలను నిర్మించే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద వున్నదా?

**వెనుకబడిన తరగతుల సంక్షేమం, మత్స్య పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ ఎస్.నరసింహారావు)**

(ఎ) అవునండి
(బి) గ్రామ సరిహద్దుల వెంబడి రక్షిత గోడను నిర్మించడం కోసం పంచాయతీరాజ్ శాఖ ఇంజనీరింగ్ శాఖ చర్య తీసుకుంటున్నది.
(సి) అవునండి. మత్స్యకారుల కుటుంబాలను సురక్షిత ప్రదేశానికి తరలించడం కోసం, నక్కపుట్టుగ గ్రామంలో స్థలాన్ని కేటాయించడానికి కవిటి మండల రెవిన్యూ అధికారి టెక్కలిలోని రెవిన్యూ డివిజనల్ అధికారి ప్రతిపాదనలను సమర్పించారు.

## <u>ఉపాధ్యాయ పోస్టుల భర్తీ</u>

ప్రశ్న నెం . 125(482)

**శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి(కోయిలకుంట్ల), శ్రీ కె.ఆర్.సురేష్ రెడ్డి:** గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారాన్ని తెలియజేస్తారా?

(ఎ) 2000 మార్చి 31కి ముందే రాష్ట్రంలోని 30,000 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడానికి చ ర్యలు ప్రారంభించిన విషయం వాస్తవమేనా? అయితే, ఇప్పటివరకు జిల్లా వారీగా భర్తీ చేసిన పదవులు ఎన్ని?

(బి) ఉపాధ్యాయులు స్థానికంగా నివసించకపోవడంవల్ల వారు తరుచుగా విధులకు గైరుహాజరవుతున్న విషయం వాస్తవమేనా? అయితే ఉపాధ్యాయులలో గైరు హాజరుతనాన్ని అరికట్టడానికి తీసుకున్న చర్య ఏమిటి?

**పాఠశాల విద్యాశాఖ మంత్రి (శ్రీ కడియం శ్రీహరి)**

(ఎ) 2000, జిల్లా ఎంపిక సంఘంలో ఉపాధ్యాయులను నియమించడం కోసం మొత్తం 27,592 ఖాళీలను ప్రకటించడమయింది. 2000 ఆగష్టు 23,24 తేదీలలో వ్రాత పరీక్షలను నిర్వహించడమయింది. 2000 సెప్టెంబరులో ఎంపికను ఖరారు చేస్తారు.

(బి) లేదండి. ప్రభుత్వం, కౌన్సిలింగు ప్రొసెస్ ద్వారా ఉపాధ్యాయులను వీలైనంతవరకు వారి నివాస స్థలాలకు దగ్గరగా నియమించేటట్లు చూడడానికి కృషి చేస్తున్నది.

**శ్రీ కె.ఆర్.సురేష్ రెడ్డి :** అధ్యక్షా, 27,592 వేకెన్సీలు రిక్రూట్‌మెంట్ కోసం నోటిఫై చేసినవాటి విషయంలో డి.ఎస్.సి. పరీక్ష జరిగింది, సెప్టెంబరు 30 నాటికి ఫైనలైజ్ చేస్తామని మంత్రిగారు చెబుతున్నారు. మొన్న వచ్చిన వరదల వల్ల కొన్ని చోట్ల ఇబ్బందులు వచ్చాయి. అటువంటి సంఘటనలు మీ దృష్టికి ఏమైనా వచ్చాయా? వస్తే, ఏమి చర్యలు తీసుకుంటున్నారు? రెండవది, చాలా జిల్లాలలో ఉర్దూ టీచర్ వేకెన్సీలు అవసరమైనంత మేరకు నోటిఫై చేయలేదు. అందుచేత అవసరమైనన్ని పోస్టులు భర్తీ కాలేదనే విషయం మీ దృష్టికి వచ్చిందా, వస్తే ఆ విషయంలో మీరు ఏమి చేస్తున్నారు? తరువాత టీచర్లు ఆబ్సెంట్ అవుతున్నా, కావడంలేదని చెప్పారు. చాలా గ్రామాలలో టీచర్లు రావడంలేదనే విషయాన్ని మీద్వారా మినిస్టర్ గారి దృష్టికి తీసుకువస్తున్నాను. కొన్ని చోట్ల ప్రాక్సీ టీచర్లు కూడా పనిచేస్తున్నారు. టీచర్‌గా పనిచేసే వ్యక్తి అదే గ్రామంలో వుండే మరొక వ్యక్తిని నెలకు రు.200 కాని, 300 కాని ఇచ్చి తన బదులు పంపుతున్నారు. అటువంటివి మీ దృష్టికి వస్తే మీరు ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా?

**శ్రీ కడియం శ్రీహరి :** అధ్యక్షా, ఆగష్టు 23,24 తేదీలలో ఎస్.జి.టి. స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు రిటెన్ టెస్ట్ కండక్ట్ చేయడం జరిగింది. అప్పుడే రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు వచ్చాయి. పరీక్షలకు హాజరైన విద్యార్థుల సంంఖ్యను తీసుకుంటే, గత డి.ఎస్.సిలతో పోలిస్తే ఇప్పుడు హాజరైన వారి సంఖ్య ఎక్కువగా వుంది. ప్రధానంగా భారీ వర్షాలు వచ్చిన జిల్లాలలోనే అటెండెన్స్ శాతం ఎక్కువగా వుంది. ఎస్.జి.టి.కు సంబంధించి దాదాపు 73 శాతం, లాంగ్వేజ్ అసిస్టెంట్స్ 83 శాతం లాంగ్వేజ్ పండిట్స్ 86 శాతం క్యాండిడేట్స్ ఎగ్జామ్స్‌కు అపియర్ అయ్యారు. డి.ఎస్.సి. 98, అంతకు ముందు డి.ఎస్.సి.లతో కూడా పోలిస్తే, అటెండెన్స్‌లో ఏ మాత్రం తగ్గుదల లేదు. చాలా ఎక్కువ శాతంలో విద్యార్థులు అటెండ్ అయ్యారని తెలియజేసుకుంటున్నాను. డి.ఎస్.సి.- 2000 ఎంపిక ప్రక్రియను యధాతధంగా పూర్తి చేయబోతున్నాము. అదే విధంగా వారు వేసిన రెండవ ప్రశ్న, డి.ఎస్.సి.2000 ద్వారా 1000 ఉర్దూ మీడియం ఉపాధ్యాయ పోస్టులను నోటిఫై చేసాము, వారిని కూడా ఇప్పుడు నియామకం చేస్తాము.

టీచర్స్ ఆబ్సెన్స్‌కు సంబంధించి మానిటరింగ్‌ను మేము ఏర్పాటు చేస్తున్నాము. ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు ప్రతి టీచర్, ప్రతి ఛైల్డ్ మానిటరింగ్ సిస్టమ్‌ను మేము డవలప్ చేసాము. అక్టోబరు ఫస్ట్ నుంచి టీచర్‌వైజ్,

ఛైల్డ్‌వైజ్ మానిటరింగ్ నెట్‌వర్క్‌ను ప్రైమరీ స్కూల్ నుంచి ఇంట్రడ్యూస్ చేస్తున్నాము. ఆ సిస్టమ్‌ను ఇంట్రడ్యూస్ చేయడం ద్వారా టీచర్ ఆబ్సెన్స్ తగ్గించడానికి అవకాశం వుంటుందని మనవి చేసుకుంటున్నాను.
ఉ. 8.50

SRI ASADUDDIN OWAISI (Charminar): Madam Speaker, through you I would like to know as to the steps taken by the Government to ensure notification so as to fill up the vacancies of Urdu Teachers in the State in general and in Nizamabad and Karimnagar Districts in perticuler. Madam Speaker, lot of injustice has been done to the Urdu teaching community. More than 75 posts in Karimnagar and more than 55 posts in Nizamabad have not been notified by the concerned D.E.O. Madam Speaker, rule of reservation is there in case of Urdu Teachers. But every year, after the conduct of D.S.C. examinations, proceedings are issued stating that 'Rule of Reservation' is not applicable to Urdu Teachers. This time the said proceedings have not been issued so far. Madam Speaker, the proceedings are to be issued either by the Education Department or by the Minorities Department. Through you, I request the Hon'ble Minister to answer all these questions.

శ్రీ కడియం శ్రీహరి :- ఉర్దూ మీడియం పోస్టులకు సంబంధించి రూలాఫ్ రిజర్వేషన్ గురించి ఓవైసి గారు అడిగారు. జనరల్‌గా అన్ని రిక్రూట్‌మెంట్స్‌కి రూలాఫ్ రిజర్వేషన్‌ని పాటిస్తాము. ఉర్దూ టీచర్ల రిక్రూట్ మెంట్‌కి సంబంధించి, ఉన్న పోస్టులలో ఎన్ని రిజర్వేషన్ క్యాటగిరికి వెళ్లాల్సి ఉంటుందో, వాటిని వేరే క్యాటగిరిలకు ట్రాన్స్‌ఫర్ చేసి, ఉర్దూ మీడియంలో, రూలాఫ్ రిజర్వేషన్ లేకుండా చేయాలని మీము డి.ఎ.సి.లో నిర్ణయం తీసుకొన్నాము. ఆ విధంగా ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. వెయ్యి ఉపాధ్యాయుల పోస్టులను నోటిఫై చేశాము. ఆ నియామకాలను పూర్తి చేస్తాము. అంతేకాకుండా, ఉర్దూ ప్రమోషన్ కోసం, ఇంకా ఉర్దూ మీడియం వెకెన్సీలు ఉంటే, జిల్లాల నుంచి సమాచారం తెప్పించుకొని వాటినీ భర్తీ చేయడానికి ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ జి.ఎస్. రావు (కొవ్వూరు) :- అధ్యక్షా, ఈ డి.ఎస్.సి. సెలక్షన్స్ విషయమై ఎంతో ప్రచారం జరిగిన తరువాత సెలక్షన్స్ అయ్యాయని చెప్పారు. కర్నూలు జిల్లాలో ఫిజికల్ టెస్ట్ ట్రైనింగ్ లో చాలా గోల్‌మాల్ జరిగిందనీ, ఏజంట్స్ ద్వారా సెలక్షన్స్ పూర్తి చేశారని పేపర్స్‌లో రావడం జరిగింది. ఈ గోల్‌మాల్ సెలక్షన్ ని మీరు అబేయన్స్‌లో పెడతారా ? లేక వెంటనే భర్తీ చేస్తారా ? చెప్పండి.

అధ్యక్షా, ప్రతి జిల్లాలో ఒక్కో *'బ్రిడ్జ్'* స్కూల్‌ని ప్రారంభించడం జరిగింది. కొన్ని జిల్లాలలో వీటిని పెట్టి ఒక సంవత్సరం పైనే అయ్యింది. ఈ స్కూల్స్‌లో తాత్కాలికంగా కొంతమంది అర్హులైన టీచర్లను నియమించడం జరిగింది. ఆ టీచర్లు ఆయా గ్రామాలకు చెందిన పిల్లలను వారి పాఠశాలకు వచ్చి చదువుకొనే విధంగా తయారుచేసి చేర్చుకొంటారు. విద్యార్థుల యెడ సరైన కేర్ తీసుకోవాల్సినదిగా కండీషన్స్ పెట్టి ఈ టీచర్లను భర్తీ చేసుకొన్నారు. నేడు వీరి స్థానములో డి.ఎస్.సి . లో ఎన్నికైన టీచర్లను వేస్తున్నారు. మీరు అంతకు ముందు తాత్కాలికంగా నియమించిన టీచర్ల పోస్టులను టర్మినేట్ చేస్తారేమో అన్న భయాందోళనలకు ఆ టీచర్లు గురౌతున్నారు. ఈ విషయమై మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- ఇంతకు ముందు మంత్రి గారు సమాధానం చెపుతూ ఈ పర్టిక్యులర్ క్యాటగిరీలో రిజర్వేషన్‌కి సంబంధించిన అభ్యర్థులు దొరకడం లేదని వేరే క్యాటగిరీలకు రిజర్వు చేస్తామని అంటున్నారు. దాని వలన మిగతా విద్యార్థులు

నష్టపోతారు. ఈ పర్టిక్యులర్ క్యాటగిరిలో ఎగ్జంషన్ ఇవ్వండి. ఇవి వేరే దగ్గరకి ట్రాన్స్‌ఫర్ చేస్తామంటే వేరే విద్యార్థులు నష్టపోతారు. ఇక్కడ అభ్యర్థులు లేరు కాబట్టి, ఇక్కడే ఎగ్జంప్షన్ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. నర్సింహయ్య :- అధ్యక్షా, మంత్రి గారు ఉపాధ్యాయుల, విద్యార్థుల రేషియో గురించి చెప్పారు. నల్గొండ జిల్లాకి సంబంధించిన తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ కి సంబంధించిన 90 టీచర్ల పోస్టులకు నోటిఫికేషనే ఇవ్వలేదని తెలియజేస్తున్నాను. టీచర్ల సెలక్షన్‌లో మధ్య దళారీలు ఎంటరై అభ్యర్థులను అట్రాక్ట్ చేస్తున్నారని పేపర్లో వచ్చింది. ఆ విధంగా సరైన అభ్యర్థులకు నష్టం జరుగుతుందని తెలియజేస్తున్నాను. అకాడెమిక్ ఇయర్ ప్రారంభమై రెండు, మూడు నెలలకు పైనే అయ్యింది. టీచర్ల అప్పాయింట్‌మెంట్ ఆలస్యం అవుతోంది. విద్యా వాలెంటరీలు పనిలోకి వచ్చి పనిచేస్తున్నారా ? లేదా ? చెప్పండి.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి(రాజమండ్రి) :- అధ్యక్షా, గత నాలుగు సంవత్సరాలుగా మునిసిపల్ స్కూల్స్‌లో ఉపాధ్యాయుల నియామకాలు జరుగలేదు. అందువల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్న విషయం మీ దృష్టికి వచ్చిందా ? లేదా ? దీని విషయమై ఏమేమి చర్యలు తీసుకొంటున్నారు. ఎయిడెడ్ స్కూల్స్ కొన్ని ఎంతో చక్కగా పనిచేస్తున్నాయి. వీటికి సమాన స్థాయిలొ కొన్ని ఎయిడెడ్ స్కూల్స్ అధ్వాన్న పరిస్థితుల్లో ఉన్నాయి. మీరు 10 మంది, 8 మంది ఉపాధ్యాయులకు ఎయిడ్ ఇస్తుంటే అక్కడ 30 నుండి 40 మంది విద్యార్థులు మాత్రమే ఉంటున్నారు. దీని వల్ల ప్రభుత్వ ధనం వృధా ఔతోంది. ఒకవైపు ఉపాధ్యాయులు లేకుండా, అనేక పాఠశాలలు నష్టపోతుంటే, మరోవైపు కోట్లాది రూపాయలు ఎయిడెడ్ పాఠశాలలో వృధా అవుతున్నాయి. ఈ పాఠశాలలను తనిఖీ చేసి వాటికి సరైన సౌకర్యాలు ఉన్నాయా? లేవా? చూడాలని తెలియజేస్తున్నాను. ఒక గుడిసెని పాఠశాలగా, 8,10 మంది ఉపాధ్యాయులను చూపించి, నిధులు డ్రా చేసుకొంటున్నారు. కనుక ఇటువంటి పాఠశాలలను తనిఖీ చేసి అనవసరంగా ఉన్న ఉపాధ్యాయులను ఇతర పాఠశాలలకు బదిలీ చేస్తారా ? మా రాజమండ్రిలో 110 టీచర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటిని భర్తీ చేయాలని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి :- అధ్యక్షా, డి.ఎస్.సి 2000 పరీక్షని చాలా పకడ్బందీగా నిర్వహిస్తున్నాము. తీసుకోవాల్సిన జాగ్రత్తలన్నీ తీసుకొన్నామని గౌరవ సభ్యులకు చెపుతున్నాను. విద్యార్థుల అమాయకత్వాన్ని ఎక్స్‌ప్లాయిట్ చేయడానికి చాలామంది ప్రయత్నం చేస్తూ ఉండవచ్చు. ఈ సభ ద్వారా విద్యార్థులందరికీ నేను విజ్ఞప్తి చేసేదేమంటే, పరీక్షలను చాలా పకడ్బందీగా నిర్వహిస్తున్నాము. ఎవరి మాటలు విని మోసపోవద్దు. ఎక్కడా ఎటువంటి అవకతవకలకు తావివ్వకుండా పరీక్షలు నిర్విహిస్తున్నాము. కర్నూలు జిల్లాలో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ కి సంబంధించిన టెస్ట్‌లో కొన్ని అవకతవకలు జరిగినట్లు మా దృష్టికి వచ్చింది ఆ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ కి సంబంధించిన ఫిజికల్ టెస్టులను క్యాన్సిల్ చేశాము. తిరిగి పరీక్ష కండక్ట్ చేయమని కలెక్టర్ గార్ని ఆదేశించాము. ఈ ఫిజికల్ టెస్టు కండక్ట్ చేయడంలో ఎవరైతే అవకతవకలకు పాల్పడ్డారో, ఆ టీచర్స్ పైన, బాధ్యులైన వారిపైన చర్యలు తీసుకొనే విధంగా రిపోర్టు తెప్పించుకొని చర్యలు తీసుకొంటున్నామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

రూలాఫ్ రిజర్వేషన్ కి సంబంధించి ఎగ్జంషన్ ఇస్తే ఫర్వాలేదు కానీ, వేరే క్యాటగిరిలో వటికి ఇవ్వడం వల్ల కొంతమంది నష్టపోతున్నారని చెప్పారు. రూలాఫ్ రిజర్వేషన్ దానికి అనుమతించదు. ఈక్వలెంట్ పోస్టులు ఎక్కడెక్కడో వారికి చూపించాల్సిన అవసరం ఉంటుంది. ఆ విధంగా చేయాల్సి వస్తుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. మొట్టమొదటి సారిగా మునిసిపల్ స్కూల్స్‌లో ఈ డి.ఎస్.సి. ద్వారా 3456 ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేస్తున్నాము. మునిసిపల్ స్కూల్స్ లో ఉన్న వెకెన్సీలను ఈ నియామకం ద్వారా భర్తీ చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు శ్రీ నర్శింహయ్య గారు మాట్లాడుతూ, విద్యా వాలెంటరీ వ్యవస్థ కొనసాగించుతున్నారా ? లేదా ? అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం టోటల్ లిట్రసీకి ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్నది. అన్ని పాఠశాలల్లోని ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని అనుకొంటున్నాము. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా విద్యా వాలెంటీర్ల ఇవ్వాలని అనుకొంటున్నాము. విద్యావాలెంటరీల వ్యవస్థ సరిగా కొనసాగుతోందా లేదా అన్నది జిల్లా కలెక్టర్ల నుండి సమాచారం తెప్పించుకొంటున్నాము. ఎంతమంది విద్యా వాలెంటీర్లు అవసరమైతే, అంతమందిని apart from the D.S.C.2000 teachers recruitment, అదనంగా విద్యా వాలెంటీర్లను నియమించుకోడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అన్ని పాఠశాలలకు ఉపాధ్యాయులను అందజేస్తాము.

**ఉ.9.00**

## కె. సి . కెనాల్ ఆధునీకరణ

ప్రశ్న. 126 (556)

సర్వశ్రీ కె. కోటేశ్వర రావు,(మధిర), గద్దె బాబురావు,(చీపురుపల్లి), సీతంశెట్టి వెంకటేశ్వర రావు, (ఎల్లవరం): భారీ , మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ సమాచారం తెలియజేస్తారా?

ఎ)రూ.600/-ల కోట్ల అంచనా వ్యయంతో కర్నూలు - కడప కాలువ ఆధునికీకరణ పనులను చేపట్టే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా?

బి) ఆ పనులు మూడు సంవత్సరాల కాలంలో పూర్తి అవుతాయా?

సి) ప్రతి సంవత్సరం జనవరి 15 వ తేదీ నుండి 6 నెలలు మాత్రమే పనులను చేపడుతున్న మాట వాస్తవమేనా?

డి) రబీ పంటలను వేయడానికి వీలుగా పంటలకు మార్చి 31 వ తేదీ వరకు నీటిని విడుదల చేయాలని సాగునీటి సలహా మండలి (ఐ.ఎ.బి) ప్రభుత్వాన్ని కోరిందా?

ఇ) అయితే, ఆ వివరాలేమిటి?

**భారీ మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ ఎం .వెంకటేశ్వర రావు)**

కె.సి కాలువ ఆధునికీకరణ పనులను రూ.724 కోట్ల అంచనా వ్యయంతో జపాను బ్యాంక్ ఆఫ్ ఇంటర్నేషనల్ కో ఆపరేషన్ సమకూర్చిన పాక్షిక నిధులతో చేపట్టడమయింది. ఈ పనులు 2003 , జూను నాటికి పూర్తి చేయాలని నిర్ణయించడ మయింది.

ప్రతి సంవత్సరం జనవరి నుండి జూన్ వరకు కాలువను మూసి వేసిన కాలంలో పనులను నిర్వహించడమవుతున్నది.

23-12-1999 తేదీన జరిగిన సాగునీటి సలహా మండలి సమావేశంలో కె.సి కాలువను ఫిబ్రవరి 1 వ తేదీ నుండి మూసి వేయాలని నిర్ణయించడ మయింది. అయినప్పటికీ 0/0 కి.మీ నుండి 40 కి.మీ. వరకు గల రీచికి, 31-3-2000 తేదీ వరకు నీటిని విడుదల చేయవలసినదిగా కోరగా, పాత- కడప చెఱువుకు మినహాయింపు ఇవ్వడమయింది.

శ్రీ కె.కోటేశ్వర రావుః- అధ్యక్షా, ఒరిజినల్‌గా కె.సి కాలువ ఆయకట్టు ఎంత వుందన్న విషయాన్ని మంత్రిగారి ద్వారా తెలుసుకో గోరుతున్నాను. దీని ఆధునికీకరణ పనులను చేపట్టి ప్రభుత్వం ఎప్పటిలోగా అభివృద్ధి చేస్తుంది? ఆ పనులు ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? సకాలంలో పూర్తి చేస్తారా? ఇటీవల రాష్ట్రంలో పడిన భారీ వర్షాల వలన ఎంత నష్టం వచ్చింది. ఎన్ని గండ్లు పడినాయి? మిగిలి వున్న పంటలను రక్షించడానికి గాను ప్రభుత్వం సహాయం చేస్తుందా?

శ్రీ ఎం.వెంకటేశ్వర రావుః- అధ్యక్షా, కె.సి.కెనాల్ క్రింద దాదాపు 2 లక్షల 78 వేల 28 ఎకరాల ఆయకట్టు వుంది శ్రీశైలం క్రింద 8,602 ఎకరాలు, అలాగే ఛానల్స్ క్రింద 902 ఎకరాలు, ఎత్తిపోతల పథకాల క్రింద 3,702 ఎకరాలు, మొత్తం కలిపి 13,206 ఎకరాల భూమి వుంది. ఈరోజున 6,882 ఎకరాల భూమి సాగులో వుంది. ఈ మధ్య కురిసిన భారీ వర్షాల వల్ల కె.సి కెనాల్ ప్రాంతంలో చాలా నష్టం వాటిల్లింది. ఇక్కడ మొత్తం 141 గండ్లు పడటం , కట్టలు తెగిపోవడం జరిగింది. కర్నూలు జిల్లాలో దాదాపు 47 గండ్లు పడ్డాయి. అలాగే క్రింద వున్న కడప జిల్లాలో 30 గండ్లు పడటం జరిగింది. డ్యామేజెస్ సుమారు 64 వున్నాయి. మొత్తం అన్నీ కలిపి 141 రీచ్‌లు దెబ్బ తిన్నాయి. వీటన్నిటినీ పూర్తి చేయడానికి గాను కార్యక్రమాలను మొదలు పెట్టాము. ఇప్పటివరకు 21 గండ్లు పూడ్చడం జరిగింది. మిగిలిన వాటిని చేయడానికి టైమ్ బౌండు పెట్టుకున్నాము. ఈ నెల 15 వ తేదీ కల్లా పూర్తి చేయాలనుకుంటున్నాము. వీలైతే యింకా త్వరగా కూడా పూర్తిచేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ జి. బాబూరావు ః- అధ్యక్షా, మీ ద్వారా మంత్రిగారిని అడిగేదేమంటే, వారు ఈ కె.సి కాలువ క్రింద ఆధునికీకరణ పనులకు రూ. 724 కోట్లు అంచనా వేశాము అన్నారు. అయితే మొదటనే ఇంత అని అంచనా వేశారా? లేక ముందు తక్కువ అంచనా వేసి ఇంతకు పెంచడం జరిగిందా తెలుపవలసిందిగా కోరుతున్నాను. ఈ పనులను 2003 సంవత్సరం నాటికి పూర్తి చేస్తామని అన్నారు. మొన్న వరదల వల్ల 132 గండ్లు పడ్డాయన్నారు. మరి వీటి మూలంగా మీరనుకున్న ప్రకారం టైము బౌండు పెరుగుతుందా? లేక 2003 సంవత్సరంలోనే పూర్తి చేస్తారా? కాలువల పనులు జనవరి నుంచి ఆపి జూన్ వరకు చేస్తున్నారు. నీటి సలహా మండలి మార్చి దాకా కొనసాగించాలని చెప్పడం జరిగింది. మరి 3 నెలలో పనులు చేస్తారా? ఈ ఆధునికీకరణ పనులు ఆపి, పనులు చేస్తారా? లేక ఆయకట్టు పనులను కూడా ఎడిషనల్‌గా చేస్తారా? ఆక్రమిత భూములు ఆయకట్టు క్రింద వున్నాయి. వాటిని రెగ్యులేట్ చేస్తారా? ఎప్పటిలోగా చేస్తారు?

శ్రీ ఎన్.వరద రాజులు రెడ్డి(ప్రొద్దుటూరు)ః- అధ్యక్షా, మంత్రిగారు 2003 నాటికి ఈ కె.సి. కాలువ పనులు పూర్తి చేస్తామన్నారు. ఇంతవరకు కడప జిల్లాలో కొన్ని ప్యాకేజెస్‌కు టెండర్స్ పిలువ లేదు. టెండర్స్ పూర్తి అయిన తరువాత 3 సంవత్సరాల వరకు అగ్రిమెంటు వుంటుంది. మరి ఇంతవరకూ టెండర్సే పిలువలేదు, ఫైనలైజ్ చేయలేదు, పనిని ఎలా చేస్తారని ప్రశ్నిస్తున్నాను. జరిగే పనులు కూడా చాలా ఆలస్యంగా జరుగుతున్నాయి. ఏప్రిల్, మే నెలలో జరుగవలసిన పనులు ఇంతవరకూ పూర్తి కాలేదు. పూర్తి చేసే పరిస్థితీలేదు. కనుక 2003 సంవత్సరానికి పనులు పూర్తిచేయాలంటే, సత్వరం పనులు చేపట్టవలసి వుంది. మరి ఇంతవరకూ టెండర్సే పిలువకపోతే అది ఎలా సాధ్యమవుతుందని తమ ద్వారా మరోసారి అడుగుతున్నాను.

శ్రీ ఎస్.రఘురామి రెడ్డి(మైదుకూరు)ః- అధ్యక్షా, మంత్రిగారు జనవరి నుంచి జూన్ వరకు పనులను చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ఈ సంవత్సరం రీచెస్ విపరీతంగా జరిగాయి. నీటిని జూన్‌లో యివ్వవలసి వుండగా ఇంతవరకూ యివ్వలేదు. కనీసం ఈసారి ఫిబ్రవరి ఆఖరు వరకు అయినా యిచ్చినట్లయితే ఖరీఫ్ పంటకు రక్షణ కల్పించినట్లవుతుంది. లేకపోతే ఖరీఫ్ పంట వుండదు. కనుక కె.సి కాలువకు ఫిబ్రవరి వరకు నీళ్లు యివ్వాలని తమ ద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

డా. ఎం .వి. మైసురా రెడ్డిః- స్పీకర్ మేడమ్, కె.సి. కాలువ ఆధునికీకరణకు మంత్రిగారు రూ. 724 కోట్లు నిధులు వచ్చాయన్నారు. జూలై ఆఖరుకు పనులు పూర్తి చేస్తామన్నారు. కానీ మొన్న వచ్చిన పోస్టుపోన్డ్ క్వశ్చన్‌కు సమాధానం చెపుతూ, ఎంత ఖర్చు, ఎంత ఎలకేట్ చేసినదీ చెప్పలేదు. ప్రభుత్వ లెక్కల ప్రకారం 1995 నుంచీ ఇప్పటివరకూ రూ. 35 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. ఈ విధంగా 5 సంవత్సరాలకు 35 కోట్ల రూపాయలను ఖర్చు చేసినట్లయితే, రూ.724 కోట్లు ఎప్పుడు ఖర్చు పెడతారు? ఖరీఫ్ సీజనుకు జనవరి 15 వరకూ నీరు యిచ్చి, మూసి వేస్తారు. 6 నెలలు రిపేర్స్ చేయాలి. ఒక సంవత్సరం మాత్రమే పనులు జరిగాయి. మిగిలిన విషయాలను గూర్చి పలువురు సభ్యులు అడిగారు. మీరు 1999 - 2000 సంవత్సరాలకుగాను రూ. 65 కోట్లు ఖర్చుపెట్టినట్లు యిచ్చారు.
ఉ.9-10

ఈ బడ్జెటు పుస్తకాల్లో రివైజ్డు ఎస్టిమేటు 19 కోట్ల రూపాయలు ఇచ్చారు. ఈ ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి వుందా, కేవలం ఏదో కాలం గడపుకోడానికో పబ్బం గడుపుకోడానికో ప్రయత్నం చేస్తున్నారా అని మంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను.

శ్రీ ఎం .వెంకటేశ్వరరావు: అధ్యక్షా, దాదాపు 65 వేలు, ఒక్కొకసారి 68 వేలు, 70 వేల దాకా అనాధరైజ్డు వస్తావుంది. మొత్తం ఆయకట్టు దీని క్రింద తీసుకోవడం జరిగింది. తరువాత దీనిని రెగ్యులరైజ్ , లోకలైజ్ చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతోంది. పనుల విషయం చెప్పారు . నాకన్నా గౌరవ సభ్యులందరికి బాగా తెలుసు. టెండర్ల విషయంలో కాంగ్రేస్ పార్టీ తరపున, బి జె.పి . తరపున వచ్చిన సభ్యులు ఉన్నారు కాబట్టి చర్చ చేసుకొని గ్రౌండ్ చేసిన సందర్భాన్ని గుర్తు చేస్తున్నాను. అగ్రిమెంటు పిరియడ్ 2004 సంవత్సరం వరకు ఉన్నది మీ కోఆపరేషన్ ఉంటే ఇన్ టైములో ఖచ్చితంగా పూర్తి చేస్తాము.18 మేజర్ ప్యాకేజస్ ఉన్నాయి నేషనల్, ఇంటర్‌నేషనల్ లెవెల్లో కాంపిటేషన్ బిడ్డింగ్ పెట్టుకొన్నాము. ఇప్పటికే 12 ప్యాకేజస్ గ్రౌండ్ అయినాయి మిగతావి కూడా వివిధ స్థాయిలలో ఉన్నాయి . ఖచ్చితంగా అన్ని ఇన్‌టైములో పూర్తి చేయడానికి అవకాశం ఉంది. అందుకే మీ కోపరేషన్ కూడా అడిగింది. జనవరి నుంచే వచ్చే పిరియడ్ ఐడిబి మీద రెండు నెలలు ఎక్స్‌ట్రా కావాలని అడిగితే , రెండు నెలలో సెకండ్ క్రాప్ రాదు , వర్కింగ్ పిరియడ్ ఎక్కువ పెరుగుతుంది, ఇన్‌టైములో పూర్తి చేయాలనే ఉద్దేశ్యంతోటి మీ అందరి సహకారం కోరడం జరిగింది. ఏ విధంగా గ్రౌండ్ అవుతుంది వారికి తెలియచేస్తున్నాను. మైసూరారెడ్డిగారు చెప్పిన దాంట్లో దాదాపు 8 టి.ఎం .సిలు మనకు వస్తావుంది, ఈ 8 టి.ఎం .సిలు ఎస్.ఆర్.బి.సి క్రింద మార్చినటువంటిది వారికి తెలుసు. దీనిని ఆధునీకీకరణ చేయడం వల్ల మొత్తం ఆయకట్టు వచ్చే అవకాశం వుంది. వరదల మూలన డ్యామేజస్ వల్ల సీజన్ కొన్ని రోజులు ఎఫెక్టు కావచ్చునేమో అని గండ్లు అన్నీ పూర్తి చేయడం జరుగుతోంది. ఏ మాత్రం ఒకనెల డిలే అయినా వర్కింగ్ సీజన్ ఎఫెక్టు అవుతుంది కాబట్టి షార్టుడ్యురేషన్ క్రాపు వేసుకొని ప్లాంటేషన్ తీసుకొంటే ఇన్‌టైములో సీజన్ పూర్తి అవుతుంది వర్కు కూడా పూర్తి అవుతుందని మీ ద్వారా తెలియచేస్తున్నాను.

డా. ఎం వి.మైసూరారెడ్డి(కమలాపురం): అధ్యక్షా, పనులు జరుగుతున్నట్టు అక్కడ ఏమి లేదు. టెండర్సు కమీషనరేట్‌కు వచ్చిన తరువాత , టెండర్సు ఎవరు వేసింది వాళ్ల పేర్లు బయట పెట్టండి దానికి ఏమి ఇబ్బంది లేదు. ఈ ఆదునీకీకరణ పనులు కడప, కర్నూలు జిల్లాలో ఏ మాత్రం జరగడం లేదు. టెండర్సు పిలచినా ప్యాకేజస్ ఎందుకు ఫైనలైజ్ చేయకుండా ఉన్నారు. ఒకవేళ అవకతవకలు జరిగితే వెంటనే క్యాన్సిల్ చేసి మళ్లా పిలవండి. ప్రభుత్వానికి స్తోమత లేదా? యంత్రాంగం లేదా? శాసన సభ్యులను ఎందుకు అడుగుతారు? శాసన సభ్యులు ఎవరు అడ్డుపడుతున్నారో వాళ్ల పేర్లు చెప్పండి. కరువు ప్రాంతాలలో ఉన్నాము, ఎప్పు.డో బ్రిటీష్ కాలం నుంచి ఈ ప్రాజెక్టు ఉన్నది. ఆధునీకీకరణ కు డబ్బులు మంజూరు అయినా ఇంతవరకు పనులు జరగడం లేదు. గండ్లు పడినాయని ప్రభుత్వం వారు ఒప్పుకొంటున్నారు. చాలామంది నార్లు పోసుకొన్నారు, నీరు రాకపోవడంతో ఎండిపోతున్నాయి. మళ్లీ నార్లు పోసుకొని పంట వేసుకోవాలంటే నీటిపారుదలకు ఎక్స్టెన్షన్ ఇవ్వాలి. జనవరి 16 నుంచి కాలవలు మూసివేస్తారు. ఈ సంవత్సరం గండ్లుపడి నీరు ఇవ్వనందువల్ల కొంత కాలం

ఎక్స్టెండ్ చేస్తారా నిర్దిష్టంగా చెప్పండి. ముఖ్యమంత్రిగారు కూడా సభలో ఉన్నారు . కేంద్ర ప్రభుత్వం దగ్గర నుంచి క్లియరెన్సు రావడం లేదని ఈ శాసనసభలోనే ఏమి చెప్పారంటే కేంద్ర ప్రభుత్వం వారు క్లియరెన్సు ఇవ్వని ఇవ్వకపోనీ బడ్జెటులో పెట్టాము, కేంద్రం పర్మిషన్ ఇచ్చిన ఇవ్వక పోయినా కావాలని అడ్డుపెట్టినా ఈ ప్రాజెక్టులు ఏవి ఆగవు, ప్రజల సహకారాన్ని తీసుకొని ముందుకు పోతామని ఓట్ ఆన్ అకౌంటులో ఇండికేషన్ రెగ్యులర్ బడ్జెటు ఇస్తున్నాము, కడప కర్నూలు కాలవ ఆధునీకీకరణకు 20 కోట్ల రూపాయలు ఇస్తున్నామని 1996లో ముఖ్యమంత్రిగారు చెప్పారు. 1996 నుంచి 35 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టలేకుండా ఉంటే 1024 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టే దానికి క్లియరెన్సు ఇచ్చారు. ప్రభుత్వానికి డబ్బులు వచ్చాయి, లోన్సు వచ్చాయి, ప్రభుత్వ యంత్రాంగం ఉన్నా ఖర్చు పెట్టకుండా ఉంటే ఎట్లా?

శ్రీ ఎం .వెంకటేశ్వరరావు: అధ్యక్షా, ఈ సంవత్సరం దురదృష్టవశాత్తు వర్షాలు బాగాపడి కొన్ని డ్యామేజస్ జరిగిన మాట వాస్తవమే . గండ్లు వెంటనే పూడ్చాలని డిపార్టుమెంటుకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది వార్‌పుటింగ్‌లో పనులు జరుగుతున్నాయి. ఆదునీకీకరణ స్టాండర్డ్సులో జరుగుతున్నాయి . మామూలుగా చేయకుండా చేయని స్టాండర్డ్సులో చేయాలని ఉద్దేశ్యంతో కార్యక్రమాలు తీసుకోవడం జరుగుతోంది. అవి అన్నీ టైమ్ బౌండ్సులో వెళతా ఉన్నాయి వారు ఆవేదన చెందాల్సిన అవసరం లేదు 15వ తారీఖు లోపల అన్నీ పూడ్చాలని నీరు ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. దాదాపు అన్నీ మేజర్ పనులన్నీ గ్రౌండు అయినాయి . ఈ వర్కింగ్ సీజన్ లోపల అన్నీ పూర్తి అవుతాయి అందులో ఏమి అనుమానం లేదని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

### రెక్టిఫైడ్ స్పిరిట్ దొంగరవాణా

ప్ర .నెం .127 (488)

సర్వశ్రీ ఎస్. రాజయ్య,(బద్రాచలం) నోముల నరసింహయ్య: గౌరవనీయులైన మద్యనిషేధం, అబ్కారీశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

ఎ) పొరుగున వున్న మధ్యప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాల నుండి శుద్ధి చేసిన స్పిరిట్ పెద్ద ఎత్తున దొంగ రవాణా అవుతున్న విషయం ప్రభుత్వానికి తెలుసా?

బి) అయితే, దానిని అరికట్టడ ఆనికి ఏదేని చర్యను చేపట్టరా? అందుకు సంబంధించిన వివరాలేమిటి? ఈ విషయంలో తీసుకొనే తదుపరి చర్య లేమిటి?

**మద్య నిషేధం, ఆబ్కారీ శాఖ మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు)**

ఎ) అవునండీ మధ్యప్రదేశ్ నుండి దక్షిణాది రాష్ట్రాలకు శుద్ధి చేసిన స్పిరిటును దొంగ రవాణా చేస్తున్న కొన్ని కేసులను కనుగొనడమయింది.

బి) (1) పొరుగు రాష్ట్రాల నుండి ఆర్‌ఎస్/ఇఎన్‌ఏల అక్రమ రవాణాను కనుగొనడానికి,, అన్నీ రకాల ట్యాంకర్లు/కంటైనర్లతోపాటూ, వాహనాల కదలికలపై దృష్టిని సారించాలని క్షేత్ర అధికారులందరికి ఎప్పటికప్పుడు ఆదేశాలను జారీ చేయడమయింది.

(2 ) దొంగ రవాణాను నిర్వహిస్తున్న వాహనాల వివరాలతోపాటు , స్మగ్లర్ల కార్యవిధానాన్ని గురించి మార్గదర్శకత్వం కోసం ఎప్పటికప్పుడు క్షే త్ర అధికారులందరికి తెలపడమయింది.

శ్రీ  ఎస్ రాజయ్య: అధ్యక్షా, మద్యం రవాణా రోజుకు ఒక రూటు, రూటుకు ఒకగేటప్ ద్వారా  శుద్ధిచేసిన స్పిరిట్ యదేచ్ఛగా కొనసాగుతుంది.  దొంగ పర్మిట్లు, అడ్రస్‌లతో, ఫోను నెంబర్సుతో  స్మగ్లర్లు వ్యవహరిస్తున్నారు.
ఉ.9.20

దక్షిణాది రాష్ట్రాలైన కర్ణాటక, తమిళనాడులకు మన ఆంధ్రప్రదేశ్‌ద్వారా ఒరిస్సా, మధ్యప్రదేశ్‌లనుండి లారీల్లో, బస్సుల్లో, సినిమా యూనిట్ బస్సుల్లో, పాల క్యాన్‌ల రూపంలో వారు తరలిస్తున్నారు.  ఎక్సైజ్ డ్యూటీ  రూపంలో ప్రభుత్వానికి ప్రభుత్వానికి రావలసిన ఆదాయానికి గండికొడుతున్నారు.  ఒరిస్సా, మధ్యప్రదేశ్‌లనుండి ఖమ్మం జిల్లా మీదుగా వందలాది లారీలు వెళుతున్నాయి. అటువంటి లారీలను ఎన్నింటిని మీరు పట్టుకున్నారు? ఆవిధంగా ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నవారిని ఎంతమందిని మీరు పట్టుకున్నారు?  ఎన్ని కేసులు వారిపై బుక్‌చేశారు?  ఎన్ని క్యాన్‌లు మీరు అధీనంలోకి తీసుకున్నారు?  అనంతపురం, విజయనగరం, ఖమ్మం, ఆదిలాబాద్ మొదలగు జిల్లాల్లో ఎన్ని నిఘా కేంద్రాలను మీరు ఏర్పాటుచేశారు?  తీగలాగితే డొంకంతా కదలాలి.  స్పెసిఫిక్ కేసులు ట్రేస్ కావటంలేదు.  దానివల్ల ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతుంది.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:  గౌరవసభ్యులు చెప్పిన విషయాలపై శ్రద్ధ ఉంచుతున్నాము.  దొంగ రవాణాకు ఉపయోగించే ట్యాంకర్స్‌కు ఎప్పటికప్పుడు రూపం మారుస్తున్నారు.  బయటకు పెట్రోల్ ట్యాంకర్స్‌వలే తయారుచేసి లోపల ఆర్.ఎస్. మొదలైనవి రవాణా చేస్తున్నారు.  ట్యాంకర్స్ డిజైన్స్ మొదలైన వాటిపై మేము నిఘాపెట్టి వారు ఏవిధింగా దొంగ రవాణాకు పాల్పడుతున్నారో కనిపెట్టాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చాము.  1998లో 2,42,000 బల్క్ లీటర్స్ ఆర్.ఎస్., ఇ.ఎన్.ఎ. సరఫరా చేస్తున్న 18 ట్యాంకర్స్, 1999లో 3,31,700 బల్క్ లీటర్స్ ఆర్.ఎస్., ఇ.ఎన్.ఎ. సరఫరా చేస్తున్న 27 ట్యాంకర్స్  మరియు 2000లో 67,939 బల్క్ లీటర్స్ ఆర్.ఎస్., ఇ.ఎన్.ఎ. సరఫరా చేస్తున్న 8 ట్యాంకర్స్‌ను పట్టుకోవటం జరిగింది.

శ్రీ నోముల నరసింహయ్య:  అధ్యక్షా, ఇది చాలా సీరియస్‌గా చూడవలసిన అంశం.  రెక్టిఫైడ్ స్పిరిట్ ద్వారా కోట్లాది రూపాయలు సొమ్ముచేసుకుంటున్నారు.  ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి పేదల ఆరోగ్యాలు నాశనంచేస్తున్నారు.  ఇందులో ఎక్సైజ్ అధికారులు కుమ్మక్కైనారు.  గౌరవ మంత్రిగారు 27 ట్యాంకర్స్, 8 ట్యాంకర్స్ పట్టుకున్నామని  అంటున్నారు.  ఫైనల్‌గా ఎంతమందిని ప్రాసిక్యూట్‌చేసి ఎంతమందిపైన కేసులుపెట్టారు.  అవి ఎన్ని కమిషన్ అయ్యాయి.  ఇంకా పకడ్బందీగా చర్యలు ఏమితీసుకోబోతున్నారు?  ఈ రెక్టిఫైడ్ స్పిరిట్‌వల్ల ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు.  అయినప్పటికీ ఎక్సైజ్ వారు దీనిని లీగలైజ్ చేశారు.  అన్ని రకాలుగా నాశనం అవుతున్న పేదవారి ఆరోగ్యాన్ని పరిరక్షించటానికి సరైన చర్యలు తీసుకోకుండా ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌వారు స్మగ్లర్స్‌తో కొల్యూడ్ అవుతున్నారు.

శ్రీ వి. వేణుగోపాలరెడ్డి(కావలి):  అధ్యక్షా, మన రాష్ట్రంలో ఉన్న కెమికల్ ఫ్యాక్టరీస్, బల్క్ డ్రగ్స్ ఫ్యాక్టరీస్ వారికి అవసరానికి మించి స్పిరిట్ క్వోటా ఉంది.  డీనాచరల్ స్పిరిట్ తెచ్చుకోవలసినది రెక్టిఫైడ్ స్పిరిట్ తెచ్చుకుంటున్నారు.  ఈవిధంగా ఒకదానికి బదులు మరొకటి తెచ్చుకుని డిస్టిలరీ యూనిట్‌లకు   వారు సప్లైచేస్తున్న మాట వాస్తవమేనా?  వాస్తవమైతే దీనిపై ఏ చర్య తీసుకుంటారు?

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్(ఇందుర్తి):  అధ్యక్షా, రాష్ట్రంలో ఇతర చట్టాలకంటే నిర్ధాక్షిణ్యంగా త్రొక్కబడుతున్నవి ఎక్సైజ్ చట్టాలు. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఈ చట్టాలు అమలుచేయటంలేదా లేక చేతకాక అమలుచేయటంలేదా అనే విషయం గమనించాలి. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, వరంగల్ వంటి అనేక జిల్లాల్లో ఎక్సైజ్ షాప్‌కీపర్స్ అందరూ కుమ్మక్కై సిండికేట్‌గా ఏర్పడి మార్కెట్‌లో రూ.250 ఉన్నదానికి రూ.350 వరకు వసూలుచేస్తున్నారు.  ప్రజలను ఇబ్బందుల పాల్జేసి తద్వారా వారు లాభార్జన చేసుకుంటూ ప్రభుత్వ ఖజానాకు మాత్రం గండికొడుతున్నారు.  గండుపల్లి, హుజూరాబాద్ మండలం, కరీంనగర్‌లో ఒక

కానిస్టేబుల్ జీప్‌లో నల్లబెల్లం వ్యాపారం చేసుకుంటున్నాడు. నేను ఈ విషయం అధికారుల దృష్టికి కూడా తెచ్చాను. ఆ కానిస్టేబుల్‌ను అడ్డగించిన పిల్లలపై చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వం ఇది గమనించి వెంటనే అతనిపై చర్యలు తీసుకోవాలి.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: నోముల నరసింహయ్యగారు ఎవరి మీద కేసులు పెట్టారు, ఎన్ని లారీలు సీజ్ చేశారు మొదలైన వివరాలు అడిగారు. జిల్లాలవారీ పేర్లతో సహా నావద్ద లిస్ట్ ఉంది. వారికి కావాలంటే పంపిస్తాను. ప్రక్కన ఉన్న మధ్యప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలనుండి కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు మన రాష్ట్రంద్వారా రవాణా జరుగుతోంది. వందల, వేల ట్యాంకర్స్‌ను ప్రతిరోజూ చెక్‌చేయటం డిపార్ట్‌మెంట్‌కు కష్టసాధ్యం. అన్నింటినీ చెక్‌చేయటానికి అవకాశం లేదు. ఇన్ఫర్మేషన్ అందుకొని చెక్‌చేయవలసి ఉంది. కొన్ని ట్యాంకర్స్‌లో కెమికల్స్ కూడా వెళుతుంటాయి. ఇన్ఫర్మేషన్ పకడ్బందీగా తీసుకుని చట్ట వ్యతిరేకంగా రవాణా అవుతున్న కొన్ని ట్యాంకర్స్ పట్టుకున్నాము. ఆ డిస్టిలరీస్‌ను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టి వాటి వ్యాపారాలను క్లోజ్ చేపించాము. శక్తి ఉన్నంతవరకు ఈ కార్యక్రమాలను నిర్వహించటానికి ప్రయత్నిస్తున్నాము.

## పర్యావరణ సమతౌల్యాన్ని కాపాడుట

ప్రశ్న నెం.128(826)

సర్వశ్రీ: డా. జి. చిన్నారెడ్డి,(వనపర్తి), గురునాథరెడ్డి,(కొడంగల్), డా.ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి(అలంపూర్): గౌరవనీయులైన అడవులు, పర్యావరణశాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

(ఎ) సరియైన పర్యావరణ సమతుల్యాన్ని నిర్వహించడానికి మొత్తం భూమిలో కనీసం 33 శాతం భూభాగంలో చెట్లు ఉండాలన్న మాట వాస్తవమేనా?

(బి) అయితే, ఆంధ్రప్రదేశ్‌లో సాధారణంగా, ప్రత్యేకించి మహబూబ్‌నగర్ జిల్లాలో ఎంత శాతం భూమిలో చెట్లు ఉన్నాయి?

(సి) మహబూబ్‌నగర్ జిల్లాలో దీర్ఘకాలిక, తరచుగా వచ్చే అనావృష్టి పరిస్థితులు ఏర్పడడానికి పర్యావరణ అసమానత ముఖ్య కారణమన్న మాట వాస్తవమేనా?

(డి) అయితే, ఈ విషయంలో, పర్యావరణ సమతుల్యతను నిర్వహించటానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**అడవులు, పర్యావరణశాఖా మంత్రి (శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు):**

(ఎ) అవునండీ.

(బి) ఆంధ్రప్రదేశ్‌లో 22.3 శాతం భూభాగంలోఅడవులు ఉన్నాయి. కాగా మహబూబ్‌నగర్ జిల్లాలో 16 శాతం భూభాగంలో ఇవి ఉన్నాయి.

(సి) లేదండీ.

(డి) ఈ ప్రశ్నకు తావులేదు.

డా. జి. చిన్నారెడ్డి: అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు వాతావరణ సమతుల్యంకు భూభాగంలో 33% అడవులు విస్తరించి ఉండాలంటే అవునన్నారు. అదేమాదిరిగా మన రాష్ట్రంలో అడవుల శాతం కేవలం 22.3 శాతమని, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఇంకా

తక్కువగా 16 శాతం మాత్రమే అడవులు ఉన్నాయని వారు చెప్పారు. 63,813 చదరపు కిలోమీటర్లు అడవులుగా ఉంటే అది 22.3 శాతానికి సమానమవుతుంది. కాని 25,947 చదరపు కిలోమీటర్లలో మాత్రమే దట్టమైన అడవులు ఉన్నాయి. మిగతా ప్రాంతం అంతా బంజరు భూమిగా ప్రభుత్వమే ప్రకటించింది. ఆ ప్రకారం చూస్తే ఈ ఓవరాల్ పర్సంటేజ్ 19%కు మించదు. మహబూబ్‌నగర్ జిల్లా ఈనాడు కరువుకు నిలయమైపోయింది. ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి మాకు కరువు అల వాటైపోయింది. మూడవ ప్రశ్నలో మహబూబ్‌నగర్ జిల్లాలో అడవులు కేవలం 16% ఉన్నాయి కాబట్టి ఈ రకమైన కరువు రావటానికి కారణం వాతావరణ సమతుల్యమేనా అని అడిగితే మంత్రిగారు ''లేదండీ'' అంటున్నారు. మీరు ఇచ్చిన ''అటవీశాఖ నిర్వహణ బడ్జెట్ ''లోని ఇంట్రడక్షనలో చూడండి. ''అడవుల తరుగుదలవల్ల ప్రకృతికి ఎంతో నష్టం వాటిల్లుతుంది. దానివల్ల అతివృష్టి, అనావృష్టి ఏర్పడుతుంది'' అని ఇక్కడ వ్రాసి ఇప్పుడు ''లేదండీ'' అని చెబుతున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో, రాష్ట్రంలో వచ్చే కరువుకు ఈ వాతావరణ సమతుల్యం కారణం కాబట్టి దానిని అరికట్టటానికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారనే ప్రశ్నకు ''ఈ ప్రశ్నకు తావులేదు'' అని సమాధానం చెబుతున్నారు. అడవులను పెంచటానికి ప్రపంచబ్యాంక్‌నుండి రూ.358 కోట్లు తెచ్చారు. 1994 నుండి అనగా 6 సంవత్సరాలనుండి ఈ పథకం రాష్ట్రంలో అమలులో ఉంది. ప్రపంచబ్యాంక్ నిథులు తీసుకురావటానికి ముందు, అనగా 1994కు ముందు మన రాష్ట్రంలో అడవుల శాతం ఎంత? ఈ 6 సంవత్సరాల్లో ఆ డబ్బు ఖర్చుపెట్టిన తరువాత అడవుల శాతం ఏమైనా పెరిగిందా? పెరిగితే ఆ శాతం ఎంత? మహబూబ్‌నగర్ జిల్లాలో అడవులు 16 శాతంనుండి 33 శాతం కు పెంచాలి. రాష్ట్రంలో అడవుల శాతం పెరిగితేనే వాతావరణ సమతుల్యం ఏర్పడుతుంది, కరువులతో బాధపడము. కరువులు వచ్చినప్పుడు ఎంత డబ్బు ఖర్చుపెట్టినా తాత్కాలికమేగాని శాశ్వతం పరిష్కారం కాదు. గౌరవ ముఖ్యమంత్రిగారు గత శాసనసభ సమావేశాల్లో మాట్లాడినప్పుడు దీనిపై పాజిటివ్‌గా స్పందించారు. దానిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం మానిటర్ చేయాలి.

ఉ 9.30.

శ్రీ సిహెచ్ .అయ్యన్నపాత్రుడు:- అధ్యక్షా, మన రాష్ట్రంలో 63813 స్క్వేర్ కిలోమీటర్స్ భూమిలో అడవులు విస్తరించి వున్నాయి. 33శాతం అడవులుంటేనే వాతావరణ సమతుల్యం వుంటుందని నిపుణులు అంచనా వేయడం జరిగింది. ప్రస్తుతం మన రాష్ట్రంలో 22.3శాతం వరకు అడవులు విస్తరించి వున్నాయి. వాటిని 33శాతం వరకు విస్తరింపజేయవలసిన అవసరం ఎంతైనా వుంది . గౌరవ సభ్యులు మహబూబ్‌నగర్ జిల్లాలో కరువు గురించి చెప్పారు, ఆ జిల్లాలో కరువు నెలకొనడానికి అనేక కారణాలున్నాయి, అడవులు తగినంత విస్తీర్ణంలో లేకపోవడం కూడా ఒక కారణమై వుండవచ్చు. మహబూబ్‌నగర్ జిల్లాలో అడవులు బిట్లు బిట్లుగా వున్న మనకందరికీ తెలుసు. అచ్చంపేట ప్రాంతంలో పది మండలాల్లో అడవులు విస్తరించి వున్న విషయం కూడా గౌరవ సభ్యులకు తెలుసు. దీనికి కారణం ఎకలాజికల్ బ్యాలెన్స్ అని అధికారులు తెలియజేస్తున్నారు. ఈ జిల్లా రాయలసీమ, కర్ణాటక సరిహద్దులో వర్షపాతం తక్కువగా కురిసే ప్రాంతంలో వుండడం వల్ల అడవుల విస్తీర్ణం తక్కువగా వుందనే విషయాన్ని గౌరవ సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. అడవులను నరికివేయడం మూలంగా భూసారం కొట్టుకపోవడమే గాకుండా భూమిలో నీరు ఇంకిపోయి నిలువ వుండే అవకాశం కూడా వుండదు, దానివల్ల ఇబ్బందులు ఎదురవుతు న్నాయి. ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో అనేక సమావేశాలు ఏర్పాటు చేసి, రాష్ట్రంలో భూగర్భ జలాలను పెంచడానికి '' నీరు – మీరు '' కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఇంకుడు గుంటలు, కాంటూరు గట్లు, చెక్ డ్యాములు మొదలైనవన్నీ నిర్మించి భూగర్భ నీటిని పెంచడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకోవడం జరిగిందని మనవి చేస్తున్నాను. ప్రపంచ బ్యాంకు నుంచి తెచ్చిన నిధులతో 16 లక్షల హెక్టార్లలో 6680 వనసంరక్షణ సమితులను ఏర్పాటు చేసి, రాష్ట్రంలో 33శాతం వరకు అడవులను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. మహబూబ్‌నగర్ జిల్లాకు కేంద్ర నిధులుగాని, రాష్ట్ర నిధులుగాని రూ .7కోట్లు కేటాయించి అడవులను అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

డా. జి.చిన్నారెడ్డి:- నేను స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. 1994-95లో రూ.358 కోట్లు ప్రపంచబ్యాంకు నుంచి అప్పు తెచ్చుకున్నారు. 2001 సంవత్సరం నాటికి ఈ స్కీము అయిపోతుంది, 1994 నుంచి మీరు అడవుల కోసం ఖర్చు చేస్తూనే వున్నారు, 1994-95లో అడవుల శాతం ఎంత వుంది? ఈ ఆరు సంవత్సరాల్లో మీరు ఖర్చు చేసిన తర్వాత పెరిగిన అడవుల శాతం ఎంత వుంది? దయచేసి చెప్పాలని కోరుతున్నాను.

డా .ఆర్ .రవీంద్రనాథ్‌రెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు కొత్త సైంటిఫిక్ సిద్ధాంతం చెప్పిన తర్వాత నేను ఆశ్చర్యపోయాను. వాతావరణ సమతుల్యం కాపాడితే వర్షాలు వస్తాయని నేనూ చెబుతున్నాను, సైంటిస్టులు కూడా అదే చెబుతున్నారు. కాని మీరు జవాబు చెబుతూ, కాదండీ, లేదండీ అని చెప్పారు. మహబూబ్‌నగర్ జిల్లాలో అడవుల శాతం, నేషనల్ స్టాండర్డ్ చూసుకున్నా, లేకపోతే రాష్ట్ర స్టాండర్డ్ చూసుకున్నా 33శాతానికి బదులు కేవలం 16శాతం మాత్రమే వుంది . మీరు ఫారెస్ట్‌లకు సంబంధించి ప్లాంటేషన్ చేస్తున్నారు, కాని అంతకంటె రెండింతలు చెట్లను కొట్టేస్తున్నారు. దీనికి తోడు ప్రతి ఫారెస్ట్‌లో వీరప్పన్‌లున్నారు. అఫీషియల్స్ స్మగ్లర్స్‌కు హ్యాండ్ ఇన్ గ్లోవ్‌గా మారి, వీళ్లందరూ ఫారెస్ట్‌ను నాశనం చేస్తున్నారు. ఫారెస్ట్‌లో వున్న కలపను అమ్ముకుంటున్నారు. పరిస్థితి ఈవిధంగా వుంటే, మీరు ఎన్ని కోట్లు ఖర్చు పెట్టినా అడవులు అభివృద్ధి కావు. ఇంతకుముందు చిన్నారెడ్డిగారు కూడా చెప్పారు. మీరు కోట్లు ఖర్చు చేసి చెట్లను నాటుతున్నారు, కాని దీనికి రెండింతలు చెట్లను నరుకుతున్నారు. ఇంతకుముందు 20శాతం వున్న అడవులు, మీరు కోట్లు ఖర్చు చేసిన తర్వాత 16శాతానికి తగ్గడం జరిగింది. చెట్లను నరికి కలపను స్మగ్లింగ్ చేసే స్మగ్లర్స్‌ను, అఫీషియల్స్‌ను జాగ్రత్తగా కనిపెట్టి, అడవుల్లో చెట్ల నరికివేతను, స్మగ్లింగ్‌ను ఆపు చేస్తారా? ఎంతో ఖర్చు చేసి ఎవెన్యూ ప్లాంటేషన్ చేస్తున్నారు, వాటిని కాపలా కాసే వాడే లేడు, వాటికి రక్షణ లేదు, గ్రామ పంచాయితీలా, లేక ఫారెస్ట్ డిపార్టుమెంట్ వాళ్లా? దీనికి సంబంధించి ఒక నిర్థిష్టమైన నిర్ణయం తీసుకోవాలి .పెరిగిన చెట్లను ఎవరుపడితే వారు కొట్టేస్తున్నారు, కావున మంత్రిగారు ఇటువంటి విషయాల మీద చర్యలు తీసుకోవాలి, అదేవిధంగా స్మగ్లింగ్ చేసే అఫీషియల్స్ మీద ఎటువంటి చర్యలు తీసుకోబోతున్నారో తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ పి.రాములు(అచ్చంపేట):- అధ్యక్షా, ఏసియా ఖండంలోనే అతిపెద్ద రాజీవ్ టైగర్ పార్కు అచ్చంపేట ఏరియాలోని నల్లమల అడవుల్లో వుంది . అడవులు నశించి వాతావరణంలో మార్పులు వచ్చి వర్షాలు పడడం లేదు. వర్షా కాలంలో కూడా సరిగా పడడం లేదు. అడవులను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రిగారు కొన్ని కోట్ల రూపాయలను ఖర్చు చేసి వనసంరక్షణ సమితుల ఏర్పాటు తదితర కార్యక్రమాలను చేపట్టారు . కాని మాప్రాంతంలో అడవులు నశించిపోతున్నాయి, ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు సరిగా జరగడం లేదనే విషయాన్ని మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. తరిగిపోతున్న వృక్ష సంపదను పెంపొందించడానికి ప్రభుత్వం ఏవిధమైన చర్యలు తీసుకుంటున్నారో దయచేసి మంత్రిగారు తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్ .చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, చిన్నారెడ్డిగారు మాట్లాడుతూ, ఈ ప్రాజెక్టును టేకప్ చేసిన తర్వాత అడవుల శాతం ఎంత పెరిగింది, లేకపోతే తగ్గిందా అని అడిగారు. 1994లో ఫారెస్ట్ డీగ్రెడేషన్ 60శాతం వుంటే ఈ ప్రాజెక్టు టేకప్ చేయడం వల్ల అది 40 శాతానికి తగ్గింది . 60శాతం టోటల్ ఫారెస్ట్ ఏరియా అంటే అది 63814 స్క్వేర్ మీటర్స్ వుంటే, డీగ్రేడెడ్ ఫారెస్ట్ 94లో 40వేల స్క్వేర్ కిలోమీటర్లు వుండేది, 2000 సంవత్సరం నాటికి అది 27వేల స్క్వేర్ కిలోమీటర్లుకు తగ్గింది.

రవీంద్రనాథ్‌రెడ్డిగారు చెప్పినట్లుగా, ఎక్కడైతే ఫారెస్ట్ ఏరియా ఎక్కువగా వుంటుందో అక్కడ వాతావరణ సమతుల్యం వుండ వర్షాలు సరిగా పడడం, కరువులు రాకుండా వుండడం, వరదలు కూడా రాకుండా బ్యాలెన్స్ చేసుకోవడం, నేచురల్ కెలామిటీస్‌ను బ్యాలెన్స్ చేసుకోవడానికి అవకాశం వుంటుంది. అదిలాబాదు ఫారెస్ట్ ఏరియా కొంతవరకు దెబ్బతిన్నప్పటికీ,

అక్కడ ఫారెస్ట్ ఇంకా వుంది కాబట్టి ప్రతి సంవత్సరం వెయ్యి మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అవుతోంది . నల్లమల ఫారెస్ట్ ఏరియాను చూస్తే, కర్నూలుజిల్లాలో బాగానే వుంది గాని, మహబూబ్‌నగర్ జిల్లాలో తగ్గిపోయింది. దానివల్ల రెయిన్‌ఫాల్ తక్కువగా అక్కడ నమోదవుతోంది . వరల్డ్‌బ్యాంకు నిధులతో ఒక ప్రాజెక్టు కంప్లీట్ చేయబోతున్నాం, అదేమాదిరిగా చాలాసార్లు ఈ హౌస్‌లో కూడా చెప్పాను, ఫారెస్ట్ ఏరియాను ఇంప్రూవ్ చేసుకోవలసిన అవసరం వుంది.

ఉ.9.40

ఆ విధంగా మీరు చెప్పినట్లు కొంతమంది స్మగ్లర్లు ఉన్నారు కాబట్టి ఈ సంవత్సరం ఫారెస్ట్ ఏరియాలో ఎక్కడ కూడా ట్రీ ఫెల్లింగ్‌కు చెట్లు కాపాడడం కోసం ఏజ్డ్ చెట్లు ఆపివేసి ఎంట్రెన్సు లేకుండా చేయడం జరిగింది. డిపార్ట్‌మెంట్ రెవిన్యూ రిసోర్సెస్ సమీకరించుకోవాలని రు.40కోట్లు, రు.50కోట్లు ఆదాయం కూడా వస్తుంది. కాబట్టి చెట్లను కొట్టడానికి ఫారెస్టు లోపల ఉండే వాటికి ఒకసారి పర్మిషన్ ఇస్తే, లారీలు , కార్లు అన్నీ లోపలికి పోతాయి. మీకు రు.40కోట్లు ఆదాయం వస్తుందేమో కాని, కొన్ని వందల కోట్ల రూపాయల విలువ చేసే చెట్లు కొట్టుకుపోతారని, స్మగ్లర్లకు ముందే దారి ఇచ్చినట్లు అవుతుందని, వద్దని చెప్పి కంట్రోల్ చేశాము. అదే విధంగా రు.325కోట్లు ఖర్చు పెట్టి ఎపిఫారెస్ట్రీ ప్రాజెక్టే కాకుండా, 6602 వనసంరక్షణ సమితులున్నాయి. ఇవి బ్రహ్మాండంగా పని చేస్తున్నాయి. పదహారు లక్షల హెక్టార్లలో , నలభై లక్షల ఎకరాలలో ఈ వన సంరక్షణ సమితులు పనిచేస్తున్నాయి. వీటి వల్ల అడవుల మీద వత్తిడి తగ్గింది. చెట్లు బాగా పెట్టారు. దీని వాటర్ షెడ్ డెవలప్‌మెంట్ పెట్టాము. దీని వల్ల గ్రౌండ్ వాటర్ పెరిగింది.

గవర్నమెంట్ ఆఫ్ ఇండియా లెక్కల ప్రకారం భారతదేశంలో నే , ఒక్క ఆంధ్ర రాష్ట్రంలో నే గ్రీన్ కవరేజి పెరిగిందని, ఏ రాష్ట్రంలో కూడా ఇంత పెద్దయెత్తున పెరగలేదని తెలియచేస్తున్నాను. ఆంధ్ర రాష్ట్రంలో ఫస్ట్‌టైమ్ చరిత్రలో మూడువేల లక్షల మెట్రిక్‌టన్స్ హెక్టార్లలో సీడ్స్ ప్రొక్యూర్ చేసి అడవులలో వేశాము. ఆ విధంగా చాలా తక్కువ ఖర్చుతో మనం వేశామని తెలియచేసుకుంటున్నాను. ప్రతి సంవత్సరం 28కోట్ల చెట్లను పెంచే కార్యక్రమం పెట్టుకున్నాము. నాబార్డ్ ద్వారా అటవీ ప్రాంతాలలో వాటర్ షెడ్ డెవలప్‌మెంట్ ట్రీట్‌మెంట్ ఇవ్వాలని, అదే విధంగా ప్రొక్లెయిన్స్ పెట్టి కంటూర్ ట్రెంచెస్ కట్టాము. పై ప్రాంతాలలో కంటూర్ ట్రెంచెస్, స్టెయిడెడ్ ట్రెంచెస్ కట్టాము. ఎక్కడికక్కడ వాటర్ ఇవ్వడం కోసం ఎన్నో స్ట్రక్చర్స్ కట్టడం జరిగింది. అవి కూడా జరుగుతున్నాయి. మొన్ననే నాబార్డు తో మాట్లాడి రు.50కోట్ల ప్రపోజల్స్ పంపించాము. రు. 20కోట్లు డబ్బులు ఇచ్చారు. ఇంకా రు.30కోట్లు లేదా రు.40కోట్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. వానా కాలం వస్తుంది కాబట్టి నిలపకుండా కంటిన్యూగా అడవీ ప్రాంతాలలో స్టెయిడెడ్ ట్రెంచెస్ కాని స్ట్రక్చర్స్ అన్ని కట్టి ముందుకు వెళ్లమని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాము. ఈ రోజు ఫారెస్ట్ ఏరియా అంతా డబ్బులు కొరత లేకుండా ప్రొటెక్ట్ చేయాలని చూస్తున్నాము. పశువులు ఈజీగా దూరకుండా ఉండాలని పెద్ద ట్రెంచెస్ పెట్టుకున్నాము. దీని వల్ల చాలా ప్రొటెక్షన్ ఉంటుందని తెలియచేసుకుంటున్నాను. అడవులలో విపరీతంగా ఫైర్ చేస్తున్నారు. కొంతమంది కావాలని, కొంతమంది ఫ్యాన్సీగా తగలపెడుతున్నారు. అలా చేస్తే పశువులకు గడ్డి బాగా వస్తుందని తగులపెడుతున్నారు. దాని పైన యాక్షన్ తీసుకుంటున్నాము. ప్రివెంటివ్‌గా మెజర్స్ కూడా తీసుకున్నాము. రాబోయే రోజులలో వాతావరణ సమతౌల్యాన్ని కాపాడడం కోసం అవసరమైతే వరల్డ్ బ్యాంక్ ద్వారా రు.500కోట్లు కాని రు.1000కోట్లు ఇంకో ప్రాజెక్టు కోసం తయారు చేస్తున్నాము. అదే 6,7 సంవత్సరాలలో తయారు చేసుకొని ఆంధ్ర రాష్ట్రములో వాతావరణ సమతుల్యం కోసం, ఫారెస్ట్ ప్రొటెక్ట్ చేయడం కోసం అనేక కార్యక్రమాలు చేస్తున్నాము. ప్లాంటేషన్ ప్లెయిన్ ఏరియాలో కూడా పెడుతున్నాము. ఈ సంవత్సరం 28కోట్ల చెట్లు పెంచాము. దానిని 50కోట్ల వరకు పెంచాలని అనుకుంటున్నాము. కొంతమంది ఫోటోల కోసం, హాబీల కోసం పెట్టడం జరుగుతుంది. అవన్నీ పోవాలి. అందుకే, ఎక్కడైతే కాంపౌండ్ వాల్, ఫెన్సింగ్ ఉంటుందో అక్కడే ఎక్కువ చెట్లు పెట్టమని చెప్పాము. జిఐఎస్‌లో బుక్ చేయమని చెప్పాము. మీరు కావాలంటే, మీ మీ ఏరియాలలో ఎన్ని చెట్లు పెట్టారో, మీ నియోజక వర్గాలలో ఎన్ని చెట్లు పెట్టారో మీరు వెరిఫై చేయండి. లేదంటే ఆ కన్సర్న్డ్ అధికారుల పైన యాక్షన్ తీసుకోవాలని అనుకుంటున్నాము. ఆ విధంగా ఎన్నో కార్యక్రమాలు పెట్టుకొని ముందుకు పోతున్నాము.

నీప్లెయిన్ ఏరియాలలో ఫారెస్టు వారు చేయలేరు కాబట్టి కలెక్టర్ ఆధ్వర్యంలో పెడుతున్నాము. ఇదే సమావేశంలో నీరు – మీరు గురించి ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్ట్ చేయడానికి ఒక బిల్ తేవాలని అనుకుంటున్నాము. చెట్లు ఏ విధంగా కాపాడుకోవాలని, గ్రౌండ్ వాటర్‌ను ఏవిధంగా పెంచుకోవాలనే విషయాలు బిల్‌లో తీసుకురావాలని అనుకుంటున్నాము. ఈ బిల్ ఈ సెషన్‌లో వస్తుంది. దీని మీద అందరూ చర్చించి సజెషన్సు ఇస్తే, ముందుకు పోతామని తెలియచేస్తున్నాను.ఈ సందర్భంగా మేకలు, పశువుల గురించి ఆలోచించాలి. పశువులు కొంతవరకు బెటర్. కాని మేకలన్నీ అడవులలోకి పోతే అడవులుండవు. ఎన్ని కోట్లు ఖర్చు పెట్టినా, ఈ బాధలు తప్పవు. అందుకని రాష్ట్రం మొత్తం అప్పీల్ చేస్తున్నాను. వారిని రీహాబిలిటేట్ చేద్దాము. వారికి కూడా వేరే వృత్తి కల్పిద్దాము. గొర్రెలు, పశువులు పెంచుకునే విధంగా రిహాబిలిటేట్ చేసి, అడవులను కాపాడుకోవలసిన బాధ్యత మన మీద ఉందని తెలియచేసుకుంటున్నాను. ఈ కార్యక్రమంలోనే ముఖ్యంగా అనంతపూర్, మహబూబ్‌నగర్ జిల్లాలలో చాలా భయంకరమైన పరిస్థితి ఉంది. అడవులలో ఒక్క చెట్టు కూడా లేదు. అనంతపూర్‌లో ప్లెయిన్ లాండ్స్‌లో ఒక గట్టు కూడా ఉండదు. వర్షపు నీరు వస్తే నీళ్లన్నీ సముద్రంలోకి వెళ్లి పోతాయి తప్ప ఒక్క డ్రాప్ కూడా భూమిలో ఇంకే పరిస్థితి లేదు. ఇలా ఉంటే చాలా కష్టమై పోతుంది. ఎమ్.ఎల్.ఎ.లు కూడా దీనికి బాధ్యత తీసుకోవలసిన అవసరం ఉంది. మీ మీ నియోజక వర్గాలలో ఒక సామాజిక బాధ్యతగా తీసుకొని చెట్లు నాటే కార్యక్రమం చేపడితే గ్రౌండ్ వాటర్ పెరుగుతుంది. అదే మాదిరిగా వర్షపు నీరు సముద్రంలోకి వెళ్లకుండా ఎక్కడికక్కడ భూగర్భజలాలుగా మారే అవకాశం ఉంటుంది. దీని గురించి మీరందరూ ఆలోచించాలి. ఆ విధంగా మీరు సజెషన్సు ఇవ్వండి. దీనిని భారీయెత్తున చేయాలని చూస్తున్నాము. ఆ విధంగా ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయవలసిన అవసరం ఉంది. ఈ హౌస్‌లో ఉండే శాసనసభ్యులందరూ గట్టిగా పనిచేస్తే నాలుగు సంవత్సరాలలో ఈ రాష్ట్రంలో వాతావరణాన్ని సమతుల్యం చేసే అవకాశం ఉంది. ఆ విధంగా ఒకసారి చెట్లు పెడితే ఐదారు సంవత్సరాలలో బాలెన్స్ చేసుకోవచ్చు. ఇక్కడ రాజకీయాలకు అతీతంగా ఆలోచించి ముందుకు పోవలసిన అవసరం ఉంది. ఆ విధంగా మీరందరూ సూచనలు ఇవ్వండి. ఆ సూచనలను దృష్టిలో పెట్టుకొని అమలు చేయడంలో ముందుకు పోతామని తెలియచేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మేడమ్ స్పీకర్: మీ సూచనలన్నీ వ్రాసి పంపించండి.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి(పులివెందుల): అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు గవర్నమెంటల్ ఎఫర్ట్స్ గురించి చాలా సుదీర్ఘమైన ఉపన్యాసం ఇచ్చారు. మరచిపోకుండా రాజకీయాలు చేయవద్దని అన్నారు. మేము మాట్లాడిన ప్రతి మాట కూడా రాజకీయమే మాట్లాడుతామని ఆయన ప్రగాఢమైన విశ్వాసం .

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు: నేను ప్రతిపక్షాలకు అప్పీల్ చేశాను. మరల స్టార్ట్ చేయడమే రాజకీయాలు చేస్తూ , రాజకీయాలు చేయవద్దని మాట్లాడానని రాజకీయాలు చేస్తున్నారు.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి: అబ్బబ్బ, ఆయనకు గుమ్మడి కాయల దొంగ సామెత వర్తిస్తుంది. రాత్రంతా గుమ్మడి కాయలు మోసి, గుమ్మడి కాయల దొంగంటే భుజాలు తడుముకుంటున్నారు. ముఖ్యమంత్రిగారు గవర్నమెంటల్ ఎఫర్ట్స్ గురించి చాలా చెప్పారు. 1994 వ సంవత్సరంలో జగన్మోహన్‌రావుగారు ఫారెస్ట్ మినిస్టర్‌గా ఉన్నారు. ఆయన సమయంలో వరల్డ్ బ్యాంక్ లోన్ రు.363కోట్లు సక్రమంగా వినియోగం అయింది. గత ఐదు సంవత్సరాలలో. దానివల్ల ఫారెస్ట్ కవరేజ్ బాగా పెరిగింది. ప్రతి సంవత్సరం దేశంలో ఎక్కడా లేని విధంగా మూడు వేల మెట్రిక్ టన్నులు సీడ్ ఫారెస్ట్ అంతా చల్లుతున్నారు.

ఉ.9.50

ఆయన చెప్పినట్లుగా మేకలు తినేస్తున్నాయి అంటారు కాబట్టి మేకలు లేకుండా చెయ్యాలి.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః ఏదో రాజకీయం చేస్తున్నారని అంటున్నారు. మేకలు ఎక్కడుంటే అక్కడ ఫారెస్ట్ ఉండదు. మేకలు చెట్లను తింటాయి. దీనిపై మనందరం ఒక నిర్ణయానికి రావాలి. రాజశేఖర రెడ్డిగారు ఫ్యామిలీ ప్లానింగ్‌లో చాలా వరకూ సహకరించారు. వాతావరణాన్ని కాపాడడానికి కూడా తప్పకుండా సహకరిస్తారని ఆశ ఉంది. మేకల మీద రాజకీయం వద్దు. కొందరు మేకల మీద కూడా రాజకీయాలు చేస్తున్నారు. వద్దు. కలసి, మంచి కార్యక్రమాలను చేద్దాము.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః మేకలు ఫారెస్ట్‌లోకి పోతే ఫారెస్ట్ దెబ్బ తింటుందనే విషయంలో నాకు అభ్యంతరం లేదు. మేకలు గల వారికి ఆల్టర్‌నేటివ్‌గా గొర్రెలు లేదా మరొకటి ఏర్పాటు చేసే కార్యక్రమం చేయడం మంచిది. 'నీరు-మీరు' కార్యక్రమం పెట్టి, ట్రెంచెస్ తీయించారు. పర్క్యులేషన్ ట్యాంకులు పెట్టారు, కొన్ని చోట్ల చెక్‌డ్యామ్‌లను పెట్టారు. దీనిలో చాలా అవినీతి జరిగింది. చెక్‌డ్యామ్‌ల కంటే కూడా ట్రెంచెస్ కార్యక్రమం చాలా ఎఫెక్టివ్‌గా ఉంది. దాంతో పాటు స్ట్రెయిన్స్‌లో సోక్‌పిట్స్ పెట్టాలి. అంతే కానీ ఊర్లలో ప్రతి ఇంటి వద్ద పెడితే లాభం ఉండదు. ఫారెస్ట్‌లో, అవుట్‌సైడ్ ఫారెస్ట్‌లో, స్ట్రెయిన్స్‌లో సోక్‌పిట్స్‌ను బావుల్లా పెడితే బాగుంటుంది. దానిలో ఇసుక వంటివి నిలబడినా అది కూడా మంచి సోకేజ్ ఏరియా అవుతుంది. గవర్నమెంట్ ఎఫర్ట్స్ చెయ్యాలి. ఎంత చేసినా, చేసిన దానిలో 10 శాతం సక్సెస్ అయితే బాగానే అయినట్లు. దాంతో పాటు ప్రయివేట్ ఎఫర్ట్స్‌ను ఎందుకు ఎంకరేజ్ చెయ్యకూడదు? మహబూబ్‌నగర్, నల్గొండ, రాయలసీమ ప్రాంతాలలో, డ్రౌట్ ప్రోన్ ఏరియాస్‌లో

(అంతరాయం)

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి(మడకసిర): అనంతపూర్ విషయం చెప్పండి

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అనంతపూర్ జిల్లాలో అన్ని చోట్ల కంటే ఎక్కువ కరువు ఉందని, దానిని మరచిపోయారని, రాజశేఖర రెడ్డిగారికి గుర్తు చేస్తున్నారు.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః నిజంగా ఇప్పుడు ముఖ్యమంత్రిగారు రాజకీయం చేస్తున్నారు.

ప్రత్యేకించి ప్రయివేట్ ఎఫర్ట్స్ చెయ్యవలసిన అవసరం ఉంది. మా ప్రాంతంలో డ్రౌట్ ప్రోన్ ఏరియాస్‌లో, ఆర్చేడ్స్ - ఆరెంజ్, నిమ్మ,సపోట వంటి తోటలను కష్టపడి వేస్తున్నారు. నానా కష్టాలు పడి, 5, 6, 7 సంవత్సరాల పాటు పెంచినా, ఫ్రూట్ సీజన్ వచ్చేసరికి ఒక సంవత్సరం వర్షాలు పడకపోయినా ఎండిపోతున్నాయి. నీమ్ కల్టివేషన్ మీద అమెరికా నుండి ఇండియా వరకు బాగా రీసెర్చిలు జరుగుతున్నాయి. నీమ్ సీడ్ గురించి కొందరు సైంటిస్టులు చెబుతున్నారు. నీమ్ ప్లాంటేషన్‌లో ప్రతి సంవత్సరానికి రు. 20 వేలు కనీసం ఆదాయం వస్తుంది – ఇది సీడ్‌లో మాత్రమే. నీమ్ ప్లాంటేషన్, టామరిన్ ప్లాంటేషన్ ఫారెస్ట్ అథారిటీస్ ప్రయివేట్ ల్యాండ్స్‌లో పెంచడానికి ఇన్‌సెన్టివ్స్‌ను కోఆపరేటివ్ బ్యాంకుల ద్వారా ఇప్పించాలి. ఈ బ్యాంకులు ఇటువంటి వాటికి లోన్స్ ఇవ్వవు. వీటిని పెంచడానికి 7 సంవత్సరాల నుంచి 10 సంవత్సరాలు పడుతుంది. దీనికి కావలసిన విధంగా లోన్స్‌ను రైతులకు ఇచ్చి, పెంచే అవకాశం ఇస్తే, ఎంతో కొంత పెంచుకునే అవకాశం ఉంటుంది. చిన్న రైతు 5 ఎకరాలలో, 10 ఎకరాలలో వేసినా, డ్రౌట్ ఏరియాలలో, డ్రౌట్ సీజన్‌లో కూడా, రెండు, మూడు సంవత్సరాలు వర్షాలు పడకపోయినా ఎండిపోవు. కనుక కోఆపరేటివ్ బ్యాంకులతో మాట్లాడండి. నీమ్‌ను ఫారెస్ట్ అథారిటీస్ పెంచే అవకాశం ఇవ్వండి. దానికి ఫైనాన్షియల్ అసిస్టెన్స్ ఇవ్వండి. ఇటువంటివి జనరల్‌గా పెద్దగా ఉపయోగించని ల్యాండ్స్‌లో పెడతారు. ఇటువంటివి ఇంకా ఎక్కువగా కల్టివేట్ చెయ్యడానికి ల్యాండ్ సీలింగ్ ఎగ్జెంప్షన్‌ను తీసుకువస్తే బాగుంటుంది. ఆలోచించండి. ఆ ప్రాంతాలలో ల్యాండ్ సీలింగ్ ఎగ్జెంప్షన్

ఇవ్వాలి. కర్నాటకలో ప్లాంటేషన్‌కు ల్యాండ్ సీలింగ్ ఎగ్జెంప్షన్‌ను ఇచ్చారు. అటువంటి ఆలోచన ఇక్కడ కూడా చేసి,ఈ రకమైన ప్లాంటేషన్‌కు సీలింగ్ ఎగ్జెంప్షన్ ఇవ్వాలి. అప్పుడు ఎన్విరాన్‌మెంట్ బెటర్ అయ్యే అవకాశం ఉంటుంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః అధ్యక్షా, ఈ పర్టిక్యులర్ సబ్జెక్ట్ గత సమావేశాలలో కూడా వచ్చినప్పుడు ముఖ్యమంత్రిగారు మేకలకు ఆల్టర్‌నేటివ్ ప్రపోజల్ గురించి చెప్పారు. అప్పటి నుంచి ఇప్పటి వరకూ ఆ ప్రపోజల్ ఏమయిందో తెలియదు. ఆ సమావేశాలలో వచ్చి, తరువాత ఇప్పుడు ఈ సమావేశాలలో మాట్లాడుతున్నామా? రెండోది, అనంతపూర్, మహబూబ్‌నగర్ ప్రాంతాలలో చిన్న చెట్టును కూడా ఉంచకుండా కొట్టేస్తున్నారని అన్నారు. ఈ రకంగా కొట్టేసిన వారు దానిని ఎక్కువగా వంటకు వాడుతున్నారు కనుక ఈ రెండు జిల్లాలలో దీపం పథకం క్రింద అదనంగా స్టౌలను ఇస్తారా? అప్పుడు చెట్లు కొట్టకుం డా ఉంటారు.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, గత సమావేశాలలో గౌరవ ముఖ్యమంత్రిగారు దీని గురించి చెప్పారు. గాజుమేడలో కూర్చుని రాయి వేస్తే ఎట్లా ఉంటుంది? మేకల విషయం రాజకీయం చేస్తున్నారని వారన్నారు. ఆల్టర్‌నేటివ్ స్టెప్స్ తీసుకునే విషయంలో చెప్పారు. అసలు పర్యావరణాన్ని నాశనం చేసే వారు ఎవరు, ఎంత చేస్తున్నారు, దేని కోసం ఇబ్బంది పెట్టవలసి వస్తున్నది అనేది ముందుగా ఆలోచించాలి. మేకలు ఉండడం వల్ల నాశనం అయింది అంటే, మేకలు అప్పుడూ ఉన్నాయి. పర్యావరణం అప్పుడూ ఉంది. చరిత్ర చూడాలి. ముఖ్యమంత్రిగారు కంప్యూటర్‌ను చూడవచ్చు.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్ః కూర్చోండి, దివాకర రెడ్డిగారూ చెప్పండి.

శ్రీ జె.సి. దివాకర రెడ్డిః ముఖ్యమంత్రిగారు సలహాలు కోరుతున్నారు. గత శాసన సభలో ఈ విషయంలో ఒకసారి చర్చ జరిగింది. ఆ నాడు స్పష్టంగా చెప్పాము. మధ్య తరగతి కుటుంబాల వారికి పైన ఉండే వారికి, ఆ పైన ఉండే భూస్వాములకు సంబంధించి చట్టాన్ని తెండి. వారి భూములలో ఇంత ఏకరేజ్ లో ఇటువంటి పెద్ద చెట్లను పెంచాలని చెప్పండి. సబ్సిడీ ఇవ్వాలని కూడా చెప్పాము. ఆ చట్టాలను ఆలోచించే ప్రతిపాదన ఉందా? చెప్పాలి.

శ్రీ జి. జయపాల్ యాదవ్(కల్వకుర్తి)ః అధ్యాక్షా, నిరంతరం కరువుతో ఉండేది మహబూబ్‌నగర్ జిల్లా. ఈ రోజున అడవులు నశించిపోతున్నాయి. ముఖ్యమంత్రిగారి నిర్ణయం వల్ల ప్రతి సంవత్సరం కూడా కొన్ని కోట్ల మొక్కలను పెంచుతున్నారు. పర్యావరణాన్ని కాపాడడానికి ప్రభుత్వం ప్రతి సంవత్సరం చెట్లను పెంచుతున్నది. అదే విధంగా 3 వేల ఎకరాలలో గడ్డి విత్తనాలను చల్లుతాము అన్నారు. మంచిదే. వాతావరణ సమతుల్యాన్ని కాపాడడానికి, కరువు జిల్లా అయిన మహబూబ్‌నగర్ జిల్లాకు సకాలంలో వర్షాలు వచ్చి, కరువు నివారణకు గాను పనికివచ్చే ఈ చర్యలు తీసుకున్నందుకు ముఖ్యమంత్రిగారిని నేను అభినందిస్తున్నాను. చెట్లను మేకలు తింటున్నాయని అన్నారు. వాటి స్థానంలో వారికి గొర్రెలు యూనిట్స్‌ను ఇస్తే వారికి జీవనోపాధి కలుగుతుంది. ముఖ్యమంత్రి గారు దీని గురించి ఆలోచించాలి. మరొక విషయం . ఎత్తు ప్రదేశాలలో, కొండలు వంటి చోట కాంటూర్ ట్రెంచెస్ వర్క్ చాలా ప్రయోజనం కలది. పెద్ద పెద్ద ప్రాజెక్టులు ఎప్పుడు వస్తాయో కానీ దీని వల్ల భూగర్భ జలాలు వచ్చే అవకాశం ఉంటుంది. మహబూబ్‌నగర్ జిల్లాలో వీటిని పెద్ద సంఖ్యలో టేకప్ చేసి కాంటూర్ ట్రెంచెస్‌ను అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ ద్వారా లేదా ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ ద్వారా సాయిల్ కన్‌సర్వేషన్ చేయించి, టేకప్ చేసి మహబూబ్‌నగర్ జిల్లాను కరువు నుంచి కాపాడాలని కోరుతున్నాను.

ఉ.10.00

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః  అధ్యక్షా, గత శాసన సభలో కూడా ముఖ్యమంత్రిగారు రెండు గంటలు ఇంటరప్ట్ అయి, చెట్లు పెంచే విషయంలో చాలా సుదీర్ఘంగా మాట్లాడారు.  వారి దృష్టికి కొన్ని విషయాలు తెస్తున్నాను.  దీని విషయంలో రెండు గంటల పాటు ప్రత్యేక చర్చ పెడితే బాగుంటుంది. ఇది చాలా ముఖ్యమైనది.  ఈ సెషన్‌లోగా పెట్టండి.  చాలా విషయాలు ఉన్నాయి. గ్రౌండ్ రియాలిటీస్ చూడాలి. రోడ్డు ప్రక్కన ప్లాంటేషన్ అవెన్యూస్ అంటున్నాము.  అక్కడ చాలా డబ్బు ఖర్చు చేస్తున్నారు. చాలా ఫెయిల్ అవుతోంది. టాలర్ ప్లాంట్స్ ఇవ్వకపోవడం వల్ల, ఫెన్సింగ్ లేకపోవడం వల్ల ఫెయిల్ అవుతున్నాము. నా నియోజక వర్గంలో 600 కి. మి. రోడ్డు ఉంటే, 125 కి. మి. లెంగ్త్‌లో ప్లాంటేషన్ తీసుకున్నారు.  ప్రయివేటు వారు, ఇండస్ట్రియలిస్టులు, వాలంటరీ ఆర్గనైజేషన్స్ ఉన్నాయి.  వాటర్ షెడ్స్ కార్యక్రమాలు చేశాము.  4 నుండి 5 అడుగుల ఎత్తు గల చింత, వేప చెట్లను కర్నాటక నుంచి తెచ్చి, ఫ్రీగా ఇచ్చారు.  వాటరింగ్ చేసుకోమన్నారు.  రెండు సంవత్సరాల నీరు పొయ్యాలి.  రైతులు తీసుకున్నారు.  చాలా సక్సెస్ అయింది.  అక్కడకు ఫారెస్ట్ మంత్రిగారిని పంపండి.  చాలా బాగా ఉంది.  ఫారెస్ట్ మినిస్టర్‌గారికి, విత్ డ్యూ రెస్పెక్ట్స్ చెబుతున్నాను.  ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌కు ఇచ్చిన నాలుగు రోడ్లకు సంబంధించి ఫెయిల్ అయింది.  రైతులకు ఇచ్చింది బాగా ఉంది. మిగతా వారికి ఇచ్చినవి బాగా సక్సెస్ అయినాయి.  సంవత్సరానికి 20 కోట్ల చెట్లు అన్నారు.  విత్ డ్యూ రెస్పెక్ట్స్ టు చీఫ్ మినిస్టర్, 20 కోట్లు పెట్టి 15 సంవత్సరాలు పెంచారు.  వాస్తవాలు చెబుతున్నాను.  ఇప్పుడు 2 లక్షల చెట్లు కూడా లేవు.  చెట్ల సంఖ్య కాదు, వాటి సక్సెస్ రేటును చూడాలి. అది ముఖ్యం . అందరినీ ఇన్‌వాల్వ్ చెయ్యాలి.  ఎం .ఎల్.ఎలను మాత్రమే కాదు, ప్రతి ఒక్కరు కావాలి.  ఈ రోజున వి.ఎస్.ఎస్ లో కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు.

మేడమ్ స్పీకర్ః  ముగించండి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డిః ముఖ్యమంత్రిగారు శ్రద్ధగా నోట్ చేసుకుంటున్నారు. చెప్పనివ్వండి.  వి.ఎస్.ఎస్‌లో ఒక్కొక్క దానికీ రు. 9 లక్షలు ఇస్తున్నారు.  దానిలో రు.50 లక్షలు, రు. 1 లక్ష కూడా ఖర్చు చెయ్యడం లేదు. తినేస్తున్నారు.  కర్నాటకలో ఫారెస్ట్ చుట్టూ ట్రెంచెస్ పెట్టారు.  7, 8 అడుగుల వరకూ వెడల్పుతో, 5, 6 అడుగుల లోతుతో తీస్తున్నారు.  పశువులు పోవు. కలప దొంగతనం చేసే అవకాశం ఉండదు.  పడిన వర్షం కూడా పర్క్యులేట్ అయ్యే అవకాశం ఉంటుంది.  కర్నాటకలో 80 నుండి 9౦ శాతం వరకూ కంప్లీట్ చేశారు.  ప్రత్యేకంగా దీనిని ఒక ప్రాజెక్టుగా తీసుకుని ఫారెస్ట్ ఏరియాలలో ట్రెంచెస్ ఏర్పాటు చెయ్యాలి. టైంబౌండ్ ప్రోగ్రాం పెట్టుకుని చెయ్యాలి.  మేకల గురించి చెప్పారు.  చాలా మంచిదే. నేను ఆ వృత్తికి సంబంధించిన వాడినే. నాకు తెలుసు.  నేను ఆ శాఖ మంత్రిగా ఉండగా, కేంద్రం నుంచి రు. 2 కోట్లు అనంతపురం జిల్లాకు మేకల నివారణకు తెచ్చాము. 1994లో శాంక్షన్ అయింది. 1995-96 తరువాత ఇంప్లిమెంటేషన్‌కు వస్తే, దురదృష్టం, దానిని డైవర్ట్ చేశారు.

మేడమ్ స్పీకర్ః ఇంకా ఎంత టైం తీసుకుంటారు?

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః  చాలా ముఖ్యమైనది.  చెప్పనివ్వండి.  రాష్ట్రమంతా ఒక్కసారిగా చెయ్యలేరు.  ముందు అనంతపురం జిల్లాను తీసుకోండి.  మేము సపోర్ట్ చేస్తాము.  కోఆపరేట్ చేస్తాము.  మేకలకు బదులుగా వారికి గొర్రెలను ఇవ్వండి. ఒక మేకను రీప్లేస్ చేస్తే, అడిషినల్‌గా రు. 300 లేదా రు. 400 వేసయినా సరే, మేలు రకం గొర్రెలను ఇస్తామని చెప్పండి.  రు. 2 కోట్లను డైవర్ట్ చేశారు.  ఇంకా రు. 10 లక్షలు ఉంది.  దానినయినా ఒక మండలానికి ఇవ్వండి.  మనం రాజకీయాలకు అతీతంగా కోఆపరేట్ చెయ్యాలి. వాలంటరీ ఆర్గనైజేషన్స్‌కు కోట్లాది రూపాయల డబ్బు వస్తుంది.  చెట్లు పెంచడానికి ఎన్.జి.వొల నుంచి వస్తుంది.  నాకు తెలిసి ఈ రాష్ట్రంలో ఇది వరకు 5౦ నుంచి 60 చెట్లను పెంచడానికి వాలంటరీ ఆర్గనైజేషన్ వారికి ఇచ్చారు.  ఒక్క చెట్టు కూడా పెరగడం లేదు.  ఢిల్లీ నుంచి కానీ విదేశాల నుంచి కానీ వారికి ఎంతో డబ్బు వస్తుంది. కలెక్టర్లకు కూడా తెలియదు. వాటికి ఆడిట్ లేదు.  మొత్తం తింటున్నారు.  వాస్తవానికి గవర్నమెంటు డబ్బు ఖర్చు పెట్టక్కర లేదు.  వారికి వచ్చే డబ్బే నిజంగా

ఖర్చు చేస్తే, సక్సెస్ చెయ్యవచ్చు. మా ప్రాంతంలో లక్షల, కోట్ల రూపాయలు తింటున్నారు. మానిటర్ చెయ్యడానికి ఒక సెపరేట్ సెల్‌ను పెట్టాలి. డబ్బు లేక కాదు, ఇంప్లిమెంటేషన్‌లో ఫెయిల్ అవుతున్నారు. దేశంలోనే అతి తక్కువ వర్షపాతం గల వాటిలో. రాజస్థాన్‌లో జైసల్మేర్‌లోఅతి తక్కువ వర్షపాతం ఉంది. తర్వాతది అనంతపూర్. అక్కడ చెట్లు బాగా పెంచుతారు. అట్లాగే అనంతపూర్‌లో కూడా చెట్లు పెరిగే అవకాశం –ఉంది. ఇటువంటి చోట సెపరేట్‌గా స్కీం పెట్టండి. మహబూబ్‌నగర్‌లో, అనంతపూర్‌లో పైలెట్ ప్రాజెక్టును తయారుచెయ్యండి. అందరం శ్రమ పడదాము. టైంబౌండ్‌గా తీసుకోండి. లాస్ట్ టైం అనుకున్నాము కానీ ఇంప్లిమెంట్ కాలేదు. 3 వందల లారీల సీడ్ చల్లాము అన్నారు. మాకూ తెలుసు, వారికీ తెలుసు. అధికారుల కాకిలెక్కలు అవి. జానెడు కూడా పెరగలేదు. కర్నాటకలో 6 అడుగులు 7 అడుగుల ఎత్తుకి తగ్గకుండా చెట్లు పెంచుతారు. అంతకు తక్కువ పెంచరు. ఒక సంవత్సరం వదిలిపెట్టండి. చిన్న చెట్లు ఇవ్వకండి. తరువాత సంవత్సరం 5 అడుగులు, 6 అడుగులకు తక్కువ లేకుండా చెట్లు పెంచండి అని చెప్పండి. అనంతపూర్, మహబూబ్‌నగర్ జిల్లాల సభ్యులను పిలవండి. మేము చర్చిస్తాము. కాంప్రెహెన్సివ్‌గా ఫులప్ చెయ్యండి. వాలంటరీ ఆర్గనైజేషన్స్‌కు డబ్బు చాలా ఉంది. ఇండస్ట్రియలిస్టులు ఉన్నారు. అందరూ కలిసి చెయ్యాలి. చట్టాన్ని తెచ్చే అవసరం ఉంది.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః వారు మంచి పాయింట్స్ చెబుతున్నారు.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః చివరిగా ఒకటి. రోడ్ల ప్రక్కన చెట్లను పెంచుతారు. కర్నాటకలో ఆ విధంగా పెంచిన చెట్లను రైతులకు పట్టాలుగా ఇచ్చింది. పెద్ద పెద్ద చెట్లను ఆ రకంగా ఇచ్చారు. దాని వల్ల ఆ చెట్లను నరకడం ఆపేశారు. ప్రభుత్వం చెట్లు అయితే నరుకుతారు. స్వంతం అయితే ఆ ధైర్యం చెయ్యరు. కనుక మన వద్ద కూడా రోడ్ల ప్రక్కన గల చెట్లను వారికి పట్టాలుగా ఇవ్వండి. నీరు పోసి,పెంచే కార్యక్రమం చెయ్యండి. వాలంటరీ ఆర్గనైజేషన్స్‌కు కానీ ఎవరికయినా ట్రీ పట్టాలను ఇవ్వండి.
ఉ.10.10

వారికి మీరు ట్రీ పట్టా ఇస్తామని చెప్పండి. దయచేసి ఇక్కడ ఉన్నచెట్లు వారికి అప్ప చెప్పండి. ఆ చెట్లు నరక వద్దు మీ స్వంత చెట్ల మాదిరి ఇంటరెస్టు తీసుకోమని చెప్పండి. ఆ చెట్టు నీదే అని చెప్పండి. ఈ రోజు కర్నాటకలో ఆ విధంగా తీసుకు వచ్చారు. మీరు కూడా ఆ విధంగా తీసుకు రండి. ఒక పథకంతో రండి. ఈ రోజు రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని రోడ్లు రాబోయే 5 సంవత్సరాలలో గ్రీన్ చేస్తాము అని చెప్పి అవన్ని తీసుకు రండి. రైతులను ఇన్వాల్వ్ చేస్తేనే ఈపని సక్సెస్‌ఫుల్‌గా అవుతుంది అని మనవి చేస్తున్నాను.

శ్రీ డి. నాగేందర్(ఆసిఫ్‌నగర్):– మేడమ్,

(అంతరాయం)

డా. ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి:– మేడమ్, నేను ఆ వివరాలకు పోవడం లేదు. ఇవ్వాళ వాతావరణం బయట సమతుల్యంగా ఉన్నదో, లేదో నాకు తెలియదు కానీ, అసెంబ్లీలోని వాతావరణం చక్కగా సమతుల్యంగా ఉంది. మంచి పదాలు వస్తున్నాయి. డ్యూ రెస్పెక్ట్ ఇవన్నీ వస్తున్నాయి. ఇదే విధంగా కాపాడాలని రెండు పార్టీల వారికీ చెబుతున్నాను.

శ్రీమతి కె. సురేఖ (శాయంపేట):–మేడమ్, నాకు అవకాశం ఇచ్చినందుకు ముందుగా కతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఇప్పుడు ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ మేకలు అడవులలోకి వెళ్లడం వల్ల అడవులు నష్టపోతున్నాయి అని చెబుతున్నారు. మామూలుగా గొల్లలు ఎవరైతే ఉన్నారో చెరువు గట్ల మీద, కుంటల గట్ల మీద తుమ్మ చెట్లు మేపుకోవడానికి వారికి పూర్వ కాలం

నుంచీ ఆనవాయితీ ఉంది. ఇటువంటి పూర్తి హక్కు వారికి ఉంటుంది. ఈ మధ్యలో నీటి తీరువా సంఘ అధ్యక్షులను పెట్టడం వల్ల ఆ హక్కు మాకూ అనే విషయం మాట్లాడుతూ వారు చెట్లను మేపుకునే కార్యక్రమానికి అడ్డు తగులుతున్నారు. నా కాన్స్టిట్యుయన్సీలో పెద్దాపురం గ్రామానికి సంబంధించి 10 నెలల క్రితం కలక్టరు గారికి పిటిషన్ ఇచ్చాను. వారు పూర్వ కాలం నుంచీ చెట్లు మేపుకుంటున్నారు. దానికి ఆక్షన్ పెట్టించండి, వారికి ఆ చెట్లు అప్ప చెప్పండి అని అడిగితే ఇప్పటి వరకు కూడా ఆర్.డి.ఒ కానీ కలక్టరు గారు కానీ ఎటువంటి చర్యా తీసుకోలేదు. వారు దేనికి బాండ్ అయి ఉన్నారో తెలియదు కానీ ఇటువంటి అవకాశం లేనప్పుడు ఆటోమేటిక్‌గా మేకలను అడవులలోకి తోలుకు పోయే ప్రమాదం ఉంది.

క్లీన్ అండ్ గ్రీన్ పేరుతో స్కూల్స్‌లో అనేక కార్యక్రమాలు చేపడుతున్నారు. ఆ చేపట్టిన కార్య క్రమంలో స్కూల్స్‌లో చెట్లు పెంచిన తరువాత వాటిని గూర్చి శ్రద్ధ వహించడం లేదు. స్కూల్స్‌లో కాంపౌండ్ వాల్స్ కానీ, గేట్లు గానీ లేక, వాటర్ ఫెసిలిటీస్ లేకపోవడం వల్ల ఆ స్కీమ్ ఫెయిల్ అయ్యే అవకాశం ఏర్పడుతుంది. మీరు తప్పకుండా స్కూల్స్‌లో కాంపౌండ్ వాల్స్, గేట్స్ కట్టించండి. వాటర్ ఫెసిలిటీస్ కల్పించండి అని తమరి ద్వారా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. చెట్లు ఎవరైతే గొల్లలు మేపుకోవడానికి పూర్తి అవకాశం ఇచ్చే దానికి ముఖ్యమంత్రి గారు చర్య తీసుకోవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. నాగేందర్:– మేడమ్,

మేడమ్ స్పీకర్:– హైదరాబాదు సిటీలో ఏమి అడవి ఉంది? సిటీలో ఏమి ఉంటుంది?

(అంతరాయం)

శ్రీ డి. నాగేందర్:– బయట వాతావరణం కాదు మేడమ్, ఇక్కడ వాతావరణం మంచిగా ఉండేలా చూడాలి. మెడికల్ వాల్యూ ఉన్న యూకలిప్టస్ చెట్లు ఏవైతే పెడుతున్నామో వాటి గురించి ముఖ్యమంత్రి గారికి చెబుతున్నాను. వీటిని గ్రౌండ్ వాటర్ ఎక్కువ ఉన్న చోట ఎంటర్‌టైన్ చేస్తే బాగుంటుంది. ఈ యూకలిప్టస్ ద్వారా గ్రౌండ్ వాటర్ పోయే ప్రమాదం ఉంది. ఇది మెడిసినల్ వాల్యూ ఉంది. దీని వల్ల పేపర్ ఇండస్ట్రీ పెరుగుతుంది. దీని ద్వారా జిందా తిలిస్మాత్ వస్తుంది.

ఈ జంట నగరాలలో పార్కులు, ప్లే గ్రౌండ్స్ పెట్టడం జరిగింది. కృష్ణా యాదవ్ గారూ, మేమూ చాలా చోట్ల వీటిని ఇనాగురేషన్ చేశాము. దురదృష్టం ఏమంటే పార్క్స్ అండ్ ప్లే గ్రౌండ్స్ ఇనాగురేషన్ వరకే పరిమితం అవుతున్నాయి. ట్రీ ప్లాంటేషన్ పెట్టిన తరువాత దానికి ప్రాపర్‌గా వాటర్ సప్లయ్ లేక ఇవన్నీ ఎండిపోతున్నాయి. పార్క్స్ అండ్ ప్లే గ్రౌండ్స్‌లో చాలా అవకతవకలు జరుగుతున్నాయి. ఇక్కడ సిటీలో వెహికల్స్ వల్ల చాలా పొల్యూషన్ వస్తున్నది. ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ వారు ఈ మధ్య కాలంలో ఈ పొల్యూషన్‌ను కొంత అరికట్టడానికి ప్రయత్నం చేశారు కానీ స్టిల్ కంటిన్యూ అవుతోంది.టోటల్‌గా ట్రీ ప్లాంటేషన్ క్లీన్ అండ్ గ్రీన్ పేరు మీద చాలాచేశారు. కానీ నేను ముఖ్యమంత్రి గారిని కోరేది జంటనగరాలలో కూడా ట్రీ ప్లాంటేషన్‌కు పూర్తిగా సహకరించి చేస్తాము.

మేడమ్ స్పీకర్:– మిస్టర్ అసదుద్దీన్ ఒవైసీ.

శ్రీ డి నాగేందర్:– చాలా ఇంపార్టెంట్ మేడమ్.. ఒవైసీ ఒక్క నిముషం. నన్ను కంప్లీట్ చేయనీ.

మేడమ్ స్పికర్:– ఇంకా ఏమిటి? ఐ హేవ్ గివెన్ యాంపుల్ టైం. కూర్చోండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- ఒవైసీ గారూ, నాగేందర్ గారూ ఒక్క నిముషం. అధ్యక్షా, చాలా మంది సభ్యులు ఈ సబ్జెక్టు మీద సహకరించడం కానీ, తమ ఆవేదన కానీ వ్యక్తం చేశారు. దీని పైన మంచి ఆలోచన చేశారు. నేను ఒక్కటే అడుగుతున్నాను. దీని కంటే మంచి సబ్జెక్టు లేదు. ఇది సీజన్ కూడా. అందరు సభ్యులు ఇన్వాల్వ్ అయితే, రఘువీరా రెడ్డి గారు చెప్పినట్లు చాలా బాగా చేసే అవకాశం ఉంది. ఇంకా చాలా మంది సభ్యులు మాట్లాడాలి అంటున్నారు. నన్ను సమాధానం చెప్పమంటే చెబుతాను. లేకపోతే రేపు టూ అవర్స్ డిస్కషన్‌కు ఎలా చేయగలిగినా మంచి ఇంపాక్ట్ వస్తుంది. ఒవైసీ గారు మాట్లాడాక నేను సమాధానం చెబుతాను. రేపు బిల్ తీసుకు వస్తే ఆ బిల్ డీటెయిల్డ్‌గా డిస్కస్ చేద్దాము.

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి:- ఇంతకు ముందు కూడా సజెషన్స్ చాలా మంది ఇచ్చారు. ఇప్పుడు చాలా డిస్కషన్ అయింది. ఇప్పుడు డిస్కషన్ అయిన మేరకు, ఇప్పుడు చెప్పిన మేరకు ముఖ్యమంత్రి గారిని జవాబు చెప్పమనండి. తరువాతి సెషన్‌లో ఏ మేరకు పనులు జరిగాయో అప్పుడు ఆలోచన చేద్దాము.

శ్రీ డి. నాగేందర్:- నేను కంప్లీట్ చేయలేదు మేడమ్.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- నాగేందర్ గారూ ఒక్క విషయం. మేడమ్ స్పీకర్ మిమ్ములను కూడా కోరుతున్నాను. ప్రతిపక్ష నాయకులు చెప్పినట్లు వీలైతే రేపు మాట్లాడదాము. లేకపోతే ఇంకో అరగంట టైం ఇచ్చి అందరి సూచనలు తీసుకుని చేద్దాము. బిల్ కావాలంటే వస్తుంది. అదీ చేసుకుందాము. ఇప్పుడు అరగంట టైం ఇచ్చి అందరి సూచనలు తీసుకుని చేద్దాము. ఏ విధమైన చర్యలు తీసుకోవాలో తీసుకుందాము.

శ్రీ డి. నాగేందర్:- లెట్ మి కంప్లీట్ మేడమ్. ఈ రోజు చాలా ఇంపార్టెంట్ ఇష్యూ ఇది. చాలా మంది అనారోగ్యానికి కారణం వాతావరణ కాలుష్యం. ఆరోగ్యం కావాలంటే వాతావరణం చాలా ఇంపార్టెంట్. కాబట్టి ముఖ్యమంత్రి గారిని ఈ జంట నగరాలలో వెహికల్స్ వల్ల వచ్చే పొల్యూషన్ అరికట్టడం ముఖ్యం. దాని మీద చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అదే విధంగా జంట నగరాలలో చాలా చోట్ల క్లీన్ అండ్ గ్రీన్ ప్రోగ్రాంలో నేను చాలా మటుకు పార్టిసిపేట్ చేశాను. కావాలంటే ముఖ్యమంత్రి గారు అధికారులను అడగండి. వారు చెబుతారు. మేము కూడా ఎక్కడా కాంప్రమైజ్ కాలేదు. జంట నగరాలలో మెయిన్ రోడ్లపైన చాలా చోట్ల ట్రీ ప్లాంటేషన్ చేశాము. చెట్లు ఏవైతే పెడుతున్నామో వాటి వల్ల నీడ వస్తున్నదా అన్నది ఆలోచించాలి. పనికి రాని చెట్లు నాటే కంటే ఏ చెట్లు పెడితే లాభం ఉంటుందో ఆలోచించి పెట్టాలి. క్లీన్ అండ్ గ్రీన్ ప్రోగ్రాంలో ఎక్కడెక్కడ ప్లాంటేషన్ డెవలప్ చేశారో అక్కడ ప్రాపర్‌గా వాటర్ సప్లయ్ లేదు. దానిని కూడా చూడాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- మేడమ్. ఐ యామ్ ఆన్ ఎ పాయింటాఫ్ ఆర్డర్. మేడమ్, నిన్న మీ ఛాంబర్‌లో కూర్చుని కొన్ని పాయింట్స్ డిస్కస్ చేశాము. పర్టిక్యులర్లీ ఈ హౌస్ యొక్క టైమింగ్స్, అదే విధంగా ఏ రోజు ఏ సబ్జెక్టు పూర్తి చేసుకోవాలి అనుకున్నాము. దాని కోసం అవసరం అయితే మధ్యాహ్నం వరకూ కంటిన్యూ చేయాలని అనుకున్నాము. ఇవ్వాళ ఖచ్చితంగా ఒక డిమాండు పూర్తి చేయాలనుకున్నాము. 304, ఇవన్నీ అనుకున్నాము.దానికి భిన్నంగా మధ్యలో వేరే తీసుకు రాకండి. ఇప్పుడు డిస్కస్ చేసిన దానిని ముఖ్యమంత్రి గారిని రేపు చట్టం తీసుకు రావాలి అంటే తీసుకు రమ్మనమనండి. నేను అనేది డిస్కషన్ రూపంలో క్వశ్చనవర్ మధ్యలో వీటిని తీసుకు రావడం మంచిది కాదు. Let us complete the agenda which was decided yesterday.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, I have a few questions to ask here. Environment is a very important and big issue. In thecity of Hyderabad, especially in Old City, there are many dal,

rice and oil factories and many of them are located at Bahadurpura and at Chandrayangutta X Roads. But, notwithstanding our respresentations to the Hyderabad District Collector to shift these factories to non-resident areas, no action has been taken. A lot of black smoke and ash is emanating from these factories, causing suffering to the people living around these factories. In view of the location of these factories, ground water is being polluted and the people are suffering from diseases. All the city's garbage is being dumped at Karvan and Golconda tombs, with the result, people living in 9th ward are unable to sleep during nights. Due to dumping of this garbage, tourists who are visitng Golconda Tombs, are finding it very difficult to move over there and day-in-and-day-out, there are many complaints from them. Various technological methods are there to crush this garbage. Once upon a time, it was told that Australian technology was used for this purpose. Therefore, I request the Hon'ble Chief Minister to kindly issue suitable instructions to the officers concerned not to allow garbage dumping in front of the Golconda tombs and when the government is trying to develop these tombs into international tourist centre, careful measures are to be taken-up. Thank you, Madam Speaker, for giving me this opportunity.

ఉ. 10-20

శ్రీ కె. సూర్య ప్రతాపరెడ్డి(ధర్మవరం):-అధ్యక్షా, తమ ద్వారా ప్రభుత్వానికి ఒక సూచన ఇవ్వదలచుకున్నాను. 30, 40, 100 అడుగుల ఏరియా వున్న కెనాల్స్ వున్నాయి. ఇరిగేషన్‌ను ఇన్వాల్వ్ చేసి నీటి వినియోగ సంఘాల ద్వారా ఈచెట్లు పెట్టి మెయిన్‌టైన్ చేసే విధంగా ఇస్తే చాలా విజయవంతం కావడానికి అవకాశం వున్నది గనుక ముఖ్యమంత్రిగారు దీనిలో ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. వేణుగోపాలరెడ్డి(రాయదుర్గ్):- మేడమ్ స్పీకర్, నాది ఒక సూచన.

శ్రీ టి. జీవన్‌రెడ్డి(జగిత్యాల):- నేను ఒక సలహా ఇస్తాను మేడమ్.

శ్రీ సి. ముత్యంరెడ్డి(దొమ్మాట):- అధ్యక్షా,

మేడమ్ స్పీకర్:- మీరందరు సలహాలు ఇవ్వండి, నేను కానలేదు. క్వశ్చన్ అవర్ ఇంకా పూర్తి చేసుకోలేదు. షార్ట్ నోటీసు క్వశ్చన్స్ వున్నాయి. ఎవరెవరు సలహాలు ఇవ్వాలనుకుంటే అవన్నీ ముఖ్యమంత్రిగారికి పంపించండి. వేణుగోపాలరెడ్డిగారు లాస్ట్ టైమ్ ఈ సబ్జక్ట్ మీద మీకు అవకాశం ఇచ్చాను. ఈసారి రఘువీరారెడ్డిగారికి ఇచ్చాను. శాసన సభ్యులందరికి అవకాశం ఇస్తున్నాను. దయచేసి కూర్చోండి.

శ్రీ పి. వేణుగోపాలరెడ్డి:- అధ్యక్షా, లాస్ట్ టైమ్ అన్ని పార్టీలు ఇంక్లూడింగ్ మా సి.ఎల్.పి. నాయకుడు కూడా మేకల విషయం అయితేనేమి, అన్ని విషయాలు మాట్లాడి సజషన్స్ కూడా ఇచ్చారు. ముఖ్యమైన సజషన్ నాది ఏమిటంటే ప్రతి ఒక్కరు స్పెషలీ అనంతపురం జిల్లా, మహబూబ్‌నగర్ జిల్లా పట్టా ల్యాండ్స్‌లో వున్న వాళ్లు 10 శాతం మెనిమమ్ చెట్లు పెంచి తీరాలనే చట్టాన్ని అసెంబ్లీలో తీసుకురావాలని గౌరవసభ్యులందరు ఒప్పుకుంటున్నారు కాబట్టి అది చాలా ఇంపార్టెంట్. ఇంతకు ముందు రఘువీరారెడ్డిగారు చెప్పినట్లు రోడ్డు ప్రక్కన అలా గాకుండా చట్టం తీసుకువచ్చి మినిమమ్ 10 శాతం చెట్లు పెంచి తీరాలి.

ఉదాహరణకు వంద ఎకరాల భూమి వున్న వేణుగోపాలరెడ్డిగారు కూడా 10 ఎకరాలలో చెట్లు పెంచాల్సిందే. 5 ఎకరాల భూమి వున్న వారు కూడా చెట్లు పెంచాల్సిందే. దయచేసి ఈ చట్టాన్ని అసెంబ్లీలో తీసుకురావాలి. 33 శాతం అచీవ్ కావాలనేది ఈ చట్టం తీసుకువస్తే సులువవుతుంది. సభ్యులందరు ఒప్పుకున్నారు కాబట్టి చట్టం తీసుకురావాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సి. ముత్యంరెడ్డి:- అధ్యక్షా, అపోజిషన్ వాళ్లకే మొత్తం సమయం కేటాయించేది మంచి పద్ధతి కాదు. మా వైపు కూడా చూసి కనీసం ఒకటి, రెండు సార్లు అయినా మాకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను. ఇప్పుడైనా నాకు అవకాశం ఇచ్చినందులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు వన సంరక్షణ సమితి కార్యక్రమం పెట్టిన తరువాత బ్రహ్మాండంగా చెట్లు పెంచడం , నీరు-మీరు కార్యక్రమం ద్వారా అడవులలో కాంటూర్ బండ్స్ తవ్విన తరువాత తేమ పెరిగి అడవులు పెరిగాయి. వన సంరక్షణ వలన అడవులు చెడిపోతున్నాయని, అడవులలో భూములు చెడిపోతున్నాయని చెప్పడం తప్పు పద్ధతి. అడవులలో ముంపు భూమి వుంటుందో దానికి తెల్లమద్దిచెట్లు పెట్టిన తరువాత బ్రహ్మాండమైన చెట్లు పెరిగి వున్న ఫారెస్ట్ కూడా ఒక్క సంవత్సరం లోపల డెవలప్ అవుతుంది. నా నియోజక వర్గంలో నాలుగు మండలాలు వుంటే ఒక కొండపాక మండలంలో ఫారెస్ట్ డెవలప్ చేస్తే ఆ మండలం మొత్తం సశ్యశ్యామలం చేయడానికి చెరువులు నిండాయి. మూడు మండలాల్లో మాత్రం ఒక్కచుక్క నీరు లేదు. వర్షాలు లేక ఇబ్బందవుతున్నది. ఆ ఫారెస్ట్‌లలో చెక్ డ్యాములు కానీ, చిన్న చెరువులు కానీ తెచ్చి అక్కడి భూములు నష్టపోకుండా తెల్లమద్ది చెట్లు పెట్టాలని నేను ఎన్నో సార్లు చెప్పినా వినకుండా తుమ్మచెట్లు పెట్టినందువలన అక్కడ ఫారెస్ట్ డెవలప్ కావడం లేదు. చెక్‌డ్యాములు, చెరువులు రావడం వలన , నీరు-మీరు కార్యక్రమం ద్వారా కాంటూర్ బండ్స్ చేసిన తరువాతనే చెట్లకు బ్రహ్మాండమైన గ్రోత్ వచ్చి ఒక సంవత్సరం లోపల బ్రహ్మాండమైన ఫారెస్ట్ తయారు అవుతుంది. చెట్లు పెట్టండి. వద్దనడం లేదు. ఉన్న చెట్లను ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ కాపాడితే ఒక్క సంవత్సరం లోపల బ్రహ్మాండమైన ఫారెస్ట్ తయారవుతుంది. అస్సాంలో కానీ, ఉత్తర రాష్ట్రాలలో కానీ వర్షాలు పడుతున్నాయంటే కేవలం చెట్లతోనే. గ్రౌండ్‌వాటర్ డెవలప్ చేస్తే ఒక్క సంవత్సరంలోపల ఏదయితే తేమ వున్న చెట్లు రెండు మీటర్లు , మూడు మీటర్లు పెరుగుతాయి. తేమ లేని చెట్లు ఒక్కటే మీటరు పెరుగుతాయి. వర్షాకాలం మూడు నెలలే. అందుచేత ఈ మొత్తం 12 నెలలు చెట్లు పెరగాలి. ఫారెస్ట్ అనిమల్స్‌కు, పశువులకు, గొర్రెలకు కానీ పచ్చగడ్డితో సహా ఒక సంవత్సరం లోపల నీరు-మీరు కార్యక్రమం ద్వారా మంచి ప్రోగ్రెస్ వచ్చింది. కొండపాక మండలంలో వన సంరక్షణ సమితితో, వేస్ట్‌ల్యాండ్ ప్రోగ్రాం తోటి బ్రహ్మాండంగా చేయడం జరిగింది. ఈ చేసే ప్రోగ్రాము కూడా ఇంకా పకడ్బందీగా చేస్తే బాగుంటుంది. ఈ నీరు-మీరు కార్యక్రమం, వన సంరక్షణ సమితి ఇవన్నీ గౌరవ ముఖ్యమంత్రిగారు వచ్చిన తరువాతనే ఈ సంవత్సరంలో ఇంకా బ్రహ్మాండంగా డెవలప్ అయింది. ఈ ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌ను ఇంకాబాగు చేయాలని కోరుకుంటూ ఈ అవకాశం ఇచ్చినందులకు కృత జ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి.సి. వెంకట్రాముడు(హిందూపురం):- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తూ అందులో వెనుకబడిన జిల్లాలకు ప్రాధాన్యతను ఇస్తున్నారు. చెట్లు నాటే కార్యక్రమంలో భాగంగా వన సంరక్షణ సమితి కానీ, నీరు-మీరు కార్యక్రమం కానీ, పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమాలు కానీ ఇవన్నీ చేపట్టినప్పటికి కూడా , ఏ కార్యక్రమం తలపెట్టినప్పటికి ప్రజలను బగస్వాములను చేసినప్పుడే ఆ కార్యక్రమం జయప్రదం అవుతుంది. ముఖ్యంగా మా మిత్రులు రఘువీరారెడ్డిగాయచెప్పినట్లు చిన్న చెట్లు నాటినా, వేరే ఏ రకంగా వేసినా మంచి ఫలితాలు ఇవ్వవు కాబట్టి ముఖ్యంగా రెండు సంవత్సరాల చెట్లు కానీ, మూడు సంవత్సరాల చెట్లు కానీ నాటితే ఖచ్చితంగా ఒమంచి ఫతితాలు ఇస్తాయని నేను ప్రభుత్వానికి సూచిస్తున్నాను. అదే విధంగా వెనుకబడిన జిల్లాలైన అనంతపురం , మహబూబ్‌నగర్ జిల్లాలలో పెద్దఎత్తున వార్షికమైన కార్యక్రమాలు చేస్తున్నాము. కాబట్టి చెక్ డ్యాములు కానీ కాంటూర్‌బండ్స్ కానీ, కాంటూర్ ట్రెంచస్ కానీ ఈ కార్యక్రమాలు చేస్తున్నప్పటికి కూడా ఇంకా కొన్ని కార్యక్రమాలు తీసుకోవాలి. జిల్లాస్థాయిలో, నియోజకవర్గ స్థాయిలో పరిరక్షణ కార్యక్రమం ఇంకా ముమ్మరంగా చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ముఖ్యంగా జిల్లా స్థాయిలో , నియోజకవర్గ స్థాయిలో అవసరమైన

కార్యక్రమాలు అన్నిటిలో కూడా ప్రజలను భాగస్వాములను చేసి , లూప్‌హోల్స్ లేకుండా అవకాశం కల్పించాలని నేను ప్రధానంగా కోరుతున్నాను. అదే విధంగా ప్రభుత్వ స్థలాలలో ని చెరువులు కానీ, రోడ్లు కానీ ఇవన్నీ కూడా నీటి సంఘాలకు బాధ్యత అప్పజెప్పి ముమ్మరంగా చెట్లు నాటే కార్యక్రమం చేపట్టాలని ప్రభుత్వానికి సూచిస్తున్నాను. ముఖ్యంగా చెక్‌డ్యాములు కానీ, కాంటూర్‌బండ్స్ కానీ ఇవి ప్రత్యేకంగా చేపట్టాలి. ముఖ్యంగా అనంతపురం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో పెద్దఎత్తున చేపట్టాలని కోరుతున్నాను. అనంతపురం జిల్లా వాసులు ప్రతి సంవత్సరం కరువు వాతన పడుతున్నారు కాబట్టి ప్రభుత్వం రెండు సంవత్సరాలకు ఒకసారి జిల్లాకు రు. 70 కోట్లు ఇచ్చి రైతులను కాపాడినందులకు ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. 'కరువే రామచంద్రా' అనే పదం మా నోటి నుంచి రాకుండా , మా జిల్లాను సశ్యశ్యామలం చేయడానికి పెద్దఎత్తున చెట్లు నాటే కార్యక్రమం చేపట్టవలసిందిగా ముఖ్యమంత్రిగారిని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

ఉ. 10.30

శ్రీ యం . మారెప్ప (ఆలూరు): అధ్యక్షా, అమూల్యమైన సమయాన్ని కేటాయించినందుకు ముందుగా తమకు ధన్యవాదాలు సమర్పిస్తున్నాను. సభలో వున్న ముఖ్యమంత్రిగారికి చిన్న సలహా యివ్వదలచాను. ''ప్రతి చెట్టు, గుట్ట, పుట్ట పేదవాని ప్రగతికి తొలిమెట్టు '' అనే భావనతో ప్రభుత్వం పథకాలను చేపడుతున్నట్లుగా చెబుతున్నారు. చాలా అమూల్యమైన కొటేషన్స్ యిస్తూ చెట్లు నాటే కార్యక్రమం చేబడుతున్నారు. ప్రకృతి సంపద విషయంలో చట్టబద్ధత లేకపోవడం వల్ల, ఆ పథకాలు నీరుకారిపోతున్నాయి. మా కర్నూలు జిల్లాలో 475 వాలంటరీ ఆర్గనైజేషన్స్ వున్నాయి. వారు డైరెక్టుగా నిధులు తెచ్చుకొని గదులు నింపుకుంటున్నారే తప్ప చెట్లు నాటడంలేదు. దీనికి చట్టబద్ధత లేదు. మిత్రులు రఘువీరారెడ్డి చెప్పినట్లుగా వాలంటరీ ఆర్గనైజేషన్స్ ద్వారా 50 శాతం చెట్లయినా నాటినట్లయితే ప్రకృతి పరిశుద్ధంగా వుండి చక్కటి ప్రాణవాయువు లభిస్తుంది. మన వాతావరణంలో ప్రస్తుతం కార్బన్‌డైఆక్సయిడ్ ఎక్కువగా వుంది. చెట్లలో ప్రాణం వున్నట్లుగా జగదీశ్ చంద్రబోస్ చెప్పారు. మనుషులు ఆక్సిజన్ పీల్చి కార్బన్‌డయాక్సయిడ్ వదలగా, చెట్లు కార్బన్‌డయాక్సయిడ్‌ను వాడుకొని ఆక్సిజన్‌ను వదలడం ద్వారా వాతావరణాన్ని ప్యూరిఫై చేస్తాయి. చెట్లు తగినంతగా లేకపోవడం వల్ల చాలా అన్యాయం జరుగుతోంది. ప్రకృతి సంపదకు చట్టబద్ధత కల్పించాలి. 33 శాతం మహిళా రిజర్వేషన్ వున్నట్లుగానే 33 శాతం అడవులను పెంచే విధంగా ప్రతి రైతుకు అధికారం యిచ్చినట్లయితే పచ్చదనం వర్ధిల్లుతుంది. స్త్రీలను పూజించి గౌరవించినట్లుగానే , చెట్లను పెంచడం ద్వారా ప్రకృతి మాతను పూజించినట్లవుతుంది. అందువల్ల ఈ విషయంలో చట్టబద్ధత కల్పించవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. దయాకరరెడ్డి(అమంచింత): అధ్యక్షా, నేను తమ ద్వారా రెండు సూచనలు యివ్వదలచాను. రోడ్ల పక్కన వున్న చెట్లను అక్కడి వారికే యివ్వమన్నారు. కానీ రోడ్ల ప్రక్కన ఫలసాయం వచ్చే చెట్లను పెట్టి , ఆ ఫలసాయం వారికి అందే విధంగా చేస్తే బాగుంటుంది. మేకల బదులు గొర్రెలు యిచ్చే విషయంలో ప్రభుత్వం మీద భారం పడకుండా వారికి లోన్ యిప్పించి, కాంపౌండ్‌లో కంచె వేసి అక్కడే ఫీడ్ యిప్పిస్తే బాగుంటుంది. గట్ల మీద గుట్టల మీద వేరే చెట్లు వేయకుండా సుబాబుల్ చెట్లు వేస్తే, అవి ఆటోమేటిక్‌గా విత్తనాలు వెదజల్లబడి మొక్కలు వ్యాప్తిచెందుతాయి. యన్‌జీవోస్ పర్యావరణం పేరుతో చెట్లు పెంచే కార్యక్రమం కోసం డబ్బు తెచ్చి విపరీతంగా దుర్వినియోగం చేస్తున్నారు. వారి మీద మన కంట్రోల్ లేకుండా పోతోంది. ఆ డబ్బును సద్వినియోగం చేయవలసిన అవసరం వుంది. చట్టం ద్వారా కంట్రోల్ చేయవలసిన అవసరం వుంది. వీటిపై దృష్టి వుంచవలసిన అవసరం వుంది.

శ్రీ పి. జగన్మోహనరావు(బొబ్బిలి): అధ్యక్షా, చిన్న సూచన. మేము గతంలో ఫ్రీ పట్టాస్ మహిళలకు యిచ్చేవారము. ఇప్పుడు కూడా మహిళలకు ఫ్రీ పట్టాస్ యివ్వవలసిందిగా కోరుతున్నాను. వారు చక్కగా నిర్వహిస్తారు. గతంలో వున్న స్కీమును ఎందుకు డిస్కంటిన్యూ చేశారో తెలియదు. చాలా దూరం నీరు మోసుకువెళ్లి పోయడం కష్టం కనుక అక్కడక్కడ బోర్ వెల్స్ వేయడం ద్వారా నీరు యిచ్చే అవకాశం కల్పించాలి. యన్‌యస్‌యస్ యూనిట్స్ వుండే కాలేజెస్‌లో గుట్టల మీద ప్లాంటేషన్ యూనిట్స్ పెట్టడం ద్వారా అభివృద్ధి చేస్తే బాగుంటుంది. వారికి యిస్తే మంచిదని మా సూచన.

శ్రీమతి బి. శోభానాగిరెడ్డి(ఆళ్లగడ్డ): అధ్యక్షా, వాతావరణ కాలుష్యాన్ని నివారించే వుద్దేశంతో మరియు కరువు ప్రాంతాలలో వర్షపాతాన్ని పెంచే వుద్దేశంతో ఈ రాష్ట్ర ప్రభుత్వం దాదాపుగా 28 కోట్ల మొక్కలను , మూడు వేల టన్నుల విత్తనాలను పంపిణీ చేయడం జరిగింది. ప్రభుత్వం మంచి వుద్దేశంతో మొక్కలు పంపిణీ చేయడం జరిగింది. కొంతమంది సభ్యులు చెప్పినట్లుగా దీనిలో పూర్తిగా అవినీతి జరుగుతోందనేది అవాస్తవం . చాలావరకు మొక్కలు నాటడం జరిగింది. కానీ పంపిణీ చేసిన అన్ని మొక్కలు నాటడంజరగలేదు. ఆ రకంగా నాటని వారిపట్ల కఠినచర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. మొక్కలు నాటడమే కాకుండా అడవులను నరికివేసే వారిపట్ల కఠినచర్యలు తీసుకోవలసిన అవసరం కూడా వుంది. ఈ రాష్ట్ర ప్రభుత్వం వీకర్ సెక్షన్స్‌కు గృహనిర్మాణం చేసే విషయంలో ఈ సంవత్సరం ఐదు లక్షల ఇళ్లు కేటాయించింది. ప్రతి ఇంటికి ఖచ్చితంగా నాలుగు మొక్కలో, ఐదు మొక్కలో నాటాలనే విధానం చేపట్టినట్లయితే దాదాపు 20 లక్షల నుండి 25 లక్షల మొక్కల వరకు నాటించే అవకాశం ఏర్పడుతుంది . అంతే కాక ఎవరి పెరటిలోని మొక్కలను వారు శ్రద్ధగా కూడా పెంచగలుగుతారు. ఈ కార్యక్రమాల్లో ఎంఎల్ఏలను కూడా భాగస్వాములను చేస్తే , యింప్లిమెంటేషన్‌లో వుండే అవినీతిని తగ్గించగలుగుతామని తెలియజేస్తున్నాను.

డా. డి. శివరాం(కందుకూరు): మేడమ్ స్పీకర్ , ఒక్క నిముషం అవకాశం యివ్వండి .

మేడమ్ స్పీకర్: నేను యివ్వను . ఇక వేరే ఎజండా అక్కరలేదా?

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి: మేడమ్ స్పీకర్, చిన్న సజెషన్ అమ్మా. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు చెప్పవలసిన జవాబును యిప్పుడే చెప్పమనండి . 18 వ తారీకు మీరు లేకపోయినా ఫ్యామిలీ ప్లానింగ్ గురించి, పర్యావరణం, మొక్కల పెంపకం గురించి సమావేశం పెట్టుకొని మాట్లాడదాము.

మేడమ్ స్పీకర్: దాన్ని డిసైడ్ చేయవలసింది బిఏసిలో .

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులందరు పర్యావరణం పైన, వాతావరణం పైన, కాలుష్యం పైన చాలా శ్రద్ధ చూపించడమే కాకుండా తమ ఆవేదనను వ్యక్తం చేశారు . అంతే కాకుండా తమ సజెషన్స్ కూడా యిచ్చారు.

డా.యం . వి. మైసూరారెడ్డి: 18 లేదా 19వతారీకునాడు దీని మీద డిస్కషన్ పెట్టించండి.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు: స్పీకర్ గారు ఒప్పుకుంటే నాకు అభ్యంతరం లేదు. స్పీకర్ గారు బయటకు పోతున్నారు కాబట్టి యిబ్బంది పెట్టడానికే చెబుతున్నారు, సబ్జెక్ట్ పైన యింటరెస్టుతో కాదు. 18 తేదీనాడు పెట్టమనడంలో వుద్దేశం ఏమిటి?

శ్రీ టి. జీవనరెడ్డి: డెప్యూటీ స్పీకర్ గారితో పెట్టవచ్చు కదా.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు: జీవనరెడ్డిగారూ, బిఎసికి మీరు కూడా రావచ్చు నాకు అభ్యంతరం లేదు.
శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: దీనికి సంబంధించిన బిల్ వచ్చే సెషన్‌లో తీసుకుంటారా?

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు: వీలవుతే యిదే సెషన్‌లో బిల్ తేవాలనుకుంటున్నాము. బిల్ రెడీ అవుతోంది, వస్తోంది.

శ్రీ టి. జీవన్‌రెడ్డి: డెప్యూటీ స్పీకర్‌తో 18 తేదీనాడు సెషన్ పెట్టవచ్చు కదా.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: జీవన్‌రెడ్డిగారూ, మీరు రిప్రజెంట్ చేస్తామంటే మీ లీడర్ మిమ్ములనే పంపుతారు. బిఎసికి మీరే రండి . అధ్యక్షా, ఈరోజు ఈ సబ్జెక్ట్ పైన ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ కొన్ని ట్రెంచెస్ గురించి చెప్పారు. రాష్ట్రం అంతటా ఫారెస్ట్ ఏరియాలో కంటిన్యుయస్‌గా ట్రెంచెస్ కట్టమన్నాము. రఘువీరారెడ్డిగారు మాట్లాడుతూ కర్నాటకలో కడుతున్నట్లుగా చెప్పారు. వారుముందు మొదలుపెట్టారో, మనం ముందు మొదలుపెట్టామో తెలియదు గాని మనం వెడల్పుగా రెండు విధాలుగా ఉపయోగపడే విధంగా ట్రెంచెస్ కడుతున్నాము. ఒకటి పెర్‌కొలేషన్ కొరకు, రెండవది, క్యాటిల్ , మనుషులు సులభంగా అడవులలోకి పోవడానికి వీలులేకుండా వుండడం కోసం . మొత్తం పని ప్రారంభించాము. ఇటీవలి వర్షాల వల్ల డిజ్‌లొకేషన్ వచ్చింది.

**ఉ.10.40**

డబ్బు సమస్యే లేదు. అటవీ ప్రాంతంలోని పెరిఫెరల్ ఏరియాలో ట్రెంచెస్ అన్నీ కూడ కంటిన్యూగా కొట్టమని ఆదేశాలివ్వడం జరిగింది . అంతేకాకుండా వాటర్‌షెడ్ ప్రోగ్రామ్ క్రింద కన్‌స్ట్రక్ట్ చేసిన చెక్‌డామ్స్ కాని, పరుక్యులేషన్ ట్యాంక్స్ కాని, క్యా వియాస్ స్ట్రక్చర్స్ గాని కంటిన్యూ చేయమని చెపుతున్నాం వీలైనంతవరకు. ప్రకాశం జిల్లాలో మంచి రిజల్ట్సు వచ్చాయి. అక్కడ ఒక్క రోజులోనే 24,30 సెంటిమీటర్ల వర్షం కురిసినా వరదలు పెద్దగా రాలేదు. అదే మాదిరిగా గ్రౌండ్ వాటర్ కూడ బాగా పెరిగి, మంచి రిజల్ట్సు వచ్చాయి. రెండవది ఏమిటంటే, రఘువీరారెడ్డిగారు మాట్లాడుతూ సోక్ పిట్స్ గురించి చెప్పారు. వాటిని అర్బన్ ఏరియాలో అయితే ప్రస్తుతం చేస్తున్నాం, రూరల్ ఏరియాలో కూడ చేయమని చెప్పి ఆదేశాలిస్తున్నాం . సోక్ పిట్స్‌ను పెద్ద పెద్దగా చేస్తే అక్కడికక్కడే గ్రౌండ్ వాటర్ పెరుగుతుందని వారు చెప్పారు. అది మంచి ఆలోచన.

అదే మాదిరిగా, పాడైపోయిన బావులన్నింటిని పెర్‌కొలేషన్ ట్యాంకులుగా గాని, సోక్ పిట్స్‌గా గాని కన్వర్ట్ చేయమని చెప్పారు. ఈ బావుల చుట్టుప్రక్కల పడే వర్షపాతాన్నంతా ఆ బావుల్లోకి వెళ్లేటట్లు చేసి, వాటిని పర్‌క్యులేషన్ వెల్స్‌గా ఉపయోగించుకోవడానికి అవకాశం ఉంది . మీరు చెప్పిన వాటిని ఎక్స్‌పెరిమెంట్స్‌గా చేయడం జరుగుతుంది. అదే మాదిరిగా ఈ విషయంలో ప్రయివేట్ ఎఫర్ట్ కూడ ఉంటే తప్ప ఏమీ చేయలేము. స్వచ్ఛంద సంస్థలను ఇన్‌వాల్వ్ చేయవలసిన అవసరం ఉంది. నేను రాయచోటి వెళ్లినపుడు చూశాను. పండ్ల తోటల మధ్య లో మంచి ట్రెంచెస్ కొన్ని కొట్టారు. దాని వల్ల ఎక్కడి వాటర్ అక్కడే నిలబడుతున్నది . ఆ వాటర్ అంతా భూగర్భజలాలుగా మారుతున్నది. వరద లేదు. అదే మాదిరిగా సాయిల్ ఎరోసన్ లేదు. దాని వల్ల భూగర్భజలాలు పెరిగే అవకాశం కల్గింది.దానివల్ల గ్రీనరీ బాగా వచ్చింది.

అదే విధంగా వేప చెట్టు గురించి చెప్పారు. దాని విషయంలో ప్రభుత్వం సీరియస్‌గా ఉంది.  ఈ రోజున పెంచే నర్సరీలన్నింటిలో 20 శాతం కంపల్సరీగా వేప చెట్లనే పెట్టాలని ఆదేశాలిచ్చాం .  అదే విధంగా దివాకర్‌రెడ్డిగారు, వేణుగోపాల్‌రెడ్డిగారు చెప్పారు-- భూమిలో కనీసం 10 శాతం అయినా చెట్లే పెట్టే విధంగా చూడమన్నారు.  10 శాతమా, లేక నంబర్ ఆఫ్ ట్రీసా  అనే దానిని కూడ ఆలోచించి చట్టంలో తీసుకొనివస్తాం .  ఆ రకంగా ముందుగా అనంతపురం, మహబూబ్‌నగర్ జిల్లాలో ఇమ్మీడియేట్‌గా యాక్షన్ తీసుకోవలసిన అవసరం ఉంది అని మీకు తెలియచేసుకొంటున్నాను.

శ్రీ ఆర్.పాపారావు(సిరిసిల్ల): ఒక్క అనంతపురం జిల్లాకే 10 శాతం చెట్లే పెంచే కార్యక్రమం చేపడితే బాగుంటుంది.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు: పాపారావుగారు, అన్నీ చేద్దాం .  లేకపోతే మన నరసింహయ్యగారు చెప్పినట్లుగా మేకలకు గడ్డి దొరక్కపోవడమే కాదు, *చివరకు మనం కూడ ఉండము. ఆ విషయాన్ని మరచిపోవద్దు.* కాబట్టి మేకలను కూడ మనం రిహాబిలిటేట్ చేయాలి, వాటికి అన్యాయం చేయకూడదన్నారు. రఘువీరారెడ్డిగారు చాల స్పోర్టివ్‌గా చెప్పారు మేము లీడ్ తీసుకొంటాం, గొర్రెలు పెట్టించమని చెప్పారు.  చాల మంచి సూచన. ఆ విధంగా పాజిటివ్‌గా ఆలోచించమంటే, మా నరసింహయ్యగారు టోటల్‌గా ఎప్పుడు మాట్లాడినా నెగిటివ్ తప్ప పాజిటివ్‌గా చెప్పలేకపోతున్నారు. వారు కూడ మారతారని ఆశిస్తున్నాను . తప్పదు వేరే మార్గం లేదు.

అదే  విధంగా లాండ్ సీలింగ్ గురించి ప్రతిపక్షసభ్యులు చెప్పారు .  అది సెన్సిటివ్ సబ్జెక్టు.  కాబట్టి దానిని టచ్ చేయకుండా ఉంటే బాగుంటుంది.  ముందుగా ల్యాండ్ సీలింగ్ క్రిందకు రాని భూమి ఎక్కడయినా ఉంటే, అక్కడ చెట్లు పెంచుదాం .  అదే మాదిరిగా ఇంద్రసేనారెడ్డిగారు పోయిన అసెంబ్లీ సెషన్‌లోచెప్పారు,ఇప్పుడు కూడ అంటున్నారు మేకలు పెరిగాయని. వాస్తవంగా అయితే మనం ఎన్ని చెప్పినా ఎవరూ పట్టించుకోవడం లేదు.  హైదరాబాద్‌లో వారి నియోజకవర్గంలోనే ఎన్ని మేకలు ఉన్నాయో చూసుకొంటే సరిపోతుంది. హైదరాబాద్‌లో కూడ ఆఖరుకు మేకలు పెంచే పరిస్థితి వచ్చింది.  ఎంత బాధాకరం?

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: నేను లాస్ట్ టైమ్ సజెస్టు చేశాను .I am the only person who wanted  ban on these goats.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు: ఇప్పుడు చాల మంది మాతో కలిసారు.  నరసింహయ్య ఒక్కడే మారడం లేదు. కనీసం వచ్చే అసెంబ్లీ సెషన్స్‌లో అయినా ఆయన పాజిటివ్‌గా ఆలోచిస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ డి.నాగేందర్: దాని గురించి ఒక చట్టం తీసుకొనిరండి.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు: డిస్కస్ చేద్దాం చట్టం తీసుకొని వచ్చేటప్పుడు.నేను ఏమంటున్నాను అంటే, ఒకేసారి అన్నీ చేయలేం .  ఒక పద్ధతి ప్రకారం  చట్టం తీసుకనివచ్చాక, రెండు, మూడు సంవత్సరాల్లో మేకలను రిహాబిలిటేట్  చేసి, మేకలను పెంచుదాం,ఆవులను పెంచుదాం, ఒకవేళ ఈ విషయంలో పెంపకందార్లకు వృత్తిపరంగా ఏదైనా లాస్ జరిగితే ఆదుకొందాం .ఇంద్రసేనారెడ్డిగారు మాట్లాడుతూ,  అనంతపురం, మహబుబాబ్‌నగర్ జిల్లాలో  ఎక్కువుగా గ్యాస్ కనెక్షన్స్ ఇచ్చినట్లయితే, అక్కడ అడవుల్లో ఉండే చెట్ల నరికివేత తగ్గుతుంది, దానివల్ల పర్యావరణం దెబ్బతినదు అన్నారు.  అందుకే వన సంరక్షణ సమితులకు 50 వేల గ్యాస్ కనెక్షన్స్ ఇచ్చాం .  ఈ రెండు జిల్లాల్లో ఎక్కువుగా గ్యాస్ కనెక్షన్స్ ఇవ్వడం జరిగింది.  ఆ మేరకు చెట్ల నరికివేత తగ్గింది. అదే మాదిరిగా  రామకృష్ణారెడ్డిగారు ఒక సూచన వ్రాసి పంపారు,మొక్కలు నాటిన తరువాత, వాటి సంరక్షణ కొరకు , వాటికి

నీటిని పెట్టేందుకు ఫైర్ ఇంజన్స్ ద్వారా నీటిని పెట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాన్ని పోయిన సంవత్సరం ప్రారంభించాం . దానిని కంటిన్యూ చేస్తున్నాం .ఇంకా సమర్థవంతంగా ఫైర్ఇంజన్స్ ను ఏ విధంగా ఉపయోగించుకోవాలో ఆ విధంగా ఉపయోగించుకొంటామని కూడ మనవి చేసుకుంటున్నాను.

అదే మాదిరిగా జైపాల్‌యాదవ్ గారు కొన్ని సూచనలు చేశారు. అటవీ ప్రాంతంలో అన్ని డిపార్టుమెంట్లను యాక్టివేట్ చేయాలని చెప్పారు . రఘువీరారెడ్డిగారు మాట్లాడుతూ చెప్పారు-- ఆయన నియోజకవర్గంలో 120 కిలోమీటర్ల పరిధిలో మొక్కలను పెట్టాం, చాల బాగా వచ్చాయి, ఒకసారి మినిస్టర్‌గారిని పంపించమని చెప్పారు. తప్పకుండా మినిస్టర్‌గారిని కోరుతున్నాను పోయి చూడమంటున్నాను. మంచి ఎక్కడా జరిగినా దానిని ఇతర ప్రాంతాల్లో కూడ ఇంప్లిమెంట్ చేయడానికి మేము ప్రయత్నం చేస్తాం . మనం కొన్ని కోట్ల మొక్కలు నాటుతుంటే, అందులో కనీసం లక్షల్లో అయినా మొక్కలు బ్రతకడం లేదన్నారు. అది వాస్తవం . ఇప్పటివరకు పెట్టిన మొక్కలు కనుక బ్రతికి ఉంటే, ఈ రోజు ఇంకా మొక్కలను నాటవలసిన అవసరమే ఉండేది కాదు, మనకు ఈనాడు ఈ అవస్థ ఉండేదే కాదు, ఈ కరవు వచ్చేదే కాదు. పోయిన సంవత్సరం కరవు నివారణ కొరకు 400 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాం . ఈ రోజున వరదలపై ఇప్పటివరకు 110 కోట్ల రూపాయాలను ఖర్చు పెట్టాం . దానినంతా మనం ఒకవేళ మొక్కల పెంపకానికి ఖర్చు పెట్టినట్లయితే ఎన్విరాన్‌మెంటల్ ప్రొటెక్షన్ చేసుకోగలిగేవాళ్లం . వన సరరక్షణ సమితుల గురించి కూడ మాట్లాడారు. వనసంరక్షణ సమితులు మిస్‌యూజ్ అవుతున్నాయి అని అన్నారు. కొన్ని చోట్ల జరగవచ్చేమో కాని, కొన్ని బ్రహ్మాండంగా పనిచేస్తున్నాయి. ఒకప్పుడు ఫారెస్టుడిపార్టుమెంట్ ఆధీనంలో అడవుల సంరక్షణ కొరకు కొన్ని వందల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టినా, అడవుల సంరక్షణ ఏ మాత్రం సంతృప్తికరంగా ఉండేది కాదు, అందరూ అడవుల్లోకి ఈజీగా వెళ్లేందుకు అవకాశం ఉండేది. అయితే ఈనాడు వన సంరక్షణ సమితులను ప్రారంభించిన తరువాత కొంత మంది బాధ్యత తీసుకొని బాగా చేస్తున్నారు. నేను విశాఖపట్టణం వెళ్లినపుడు అక్కడ పాయకరావుపేట వద్ద ఉన్న వనసంరక్షణ సమితి చేస్తు న్న పని చూస్తేంటే ఎంత బ్రహ్మాండంగా అంటే అంత బ్రహ్మాండంగా చేశారు . ఊరుకి ఆనుకొని మూడు ప్రక్కల మంచి ఫారెస్టు వచ్చింది . అటువంటి ఫారెస్టును నేను ఎక్కడా చూడలేదు. కొంతమంది బాగా చేస్తున్నారు . అదే మాదిరిగా అనంతపురంలో కళ్యాణదుర్గం వద్ద ఒక సర్పంచ్ అయితే గొప్పగా మొక్కలను పెంచుతూ, ప్రొటెక్టు చేస్తున్నాడు .

అయితే కొన్ని వాలంటరీ ఆర్గనైజేషన్స్ విషయంలో సమస్యలు వస్తున్నాయి. డబ్బుతెస్తున్నారు, చెట్లు పెంచామంటున్నారు. చాలవరకు మిస్‌యూజ్ అవుతున్నది. వారిని ఇందులో ఎటువంటి మిస్‌యూజ్‌కు అవకాశం లేకుండా ఇన్‌వాల్వ్ చేయవలసిన అవసరం ఉంది . వారిపైన కూడ అకౌంటిబిలిటీని మనం తీసుకొనిరావలసిన అవసరం ఉంది. రఘువీరారెడ్డిగారు ఇంకా మాట్లాడుతూ, డబ్బు సమస్య కాదు, డిటర్‌మినేషన్, కమింట్‌మెంట్ కావాలన్నారు. అది వాస్తవం . ఈ రోజు మొక్కలు పెంచడానికి డబ్బు కంటే కూడ కమిట్‌మెంట్ తీసుకొనిరాగల్గితే చాల వరకు సమస్యలు పరిష్కారమవుతాయి. అంతేకాకుండా నాటే మొక్కలు చిన్నవి కాకుండా, పెద్ద పెద్ద మొక్కలను నాటితే అవి బ్రతికే అవకాశం ఎక్కువుగా ఉంటుందనే ఉద్దేశ్యంతో హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వారికి స్పష్టంగా ఆదేశాలిచ్చాం-- రెండు, మూడు సంవత్సరాల వయస్సు కల మొక్కలనే నాటండని. అదే విధంగా రాష్ట్రం మొత్తం చేయాలని ఫారెస్టు డిపార్టుమెంట్‌కు చెప్పాం పెద్ద పెద్ద మొక్కలు నాటమని. అదే విధంగా ఎవెన్యూ ప్లాంటేషన్ గురిం చెప్పారు. ఎక్కడయితే కాంపౌండ్ వాల్ గాని, ఫెన్సింగ్ గాని ఉండదో, అక్కడ ఎవెన్యూ ప్లాంటేషన్ పెట్టమన్నాం . అదే మాదిరిగా డిజిటల్ కెమెరా ద్వారా ప్లాంటేషన్ ద్వారా ఎక్కడెక్కడ ఎంతెంత గ్రీనరీ పెరిగిందీ రికార్డు చేసి కంప్యూటర్‌లో పెట్టమన్నాం . అప్పుడు మనకు అసెస్‌మెంట్ వస్తుంది. ఆ కార్యక్రమమే కాకుండా జిల్లాల వారీగా, నియోజకవర్గాల వారీగా సంవత్సరం సంవత్సరానికి గ్రీనరీ ఎంత పెరిగిందీ శాటిలైట్ ద్వారా ఫోటో ఇమాజినేషన్ తీస్తే, గ్రీనరీ కవరేజ్ ఎంత జరిగిందీ అనే విషయం మనకు వస్తుంది.

ఉ.10.50

ఆ విధంగా చూస్తే మన రాష్ట్రంలో పోయిన సంవత్సరం 935 కిలోమీటర్ల ఫారెస్టు గ్రీన్ కవరేజ్ పెరిగింది. ఓవైసీ గారు ఓ మాటన్నారు, ఓల్డు సిటీలోనే ఎక్కువ గ్రీనరీ ఉందని. ఒవైసీ గారితో బాటు సిటీ ఎమ్మెల్యేల నందరినీ ఒకసారి హెలికాప్టర్‌లో తిప్పాలనుకుంటున్నాను. ఓల్డు సిటీలో ఎక్కువుందో న్యూసిటీలో ఎక్కువుందో పైనుంచి చూస్తే తెలుస్తుంది. వారు అంగీకరించినందుకు సంతోషం . అయితే ఎన్విరాన్‌మెంటు గురించి కాక మరొకటి అడిగేరు. రైస్ గాని, సాల్వెంట్ ఫ్యాక్టరీస్ వల్ల గాని పొల్యూషను వస్తోందని అన్నారు. హైదరాబాదు సిటీలో ఒకప్పుడు ఇండస్ట్రీస్ పెట్టారు. ఇప్పుడక్కడ ఇళ్లు, లొకాలిటీస్ వచ్చాయి. ఒక ఆలోచన చేస్తున్నాము. హైదరాబాదులో పొల్యూషను క్రియేట్ చేసే ఇండస్ట్రీస్ ఏవైతే ఉన్నాయో వాటినన్నింటినీ బయటకు పంపాలని ఆదేశాలివ్వాలనుకుంటున్నాము. ఆ విధంగా టోటల్‌గా ఛేంజ్ చేసి అవసరమైతే ఆ ల్యాండు వారికి ఇవ్వడమో, మనమే తీసుకోవడమో అనేది ఒక పోలసీగా చేసి, కంపల్సరీగా బయటకు పంపించాలని, సిటీ ఎమ్మెల్యేలతో మాట్లాడి ఒక నిర్ణయం తీసుకుంటాము.

సురేఖ గారు ట్యాంకు బెడ్సుపై చెట్లు పెంచాలన్నారు. అలాగే సాగునీటి సంఘాలు కొన్ని చెట్లు పెట్టారు. సుబాబుల్ పెడితే గొర్రెలు పెంచడానికి ఉపయోగపడుతుందని ఆలోచిస్తున్నాము.

హైదరాబాదు సిటీలో వెహికిల్ పొల్యూషను గురించి చెప్పారు. అది విపరీతంగా పెరిగిపోతోంది. పాత వెహికిల్సు బాగా ఉపయోగిస్తున్నారు. హైదరాబాదులో రోడ్డు డివైడర్లు పెట్టాం, చెట్లు పెట్టాం . నాలుగు రోజులు పోయాక చూస్తే చెట్లన్నీ కమిలిపోయినట్లు, నల్లగా అయిపోతున్నాయి. దీనిని బట్టి మనం ఎంత పొగ పీలుస్తున్నామో ఆలోచించండి. దీని వల్ల చాలా ఇబ్బందులు వస్తున్నాయి. దీని పైన డ్రైవ్ పెడుతున్నాం . చెట్లు పెడితే కొంతవరకూ కంట్రోల్ వస్తుంది. కాలుష్యం కంట్రోల్ చేయడానికి కావలసిన చర్యలు తీసుకోవాల్సి ఉంది. హైదరాబాదు మెగాసిటీ కోసం రూ.100 కోట్లు నెదర్లాండు నుంచి తెస్తున్నాము. అది వస్తే మొత్తం ఉపయోగపడుతుంది. అదే మాదిరిగా ప్లేగ్రౌండ్సు, ప్లాంటేషను గురించి చెప్పారు. వాటరింగ్ ఫైర్ ఇంజన్సు ద్వారా చేయాలని ఆలోచిస్తున్నాము.

కార్వాన్‌లో గార్బేజి అంతా గోల్కొండలో పెట్టారు. కార్వాన్ ఎంఎల్ఏ గారు యాక్టివ్‌గా ఉన్నారు, నేను చెప్పక పోతే వదిలిపెట్టేలా లేరు. తప్పకుండా ఆలోచించి ఎక్కడ పోయాలో ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఆదేశాలిస్తాము. వేరే ప్లేస్‌కు షిఫ్టు చేయడానికి ఆలోచిస్తాము. గార్బేజ్ నుంచి పాలెట్స్ చేశాము. వయబిలిటీ రాలేదు. మళ్లీ వర్కవుట్ చేస్తున్నాం . ఫెర్టిలైజర్‌గా గాని, పాలెట్స్ గా గాని, ఎనర్జీ గా గాని ఉపయోగించుకునే అవకాశం ఉంది. ఆ విధంగా ఆలోచిస్తున్నాము. ప్రకాశరెడ్డి గారు కూడా స్పష్టంగా చెప్పారు. అదే మాదిరిగా సాగునీటి సంఘాలు ఎక్కడికక్కడ చెట్లు పెట్టాలన్నారు. ముత్యంరెడ్డి గారు ఫారెస్టు ఏరియాలో వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్ ట్రీట్‌మెంట్ చేస్తే ఆటోమేటిక్‌గా చెట్లు వస్తాయని చెప్పడం జరిగింది. అలాగే వెంకట్రాముడు గారు ఇంకా కొందరు మాట్లాడేరు. కర్నూలు వారు మంచి సూచన చేశారు. చెట్లని మనం రక్షిస్తే, చెట్లు మనలను రక్షిస్తాయన్నారు. ఇది చాలా మంచి సూచన. మనందరం ఇది ఆలోచించాలి. చెట్లను అభిమానించడం, కాపాడటం ఒక కల్చర్‌గా తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రతి ఒక్క ఏరియాలోగాని, మండలంలో గాని, జిల్లాలో గాని 33 శాతం కంపల్సరీగా ప్లాంటేషను ఉంటే బాగుంటుందని సజెషను ఇచ్చారు. ఇది మంచి సజెషను.

దయాకరరెడ్డి గారు మాట్లాడుతూ ప్లాంటేషను, చెట్లు వారికి ఇవ్వకుండా చెట్ల ఫలసాయం వారికి ఇస్తే బాగుంటుందని అన్నారు. అలాగే సుబాబుల్ ఎక్కువ వేయాలని, ఎన్‌జిఓలను కంట్రోల్ చేయాలని అన్నారు.

జగన్మోహనరావు గారు మాట్లాడుతూ, మహిళల పేరుతో చెట్లపట్టాలిస్తే బాగుంటుందన్నారు. ఆలోచిద్దాము. కొన్ని బోర్సు వేయమంటున్నారు. అది ఎంతవరకూ ఉపయోగపడుతుందో తెలియదు. ఫైర్ ఇంజన్సు ద్వారా నీళ్లు పెడుతున్నాం . అవసరమైతే బోర్సు తీసుకురావడానికి ప్రయత్నించవచ్చు.

శోభానాగిరెడ్డి గారు మాట్లాడుతూ, వీకర్ సెక్షన్ హౌసింగ్ 5 లక్షలు కడుతున్నాం, కంపల్సరీ చేస్తే, ఐదారు చెట్లు పెడితే కొన్ని కోట్ల చెట్లు వస్తాయని, ప్రొటెక్షను ఉంటుందని అన్నారు. అది కంపల్సరీ చేస్తున్నాము. ఎమ్మెల్యేలను ఇన్‌వాల్వు చేయమన్నారు, ఆలోచిస్తున్నాము. చట్టంలో అయితే చాలా స్పష్టంగా చేస్తున్నాము. ప్రతి ఇంట్లో ఎన్ని చెట్లు ఉండాలో, నియోజకవర్గంలో ఎంత ఏరియాలో ఎన్ని చెట్లు ఉండాలో ఆ విధంగా చెట్లు పెట్టే కార్యక్రమం చేస్తున్నాము. అదే మాదిరిగా వాటర్ హార్వెస్టింగ్‌ని సామాజిక బాధ్యతగా తీసుకోవాలని ఆలోచిస్తున్నాము.

అలాగే ' సీకోస్టు ' లో ఉండేవాళ్లు ఏం మాట్లాడటం లేదు. వారికి వర్షాలు బాగా పడుతున్నాయి కాబట్టి మాకు సంబంధం లేదనుకుంటున్నారేమో. వర్షాలు ఎక్కువై తుఫానులు వస్తున్నాయి, సమస్యలు వస్తున్నాయి. సీ కోస్టులోభారీ ఎత్తున క్యాజురానా, మ్యాంగో చెట్లను పెట్టే కార్యక్రమాన్ని కంటిన్యువస్‌గా చేపడితే చాలావరకు ప్రొటెక్షను ఉంటుంది. ఆ విధంగా ఆలోచిస్తున్నాము. ఇటీవల స్టాగర్డ్ ట్రెంచెస్ 70,63,225 క్యూబిక్ మీటర్సు చేయాలనుకున్నాము, అది ఇప్పటికి 63,08,845 క్యూబిక్ మీటర్సు చేశాము. అంటే 89.31 శాతం చేయగలిగాము. అదే మాదిరిగా చెక్ డ్యామ్సు, రాక్ ఫిల్లింగ్ డ్యామ్సు, పెర్కొలేషను ట్యాంక్సు 51,854 చేయాలనుకున్నాము. 36,502 చేశాం . అంటే 71 శాతం చేశాం . రూ.31 కోట్లు ఫారెస్టు ఏరియాకు ఖర్చు కావాలనుకుంటే, రూ.28 కోట్లు ఖర్చు చేశాము. ఇంకా భారీ ఎత్తున చేయడం కోసం రూ.50 కోట్లు కొరకు మొన్ననే నాబార్డుకు పంపించగా, రూ.21 కోట్లు శాంక్షను చేశారు. మిగిలిన డబ్బు కూడా శాంక్షను చేస్తారని ఆశిస్తున్నాము. ఈ వారం పది రోజులలో వస్తుంది కాబట్టి, డబ్బు సమస్య ఎక్కడా లేదు. నేను ఎమ్మెల్యేలను ఒకటే కోరేది, మీ మీ నియోజకవర్గాలలో ట్రెంచెస్ గాని, చెట్లు గాని పెట్టగలిగితే చాలావరకు సమస్యలు పరిష్కారమవుతాయి. పోయిన సంవత్సరం రూ.400 కోట్లు తో బాటు ఈ సంవత్సరం రూ. 200 కోట్లు ఖర్చు చేయడం జరుగుతోంది. దివాకర రెడ్డి గారికి కూడ తెలుసు, ఈ సంవత్సరం, రూ.62 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీగా ఇచ్చాము. ఆ రూ.62 కోట్లు ఖర్చు చేసి, చెట్లు పెట్టే కార్యక్రమం గాని, ట్రెంచెస్ గాని, వాటర్‌షెడ్ డెవలప్‌మెంటు గాని చేయగలిగితే మంచి ఫలితాలు వస్తాయి. ఈ సంవత్సరం అనంతపురం, మహబూబునగరు జిల్లాలు చూస్తే రాష్ట్రంలో ఇంత మంచి వైశాల్యం కలిగిన భూములు ఎక్కడా లేవు. వర్షపాతం బాగా ఉంటే గ్రౌండ్‌నట్ మీద మంచి ఆదాయం వస్తుంది. ఈ రెండు జిల్లాలను బ్యాలన్సు చేయగలిగితే ఎన్వాయిరన్‌మెంటు తో బాటు రైతులకు ఆదాయం, ఎకానమీ బాగా బలపడే అవకాశం ఉంది.

వనసంరక్షణ సమితులు 6,616 ఉన్నాయి. మెంబర్సు 13,05,962 ఉన్నారు. 16,65,508 హెక్టార్లు దీని కింద తీసుకున్నాము. 5,91,510 హెక్టార్లు ఇప్పటికే ట్రీట్‌మెంటు గాని, వాటర్‌షెడ్ డెవలప్‌మెంటు గాని చేశాము.

అధ్యక్షా, నేను చివరిగా కోరేది, ఇది మనందరి బాధ్యత. ప్రతి ఒక్క ఎమ్మెల్యే పోటీపడి చేయాల్సిన అవసరం ఉంది. 5 సంవత్సరాలు చిత్తశుద్ధితో చేయగలిగితే, చాలావరకూ ఇంబేలెన్సెస్ పోయి, నేచురల్ కెలామిటీస్ పోతాయి. దయచేసి, వారి భాగస్వామ్యం కావాలని కోరుకుంటున్నాను.

శ్రీ జె. రత్నాకరరావు(బగ్గారం) :- 10 – 15 సంవత్సరాల నుంచి వన సంరక్షణ సమితుల్ని టేకప్ చేస్తున్నాము. వీటికి ఎలాంటి అధికారాలూ లేనందున ఎవరైనా వచ్చి పెద్ద కట్టెలను కొట్టినా, ఫారెస్టు వాళ్లు డబ్బు తీసుకుని వారిని వదిలిపెడుతున్నారు. వాటిని కాపాడవలసిన పరిస్థితి ఉంది. ఫారెస్టు మంత్రి గారు చెప్పాలి. మా వద్ద దోనూరులో 2 వేల ఎకరాలు కాపాడితే 30 నుంచి

35 అడుగుల దౌడుతో టేకు ఉంది. దానిని కాపాడాలనుకున్నా కాపాడలేని పరిస్థితి. అటువంటి సమస్య ఉంది. దీనికి ఫారెస్టు వారిని సహకరించమని చెప్పండి.

ఉ 11 .00

ఈ వన సంరక్షణ సమితుల ద్వారా చెట్లు పెరిగాయి . చాలా బాగున్నాయి . కాకపోతే ఒకటి ఫారెస్ట్ వారు సహకరించాలి .

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : రత్నాకర రావుగారు చెప్పినట్లు వన సంరక్షణ సమితులకు అధికారాలు ఇవ్వాలని అనుకొంటున్నాము, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌కు ఏ అధికారాలున్నాయో స్టడీ చేసి చట్టాన్ని ఏ విధంగా తేవాలో రేపు ఆలోచన చేద్దాము . ఈ వన సంరక్షణ సమితులు బాగా పనిచేస్తుంన్నందున వీటిని ఇంకా ఉత్సాహపరచవలసిన అవసరం ఉంది . మీరు చెప్పిన సూచనలపై ఫారెస్ట్ మినిస్టరుగారు తగు చర్యలు తీసుకొంటారని తెలియజేస్తున్నాను .

శ్రీ ఆర్ . పాపారావు : అధ్యక్షా, ఇది ప్రాక్టికల్‌గా ఉపయోగపడదని నేను అభిప్రాయపడుతున్నాను . ఎందుకంటే చెట్లకు నీళ్లు అవసరం అయేది ఎండాకాలంలో,అలాగే ఇండ్లు కాలిపోయేది కూడా సమ్మర్‌లోనే . ఇక్కడ ఇండ్లు కాలుతుంటే అక్కడ చెట్లకు నీళ్లు పోయడానికి పోయారు అంటే వచ్చేప్పటికి పూర్తిగా ఇండ్లు కాలిపోతాయి . అందువలన ఈ నీళ్లు పోసే కార్యక్రమాన్ని సెపరేట్ వ్యవస్థగా తీసుకోవాలని సూచన చేస్తున్నాను .

శ్రీ ఎన్ . చంద్రబాబు నాయుడు : ఈరోజు కమ్యూనికేషన్ వ్యవస్థ బాగుంది. ప్రతిగ్రామం కాలిపోవాలని కోరుకోరు మొబైల్ కమ్యూనికేషన్ ఉంటుంది . ఇక్కడగానీ పెడితే, ఇమీడియట్‌గా వెహికిల్ వస్తుంది . రక్షించడానికి వుంటుంది ముందు ఒక సంవత్సరం పాటు చూచి ఇటువంటి ఇబ్బంది వుంటే నిలుపుదల చేద్దాము నీళ్లు పెట్టడానికి వెహికిల్స్ కొనాలంటే ఏమవుతుందో మీకు తెలుసు . ప్రైవేటు వ్యక్తులకు ఇస్తున్నాము చెట్లకు నీళ్లు పో సే కార్యక్రమం ప్రైవేటైజ్ చేయాలని వంద చెట్లు గానీ, వెయ్యి చెట్లుగానీ ఒకవ్యక్తికి ఇచ్చి అతను ఒక ట్రాక్టరు పెట్టుకొని వీటిని సంరక్షించే విధంగా ఇప్పుడు రఘువీరా రెడ్డిగారు చెప్పారు . చెట్ల ప్రక్కనే పొలం వున్న రైతులకు ఇస్తే బాగుంటుంది . చెట్లు ఎంతవరకు కాపాడుకుంటే అంత మంచిదని తెలియజేస్తున్నాను తప్ప ఇంకొకటి కాదు . మైసూరారెడ్డిగారికి బాధగా వుంది .

డా . ఎం . వి మైసూరా రెడ్డి : మీరు బ్రహ్మాండంగా చేస్తున్నారు . మాకు అభ్యంతరం లేదు .

శ్రీ ఆర్ పాపారావు : ఇంతకు మునుపు ఈ విధంగానే జరిగితే, ఫైర్ ఇంజన్ వెళ్లే లోపల ఇండ్లు కాలిపోయాయి .

శ్రీ ఎన్ . చంద్రబాబు నాయుడు : ఉపయోగపడినంతవరకు ఉపయోగపడతాయి . మైసూరా రెడ్డిగారు అంతా నాకే బాధ్యత పెడుతున్నారు గానీ చెట్లు పెట్టే కార్యక్రమం సామాజిక కార్యక్రమం . మైసూరా రెడ్డి గారి లాంటి వ్యక్తులు దీనిని ముందుకు తీసుకొని నెత్తిన తీసుకొని నీళ్లుపోయాలని కోరుకొంటున్నాము తప్ప కనీసం మీరు మీ నియోజకవర్గంలో చేయగలిగితే మంచి ఇంపాక్ట్ వస్తుంది . వన సంరక్షణ సమితులకు అధికారాలు ఇచ్చే విషయంలో ఈ సెషన్‌లోనే బిల్లు తెస్తున్నాము . అలాగే **నీరు-మీరు** మీద కూడా బిల్లు తెస్తున్నాము ఈ రెండూ రాగలిగితే, కాంప్రహెన్సివ్‌గా ఆలోచించుకొని ఇంప్లిమెంటేషన్‌కు పోతుందని తెలియజేస్తున్నాను రాష్ట్ర ప్రజానీకాన్ని కోరేది చెట్టు నాటడం,

వాతావరణాన్ని కాపాడడం, అడవులు కాపాడడం, వచ్చిన వర్షాల ద్వారా భుగర్భ జలాలను కాపాడుకోవడం మన అందరి బాధ్యతగా తీసుకోవాలని కోరుతూ, ఆ విధంగా మీరంతా సహకరిస్తారని ఆశిస్తూ మీదగ్గర సెలవు తీసుకొంటున్నాను .

## వరంగల్ జిల్లాలో గంజాయిసాగు

ప్రశ్న నెం . 129 ( 732-యం)

శ్రీ ఆర్ ప్రకాష్ రెడ్డి, (నర్సంపేట) ః గౌరవనీయలైన మద్యనిషేధం, ఆబ్కారీశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

ఎ) వరంగల్లు జిల్లాలో వాణిజ్యపంటలతో పాటు గంజాయిని సాగుచేస్తున్న విషయం నిజమేనా ?
బి) అయితే, దానిని నివారించడానికి ప్రభుత్వం తీసుకొన్న చర్యలేమిటి ?

**మద్యనిషేధం, అబ్కారీ శాఖామంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు)**

ఎ) అవునండీ . వరంగల్లు జిల్లాలో గంజాయి సాగును కనుగొనడం జరిగింది .
బి) గంజాయి సాగును ముఖ్యంగా వరంగల్లు జిల్లాలోను, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంతటా కూడా నివారించడానికి ఆబ్కారీశాఖ చర్యలు తీసుకుంటున్నది . 1998 సంవత్సరంలో, రెవిన్యూ /పోలీసు/సెంట్రల్ ఎక్సయిజ్/ అటవీ అధికారుల ప్రమేయంతో గంజాయిసాగును నివారించడానికి సమన్వయ కృషికోసం జిల్లా కలెక్టర్లందరికీ లేఖలు వ్రాయడం జరిగింది గంజాయి పంటలను నర్సరీ దశలోనే నాశనం చేయవలసిందిగా కూడా ఆదేశాలు జారీ చేయడమయింది . నేరాన్ని నియంత్రించడంలో ఇది మంచి ఫలితాలను ఇచ్చింది .

శ్రీ ఆర్ ప్రకాష్ రెడ్డి ః అధ్యక్షా, మీ ద్వారా మంత్రిగారిని మూడు ప్రశ్నలు అడుగుతున్నాను . ఇప్పటివరకు వరంగల్‌జిల్లాలో గంజాయిపై ఎన్నికేసులు బుక్ అయ్యాయి . వాస్తవంగా కోర్టు ద్వారా ఎంతమందికి శిక్ష పడింది ? రెండవది చట్టంలో లొసుగులు ఉండడం వలన ఎక్సయిజ్ డిపార్ట్‌మెంట్ ప్రూవ్‌చేయలేక చాలా కేసులు వీగిపోయాయి, ఎంతోమంది రైతులు గంజాలు సాగుచేస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది . ఇది మంత్రిగారి దృష్టికి వచ్చిందా ? దీనిని నివారించడానికి రెవిన్యూ డిపార్ట్‌మెంట్‌తో మాట్లాడి ఒకసారి కేసయితే ఆ రైతులు ఏ సర్వే నెంబరులో సాగుచేస్తున్నారో, ఆ భూమిని స్వాధీనం చేసుకోడానికి చట్టంలో సవరణ చేసే ఆలోచన ఉందా అని మీద్వారా అడుగుతున్నాను .

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు ః 1998 సంవత్సరంలో వరంగల్ జిల్లాలో 162 కేసులలో 140 మందిని అరెస్ట్ చేశారు . 1999 లో 496 కేసులలో 298 మందిని అరెస్ట్ చేయడం జరిగింది . అదేవిధంగా 2000 లో ఇప్పటివరకు 227 కేసులలో 112 మందిని అరెస్ట్ చేశాము గౌరవసభ్యులు గంజాయి సాగుచేసే రైతులభూములు ప్రభుత్వ పరం చేసే అవకాశం ఉందా అంటున్నారు ఇది ఫండమెంటల్ రైట్ .. దీనిపై గౌరవసభ, గౌరవసభ్యులు ఆలోచన చేయాలని కోరుతున్నాను .

శ్రీ ఆర్ ప్రకాష్ రెడ్డి ః అధ్యక్షా, దాదాపు 800 కేసులు బుక్‌చేయడం జరిగిందని చెప్పారు ఎంతమంది కన్విక్షన్ అయింది స్పష్టంగా చెప్పలేదు . క్రాపుసీజన్‌లో విలేజ్ అసిస్టెంట్లు ఆ గ్రామంలోని రైతులు ఏమేమి క్రాప్ వేశారనేది డిపార్ట్‌మెంట్‌కు వివరాలు ఇవ్వడం జరుగుతుంది . ఇటువంటివి వారి దృష్టికి వచ్చినా ప్రభుత్వదృష్టికి తేవడంలేదు కనుక

వారిపై చర్య తీసుకొంటే చాలావరకు కంట్రోల్ చేయడానికి అవకాశం ఉంది కనుక దానిని కూడా ఆలోచన చేయాలని తమద్వారా కోరుతున్నాను .

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు : వారి భూములలో వారు వేసే పంటలలో అంతర్భాగంగా వేస్తున్నారు . ఎక్కువభాగం అడవులలో, గవర్నమెంట్ ఖాళీస్థలాల్లో, పోరంబోకు భూములలో సాగుచేస్తున్నారు అనే సమాచారం ప్రభుత్వానికి ఉంది . ఎంతమంది కన్విక్ట్ అయ్యారనే సమాచారం గౌరవసభ్యులకు పంపడం జరుగుతుంది .

## సింహాచలం దేవస్థానాన్ని అభివృద్ధి పరచుట

ప్రశ్న నెం . 130 (750)

శ్రీమతి పి . వరలక్ష్మి,(విశాఖపట్నం), సర్వశ్రీ ఎస్ . వెంకటేశ్వర రావు,(ఎల్లవరం), గద్దె బాబూరావు,(చీపురుపల్లి), ఎన్ ఆంజనేయులు,(ఎల్లారెడ్డి), డి . ఉమా మహేశ్వర రావు, (నందిగామ): గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

ఎ ) రు . 100 కోట్ల అంచనా వ్యయంతో రాష్ట్రంలో తిరుమల తరువాత మరో పెద్ద పుణ్యక్షేత్రంగా సింహాచలం దేవాలయాన్ని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వసమక్షంలో ఏదైనా ప్రతిపాదన ఉందా ?

బి) ఈ విషయంలో ఏదైనా బృహత్ ప్రణాళికను తయారు చేశారా ?

సి) అయితే, ఈ పనిని ఎప్పటిలోగా ప్రారంభించడం జరుగుతుంది ?

**దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ డి . శివరామరాజు)**

ఎ) లేదండీ .

బి) లేదండీ .

సి) ఈ ప్రశ్నకు తావు లేదు .

శ్రీ శీతంసెట్టి వెంకటేశ్వర రావు : అధ్యక్షా, సింహాచలం దేవస్థానాన్ని అభివృద్ధి చేయడానికి ప్రశ్న అడిగితే లేదండీ అని చెప్పారు కానీ గౌరవ మంత్రిగారు ఫిబ్రవరి 25వ తేదీ నాడు 10 కోట్ల రూపాయలతో దేవస్థానాన్ని అభివృద్ధి చేస్తానని ఒక స్టేట్‌మెంటుతో, అదేరోజు రు 55 కోట్లతో అభివృద్ధి చేస్తామని డిసి లో వచ్చింది . దాని తరువాత 29.12 .99 న మంత్రిగారు మరో స్టేట్‌మెంటు ఇచ్చారు అందులో రు 5 కోట్ల రూపాయలతో ఈ దేవస్థానాన్ని అభివృద్ధి చేయడంలో భాగంగా ప్రాజెక్టు తయారుచేయడానికి ఎల్ అండ్ డి కంపెనీకి ఆర్డరు కూడా ఇచ్చామని తెలిపారు . క్యూ కాంప్లెక్స్, కల్యాణమంటపం, పేదసాదలకు డార్మెటరీ కడతామని మంత్రిగారు అందులో చెప్పడం జరిగింది . అది ఏ స్థితిలో వుందో చెప్పాల్సిందిగా తమద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను .

ఉ.11.10

శ్రీ డి.శివరామరాజు : మేడమ్ స్పీకర్, వారు అడిగిన ప్రశ్న, ' సింహాచలం దేవస్థానాన్ని రు.100.00 కోట్ల అంచనాతో అభివృద్ధి చేయడానికి ఏదైనా ప్రతిపాదన వుందా' అంటే, 'లేదు' అని చెప్పాను. 'ఈ విషయంలో ఏదైనా బృహత్తర ప్రణాళిక సిద్ధం చేసారా?' అంటే 'రు.100.00 కోట్లతో చేయలేదు' అని చెప్పాను. మేడమ్ స్పీకర్, ఇప్పుడు .After the process of regularisation of the encroached land is over and the money is realised through sale of land the same will be deposited as corpus fund. The beautification and development of Simhachalam Devasthanam will be taken up only after the funds are realised. దానికి ప్రెస్ కాన్ఫరెన్స్ కూడా పెట్టడం జరిగింది. అక్కడ రు.55.00 నుంచి 60.00 కోట్ల ఖర్చుతో దీనిని డవలప్ చేయడానికి నిర్ణయాలు ప్రాథమికంగా తీసుకోవడం జరిగింది. దానితో ' క్యూ కాంప్లెక్స్, బస్ స్టేషన్, షాపింగ్ మేళా, రెస్టారెంట్, చౌల్ట్రీస్, కాటేజెస్ అండ్ గెస్ట్ హౌసెస్, కళ్యాణ మండపం, ఆడిటోరియం, ఫ్లవర్ గార్డెన్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ కాంప్లెక్స్ అండ్ స్టాఫ్ క్వార్టర్స్, వాటర్ షెడ్ ప్రోగ్రామ్, ఫార్మేషన్ ఆఫ్ సెకండ్ ఘాట్ రోడ్, లైటింగ్, డ్రింకింగ్ వాటర్ సప్లయ్, శానిటేషన్ అరేంజ్మెంట్' కార్యక్రమాలు డబ్బు రాగానే చేపడతామని గౌరవ సభ్యులకు మీద్వారా తెలియజేస్తున్నాను.

**S.N.Q.No.130 A (1642-M)**

MADAM SPEAKER: S.N.Q.No.130_ A(642-M) is postponed.

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు
## (అనుబంధము-1)

## జీరో అవర్

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మి : అధక్ష్యా, ఇటీవల మన రాష్ట్రంలోనూ, ఇతర రాష్ట్రాలలోనూ కురిసిన భారీ వర్షాల వల్ల దాదాపు అన్ని నదులు పొంగి ప్రవహిస్తున్న సంగతి అందరికీ తెలిసిన విషయం . పెన్నా నది కూడా పొంగింది. సోమశిల రిజర్వాయర్లో 78 టి.ఎం .సి.ల నీటిని నిలువ చేసే అవకాశం వున్నా, ప్రభుత్వ ఉదాసీన వైఖరి వల్ల ముంపుకు గురయ్యే వారికి పరిహారం చెల్లించలేని పరిస్థితులలో 36 టి.ఎం .సి.లను మాత్రమే నిలువ చేసి, సుమారు 36 టి.ఎం .సి.ల నీటిని సముద్రం పాలు చేసారు. సోమశిల, తెలుగు గంగ, బాలన్సింగ్ రిజర్వాయర్ అయిన కండలేరు రిజర్వాయర్ కెపాసిటీ 68 టి.ఎం .సి.లు వున్నా, ముంపుకు గురయ్యే ప్రాంతాలకు పరిహారం చెల్లించక 15 టి.ఎం .సి.లకు మాత్రమే పరిమితమయ్యారు. ఇది ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి తార్కాణమని చెప్పక తప్పదు.

ఈ రిజర్వాయర్నుంచి మద్రాసు నగరానికి త్రాగునీరు అందించే కాలువ కండలేరు - పూండి కెనాల్ కొన్ని వేల క్యూసెక్కుల నీటిని తీసుకువెళ్లగలిగిన సామర్థ్యం కలిగినా కూడా, 400 క్యూసెక్కులను మాత్రమే తీసుకువెళుతున్నారు, కాలువలలోని కొన్ని సాంకేతిక లోపాలవల్ల. కనీసం 700 క్యూసెక్కులనైనా తీసుకెళ్లగలిగితే, స్వర్ణముఖి నదిలో, రాంబట్లపల్లి ఎస్కేప్ ఛానెల్ గుండా నీరు ఒదిలితే, ఈ కాల్వ మీద రైతులు మోటార్లు పెట్టుకుని పైర్లకు నీరు తెచ్చుకుంటారు. గూడూరు డివిజన్లో వున్న తెలుగు గంగ, స్వర్ణముఖి, కోట, వాకాడు, చిత్తమూరు

మండలాలలోని పరీవాహక ప్రాంతాలలో పైర్లు కాపాడుకోవడమే కాకుండా వాటర్ టేబుల్ పెరిగి, సాగునీటికి, త్రాగునీటికి కొరత లేకుండా ఆ ప్రాంత వాసులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేస్తున్నాను.

దీనివల్ల ఎవరికీ నష్టం కాని, కష్టం కాని జరగదు. అధ్యక్షా, వందల, వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి, గత ప్రభుత్వాలు ఈ ప్రాజక్టులు కట్టి, ఈ కాలువలు త్రవ్వితే, ముంపుకు గురయ్యే ప్రాంతాలకు నష్టపరిహారం చెల్లించలేక ఈ ప్రాజక్టుల పూర్తిస్థాయి ప్రయోజనాలను పొందలేని దౌర్భాగ్య స్థితికి బాధ్యత ఈ ప్రభుత్వానిదేనని గుర్తించి, ఈ ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకోబోతున్నారో ఇరిగేషన్ శాఖా మంత్రిగారు చెప్పాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎం .వెంకటేశ్వర రావు : అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పిన విషయాలను నోట్ చేసుకోవడం జరిగింది. దీనికి తగు విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎం .ధర్మారావు(హన్మకొండ) : అధ్యక్షా, రాష్ట్రంలో 1983వ సంవత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తెలుగు భాషకు అధిక ప్రాధాన్యతనిచ్చి, అధికార భాషగా తెలుగు భాషను చేసింది, అన్ని ప్రాంతాలలో అన్ని విశ్వవిద్యాలయాలలో, అన్ని కళాశాలల్లో, ప్రాథమిక స్థాయిలో తెలుగుకు ప్రాచుర్యం లభించిందని సంతోషపడ్డాము. ఆంగ్లేయుల కాలం పోయింది, నిజాం పాలన పోయింది, తెలుగు పరిపాలన వచ్చింది, తెలుగుదేశం ప్రభుత్వం యొక్క పాలనలో మనం వున్నాము. మన భాగ్య నగరంలోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్యార్థుల సంఖ్య వేలలో వుంది. గ్రామీణ ప్రాంతాలనుంచి వచ్చే విద్యార్థుల సంఖ్య ఎక్కువగా వుంది. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అనేక సంవత్సరాలుగా కామర్స్, ఆర్ట్స్ సబ్జక్ట్‌లలో వారు పి.జి. పరీక్షలను తెలుగులో వ్రాస్తుంటే ఇటీవలే నియమితులైన ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డి.సి.రెడ్డిగారు తన గుత్తాధిపత్యంతో, ఏకచ్ఛత్రాదిపత్యంతో ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని తన కబంధ హస్తాలలో పెట్టుకుని తన ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తూ, పరీక్షలను కేవలం ఇంగ్లీషులో మాత్రమే వ్రాయడానికి అనుమతించడం విచారకరమైన విషయం .

మంత్రిగారు దీనిపై ప్రత్యేక దృష్టి సారించి, వెంటనే స్పందించి, అందరికీ అవకాశం కల్పించే విధంగా, పరీక్షలను తప్పనిసరిగా మాతృభాషలో వ్రాసే విధంగా పర్మిషన్ ఇవ్వాలి. ఈవాళ కాంపిటీటివ్ ఎగ్జామ్స్ ఏదైనా కాని, యు.పి.ఎస్.సి.కాని, గ్రూప్-1 సర్వీసులు కాని, ఎస్.ఎస్.సి.కాని, రీజినల్ లాంగ్వేజెస్‌లో వ్రాయడానికి అనుమతిస్తే, మన తెలుగు దేశం ప్రభుత్వ పాలనలో, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో మాత్రం ఇంగ్లీషులో మాత్రమే ఎగ్జామ్ వ్రాయడానికి నిబంధనలను రూపొందించడం సబబుగా వుందా అని నేను ప్రశ్నిస్తున్నాను.

అలా కాకుండా వ్రాత పరీక్షలు మాతృభాష అయిన తెలుగులో వ్రాయడానికి అవకాశం ఇస్తే పేద విద్యార్థులకు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలనుంచి వచ్చే విద్యార్థులకు కూడా ఉపయోగపడుతుంది. అందుచేత మంత్రిగారు వెంటనే స్పందించి ప్రీవియస్, ఫైనల్ ఎగ్జామ్స్‌ను తెలుగు భాషలో వ్రాయడానికి వీలుగా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అలాగే నిన్న మామునూరుపోలీసు స్టేషన్ వద్ద ఒక మహిళ హత్య చేయబడ్డ విషయంలో హోంమంత్రిగారు తీసుకున్న చర్యలను ప్రకటించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కరణంరామచంద్రరావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాము, దానిపై తగు చర్య తీసుకుంటాము.

جناب سید سجاد- ہماری چند راتیں مقدس ہوتی ہیں- تقریبا شب معراج 26 اکٹوبر، شب برات 13 نومبر اور شب قدر 24 ڈسمبر کو آرہی ہیں- ان راتوں میں ہم لوگ جاگتے ہیں اسلئے دوسرے روز گورمنٹ کی جانب سے اختیاری تعطیلات دی جاتی تھیں- اس سال سے گورنمٹ کے کیلنڈر میں ان مقدس تین راتوں کو اختیارات نہیں دئے جارہے ہیں- کیا گورنمٹ تعصب سے کام لے رہی ہے؟ پھر کیا وجہ ہے-ان 3 راتوں میں جاگنے کے دوسرے روز جو اختیاری تعطیل دی جاتی تھی یہ اختیاری تعطیل دینے کا اعلان کریں-

---

SRI Y,RAMAKRISHNUDU: We have noted down the issue and we will get it examined, Madam.

శ్రీ నోముల నరసింహయ్య : అధ్యక్షా, ' విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు' అని రాష్ట్రంలో 32 మంది బలిదానమై ఈ ఫాక్టరీని ఏర్పాటు చేసుకున్నారు. దేశంలో అత్యంత నాణ్యమైన స్టీల్ ను అది ఉత్పత్తి చేస్తోంది. దేశ అవసరాలకే కాకుండా 12 దేశాలకు తన ఉత్పత్తులను ఎగుమతి చేస్తోంది. సముద్ర తీర ప్రాంతంలో ఏదైనా ఒక స్టీల్ ప్లాంట్ వుందీ అంటే అది దేశం మొత్తం మీద ఇది ఒక్కటే. రాష్ట్రంలో ఒకే ఒక్క ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ వుంది. ఇతర స్టీల్ ప్లాంట్‌లకు సాలీనా 80 మె.ట. ప్రొడక్షన్ ఒక మనిషి తీయగలిగితే విశాఖ స్టీల్ ప్లాంట్‌లో 1.80 మె.ట. ఉత్పత్తి తీయగలరు.

ఉ. 11.20

విచారణ తరువాత రూపురేఖలు మారుతున్నాయి. దీనిని ప్రయివేటైజేషన్ చేయడానికి కేంద్ర ప్రభుత్వం తాపత్రయ పడుతోంది. తమిళనాడు స్టీల్ ఫ్యాక్టరీని ప్రయివేటైజ్ చేస్తామంటే , తమిళనాడు శాసనసభ వెంటనే స్పందించి యునానిమస్‌గా రిజొల్యూషన్ పాస్ చేసింది. మన రాష్ట్రములో ఎంతో మంది బలిదానముతొ తెచ్చుకొన్న స్టీల్ ప్లాంటు పోతోంది. ముఖ్యమంత్రి గారు ప్రాణాలైనా ఇస్తామని అంటున్నారు. ప్రాణాలు అక్కరలేదు కానీ, స్టీలు ప్లాంట్ ని కాపాడడానికి శాసనసభ ద్వారా ఒక రిజొల్యూషన్‌ని పాస్ చేయాలని కోరుతున్నాను. విశాఖ స్టీలు ప్లాంటుకి 1992-93లో రూ.49 కోట్ల లాభం, 1993-94లో రూ.117 కోట్ల లాభం, 1994-95లో రూ. 418 కోట్ల లాభం, 1996-97లో కూడా రూ. 606.41 కోట్ల లాభం, 1998-99లో రూ.7.37 కోట్ల లాభం వచ్చింది. అయినప్పటికీ కేంద్రప్రభుత్వం ఈ విధంగా ఆలోచన చేయడాన్ని తీవ్రమైన విషయంగా తీసుకోవాలి. ఎన్నో త్యాగాలు చేసి, విశాఖ స్టీలు ప్లాంటుని తెచ్చుకొన్నందుకైనా ఈ స్టీల్ ప్లాంటుని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని చెపుతున్నాను.

శ్రీ టి. సీతారామ్ :- అధ్యక్షా, వారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకొన్నాను. మేజర్ ఇండస్ట్రీస్ మంత్రి గారు సభలో లేరు వారికి ఈ విషయాన్ని తెలియజేస్తాను.

శ్రీ బి. రాజశేఖరరెడ్డి (నందిగామ) :- అధ్యక్షా, ఈనాడు అన్‌టచ్‌బిలిటీని పూర్తిగా దూరం చేయడానికి సంఘ సంస్కర్తలు ప్రభుత్వ చట్టాల ద్వారానైతేనేమి, మరోలానైతేనేమి ఎంతో సాధించారు. ఆనాడు, షెడ్యూల్డ్ కులానికి సంబంధించిన వ్యక్తి ఊళ్లోకి ప్రవేశిస్తున్నాడంటే, అతను వస్తున్నట్లు ముందుగానే హెచ్చరిక చేసి ఊళ్లోకి వచ్చే పరిస్థితి ఆరోజుల్లో ఉండేది. మనం ఎన్నో మార్పులు తీసుకువచ్చి, ఈనాడు రాష్ట్రపతి పదవి నుంచి, స్పీకర్ పదవి వరకు ఎన్నో మార్పులతో, అన్‌టచ్‌బిలిటీని దూరం చేస్తున్నాము. కేరళ రాష్ట్రాన్ని చూసినట్లయితే ఇక్కడ షెడ్యూల్డ్ కులాల వాడలు కానీ, గ్రామాలు గానీ ఆ పేర్ల తో లేవు. ఎక్కడ పడితే అక్కడ వారు ఇళ్లను కట్టుకొని జీవనం సాగించడం వల్ల సోషల్ ఫ్యాబ్రిక్‌లో మార్పు వచ్చింది. కర్నూలు జిల్లాలో దాదాపుగా ఉన్న గ్రామాలలో **హరిజన వాడ స్కూల్స్** అని చెప్పి వాటిని నడిపిస్తున్నారు. వీటిని హరిజన వాడల్లో ఏర్పాటు చేసి కేవలం అధికారులు ఎస్.సి. స్టూడెంట్స్‌ని మాత్రమే చేర్చుకొంటున్నారు. వేరే కులాల వారిని తీసుకోవడం లేదు. స్కూల్స్, అంగన్‌వాడి సెంటర్లు హరిజన వాడలో ఏర్పాటు చేస్తూ హరిజనవాడలోని పిల్లల్ని అడ్మిట్ చేయడం జరుగుతోంది. ఇటువంటివి ఎస్టాబ్లిష్ చేయడం వల్ల, చిన్నతనం నుండి పిల్లల్లో ఎస్.సి.లు వేరు, మనం వేరు అన్న అభిప్రాయం కలుగుతోందనీ, దీనిని తరిమివేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. ఇటువంటి పాఠశాలలను కామన్ ప్లేసెస్‌లో ఏర్పాటు చేయడం వల్ల, అందరూ చిన్నతనం నుండి కలసికట్టుగా ఉండి, కలిసి చదువుకోవడం వల్ల, మార్పులు వస్తాయి. ఈ జిల్లాలోని హరిజనవాడల్లో ఏర్పాటుచేసిన స్కూల్స్‌ని కామన్ ప్లేసెస్‌లో ఏర్పాటుచేయడానికి ప్రయత్నం చేస్తారా ? తెలియజేయండి.

శ్రీ కడియం శ్రీహరి :- గౌరవ సభ్యులు చేసిన సూచనను నోట్ చేసుకోవడం జరిగింది. ***'హరిజన'*** అన్న పదాన్ని మనం బ్యాన్ చేశాము. ***'దళిత వాడ ' అని, ' దళితులకు '*** అన్న పదాలు ఉపయోగిస్తే బాగుంటుందని సభ్యునికి తెలియజేస్తున్నాను.

శ్రీ బి. రాజశేఖరరెడ్డి :- ఐ ఆమ్ వెరి సారీ. ఆ పదం తప్పు అయితే నన్ను క్షమించాలని కోరుతున్నాను. మేడమ్ స్పీకర్, వాస్తవంగా, ప్రభుత్వ రికార్డుల్లోనూ, స్కూల్ బుక్స్ లోనూ, జిల్లాపరిషత్, డి.ఇ.ఓ. ఆఫీసుల్లోనూ తదితరాల్లో ***హరిజన వాడ, హరిజనుడు*** అన్న పదాలన్నీ ఉన్నాయి. వాటిని మార్చాల్సిన అవసరం ఉందని మీ దృష్టికి తెస్తున్నాను.

శ్రీ కడియం శ్రీహరి :- తప్పకుండా చేస్తాము.

శ్రీమతి జోహార్, మోచర్ల (ఆచంట):- అధ్యక్షా, నా నియోజకవర్గమైన ఆచంట లోతట్టు ప్రాంతమై ఉంది. గత 15 సంవత్సరాలుగా సి.పి.ఐ.ఎమ్ . వారి ఆధ్వర్యములో ఉండడం వల్ల ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు జరుగలేదు. ఆర్. అండ్. బి. రోడ్డు కానీ, గ్రామ పంచాయితీ రోడ్లు కానీ లేకపోవడం వల్ల దురదృష్టంగా మేము భావిస్తున్నాము. ఈ మధ్య కాలంలో వచ్చిన వరదల వల్ల రమారమీ నా నియోజకవర్గం జలమయమై పోయింది. మాదగ్గర నక్కల డ్రైన్ అవుట్ ఫ్లో స్లూయిస్ కావడం జరిగింది. దాని వల్ల లోతట్టు ప్రాంతాలు మునిగి, రైతుల పంటలు, గృహాలు పాడైపోయాయి. మూడు మండలాలు పూర్తిగా జలమయమయ్యాయి. శ్రీ ఎర్రా నారాయణస్వామి గారు నేడు మన మధ్యలో ఉన్నారు. వారి దృష్టికి కూడా ఈ నక్కల డ్రైన్ అవుట్ ఫ్లో స్లూయిస్ విషయం తీసుకురావడం జరిగింది. గతంలో ఈ అవుట్ ఫ్లో తో లిఫ్ట్ ఇరిగేషన్ కి ప్లాన్ చేయడం జరిగింది. అది ఇంతవరకు జరుగలేదు. 1996వ సంవత్సరంలో, రూ. 5.5 కోట్లతో ఆ ప్రాజక్టుని నిర్మించడం జరిగింది. అది ఇంతవరకు కంప్లీట్ కాలేదు. ఈ విషయాన్ని మంత్రి గారు నోట్ చేసుకోవాలని కోరుతున్నాను. గంగడిపాలెం గ్రామంలో బ్రిడ్జీ నిర్మాణం చేయడం జరిగింది. ఆ కాలువని గోదావరికి గానీ, సముద్రములో కానీ కలుపకుండా మధ్యలో ఆగిపోవడం వల్ల ఇబ్బందులు ఎదురౌతున్నాయి. ఈ విషయమై మంత్రిగారు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఆచంట మండలం లోని లంక ప్రాంత వాసులు తమలపాకు, మిర్చి తోటలను వేసుకొన్నారు. మొన్న వచ్చిన వరదల వల్ల అవి కొట్టుకుపోవడం జరిగింది. నాలుగు వం దల ఎకరాలకు పైగా పైర్లకు నష్టం వాటిల్లింది.

ఉ.11.30

అంతేకాకుండా ప్రతిసారీ వరదలు వచ్చినపుడు ఇక్కడ చాలా నష్టం జరుగుతోంది. అందువల్ల గోదావరీ తీర ప్రాంతాల వారికి అందరికీ ఐ.ఏ.వై. ఇళ్లు నిర్మించి యివ్వవలసిందిగా తమ ద్వారా మంత్రిగారికి మనవి చేస్తున్నాను. మా ఏరియాలో వీవర్స్ చాలా ఎక్కువగా వున్నారు. వీరందరికీ ఉపాధి ఏమీ కల్పించలేదు. మొన్న వచ్చిన వరదలలో వారికి మగ్గాలకు గానీ, దారానికి గానీ పరిహారం యివ్వడం జరగలేదు.

**మేడమ్ స్పీకర్:-** ఏదైనా ఒక్క ఇష్యూ గురించి మాట్లాడండి మిగిలిన వాటిని డిమాండ్స్‌లో మాట్లాడండి.

**శ్రీమతి జోహర్ మోచర్ల:-** నాకు ఇప్పుడే అవకాశం వచ్చింది. ఇంతవరకూ నా నియోజక వర్గం గూర్చి మీకు తెలియజేసుకునే అవకాశం రాలేదు. ఇరిగేషన్ విషయానికి వచ్చినట్లయితే , మా నియోజక వర్గంలో చాలా పంటలకు నష్టం వాటిల్లింది. మేజర్ ఇరిగేషన్, మైనర్ ఇరిగేషన్ విషయాలను గమనించినట్లయితే, ఇక్కడ రోడ్స్‌ను త్రవ్వి ,గట్లు ఆక్రమించుకోవడం జరుగుతోంది. ఇందుమూలంగా రోడ్లన్నీ బాగా పాడయిపోయాయి.నీరు అటూ, ఇటూ వుండటం మూలంగా రోడ్లు బాగా పాడైనాయి. కనుక తగు చర్యలు తీసుకోవలసిందిగా తమరి ద్వారా కోరుతున్నాను. మా రోడ్లు అన్నీ, ఎక్కువగా గ్రామ పంచాయతిగానీ, జిల్లాపరిషత్‌గానీ, మండలపరిషత్‌గానీ, ఆర్ అండ్ బి గానీ అన్నీ కూడా బాగా పాడైపోయాయి. 3 నెలల క్రితం ఒక బస్సు తిరగబడి చాలా ప్రమాదం జరిగింది. దీనిని ముఖ్య మంత్రి గారి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. ఆ రోడ్డు గంగిడిపాలెం టు భీమలాపురం , మంత్రి వర్యులను అక్కడికి తీసుకు వెళ్లి చూపడం జరిగింది. కనుక ఆ విషయమై తగు చర్య తీసుకుని, తక్షణం గ్రాంటు యిప్పించవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను. మా జిల్లా నుండి మహిళా సభ్యురాలిని నేను ఒక్కదానినే వున్నాను. దయచేసి మా జిల్లా అభివృద్ధి నిమిత్తం ఎక్కువ శాతం నిధులను ఇప్పించవలసిందిగా కోరుతున్నాను. మాది వెనుకబడిన ప్రాంతం . అందువలన చాలా యిబ్బందులు వున్నాయి. కనుక వాటిని గూర్చి నేను చెప్పవలసిన అవసరం ఎంతైనావుంది. ఫిషరీస్ మంత్రిగారికి నేను ఒక విషయం తెలియజేస్తున్నాను. మా ఏరియాలో త్రాగు నీటి సమస్య చాలా వుంది. రొయ్యల చెరువులకు తమ ఆధ్వర్యంలో పర్మిషను యిచ్చారా లేదా అన్న దానిని తెలుపవలసిందిగా కోరుతున్నాను.

**శ్రీ పి.అశోక గజపతి రాజు:-** గౌరవ సభ్యురాలు చెప్పిన విషయాలను అన్నింటినీ నోట్ చేసుకోవడం జరిగింది. అన్ని విషయాలను అన్ని డిపార్టుమెంట్స్ వారికి తెలియజేయడం జరుగుతుంది. వారు తగు చర్యలు తీసుకుంటారు.

**శ్రీమతి పి.జె. అమృత కుమారి:-**అధ్యక్షా, ఇది ఆర్ అండ్ బి కి సంబంధించిన విషయం . శ్రీకాకుళం జిల్లాలోని నా నియోజక వర్గం పాలకొండలో హెవీ ట్రాఫిక్ వుంటుంది. ఈ రోడ్డు మీద 'పోతుల కాడ ' అనే బ్రిడ్జ్ వుంది. దీనిని నిర్మించి దాదాపు 100 సంవత్సరాలు అయింది. ఇప్పుడది చాలా అధ్వాన్నంగా తయారైంది. శిథిలావస్థలో వుంది. దాని మీద నుంచి పాలకొండ నుంచి విశాఖ పట్నం, పాలకొండ నుంచి పార్వతీపురం, రాయఘడ్‌లకు నిత్యం బస్సులు తిరుగుతూ వుంటాయి. బ్రిడ్జ్ సరిగా లేకపోవడం మూలంగా ప్రజలు చాలా యిబ్బందులు పడుతున్నారు. వారి రాకపోకలకు చాలా అంతరాయాలు ఏర్పడుతున్నాయి. ఈ బ్రిడ్జ్‌కి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షను వచ్చిందికానీ, ఫైనాన్షియల్ శాంక్షను ఇంతవరకూ రాలేదు. కనుక మంత్రిగారు దీనిని పరిశీలించి , బ్రిడ్జ్ నిమిత్తం నిధులను సమకూర్చి , బ్రిడ్జ్ నిర్మాణాన్ని చేపట్ట వలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

**శ్రీ సి.హెచ్. అయ్యన్న పాత్రుడు:-** అధ్యక్షా, నోట్ చేసుకున్నాను. మంత్రిగారి దృష్టికి తీసుకు వెడతాను.

## అర్జీల సమర్పణ

**శ్రీమతి కె. సురేఖః–** మేడమ్, నా నియోజక వర్గంలో రెండు పి.హెచ్.సెంటర్లను 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించారు. అవి నిర్మించి 6 నెలలు దాటినా కూడా , కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించక పోవడం మూలంగా వాటిని ఓపెన్ చేయడానికి వారు ఒప్పుకోవడం లేదు. అదే విధంగా గీజుగొండ మండలంలో ఇద్దరు డాక్టర్లను నియమించడం జరిగింది. అయినప్పటికీ, ఒకరు ఎనస్తీషియన్ అనీ, మరొకరిని సర్జన్ అనీ చెప్పి, వారు స్పెషలిస్టులు కనుక వారిని డెప్యుటేషన్ మీద వేరేచోట్లకు పంపడం జరుగుతోంది. అందువల్ల స్థానికులు చాలా ఇబ్బందులకు గురి కావలసి వస్తున్నది. కనుక దయచేసి ఈ విషయమై పరిశీలించి , సమస్యను పరిష్కరించవలసిందిగా ప్రభుత్వం దృష్టికి తెస్తున్నాను. పిటిషనును పంపిస్తున్నాను.

**(పిటిషనును గౌ. సభాపతికి సమర్పించారు)**

**శ్రీ డి.నాగేందర్ః–** మేడమ్ స్పీకర్, ఇది అసెంబ్లీ బిల్డింగుకు సంబంధించిన , ఆర్ అండ్ బి కి సంబంధించిన విషయం . సుమారు 6 మాసాల నుంచి ఉద్యోగులకు జీతాలు లేవు. వారి ఆవేదనను అర్థం చేసుకోండి . ఆ ఎంప్లాయీస్‌కు జీతాలు లేక చాలా ఆవేదనతో వున్నారు. పిటిషనును తమకు పంపిస్తున్నాను. తగు యాక్షను తీసుకోవాలసిందిగా తమ ద్వారా తెలియజేస్తున్నాను.

**శ్రీ వై. రామకృష్ణుడుః–** సభ్యులు పిటిషన్స్‌ను కరెక్టుగా రిప్రజెంట్ చేయాలి . పిటిషన్స్‌ను రూల్స్, కండిషన్స్ ప్రకారం పంపించినట్లయితేనే పిటిషన్స్ కమిటీకి వెడతాయి. లేనట్లయితే అవి తిరిగి వారికే వస్తాయి. మంత్రిగారికి గానీ, గవర్నమెంటుకు గాని వెళ్లవు.

శ్రీ ఎస్.చంద్రమోహన్ రెడ్డిః– మేడమ్ స్పీకర్, ఇది తిరుపతి పద్మావతి మహిళా యూనివర్శిటీకి సంబంధించిన విషయం . ఇక్కడ దళితులమీద , ముఖ్యంగా అక్కడ పని చేసే ఎంప్లాయీస్‌కు చాలా అడ్డంకులు కలుగ జేస్తున్నారు. అందుకు నిరశనగా 20 రోజుల నుంచి ఆ ఎంప్లాయీస్ నిరాహార దీక్షలు చేస్తున్నారు. వి.సి. గారు డెప్యూటీ రిజిస్ట్రార్ మీద కూడా ఆ విధంగానే చేశారు. వాళ్లు పోలీసు స్టేషనులో వి.సి గారిపై కేసు బుక్ చేయడం జరిగింది. అయితే వి.సి. గారిని అరెస్టు చేయకుండా అడ్డుకుంటున్నారు. కనుక ఈ విషయమై ప్రభుత్వం వెంటనే యాక్షను తీసుకోవాలని, దళితులకు అన్యాయం జరగకుండా చూడాలని కోరుతున్నాను.

**( పిటిషనును గౌ. సభాపతికి సమర్పించారు)**

**D.SRIDHAR BABU:** Madam Speaker, under rule 144 of Rules of Procedure and Conduct of Business in Andhra Pradesh Legislative Assembly, I submit the petition signed by the Karimnagar Toddy Tappers Welfare Association in regard to the harassment meted out to the toddy tappers in Karimnagar district with special reference to Rajapur toddy tappers.

**( The petition was Presented to the Hon'ble Speaker)**

**శ్రీ ఎస్.రాజయ్యః–** అధ్యక్షా, రాష్ట్రంలో అన్ని డిపార్ట్‌మెంట్స్‌లో వున్న బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయవలసిందిగా కోరుతూ యిచ్చిన పిటిషను ఇది. దీనిని తమకు పంపిస్తున్నాను.

(పిటిషనును గౌ. సభాపతికి సమర్పించారు)

డా.జి . చిన్నా రెడ్డిః– అధ్యక్షా, ఈ పిటిషను ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంటుకు సంబంధించిన విషయం . మొన్న జరిగిన శాసన సభ ఎన్నికలకు ముందు ఆర్ అండ్ బి రీఆర్గనైజేషన్‌లో మహబూబ్ నగర్, రంగారెడ్డి జిల్లాలకు ఒక కొత్త సర్కిల్ ఆఫీసును ఏర్పాటు చేస్తున్నామన్నారు. జి.ఓను కూడా యివ్వడం జరిగింది. ఇంతవరకు మహబూబ్‌నగర్ హెడ్ క్వార్టర్స్‌లో ఆ సర్కిల్ ఆఫీసును పెట్టలేదు. మేము ఇక్కడ ప్రశ్న వేస్తే, దానిని అన్ స్టార్డ్‌గా చేసి రిప్లై యిచ్చారు. కనుక ఈ రీఆర్గనైజేషన్‌లో మహబూబ్ నగర్, రంగారెడ్డి జిల్లాలకు కలిపి ఒక కొత్త సర్కిల్ ఆఫీసును ఏర్పాటు చేయవలసిందిగా కోరుతూ, పిటిషనును పంపిస్తున్నాను. తప్పకుండా కొత్త సర్కిల్ ఆఫీసును ఎస్టాబ్లిష్ చేయవలసిందిగా కోరుతున్నాను.

(పిటిషనును గౌ. సభాపతికి సమర్పించారు)

శ్రీ జి.ఎస్.రావుః– అధ్యక్షా, ఇది విశాఖ పట్నం జిల్లా కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకుకు సంబంధించిన పిటిషను . కోట్లాది రూపాయల ప్రజా ధనం డిపాజిట్స్‌గా సేకరించబడి , ఈ బ్యాంకు వారిచే గల్లంతు కావించబడింది. ఈ విషయమై తగు చర్య తీసుకోవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

( పిటిషనును గౌ. సభాపతికి సమర్పించారు)

శ్రీ జక్కంపూడి రామమోహనరావుః– అధ్యక్షా, లీఫ్ ఇండియా లిమిటెడ్‌లో కోట్లాది రూపాయల కుంభకోణం జరిగినట్లుగా సమాచారం వుంది. ఈ కుంభకోణంలో కాకినాడకు చెందిన 400 మంది డిపాజిటర్స్ 200 కోట్ల రూపాయలను నష్టపోయారు. ఈ విషయమై ఇన్వెస్టిగేషన్ నిమిత్తం ముఖ్యమంత్రి గారిని కోరినట్లుగా తెలిసింది. దయచేసి హోం మంత్రి గారు పూర్తి వివరాలను యిచ్చినట్లయితే బాగుంటుందని డిపాజిటర్స్ తరపున తెలియజేస్తున్నాను.

ఉ.11.40

## ప్రభుత్వ బిల్లు

## 2000, ఆంధ్రప్రదేశ్ పురపాలక చట్టాల (3వ సవరణ) బిల్లు

**SRI N.MD.FAROOK**: Madam Speaker, I beg to move :

" That leave be granted to introduce the Andhra Pradesh Municipal Laws (Third Amendment) Bill, 2000. "

**MADAM SPEAKER**: Motion moved. The question is :

" That leave be granted to introduce the Andhra Pradesh Municipal Laws (Third Amendment) Bill, 2000. "

**( PAUSE )**

The motion was adopted and the Bill was introduced.

**(అంతరాయం)**

శ్రీ ఎం .ధర్మారావు: అధ్యక్షా, నిన్న హోం మంత్రిగారు ఈ రోజు ప్రకటన చేస్తామన్నామన్నారు.

మేడమ్ స్పీకర్: మీకు ఎప్పుడు కావాలంటే అప్పుడు సమాచారం రాదండీ కూర్చోండి.

**(అంతరాయం)**

డా. వై.ఎస్ .రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, బి.ఎ.సిలో మనం తేజా టి .వి.కి లైవ్ టెలికాస్టు ఇప్పిదామని అనుకొన్నాము. అది ఇంతవరకు జరగలేదు. ఎమినిటీస్ కమిటీకి చైర్మన్ మీరు అనుకొంటాను.

**MADAM SPEAKER**: I am not allowing any body.

డా. వై .ఎస్ రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఆ కార్యక్రమం చేయండి.

మేడమ్ స్పీకర్: కాల్ఫర్ చేస్తాను.

(అంతరాయం)

శ్రీ టి .దేవేందర్గౌడ్: అధ్యక్షా, ధర్మారావుగారు నిన్న వారి నియోజకవర్గంలో మామునూరులో జరిగినటువంటి సంఘటన ప్రస్తావన చేశారు. వాటిపైన చెప్పమని మీరు అడగడంతో నేను వెంటనే ఫ్యాక్సు మెసేజ్ తెప్పించుకొన్నాను. అక్కడికి ఎస్ పి గారిని పంపడం జరిగింది. ఎస్.పి గారు ఇన్వెస్టిగేషన్ చేశారు. అక్కడ విషయాలు అన్నీ కనుక్కొని మాకు మెసేజ్ కూడా పంపించారు. వారి పైన కేసు కూడా నమోదు చేయడం జరిగింది.వారిని సస్పెండు చేయమని ఆర్డర్సు ఇస్తాము. వెంటనే ఫోరాన్సిక్ లేబరిటరీకి కూడా పంపించాము. సిసిఎంబికి కూడా పంపించడం జరిగింది అది రాగానే ఫర్దర్ యాక్షన్ తీసుకొంటాము.

మేడమ్ స్పీకర్: ధర్మారావుగారు మీరు కూర్చోండి.

(అంతరాయం)

శ్రీ టి దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, ఆ చర్చ జరిగిన సందర్భంలోనే ప్రతిపక్షనాయకులు కోరిన విధంగానే ఆ రోజే నేను మాట్లాడినాను. గుమ్మడి నరసయ్యగారిని కూడా పిలచి మాట్లాడినాను . వారికి కూడా తెలుసు . ఆ యొక్క 307 అవి అన్నీ ఇన్‌వెస్టిగేషన్‌లో ఆ సెక్షన్సు తీసివేశారు. గౌరవ సభ్యులకు ఆ రోజునే చెప్పినాను. అనవసరంగా హౌస్ టైము ఎందుకు వ్యయం చేయడం నేను నీ విషయం చేస్తున్నాను అని చెప్పాను .

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశములు

## 1. రాష్ట్రంలో పంటభీమా పథకము అమలు గురించి

శ్రీ ఎస్ .రఘురామిరెడ్డి: అధ్యక్షా, పంటల భీమా పథకంవల్ల ముఖ్యంగా కరువు పీడిత ప్రాంతమైనటువంటి రాయలసీమ జిల్లాల్లో ప్రతి నాలుగు సంవత్సరాలలో మూడు సంవత్సరాలు కరువు,వరద తాకిడికి రైతాంగం చాలా నష్టపోతున్న విషయం అందరికి తెలసిందే .

(అంతరాయం)

**MADAM SPEAKER:** I am not allowing any body.

మ.11.50

శ్రీ ఎస్. రఘురామిరెడ్డి: అధ్యక్షా, ఈ పంటల భీమా పథకంలో కన్ని విధాన నిర్ణయాలు లోపభూయిష్టంగా ఉన్నాయి. వాటిని ప్రభుత్వం సరిదిద్దాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా కరువు ప్రాంతాల్లో యావరేజ్ ఈల్డ్ ఎరైవ్ అయ్యేప్పుడు చాలా తక్కువ క్వాంటిటీ తీసుకోవటంవల్ల రాయలసీమ ప్రాంత ప్రజలు చాలా నష్టపోతున్నారు. క్రాప్ కటింగ్ ఎక్స్‌పరిమెంట్ చేసినప్పుడు, ఓవరాల్ ఈల్డ్‌తో కంపేర్ చేసినప్పుడు ఆ నష్టాన్ని అంచనా వేయటంలో రైతులకు అన్యాయం జరుగుతోంది. కాబట్టి ఓవరాల్ ఈల్డ్‌లను క్రొత్తగా చేయాల్సిన అవసరం ఉంది. ఈ ప్రాంతాల్లో కేవలం కొన్ని పంటలకు మాత్రమే ఈ క్రాప్ ఇన్సూరెన్స్ కవరేజ్ అవుతోంది. ప్యాడి, మేజ్, కొర్ర, గ్రీన్ గ్రామ్, రెడ్ గ్రామ్, బ్లాక్ గ్రామ్, సన్‌ఫ్లవర్, సీసం, జవారి మొదలగు పంటలకు మాత్రమే ఇన్సూరెన్స్ కవరేజ్ ఉంది. కాని ముఖ్యంగా మా కడప జిల్లాలో ముఖ్యంగా పండించే పసుపు, ఉల్లి, మిర్చి పంటలకు ఇన్సూరెన్స్ కవరేజ్ లేకపోవటం అన్యాయం. ఈ మూడు పంటలకు కూడా ఇన్సూరెన్స్ కవర్ అయ్యేట్లు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వానికి నివేదిక పంపించి వీటిని కూడా కవర్‌చేయాలి. ఇన్సూరెన్స్‌వారు మండలాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని క్రాప్ లాసెస్ ఎసెస్ చేస్తున్నారు. కాని రెవెన్యూ విలేజ్‌ను ఒక యూనిట్‌గా తీసుకోవాలి. ఉదాహరణకు మా మైదుకూరు మండలంలో వ్యవసాయభూమి సుమారు 36,000 ఎకరాల వరకు ఉంది. దాంట్లో కె.సి. కెనాల్ క్రింద కేవలం 3,000 ఎకరాలు, మిగిలిన 33,000 ఎకారాలు వర్షాధారంగా ఉంది. వీరు ఇప్పుడు కేవలం 3,000 ఎకరాలను మాత్రమే తీసుకుని మిగిలిన 33,000

ఎకరాల్లో నష్టపోయిన రైతులకు కాంపెన్‌సేషన్ ఇవ్వటంలేదు. పంట నష్టాన్ని అంచనా వేసేప్పుడు అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ మరియు బ్యాంకర్స్‌కు మధ్య సమన్వయ లోపంవల్ల అంచనాలు వేయటంలో రైతులకు న్యాయం జరగటంలేదనేది వాస్తవం. దానిని కూడా సింప్లిఫై చేసి రైతులకు నష్టం జరగని పద్ధతిలో వీటిని అమలుచేయాల్సిన అవసరం ఉన్నది.

రైతులు పంట విత్తనాలు వేసుకున్నప్పటినుండి పంట ఇంటికి వచ్చేవరకు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. మొన్న ఆగస్ట్ 22, 23 తేదీల్లో వచ్చిన వరదలవల్ల వందలాది ఎకరాల్లో వరిపైరుకు నష్టంవాటిల్లింది. పంట ఇంటికిచేరే సమయంలో వరదలు రావటంవల్ల వందలాది ఎకరాలు మునిగిపోయి పం ట నష్టం జరిగింది. ఇటువంటివన్నీ కవర్ చేయాలంటే ఇన్సూరెన్స్ కవరేజ్ పెంచాలి. అదేవిధంగా కడప, అనంతపూర్, మహబూబ్‌నగర్ జిల్లాల్లోని 150 మండలాల్లో రూ.102.14 కోట్లుగా ఎసెస్‌చేసి మన రాష్ట్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వానికి అంచనాలు పంపించింది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్‌కు పంపించారు. ఇంకా కడపలో 25 మండలాలకు, అనంతపూర్‌లో 15 మండలాలకు, మహబూబ్‌నగర్‌లో 37 మండలాలకు రూ.40.4 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి. ఆ మొత్తం కూడా మనకు రావాలి. అందుకోసం రివైజ్డ్ క్లెయిమ్స్ రాష్ట్ర ప్రభుత్వం పంపించింది. అనంతపురంలోని 13 మండలాలకు, కడప జిల్లాలోని 15 మండలాలకు నష్టపరిహారం రూ.29.53 కోట్లు రావాలి. ముఖ్యమంత్రిగారు కేంద్రప్రభుత్వంతో డిస్కస్ చేసి సుమరు ఈ రూ.40 కోట్లు మొత్తాన్ని తీసుకురావాలి. 31-8-2000ను కరువుకు ఈ సంవత్సరపు ఇన్సూరెన్స్ కవరేజ్ గడువుగా నిర్ణయించారు. ఫ్లడ్స్ వచ్చాయి కాబట్టి దానిని సెప్టెంబర్ 8వ తేదీవరకు పొడిగించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డాక్టర్ ఎమ్.వి. మైసూరారెడ్డి:మేడమ్ స్పీకర్ , మంత్రిగారు 304కు సమాధానంగా ఇచ్చిన నోట్‌లో "కరువు సీజన్‌కు సంబంధించి వేరుసెనగ పంటకు భారత సాధారణ భీమా సంస్థ రూ.93 కోట్లు క్లెయిమ్ భారత ప్రభుత్వానికి సమర్పించింది" అని చెప్పారు. అయితే అందులో గుర్తించిన ప్రాంతాలలో ఎక్స్‌టెంట్‌కు, తరువాత అర్థగణాంక డైరెక్టర్ నివేదికలో చెప్పిన వాస్తవ ప్రాంతాల్లో కొంత వ్యత్యాసం ఉన్నట్లు కన్పిస్తుంది. అనంతపురం, కడప, మహబూబ్‌నగర్ జిల్లాల్లో 150 మండలాల్లో 77 మండలాలకు పంటల భీమా పథకం ఇచ్చారు. ఇది చాలా అన్యాయం. బ్యాంకర్స్‌వద్ద ఋణం తీసుకునేప్పుడు ఋణ ం రూ.20,000 కూడా ఇస్తారు కాబట్టి దానికి తగినట్లు భీమా ఎక్కువగా పెట్టుకుంటారు. కాని అప్పటికీ భీమా సంస్థ ఇచ్చింది రూ. 10,000 మాత్రమే. అంత ఎక్స్‌టెంట్ అవసరం లేదు కాబట్టే ఆ మార్పులు ఉంటాయి. ఈ మార్పులను కూడా వారు పరిగణనలోకి తీసుకోవటం అన్యాయం. వీటికి భీమా సంస్థవారు ఇన్సూరెన్స్ క్లెయిమ్ ఎలొచేయకపోవటం అన్యాయం. భారత ప్రభుత్వంతో మాట్లాడి మిగిలిన మండలాలకు కూడా క్లెయిమ్ ఇప్పించాలని మంత్రిగారిని కోరుతున్నాను. అనంతపురంలో 13 మండలాలకు రూ. 19 కోట్లు, కడపలో 15 మండలాలకు రూ.10 కోట్లు రీకన్‌సైల్ అయ్యాయని అన్నారు. ఏయే మండలాల్లో రీకన్‌సైల్ అయ్యాయో ఆ సమాచారాన్ని అందించాలి.

మరొక విషయం నోట్‌లో మార్చారు. క్రాప్ కటింగ్ ఎక్స్‌టెంట్ మండలాల్లో తీసుకుంటున్నారు. జిల్లాల్లో ఉండే చీఫ్ ప్లానింగ్ అధికారి ప్లాట్లు సెలెక్ట్‌చేస్తారు. ఆ ప్లాట్లు తీసుకునేప్పుడు వారు సక్రమంగా తీసుకోవాలి. ఎక్కడైతే నీటిపారుదల సౌకర్యం ఉందో అటువంటి చోట్ల ప్లాట్లు సెలెక్ట్‌చేయమని, అటువంట చోట్ల ధనం ఇవ్వమని అంటున్నారు. అధికారుల చేతగానితనంవల్ల, అసమర్థతవల్ల మహబూబ్‌నగర్, అనంతపురం, కడప జిల్లాల్లో వారికి భీమా రాని పరిస్థితి ఏర్పడింది. పంట ఋణాన్ని తీసుకున్నవారికి ఇన్‌పుట్ సబ్సిడి ఇవ్వమని ఈ సభలో చెప్పారు. పంట ఋణాలకు భీమా వస్తుంది, అటువంటి వ్యక్తులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలి. ఇన్‌పుట్ సబ్సిడి రాలేదు. అధికారుల అసమర్థతవల్లే వారికి క్రాప్ ఇన్సూరెన్స్ రాలేదు. అది అధికారుల

తప్పు. క్రాప్ ఈల్డింగ్ ఎక్స్‌టెంట్ ప్లాట్స్ సక్రమంగా సెలెక్ట్ చేయలేదు. దీనివల్ల భీమా క్లెయిమ్ రిజెక్ట్ అయినది. ఆయా మండలాలను ముఖ్యమంత్రిగారు, కేంద్ర బృందాలు, మరియు మంత్రిగారు కూడా సందర్శించారు. అక్కడ కరువు తీవ్రంగా ఉంది. అక్కడ నష్టపోయిన పంటలను స్వయంగా చూశారు. అక్కడ ఇప్పుడు పశుగ్రాసం కూడా లే దు. అక్కడ అంత అన్యాయం జరిగితే వారికి పంటల భీమా రాకపోవటం సరికాదు. మహబూబ్‌నగర్, అనంతపూర్, కడప జిల్లాల్లో ఉన్న సి.పి.ఓ.లు ప్లాట్లు సెలెక్ట్ చేయటంలో తప్పిదం చేశారు కాబట్టి వారి మీద చర్యలు తీసుకుంటారా? పంట నష్టపరిహారంగా ఇన్‌పుట్ సబ్సిడి వారికి ఇస్తారా?

ఉ.12.00

శ్రీ కె .హరిబాబు:- అధ్యక్షా, రాష్ట్రంలో పంటల బీమా పథకం అమలుపై సభలో చర్చ పెట్టడం చాలా సంతోషకరమైన విషయం . మంత్రిగారు ఇచ్చినటువంటి ప్రకటనలో జిల్లాల్లో జరుగుతున్న వ్యవసాయాభివృద్ధి మీద చాలా వివరాలు ఇచ్చారు, కాని నేను వాటి జోలికి పోకుండా ఈ పంటల బీమా పథకానికి సంబంధించి నాలుగు విషయాలను ప్రస్తావించదలచాను. ఈ పథకం గతంలో సమగ్ర బీమా పథకంగా అమలులో వుండేది. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ నుంచి ఇది ''జాతీయ పంటల బీమా పథకం'' గా అమలులోకి వచ్చింది. గత బీమా పథకానికి, ఈ బీమా పథకానికి చాలా తేడాలు వచ్చాయి. నేను మంత్రిగారిని అడిగేదేమంటే, ఈ బీమా పథకం ఏదైతే అమలులో వుందో, అది ఏవిధంగా రైతులకు ప్రయోజనం కలుగజేస్తుంది? రైతులు ఏవిధంగా ఈ పంటల బీమా పథకాన్ని ఉపయోగించుకోగలుగుతారు? ఉపయోగించుకోవాలంటే ఎలాంటి పద్ధతులు ఆచరించాలి? ఈ విషయాలన్నీ రాష్ట్రరైతాంగానికి తెలియవు . దీనిమీద ఒక ప్రచార కార్యక్రమాన్ని చేపట్టవలసిన అవసరం ఎంతైనా వుంది.

ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి గారి నాయకత్వంలో శ్రద్ధ తీసుకుని ఈ జాతీయ పంటల బీమా పథకాన్ని దేశంలో అన్ని ప్రాంతాలకు వర్తించే విధంగా తీసుకరావడం జరిగింది. గతంలో కొన్ని ప్రాంతాలకు మాత్రమే వర్తించేది. కాని ఈ కొత్త పథకం వల్ల ప్రత్తి, వేరుశనగ, పెసలు, మినుములు, కంది తదితర పంటలకు బీమాను వర్తింపజేయడం వల్ల రైతులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. కాని ఈ పథకంలో కూడా రెండు, మూడు సమస్యలున్నాయి, మంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను. గతంలో మండలాన్ని ఒక యూనిట్‌గా తీసుకునే వారు,ఇపుడు గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకోవాలనే నిబంధన పెట్టారు. ఈవిధంగా గ్రామం మొత్తాన్ని యూనిట్‌గా తీసుకోవడం వల్ల కొన్ని సమస్యలున్నాయి. ఎందుకంటే ఏదైనా ఒక గ్రామంలో ఒక పంట కాలువ తెగిపోయిందంటే, ఎడమవైపున వున్న పంటలు నీటి ముంపుకు గురవుతాయి, కుడివైపున వున్న పంటలు ముంపుకు గురికాకపోవచ్చు. గ్రామంలో కొంత భాగం నష్టపోతే మరి కొంత భాగం నష్టపోకుండా వుంటుంది, ఇక్కడ నష్టపోయిన భాగానికి కూడా బీమా వర్తింపకుండా వుండడానికి అవకాశం వుంది . కాబట్టి మంత్రిగారు దీన్ని దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను. అప్పు తీసుకున్న రైతులకు గతంలో బీమా వర్తించేది, అప్పు తీసుకోని వారికి ప్రీమియమ్ చెల్లించేవారు కాదు, మీరు 31 ఆగస్ట్, 2000వరకు గడువు తేదీని నిర్ణయించారు. కావున మంత్రిగారు సర్వే చేసి అప్పుతీసుకున్న వారితోబాటు, ఎవరైతే అప్పుతీసుకోని వారున్నారో వారికి కూడా ప్రీమియమ్ చెల్లించి ఎక్కువ మందికి ఈ బీమా వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. వీలైనంత ఎక్కువ మందిని ఈ పథకంలో భాగస్వాములను చేయాలి, అధికశాతం రైతులకు ప్రీమియమ్ చెల్లించడం లేదు, కొద్ది మందికి మాత్రమే చెల్లించడం జరుగుతోంది, రైతుల భాగస్వామ్యం తక్కువగా వుంటే, కొద్దిరోజుల పోయిన తర్వాత ఈ పథకం పనికి రాకుండా పోతుంది, ఉపయోగకరంగా వుండదు, తీసివేయవలసిన పరిస్థితి వస్తుంది, కాబట్టి ఎక్కువ మంది రైతులను ప్రోత్సహించి, వారిని భాగస్వాములను చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

అదేవిధంగా మైసూరారెడ్డిగారు కొన్ని విషయాలను ప్రస్తావించారు. యావరేజ్ ఈల్డింగ్ ఏదైతే వుందో దాన్ని తీసుకోవడం వల్ల నష్టం వచ్చే విధంగా జరిగింది, రాయలసీమలో బీమా సౌకర్యం వున్న వారికి ఇనపుట్ సబ్సిడీ రాలేదు, అదీ రాలేదు, ఇదీ

రాలేదు. చెల్లించే నష్టపరిహారం క్రింద రూ .61 కోట్లని ఈ నోట్‌లో చూపించడం జరిగింది, అయితే దానికి ఒక నక్షత్రం గుర్తు పెట్టి, ''చెల్లించడానికి అంగీకరించిన మొత్తం'' అని చెప్పడం జరిగింది, దీన్ని త్వరగా రైతులకు అందజేస్తారా? దయచేసి మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను. ప్రభుత్వం ఆయా విషయాలను ప్రాచుర్యంలోకి తీసుకరావడానికి మహిళా జన్మభూమి, ఆరోగ్య జన్మభూమి వంటి ప్రత్యేక కార్యక్రమాలను చేపడుతోంది, అదేవిధంగా ఈ పంటల బీమా పథకాన్ని ప్రాచుర్యం చేయడానికి ''రైతు జన్మభూమి '' పెట్టి దీనిపట్ల రైతులకు పూర్తి అవగాహన కలిగేవిధంగా చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. మంత్రిగారు పలు పేజీల్లో వివరణలు ఇచ్చారు, వీటితోబాటు పంటల బీమా పథకంపై రూపొందించిన మార్గదర్శకాలను మాకు తెలియజేసినట్లయితే, వాటిపై కొంత ఆలోచన చేసి, మేము వాటిని రైతులకు చెప్పడానికి అవకాశం వుండేదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్ .రాజయ్య:- అధ్యక్షా, రాష్ట్ర రైతాంగమంతా అనేక ఇబ్బందులతో అతలాకుతలమవుతున్న ఈ తరుణంలో మంత్రిగారు పంటల బీమా పథకాన్ని సభలో చర్చకు పెట్టడం చాలా మంచి పరిణామం . రైతులకు లాభం చేకూర్చే విధంగా ఉండవలసిన ఈ జాతీయ పంటల బీమా పథకాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి జనరల్ ఇన్సూరెన్స్ కార్పోరేషన్ సంస్థ ద్వారా తీసుకున్న చర్యలు రైతులను లూటీ చేసే పద్ధతిలో వున్నాయి . గత సంవత్సరం కరువుకు గురైన ప్రాంతాల్లోని రైతులకు నష్టపరిహారం ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైంది . ఇప్పుడైనా చెల్లించవలసిన అవసరం వుంది . కేంద్ర ప్రభుత్వం మూడవ వంతు, రాష్ట్ర ప్రభుత్వం మూడవ వంతు చెల్లించవలసివుంది. రాష్ట్ర ప్రభుత్వం రూ 25 కోట్ల నుంచి రూ.35 కోట్లు చెల్లించవలసివుంది. రాష్ట్ర ప్రభుత్వం దీన్ని పరిశీలించాలి.

గత సంవత్సరం పంటల బీమా పథకానికి సంబంధించి, బ్యాంకువారి రికార్డులకు, రెవెన్యూవారి రికార్డులకు తేడా వుందనడంతో అనంతపురం, కడప, మహబూబ్‌నగర్ జిల్లాలో కొన్ని మండలాల్లో డిఫరెన్స్ వచ్చింది . దీని విషయంలో ఇప్పటికైనా ప్రభుత్వం శ్రద్ధ తీసుకుని సెటిల్ చేయవలసిన అవసరం ఎంతైనా వుంది . జాతీయ పంటల బీమా పథకానికి సంబంధించి ప్రీమియమ్ గతంలో ఒక శాతం వుంటే, ప్రస్తుత అన్ని పంటలకు కలిపి 2 .5శాతం నుంచి 7.5శాతానికి పెంచారు. ఇది రైతాంగానికి చాలా నష్టదాయకం, ఈ నిర్ణయాన్ని పునరాలోచించవలసిన అవసరం ఎంతైనా వుంది . ఏఏ జిల్లాలో ఏఏ పంటలున్నాయి, వేటికి బీమా వర్తింపజేస్తున్నారనే విషయాలను తెలియజేయాలి. శ్రీకాకుళం, గుంటూరు, ఖమ్మం, కరీంనగర్ జిల్లాల్లో చెరకు పంటకు ఈ బీమా పథకాన్ని వర్తింపజేయలేదు, వాటికి వర్తింపజేయవలసిన అవసరం వుంది. కృష్ణా జిల్లాలో ప్రత్తి పంటకు కూడా బీమా వర్తింపచేయలేదు. అక్కడ వరదలు వచ్చి చాలావరకు పంటలకు నష్టం వాటిల్లింది, కావున వీటన్నింటిని గమనంలోకి తీసుకుని అన్ని పంటలకు బీమా వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వడ్డె శోభనాద్రీశ్వరరావు:- మేడమ్ స్పీకర్, రైతాంగానికి సంబంధించి, ఒక అతి ముఖ్యమైన సమస్య గురించి, దాన్ని సభ దృష్టికి తీసుకొచ్చి చర్చించడానికి మీరు అనుమతించినందుకు ముందుగా మీకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. పంటల బీమా పథకం గురించి గౌరవ సభ్యులు చాలా విషయాలు చెప్పారు. రఘురామిరెడ్డి, మైసూరారెడ్డి, హరిబాబు, రాజయ్య మొదలైన సభ్యులు అనేక అంశాల గురించి ప్రస్తావించారు. రైతాంగానికి సంబంధించినంత వరకు, వారు ఆపదలో వున్నపుడు, పంటలు కోల్పోయినపుడు వారిని ఆదుకోవడానికి అవకాశం వుండే విధానం ఈ పంటల బీమా పథకం . 1985లో సమగ్ర పంటల బీమా పథకాన్ని మొట్టమొదటిసారిగా ప్రవేశపెట్టడం జరిగింది. 1999 ఖరీఫ్ సీజన్ వరకు ఆ పథకాన్ని అమలుచేయడం జరిగింది. ఆనాడు వీట్, మిల్లెట్స్, పల్సెస్, ఆయిల్‌సీడ్స్ వంటి 14 రకాలైన పంటలు ఆ పథకం పరిధిలోకి వచ్చాయి . అప్పట్లో వరికి 2శాతం, ఇతర పంటలకు ఒక శాతం ప్రీమియమ్ వుంటూ వచ్చింది . సన్నకారు, చిన్నకారు రైతులకు ప్రీమియమ్‌లో 50శాతం వరకు రాయితీ వుండేది. అందులో ప్రధానమైన లోపం ఏమంటే అది ఎక్కువగా లోను తీసుకున్న రైతులకు మాత్రమే ఉపయోగపడుతూ వచ్చింది . అందువల్ల చాలామంది నాన్‌లోనింగ్ ఫార్మర్స్‌కు బీమా పథకం వర్తించలేదనే సూచన చేస్తూ వచ్చారు.

అందువల్ల తదుపరి హరిబాబుగారు చెప్పినట్లు నేషనల్ అగ్రికల్చర్ ఇన్స్యూరెన్స్ స్కీమ్ పోయిన రబీ సీజన్ నుండే మన రాష్ట్రంలో అమలు చేస్తున్నాము. లోనీ ఫార్మర్స్ కాకుండా నాన్ లోనీ ఫార్మర్స్‌ను కూడా ఈ పథకంలో చేర్చడానికి అవకాశం ఉంది. దీనిలో లోగడకన్నా ప్రీమియమ్ పెంచిన మాట వాస్తవమే. ముఖ్యంగా బాజ్రా, ఆయిల్ సీడ్సుకు ఖరీఫ్ పంట కాలంలో 3.5శాతం పెట్టారు. అలాగే పాడీ అదర్ మిల్లెట్సుకు, పల్సెస్‌కు 2.5 శాతం ప్రీమియం ఉంది. రబీ సీజన్‌లో రైస్, పల్సెస్, మిల్లెట్సు, ఆయిల్ సీడ్స్ అన్నిటికి 2 శాతం ఉంది. అలాగే ఈ సంవత్సరం అగ్రికల్చర్ ఇన్స్యూరెన్స్ స్కీములో వాణిజ్య పంటలైన షుగర్‌కేన్, కాటన్, పొటాటోలను కూడా కలిపారు. మన రాష్ట్రంలో పొటాటో పంటను పండించరు కాని ఉత్తర్‌ప్రదేశ్‌లో దీనిని కూడా ఇన్‌క్లూడ్ చేశారు. అయితే ఇందులో షుగర్‌కేన్ 1 శాతం ప్రీమియం, కాటన్‌కు 7.75 శాతం ప్రీమియం పెట్టారు. దీని వల్ల కొన్ని పంటలకు ఎక్కువ ప్రీమియం పడుతున్న మాట వాస్తవమే. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా దీనిని కేంద్రప్రభుత్వ దృష్టిలోకి తీసుకువెళుతున్నాము. పద్నాలుగవ తేదిన కేంద్ర వ్యవసాయ శాఖామాత్యులు కొన్ని అంశాల మీద సమావేశం ఏర్పాటు చేశారు. దీనిలో ఈ సూచనలను వారికి తెలియచేస్తాను. లోగడ కాంప్రిహెన్సివ్ క్రాప్ ఇన్స్యూరెన్స్ స్కీమ్‌లో ఇన్‌డెమ్నిటీ పేయబుల్ షేరింగులో రాష్ట్ర ప్రభుత్వం ఒక శాతం అయితే కేంద్రప్రభుత్వం రెండు వంతులు ఉండేది. కాని ఇప్పుడు చెరిసగం భరించేటట్టు చేయడం జరిగింది. గౌరవ సభ్యులు గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకోవాలని సూచించారు. దానిలో మా అభిప్రాయం కూడా అదే. ఆ విధంగా గ్రామాన్ని, గ్రామ పంచాయితీని యూనిట్‌గా తీసుకోవాలి. అయతే దానికి డేటాబేస్ కావాలి. మూడు సంవత్సరాల వ్యవధిలో గ్రామాన్ని యూనిట్‌గా తీసుకునేట్టు చేయమన్నారు. **Each participating state will be required to reach the level of Gram Panchayat as unit in a maximum period of three years.** అందువల్ల మన ప్రభుత్వం కూడా అటువంటి ఆలోచన చేస్తున్నాము. దానికి కావాలసిన డేటా కలెక్ట్ చేయాలని కృషి చేస్తున్నాము. ప్రస్తుతానికి ఈ సంవత్సరానికి మండలాన్ని యూనిట్‌గా తీసుకునే పరిస్థితి ఉంది. టర్మరిక్, ఆనియన్, చిల్లీస్‌ను వీటిలో కలపాలని చెప్పారు. దీనిని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళతాను. టర్మరిక్ ఎక్కువగా మన రాష్ట్రంలోనే పండిస్తారు. భారతదేశంలో చిల్లీస్ ఎక్కువగా ఆంధ్రరాష్ట్రంలోనే పండిస్తున్నారు. కాబట్టి ప్రభుత్వం దానికి కావలసిన సూచన చేస్తుంది. మైసూరా రెడ్డిగారు డిస్క్రిపెన్సీ గురించి అడిగారు. మన రాష్ట్రంలో 1999 ఖరీఫ్ సీజన్‌లో మొత్తం మన పంటలకు జరిగిన నష్టానికి రు.102.14కోట్లు క్లెయిమ్స్ ప్రతిపాదించాము. దీనిలో తమరి ద్వారా బ్యూరో ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ వారు ఈ క్రాప్ కటింగ్స్ ఎక్సపరిమెంట్స్‌ను జనరల్ ఇన్స్యూరెన్స్ కార్పోరేషన్‌కు అందచేస్తారు. వారు ఇన్‌టర్న్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు పంపిస్తారు. అల్టిమేట్‌గా శాంక్షన్సు వస్తాయి. మొట్టమొదటి దశలోనే రు 61.73కోట్లు వారు క్లియర్ చేశారు. తరువాత కొన్ని చోట్ల డిస్క్రిపెన్సీస్ కనుగొన్నారు. ఒక్కొక్క ఏరియాలో రికార్డ్ అయిన పంట విస్తీర్ణం కన్నా, మనం క్లెయిమ్ చేసినటువంటిది, బ్యాంకర్స్ పంపే ఫిగర్స్‌కు తేడా ఉండడం వల్ల రీకన్సిలియేషన్ సరిగా లేదని తిరిగి సరిచూసుకొని వివరాలు పంపాలన్నారు. దాని పైన మేము జిల్లా కలెక్టర్లతో చెప్పి బ్యాంకర్స్‌తో ఇంటర్ యాక్ట్ అయి రీకన్సిలియేషన్ వివరాలు త్వరగా పంపాలని కోరడం జరిగింది. అనంతపురం, కడప, మహబూబ్‌నగర్ జిల్లాల నుంచి పంపితే, అనంతపురం జిల్లా నుంచి పంతొమ్మిది కోట్ల ఇరవై ఒక్క లక్షల డెబ్బై ఒక్కవేలు, కడప జిల్లా నుంచి పదికోట్ల ముప్పైఒక్క లక్షలరెండు వేలు, మహబూబ్‌నగర్ జిల్లా నుంచి ఒక కోటి ఇరవై ఐదు లక్షల నాలుగువేలు టోటల్‌గా ముప్పైకోట్ల డెబ్బై ఏడు లక్షల డెబ్బైఏడు వేలకు సంబంధించి రీకన్సిలియేషన్ క్లెయిమ్స్‌ను కేంద్రప్రభుత్వం జిఐసికి పంపించింది. అది ఆమోదించబడింది. మొదట అరవై ఒక కోటి రూపాయలకు సంబంధించి ప్రభుత్వం అతి త్వరలో రిలీజ్ చేయబోతోంది. పంపిణీ కూడా జరగబోతోంది. డిస్ట్రిబ్యూషన్‌కు కావలసిన చర్యలు తీసుకుంటాము.

గౌరవ సభ్యులు మెన్షన్ చేసిన మరొక అంశం . ఇప్పటికి ఇంకా రు.9,63,40,000 సంబంధించిన క్లెయిమ్స్‌కు సంబంధించి రీకన్సిలియేషన్ జరగలేదన్నారు. దీనికి సబంధించి ఆ మండలాలకు సంబందించిన సమాచారాన్ని రీకన్సిలియేషన్ పర్టిక్యులర్స్‌ను వారు పంపించడం జరుగలేదు. అనంతపురంలోని రెండు మండలాలు, కడపకు సంబందించి పది మండలాలు,

మహబూబ్‌నగర్‌కు సంబంధించి ముప్పై మండలాలకు సంబందించినవి ఇంకా రావలసి ఉంది. అవి రాగానే పంపిస్తాము. గౌరవ సభ్యులు రఘురామ్‌రెడ్డిగారు, మైసూరా రెడ్డిగారు కూడా చెప్పారు. ఒక గ్రామంలో వాగు ప్రక్కన, వంక ప్రక్కన ఉండే గ్రామాలు ఎక్కువగా డ్యామేజ్ అయ్యే పరిస్థితి ఉంది. ఆ గ్రామాలు మొత్తం పోతాయి. మండలానికి సంబంధించి అది వాస్తవము. అదే సమయంలో కొన్ని గ్రామాలలో క్రాప్ కటింగ్ ఎక్స్‌పరిమెంట్సు చేసినప్పుడు ఇరిగేషన్ ఫెసిలిటీస్ ఉన్న దానిలో ఈల్డ్ పర్టిక్యులర్స్ తీసుకున్నప్పుడు రెయిన్‌ఫెడ్ ఏరియాలో ఈ ల్డ్ పర్టిక్యులర్స్ తీసుకున్నప్పుడు వాస్ట్ డిఫరెన్సు ఉంటుంది. కొన్ని మండలాలలో ఈ విధంగా జరిగింది. కొన్ని కంప్యూటర్లలో రాండమ్ విలేజెస్ కంప్యూటర్‌లో ఒక లాటరీ సిస్టమ్‌లాగ వస్తుంది. ఆ విధంగా కొన్ని గ్రామాలలో ఇరిగేషన్ ఫెసిలిటీస్ ఉండడం వల్ల ఆ పొరపాటు జరిగింది. కాని మా దృష్టిలోకి వచ్చినపుడు రాష్ట్రప్రభుత్వ పక్షంగా తేది16-8-2000 న కేంద్రప్రభుత్వానికి పొరపాటున ఇరిగేషన్ ఫెసిలిటీస్ ఉన్నదానిలో ఎక్కువ దిగుబడి రికార్డ్ కావడం వల్ల ఆ మండలాలలో తతిమా గ్రామాలన్నిటిలో దిగుబడులు తగ్గినప్పటికి కూడా కొన్ని గ్రామాలలో అవి ఎల్జిబిలిటీకి రాలేదు. కాబట్టి స్పెషల్ కేస్‌గా పరిగణించి ఆ మండలాలలో ఉన్న రైతాంగానికి ఇన్స్యూరెన్స్ క్లెయిమ్ ఇవ్వాలని కోరాము. కొన్ని చోట్ల ఈ ఈల్డ్స్ ఎక్కువగా ఉండడం వల్ల అంగీకరించలేదు. అవి కడపలో ఐదు, అనంతపురంలో మూడు మండలాలు.

గౌరవసభ్యులు రాజయ్యగారు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం పోయిన డ్రౌట్ సీజన్‌లో తగినంత సహాయం చేయలేదని అన్నారు. నేను ఈ సభ ద్వారా తెలియచేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చరిత్రలోనే ఎప్పుడూ జరగని విధంగా రు.136కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీని రైతాంగానికి అందచేయడం జరిగింది. ఆ విధంగా ఎప్పుడూ జరుగలేదు. డిస్ట్రెస్‌లో ఉన్న వారిని ఆదుకోవడం కోసం అన్ని విధాల సహాయం అందచేస్తుంది. మన రాష్ట్రంలో అంతకు ముందు సమయంలో వేరుసెనగ పంట దెబ్బతిన్న పరిస్థితులలో ప్రక్కరాష్ట్రాలైన ఒరిస్సా, తమిళనాడు, కేరళ, మహారాష్ట్రల నుంచి వేరుసెనగ విత్తనాలను తెప్పించి , గతంలో ఏనాడు లేనివిధంగా రికార్డ్ స్థాయిలో రెండువేల క్వింటాల్ సీడ్స్‌ను రాయలసీమలోని మూడు, నాలుగు జిల్లాలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ ప్రభుత్వం రైతాంగానికి కావలసిన సహాయ కార్యక్రమాలన్నీ తీసుకుంటూనే ఉన్నది. ఈ సంధర్భంగా గౌరవసభ్యులు చేసిన కొన్ని సూచనలను తప్పనిసరిగా ప్రభుత్వం పరిగణనలో పెట్టుకొని రాబోయే కాలంలో, ఢిల్లీలో జరిగే సమావేశాలలో ఈ మార్పులు చేయడానికి కృషి చేస్తామని, మీ ద్వారా సవినయంగా మనవి చేస్తున్నాను.

శ్రీ జె.సి.దివాకర్ రెడ్డిః మేడమ్, అనంతపూర్ జిల్లాలో ప్రతి సంవత్సరం దాదాపు ఎనిమిది లక్షల హెక్టార్ల గ్రౌండ్‌నట్ పండించడం జరుగుతుంది. లాస్ట్ ఇయర్ ఆరు లక్షల హెక్టార్ల పంట మాత్రమే పండించడం జరిగింది. ఎలక్షన్స్ అయిపోయిన తరువాత రిజల్ట్స్ రాకముందే ముఖ్యమంత్రిగారు ఆ ప్రాంతాన్ని సందర్శించి, వారి కంటనీరు తుడిపే విషయం గురించి మీకు కూడా తెలుసు. ఆనాడు ఉన్న పరిస్థితి అంత హృదయవిదారకంగా ఉంది. ఆ పరిస్థితులలో ఈనాటికి కూడా అనంతపూర్ జిల్లాలో ఇప్పటికి కూడా ఇన్సూరెన్స్ రావడం లేదు. ఇది కేవలం మీ అధికారుల యొక్క నిర్లక్ష్యం , వారిచ్చిన గణాంకాలవల్ల, సిపిఓ యొక్క నిర్లక్ష్యం వల్ల ఇది జరిగింది. దీనివల్ల వారికి ఇన్‌పుట్ సబ్సిడీ రాలేదు. ఇన్స్యూరెన్సు రాలేదు. దానిని ఇప్పటికైనా ప్రభుత్వం ముందుకు వచ్చి ఇన్సూరెన్సు వచ్చినా రాకపోయినా, ఈ రెండు విషయాలలో , ఆ మండలాల రైతులకు పరిహారం ఇచ్చి వారిని ఆదుకోవాలని కోరుతున్నాను. పల్సెస్, వరి లాంటి వాటికి ఇన్స్యూరెన్సు ఇంతవరకు ఇవ్వలేదు. ఇన్స్యూరెన్సు గ్రౌండ్‌నట్‌కు తప్ప అనంతపురం జిల్లాలో మిగతా వాటికి ఇన్సూరెన్సు ఇవ్వలేదు.

మ. 12.20

మేడమ్ స్పీకర్ః నేను 12.30 గంటలకు 304 మొదలు పెడతాను.

శ్రీ జె.సి.దివాకర్ రెడ్డిః ఈ వి.ఎ. అధికారులు చేసే వాటికి చిన్న వ్యవసాయదారులను బాధ్యులుగా చేయడం న్యాయమైనటువంటిదా? కాబట్టి ప్రభుత్వం ఏమైనా ఇచ్చి వారిని ఆదుకుంటుందా? పదివేల రూపాయలు పైన కూడా ఇన్స్యూర్ చేయవచ్చన్నారు. దాని ప్రీమియమ్ కు సంబంధించిన వివరాలు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. రమేష్కుమార్ రెడ్డి(లక్కిరెడ్డి పల్లి)ః అధ్యక్షా, దాదాపు కడపలోని ఐదు మండలాలలో క్రాప్ ఇన్స్యూరెన్స్ పొందలేని పరిస్థితులున్నాయి. గాజివీడు, చక్రాయిపేట, కమలాపురం, రామాపురం, తొండూరు మండలాలలో ఇన్పుట్ సబ్సిడీ రాలేదు. కేవలం details relating to farmers which are not matching with actual area. అన్న ఉద్దేశ్యంతో దీనిని ప్రక్కన పెట్టడం జరిగింది. ఇది కేవలం అధికారుల వల్లనే జరిగింది. కాబట్టి ఇన్పుట్ సబ్సిడీ అయినా తప్పనిసరిగా ఇవ్వాలని, మిగతావాటితోబాటు ప్రక్కన ఉండే రైతులకు ఇన్పుట్ సబ్సిడీ ఎంత ఇస్తుందో వీటికి కూడా ఇవ్వాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

డా.జి. చిన్నారెడ్డిః మనం మాట్లాడుకున్న ఈ ఇన్స్యూరెన్స్ క్లెయిమ్ 1999 ఖరీఫ్ సీజన్కు సంబంధించింది. రెండువేల సంవత్సరం ఖరీఫ్ సీజన్ కూడా పూర్తి అవుతుంది. మీకు తెలవని విషయం కాదు. మహబూబ్నగర్ జిల్లాలో ఉన్న 64 మండలాలను గత సంవత్సరం కరువుపీడిత మండలాలుగా ప్రకటించడం జరిగింది. అలాంటి మహబూబ్నగర్ జిల్లాలో వేసిన వేరుసెనగ పంట దాదాపు 37 మండలాలలో ఉన్న రికార్డులు, వి.ఎ. ల దగ్గర ఉన్న గణాంకాలు రెండు కలవడం లేదని ఇన్సూరెన్సు మంజూరు కాకపోవడం చాలా అన్యాయం . దానిలో ఇచ్చిన నోట్లో 77 మండలాలకు సబంధించిన రు.40.42కోట్లు ఓపెనింగ్ ఉందని చెప్పారు. అనంతపురంలోని 15 మండలాలకు 13 మండలాల నుంచి సరిచేసిన రికార్డ్ వచ్చాయి. కడపలోని 25 మండలాలకు 15 మండలాల నుంచి సరిచేసిన రికార్డు వచ్చాయి. మహబూబ్నగర్లోని 37 మండలాలకు సంబంధించి ఏ ఒక్క రికార్డు రాలేదని చెప్పడం చాల శోచనీయం . అదేమాదిరిగా జిల్లాలో ఉండే యంత్రాంగం రైతుల విషయంలో ఇంత అశ్రద్ధ వహించడం అనేది విచారించదగ్గ విషయం . గౌరవ వ్యవసాయశాఖా మంత్రిగారు మహబూబ్నగర్ జిల్లాకు ఇన్ఛార్జిగా ఉన్నారు. మీరు ఇన్చార్జిగా ఉన్న జిల్లాలోనే అన్యాయం జరగడమనేది చాలా బాధగా ఉంది. అందువల్ల సరయైన రికార్డులను తెప్పించుకొని వారికి న్యాయం చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎమ్.ఎస్.పార్థసారధిః అధ్యక్షా మినిస్టరుగారు ఈ ఇన్స్యూరెన్సు పరిహారం అందిస్తామని అన్నారు. ఇప్పటికే చాలా నష్టపోయి ఉన్నారు కాబట్టి వారికి ఏ తేదిలలో అందచేస్తారో తెలియచేయవలసిందిగా కోరుతున్నాను. గతంలో ఉన్న అనుభవాల దృష్ట్యా వి.ఎ.ల వల్ల అనేక రకాలైన అవినీతి జరిగి, న్యాయమైన లబ్దిదారులకు అందలేదు కాబట్టి రాబోయే భవిష్యత్ సంవత్సరంలో ఏదైనా చర్యలు తీసుకోవడానికి ఏమైనా ప్రతిపాదనలున్నాయా?

మేడమ్ స్పీకర్ః క్లారిఫికేషన్ క్లుప్తంగా చెప్పండి. తరువాత304కు వెళ్లాలి.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావుః మేడమ్, దివాకర్రెడ్డిగారు ఇన్స్యూరెన్స్ ఇన్డెమ్నిటీ గురించి అడిగారు. ఆల్రెడీ రు 61కోట్లు రిలీజ్ చేశాము. పంపిణీ జరగబోతుంది. అలాగే కొన్ని చోట్ల ఈ పర్టిక్యులర్స్కు సంబంధించిన సెట్ ప్రొసిజర్స్ ఉన్నాయి. దాని ప్రకారం క్రాప్ కటింగ్ ఎక్స్పరిమెంట్సు కండక్ట్ చేసి ఆ సమాచారాన్ని పైకి పంపించడం జరుగుతుంది. కొన్ని చోట్ల తక్కువ ఏరియా, అడిగింది చాల ఎక్కువ ఏరియా అవడం వల్ల డిస్క్రిపెన్సీ లు వచ్చాయి. కొద్దో గొప్పో తేడా ఉంటే పట్టించుకోరు కాని ఎక్కువ తేడా ఉండేసరికి దానిని రీకన్సిలియేషన్ చేయమని చెప్పారు. అది బ్యాంకర్సు నుంచి ఎంత తొందరగా వస్తే అంత తొందరగా మేము పంపుతాము. ఇందాక చెప్పినట్లు రు.41కోట్లు ఇన్డెమ్నిటీ వచ్చే దానికి ప్రభుత్వం కావలసిన చర్యలు తీసుకుంది. చిన్నారెడ్డిగారు చెప్పినట్లు మహబూబ్ నగర్ జిల్లాలో ముప్పై మండలాలలో సమాచారాన్ని బ్యాంకర్స్ పంపడం

లేదు. త్వరగా పంపడానికి చర్యలు తీసుకుంటే వారికి కూడా ఇప్పించడానికి సాధ్య పడుతుంది. అలాగే వివరాల గురించి దివాకర్ రెడ్డిగారు అడిగారు. ఈ స్కీమ్‌లో రు.10 వేలని కాదు. కాంప్రిహెన్సివ్ ఇన్స్యూరెన్సు స్కీమ్‌లో పదివేల రూపాయల వరకు లిమిట్ ఉంది. త్రెష్‌హోల్డ్ ఈల్డ్‌లో పాడి పంటైతే మూడేళ్లు, ఇతర పంటలైతే ఐదు సంవత్సరాలు యావరేజ్ దిగుబడులను సరాసరికట్టి దానిలో నుంచి రిస్క్ ఏరియాను బట్టి హై రిస్కు అయితే 60 శాతం, మీడియం రిస్క్ అయితే 80 శాతం, లో రిస్క్ అయితే 90 శాతం ఇండెమ్నిటీ ఉంటుంది. మల్టిప్లై చేసి దానిలో వచ్చే త్రెష్ హోల్డ్ ఈల్డ్ ఏదైతే ఉందో అమౌంట్‌కు సంబందించి ఇందాక మనవి చేశాను.

డా.ఎమ్.వి మైసూరారెడ్డిః డీటెయిల్స్ సర్క్యులేట్ చేయండి.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావుః చేస్తానండి. ప్రభుత్వం చేయవలసిన కృషి అంతా చేస్తామని మనవి చేస్తున్నాను.

MADAM SPEAKER: Now second 304 to raise the matter regarding release of scholarships to B.C. students for the academic year 1999-2000. యాక్చువల్‌గా గం .11.3౦లకు స్టార్ట్ చేయాలి. కాని ఈ రోజు రెండవ 304 కంప్లీట్ చేయాలి . కాబట్టి ఆఫ్ యాన్ అవర్‌లో రెండవ 304 కంప్లీట్ చేయాలి. ఇది కూడా అర్ధగంలో పూర్తిచేయాలి . ఫ్రైడే ప్రయివేటు బిజినెస్ కూడా ఉంది.

## 2. వెనకబడిన తరగతులకు చెందిన విద్యార్థులకు 1999-2000 విద్యాసంవత్సరానికి స్కాలర్‌షిప్‌ల గురించి

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, రాష్ట్రంలో అనేకమంది చేతి వృత్తుల ద్వారా దయనీయమైన జీవనం గడుపుతున్న కుటుంబాల వారే ఈ బిసి విద్యార్థులు. ఆ కుటుంబాల నుంచి వచ్చిన వారి దురదృష్టమేమిటంటే, లక్షా ఇరవై వేల మంది స్కాలర్ షిప్స్ కోసం దరఖాస్తు చేసుకుంటే, ఎనభై వేల మందికి మాత్రమే ఇస్తామన్నారు. వారికే ఆన్ పేపర్ రిలీజ్ చేస్తామన్నారు. గౌరవ ఆర్థిక శాఖామంత్రిగారు గత శాసనసభ సమావేశాలలో వీటి గురించి అడిగితే ట్రెజరీ వరకు వెళ్లిపోయాయని చెప్పారు ఆ అకడమిక్ ఇయర్ అయిపోయింది. హైదరాబాద్‌కు 12 వేలు, నల్గొండకు 7 వేలు, రంగారెడ్డికి 4వేలు, మెదక్ 5 వేలు, వరంగల్ 8వేలు, విశాఖ పట్టణం జిల్లాకు 10వేలు సుమారుగా 46 వేలు , మొత్తం 8౦ వేల మంది ఈ రకంగా రాష్ట్ర మొత్తం ఉపకార వేతనం రాకుండా ఉన్న పరిస్థితి. అవి పేపర్ మీద మాత్రమే ఉన్నాయి. అంగట్లో అన్నీ ఉన్నాయి కాని అల్లుని నోట్లో శని లాగా ఉంది. వారి చేతికి రాకుండా ఉంది . అసలే దయనీయమైన కుటుంబాల బ్యాక్‌గ్రౌండ్ నుంచి వచ్చిన వారు. వారు ఏ రకంగా చదువు చదువుతారు? ప్రభుత్వం రోజూ ముందుకు పోతుంది, ముందుకు పోతుంది అని అంటుంది. కనీసం బిసి విద్యారుస్థలకు స్కాలర్ షిప్‌లు రాలేదు. ఒక వైపు బిసి విద్యార్థులకు సంబంధించి బడికిపోదాం రండి, మళ్లీ బడికి, చదువు వెలుగు లాంటి రకరకాలైన ముద్దు ముద్దు పేర్లతో చేస్తూంటే అణగారిన కుటుంబాలకు సంబంధించిన ఈ పిల్లలు బడికి పోకుండా, బయట రోడ్ల మీద చదువు వదలి వేసిన పరిస్థితి ఉంది.
మ.12.30

కనీసం ఈ ఎక్స్‌పెండిచర్ లేని పరిస్థితి ఉంది. అసలే కరువు ఉన్న పరిస్థితి. ఉపకార వేతనాలు అనేవి పేపర్ మీదనే ఉన్నాయి. వెంటనే డైరెక్షన్ అందకపోవడం వల్ల, కేవలం మాటలతోనే వారి కడుపు నింపుతున్నారు, డబ్బు లేదు, అనే విధంగా వారు చదువుతున్నారు. పి. జి. విద్యార్థులను ఆదుకుంటామని మంత్రిగారు, ఆర్థిక మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు అంటారు కానీ

'అరచేతిలో స్వీటు పెట్టి, వేలితో నాకుమనేట్లు' పోయిన అకడమిక్ ఇయర్ అయింది. కనీసం ఈ అకడమిక్ ఇయర్‌లోనయినా ఏ రకమైన మంచి పద్ధతి లేదు. దాని వల్ల బి.సి విద్యార్థులు హైస్కూల్ వరకు కూడా రాలేకపోతున్నారు. కాలేజీలకు వచ్చే వారయితే చాలా తక్కువ మంది. వారికి కూడా అన్ని విధాలుగా ఇబ్బందే. ప్రభుత్వం వారిని అన్ని రకాలుగా ఆదుకుంటామని అంటుంది కానీ వాస్తవంగా ఏమీ జరగడం లేదు. 50 శాతంగా గల వీరిని ఆదుకుంటే ఎంతో బాగుపడడం జరుగుతుంది. చదువులు వదిలి, వీరంతా రోడ్డు మీద పడుతుంటే ఎట్లా అవుతుంది? మంత్రిగారి సమాధానం చెబుతోంది. 'ఎన్‌హ్యాన్స్ చేశాము, కనుక అదనంగా వచ్చింది' అన్నారు. డి.టి.వొలు ఆనర్ చెయ్యాలి అన్నారు. వారిని రిలీజ్ చెయ్యరాదని చెప్పారు. వారి వద్ద ఎమౌంట్ లేదు. అక్కరకు రాని అనేక విషయాలకు డబ్బు పోతున్నది. బి.సి విద్యార్థుల విషయంలో ఇంత నిర్లక్ష్యంగా ఆలోచిస్తున్నారు. ఒక వైపున వారికి అన్ని విధాలా సేవ చేస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం వారిని ఇబ్బంది పెడుతున్నారు. ప్రయివేటు కాలేజీలకు వచ్చాయి. గవర్నమెంటు కాలేజీలకు రాలేదు. ఒక చోట సైన్స్‌కు వచ్చి, ఆర్ట్స్‌కు రాలేదు, మరొక చోట ఆర్ట్స్‌కు వచ్చి సైన్స్‌కు రాలేదు. సోషల్ వెల్ఫేర్ మంత్రిగారు వివరాలు ఇచ్చారు. అన్ని విధాలుగా ముందుకు పోతున్నామని అన్నారు. సమాధానంలో కూడా చెప్పారు. ఎన్‌హ్యాన్స్ చెయ్యడం వల్ల ఆగాయి, రిలీజ్ చేస్తున్నామన్నారు. ఈ రోజు పత్రికలలో వచ్చింది. పోయిన అకడమిక్ ఇయర్ అయిపోయింది. ఇప్పటిది మూడు నెలలు అయింది. 11 వందల మండలాలకు గాను 800 మండలాలను కరువు మండలాలుగా ప్రభుత్వమే డిక్లేర్ చేసింది. ఇంత దయనీయమైన పరిస్థితి ఉంటే, అన్నీ ముందుకు తీసుకుపోతున్నాము అంటే ఏమిటో అర్థం కావడం లేదు. బి.సిలకు సంబంధించి ఎన్నికలకు ముందు బి.సిల సంక్షేమం అన్నారు. వాస్తవంగా చూస్తే, ఈ రకంగా నష్టం జరుగుతోంది. వివరణ కాకుండా, ఇమీడియెట్‌గా మెటీరియలైజ్ కావాలి. ఈ అకడమిక్ ఇయర్‌లో కనీసం హాఫ్ అయినా సరే, రెన్యువల్స్‌కు ఉపకార వేతనాలకు రిలీజ్ చెయ్యండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య(జనగామ): అధ్యక్షా, నాకు అవకాశం ఇచ్చారు సంతోషం . కానీ విచారం ఏమంటే ఇది సెప్టెంబర్. ఈ సంవత్సరం, గత సంవత్సరం పి.జి. స్కాలర్‌షిప్స్‌కు సంబంధించినది. అంటే ఇప్పుడే 6 నెలలు అయింది. చిట్టచివరకు ఈ అంశాన్ని ప్రస్తావించడానికి ప్రయత్నం చేశాము. గత రెండు రోజుల నుంచి వాయిదా పడుతూ ఈ రోజుకి వచ్చింది.

మేడమ్ స్పీకర్: మెంబర్స్ సహకరిస్తే, అయిపోతుంది.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: మేము మాత్రం మీరు చెబితే లేవడం, కూర్చోవడం జరుగుతోంది. అధ్యక్షా, ప్రభుత్వం చాలా పెద్ద మాటలు చెబుతున్నది. వెనుకబడిన, దళిత వర్గాలకు పెద్ద పీట వేస్తున్నాము అంటారు. బి.సిల స్కాలర్‌షిప్స్ విషయం చూస్తే, బడ్జెటులో గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం పరిస్థితి చూస్తే, ప్రతి సంవత్సరం తగ్గిస్తూ వస్తున్నారు అని చెప్పక తప్పదు. స్టేట్ స్కాలర్‌షిప్‌కు సంబంధించి,1998-99లో రు. 3.50 కోట్లు ఇస్తే, 1999-2000 లలో కేవలం రు. 2 కోట్లు విడుదల చేశారు. 1998-1999లలో పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్‌కు రు. 29 కోట్ల 85 లక్షలు విడుదల చేస్తే, 1999-2000లో కేవలం రు. 71 లక్షల ఇంక్రీజ్‌తో రు. 30 కోట్ల 56 లక్షలు ప్రకటించారు. రు.71 లక్షలు ఇంక్రీజ్ చేశారు, సంతోషం . కానీ గత సంవత్సరం బి. సి విద్యార్థులకు రు. 14.67 కోట్లు ఎన్‌హ్యాన్స్ చేశామన్నారు. చాలా పెద్దగా ప్రకటించారు. కానీ ఇచ్చిన నోట్‌లో రు. 38 కోట్లు మాత్రమే రిలీజ్ చేశారు. అది కూడా రు. 14 కోట్ల చిల్లర తీసివేస్తే, కేవలం రు. 24 కోట్లు మాత్రమే అవుతుంది. గత సంవత్సరంతో 1998-99తో పోలిస్తే, రు.29 కోట్ల కంటే, రు. 24 కోట్లు తక్కువ అని తెలుస్తున్నది. స్కాలర్‌షిప్స్ విషయంలో ఈ రిపోర్టులో ఇచ్చారు. మే నెల 3వ తేదీన విడుదల చేసినట్లు చెప్పారు. ఆర్థిక సంవత్సరం పూరి అయ్యే వరకు ఉండి, జూన్ 26న – ఇవ్వడానికి వీలు లేదని టెక్నికల్ రీజన్‌తో ఆపారు. రు. 14 కోట్ల 85 లక్షలను ఇవ్వడానికి వీలు లేదని టెక్నికల్ కారణాలతో ఆపిన దానిపై ఇక్కడ చర్చించవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం బి.సిల సంక్షేమం కోసం చాలా కార్య క్రమాలను చేస్తున్నామని చెబుతూ, ఈ విధంగా ఆపితే ఏ మాత్రం పేదలకు ఉపయోగిస్తుందనేది చూడాలి. కూలీనాలీ చేసుకునే కుటుంబాల విద్యార్థులకు సంబంధించి, వారి తల్లిదండ్రులకు ఏ రోజు కూలీ గిట్టుబాటు కాదో, ఆ రోజున వారు పస్తులుండవలసిన పరిస్థితి ఉంటుంది. ఈ

విధమైన టెక్నికల్ కారణాలతో రిలీజ్ చెయ్యకపోవడం చాలా విచారకరం . ఈ రోజు పత్రికలలో చూడండి. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ప్రకటన వచ్చింది. నిధులను కొన్ని పద్దుల నుంచి మిగతా పద్దులకు మార్చి, వాడుతున్నారు అని వచ్చింది. బి.సిలకు సంబంధించి కేవలం అనేక కారణాలను చూపించి, ఈ నోట్‌లో ఏమంటున్నారంటే జీరో బేస్డ్ బడ్జెట్ అని పెట్టి, క్యాబినెట్‌లో ఆమోదించిన తరువాత ఇప్పుడు బడ్జెటులో పెట్టామని అన్నారు. ఈ సంవత్సరం రిలీజ్ చేస్తామన్నారు. దురదృష్టం, మంత్రిగారు తెలిసో, తెలియకో నిన్న హౌస్‌లో చర్చ వస్తే, కొన్ని విద్యార్థ సంఘాల ప్రతినిధులు వస్తే నెలాఖరులో ఇస్తామని, రిటెన్‌గా ఇచ్చారు. అభ్యంతరం లేదు. కానీ ఒక విషయం గుర్తు పెట్టుకోవాలి. ప్రతిపక్షం వారు రాజకీయం చేస్తున్నారని అంటూ ఉంటారు. నేను రాజకీయ ఆరోపణలు చెయ్యడం లేదు. మంత్రిగారు అక్కడ రిటెన్‌గా ఇచ్చారు. హౌస్‌లో ఒక రకంగా, బయట మరొక రకంగా చెప్పడం అంటే హౌస్ ప్రివిలేజ్‌కు విరుద్ధం అంటున్నాను. అయినా నేను ప్రివిలేజ్ మోషన్‌ను మూవ్ చెయ్యడానికి సిద్ధంగా లేను. అయినా ఈ విషయం చెప్పాలి. మహిళగా మీరు అధ్యక్ష స్థానంలో ఉన్నారు. మహిళలకు చాలా పెద్ద కార్యక్రమాలను చేస్తున్నామని ప్రభుత్వం చెబుతోంది. ఈ సందర్భంలో ఒక విషయం మీ దృష్టికి తెస్తున్నాను. రెండు, మూడు రోజులుగా మాకు ఎన్నో పోస్ట్ కార్డులు వచ్చాయి. శ్రీదేవి అనే పోస్ట్ మెట్రిక్ స్టూడెంట్ రాసింది. ' బి.సి ల ఉపకార వేతనాల జాప్యం వల్ల ఇంటర్మీడియెట్ రెండవ సంవత్సరాన్ని ఆర్థిక స్థోమత లేకపోవడం వల్ల, అర్థాంతరంగా విడిచిపెడుతున్నాను' అని వ్రాసింది. ఎ. అరుణ అనే అమ్మాయి, ' విద్యార్థుల ఆక్రందన ఈ ప్రభుత్వం పట్టించుకోదా?' అని వ్రాసింది. కె. రజని అనే అమ్మాయి, ' ఈ గడ్డు పరిస్థితులను ప్రభుత్వం పట్టించుకోకపోతే చదువు మధ్యలో ఆపాలి' అనే విధంగా ఎన్నో పోస్టు కార్డులు వచ్చాయి. ఇవన్నీ మీకు పంపుతున్నాను. బి.సిలకు ఇచ్చే స్కాలర్‌షిప్స్‌కు సంబంధించి కనీసం 50 శాతం అయినా కూడా శాంక్షన్ చెయ్యడం లేదు. అందరికీ అందే విధంగా విడుదల చెయ్యాలి. ఎకనమిక్ సపోర్ట్ సిస్టమ్‌ను ఎన్నికల ముందు మాత్రమే కాకుండా, ప్రతి సంవత్సరం కూడా ఈ కుటుంబాలను ఆదుకోడానికి చెయ్యాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ నెలాఖరుకు స్కాలర్‌షిప్స్‌ను విడుదల చేస్తామన్నారు. కానీ ఈ వ్యవస్థలో మనకు తెలిసిందే. ఇంకా డిమాండ్స్ కాలేదు.
మ.12.40

కానీ వోటింగ్‌కు రాలేదు. అది మళ్లీ సెక్రటేరియట్‌లో ఉంది. మీరు ఆర్డర్సు ఇచ్చి ఎప్పుడు చేస్తారో తెలియదు. వెంటనే ఈ డబ్బు రిలీజ్ చేసి విద్యార్థులను ఆదుకోవలసిందిగా కోరుతున్నాను. ఎందుకంటే 6 వ తరగతి నుంచి ఇంజనీరింగ్ వరకు ఈ ప్రభుత్వం యొక్క ఆర్థిక సహాయంతో చదువుకున్న నాకు ఈ పేద పిల్లలు పడే కష్టాలు తెలుసు. కాబట్టి మిమ్ములను సవినయంగా కోరుతున్నాను. ఇటువంటివి జాప్యం చేయకుండా ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో ఇస్తే విద్యార్థులకు సహాయపడినట్లు ఉంటుంది.

డా. కె.లక్ష్మణ్ (ముషీరాబాద్):- అధ్యక్షా, బి.సి విద్యార్థుల యొక్క పెండింగ్ ఉపాధి వేతనాల విషయంలో ఈ రోజు చర్చకు రావడం చాలా బాధాకరమైన విషయం. ఈ సమాజంలో ఏ వర్గాలైతే అణగారిన ప్రజానీకం, బడుగు వర్గాల కోసం రాజ్యాంగంలో నిర్దేశించిన రిజర్వేషన్ల సౌకర్యం విద్యా, ఉపాధి రంగాలలో కల్పించడంతో బాటు ఈ ఆర్థిక అసమానతలు, సామాజిక అసమానతలు రూపుమాపడానికి విద్యా పరంగా అభివృద్ధి చెందాలి అనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ సౌకర్యాలు అన్నీ కూడా ఆచరణలో, తగిన సమయంలో దానిని పెట్టకపోవడం వల్ల అనేక మంది ఈ అన్యాయానికి గురి కావడం బాధాకరమైన విషయం. ఈ రోజు విద్యార్థులు అందరూ కూడా వీధులలోకి వచ్చి ఉద్యమాలు చేసి తమ యొక్క పెండింగ్ స్కాలర్‌షిప్స్ రిలీజ్ చేయమని కోరడం జరిగింది. గత సంవత్సరం 1 లక్షా 80 వేల మంది విద్యార్థులు మాకు స్కాలర్‌షిప్స్ కావాలని వారు దరఖాస్తు పెట్టుకుంటే అందులో 1 లక్షా 20 వేల మందిని గుర్తించారు. వారికి మంజూరు చేస్తామని ఆదేశాలు జారీ చేసి చివరకు రు.14.67 కోట్లు పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ ఇవ్వకుంటే గత అసెంబ్లీలో ప్రస్తావించాము. ఆర్థిక మంత్రి గారు, సంబంధిత మంత్రి గారు సమాధానం చెబుతూ వెంటనే ఆదేశాలు జారీ చేశాము, ఆ ఎమౌంటు కూడా ట్రెజరీలో ఉంచాము విడుదల కావడం జరుగుతుంది అని చెప్పడం జరిగింది. ఈ రోజుకీ ఆ పరిస్థితి యధావిధిగా కొనసాగుతున్నది. మరో వైపు కేంద్ర ప్రభుత్వం

ప్రత్యేకంగా వెనుకబడిన విద్యార్థుల అభ్యున్నతి దృష్టిలో పెట్టుకుని రు.7 కోట్లు విడుదల చేస్తే రాష్ట్ర ప్రభుత్వం ఆ రు.7 కోట్లు పి.డి ఎకౌంట్సులో జమ చేసి ఈ విద్యార్థులకు ఏమాత్రం అందుబాటులోకి లేకుండా చేయడం జరిగింది. వాస్తవంగా ఈ రోజు ప్రైవేటు కళాశాలల్లో చదివే బి.సి విద్యార్థులకు పూర్తిగా ఫీజులు చెల్లించాలని జీ.ఓ నెం. 402/74 స్పష్టం చేసినా కూడా ఈ ప్రభుత్వం ఏమాత్రం ఆదేశాలు జారీ చేయకపోవడం దురదృష్టకరం. ఒక వైపు ప్రభుత్వం ఫీజులు పెంచుతున్నది. పెంచిన ఫీజులకు అనుగుణంగా బడ్జెటు పెంచడం లేదు. ఆ విద్యార్థులు విద్యకు దూరంగా ఉంటున్నారు. ఈ ప్రభుత్వం పిలుపు ఇచ్చింది. చదువుకుందాం రా అని. 5 సంవత్సరాల నుంచీ 14 సంవత్సరాల పిల్లలు 50 లక్షల మంది దూరంగా ఉన్నారు. కేవలం ఎస్సి, ఎస్టి, బిసి, వుమన్, మైనారిటీ లకు సంబంధించిన వారు ఉన్నారని చెప్పినా కూడా వీరిని విద్యా రంగంలో ఆ విధంగా ముందుకు తీసుకు పోవడానికి చేసే ప్రయత్నం నీరు కారుతున్నది. ప్రైవేటు కళాశాలల్లో ప్రధానంగా ఇంజనీరింగ్, మెడిసిన్‌లో కానీ, బిఇడి, పోస్టు గ్రాడ్యుయేషన్ తదితర కోర్సులకు కూడా ప్రభుత్వం బిసి విద్యార్థులకు ఈ ప్రభుత్వం ఫీజులు చెల్లించడం లేదు. బిసి రిజర్వేషన్ క్రింద సీట్లు పొందినవారు, మెరిట్ పూర్వకంగా వచ్చిన వారు కూడా పెంచిన ఫీజులకు అనుగుణంగా ఫీజులు కట్టలేని పరిస్థితులు ఉన్నాయి. ఆర్థిక స్తోమత లేకపోవడం వల్ల దాదాపు 30 శాతం విద్యార్థులు చదువు మానివేసిన సంఘటనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మరో వైపు బిసి విద్యార్థులకు ఫీజులు మంజూరు చేయకపోవడమే కాకుండా, పెంచిన ఫీజులకు అనుగుణంగా బడ్జెటు పెంచకపోవడం, పాఠశాల విద్యార్థులకు కూడా స్కాలర్‌షిప్స్ పూర్తిగా ఎత్తివేయడం జరిగింది. దాదాపు 60 లక్షల మంది బిసి విద్యార్థులకు ఉపయోగపడే స్కీము ఏదైతే ఉన్నదో కేంద్ర ప్రభుత్వం ముందుకు వచ్చి 50 శాతం నిధులు కేటాయిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ముందుకు రావాలని చెప్పినా కూడా దానికి అయ్యే రు.430 కోట్ల వ్యయంలో రు.215 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం వెచ్చిస్తే సరిపోతుంది అని చెప్పినా ఏమాత్రం కూడా ప్రభుత్వం ఫైలు ముందుకు తీసుకు పోవడం లేదు. దీనిలో ఉన్న ఆంతర్యం ఏమిటో తెలియజేయాలి.

ఈరోజు రాష్ట్రంలో ఉన్న 450 ప్రైవేటు ఐటిఐలలో కూడా కొన్ని వేల మంది బిసి విద్యార్థులకు స్టైఫండ్, ఫీజులు ఇవ్వడం లేదు. 80 శాతం సహకార జూనియర్ కళాశాలల్లో వేలాది మంది బిసి విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ రావడం లేదు.

మేడమ్ స్పీకర్:- ప్లీజ్ కన్‌క్లూడ్ చేయండి. టైం చెప్పినా కూడా ఫాలో కాకపోతే ఎలా?

డా. కె. లక్ష్మణ్:- రాష్ట్రంలో ఈ రోజు బిసి విద్యార్థుల కోసం దాదాపు 1330 హాస్టల్స్ ఉన్నప్పటికీ కేవలం ప్రభుత్వానికి సంబంధించి 400 పై చిలుకు భవనాలు ఉన్నాయి. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వం దీనికి కూడా స్పందించవలసిన అవసరం ఉంది.

శ్రీ పల్లె రఘునాధ రెడ్డి:- అధ్యక్షా, పేద ప్రజల సంక్షేమానికి, బడుగు వర్గాల అభివృద్ధికి ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో బృహత్తరమైన పథకాలు, కార్యక్రమాలు, విధానాలు రూపొందించింది. గతంలో కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వలేదు. ఈ ప్రభుత్వం మాత్రం అనితర సాధ్యంగా అభివృద్ధి కార్యక్రమాలకు, సంక్షేమ కార్యక్రమాలకు సమానమైన ప్రాతినిధ్యం ఇవ్వడం గమనించదగిన విషయం. ఏ రాష్ట్రం అయినా, ఏ సమాజమైనా, ఏ వ్యవస్థ అయినా, ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా, అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే అక్షరాస్యత అవసరం అని ఈ ప్రభుత్వం గుర్తించింది. నిరక్షరాస్యతను నిర్మూలించాలనే ఉద్దేశ్యంతో తపనతో, అహర్నిశలు ఈ ప్రభుత్వం కృషి చేస్తున్నది. దురదృష్టవశాత్తు భారత దేశ అక్షరాస్యత 52 శాతం ఉండగా మన రాష్ట్రంలో మాత్రం 44 శాతం ఉంది. 26 శాతం ఉండే పీడిత, తాడిత ప్రజానీకం బడుగు, బలహీన వర్గాలకు సంబంధించిన విద్యార్థులు విద్యను అభ్యసించాలని, వారి ఆర్థిక ఇబ్బందులను అధిగమించాలి అనే ఆలోచనతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వివిధ విశ్వ విద్యాలయాలలో, జూనియర్ కళాశాలలలో, డిగ్రీ కళాశాలల్లో

విద్యాభ్యాసం చేస్తున్న బిసి విద్యార్థుల కాస్మటిక్ ఛార్జీలు, మెస్ ఛార్జీలు, స్కాలర్‌షిప్స్ పెంచాలని ఈ రాష్ట్ర ప్రభుత్వం జీఓలు జారీ చేసింది.

అంతే కాకుండా యావత్ భారత దేశంలోనే బిసి విద్యార్థులకు అత్యధిక సంఖ్యలో అత్యధిక మొత్తాన్ని ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఈ ఆంధ్ర ప్రదేశ్ అని సభా ముఖంగా సవినయంగా, సగౌరవంగా మనవి చేస్తున్నాను. అదే విధంగా హాస్టల్‌లో ఉండే విద్యార్థులకు కాస్మటిక్ ఛార్జీలు పెంచడానికి జీఓ నెం.39 విడుదల చేసింది. ఇంతకు ముందు పది రూపాయలు ఉన్న దానిని 20 రూపాయలకు పెంచడం అయినది. బాలికలకు 12 నుంచి 15 రూపాయలకు పెంచడం జరిగింది. ప్రీ మెట్రిక్ విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంచేదానికి జి.ఓ 40 విడుదల చేశాము. దీని ప్రకారం 3 వ తరగతి నుంచి 7 వ తరగతి చదువుకునే విద్యార్థులకు రు.130 నుంచి రు.170 లకు పెంచాము. అదే విధంగా 7 వ తరగతి నుంచి 10 వ తరగతి విద్యార్థులకు రు.130 నుంచి రు. 330 లకు పెంచడం జరిగింది. జీఓ నెం . 41 ప్రకారం వృత్తి విద్యా కోర్సులు చదివే విద్యార్థులకు రు.420 నుంచి రు. 520 లకు పెంచడం జరిగింది. మేనేజ్‌మెంట్ విద్యార్థులకు రు.200 నుంచి రు. 250 లకు పెంచడం జరిగింది. అదే విధంగా కాలేజీలో ఉన్న అనుబంధ హాస్టల్స్‌లో ఉన్న వారికి రు.320 నుంచి రు. 400 లకు పెంచాము.

(అంతరాయం)

కొన్ని విషయాలు మీరు తరువాత క్లారిఫై చేసుకోండి. కొన్ని విషయాలు స్పష్టంగా, చక్కగా, సూటిగా మీ హృదయాలలోకి దూసుకుపోయే విధంగా చెప్పాలనుకుంటున్నాను. వినాలి. 1996-97 లో 206696 మందికి రు.33 కోట్లు విడుదల చేశాము. 1997-98 సంవత్సరంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం 2,11,969 మందికి రు.36 కోట్లు విడుదల చేసింది. 1998-99 లో 2,17,617 మందికి రు.36 కోట్లు విడుదల చేశాము. ఈ సంవత్సరం ఎన్నడూ లేని విధంగా 1999-2000 లో 2,61,853 మందికి రు.38 కోట్లు రిలీజ్ చేయడమే కాకుండా ఇప్పుడు దగ్గరలోనే రు.11.67 కోట్లు విడుదల చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. అదే విధంగా 1998-99 లో ట్యూషన్ ఫీజు రీ ఇంబర్స్‌మెంట్ 1,90,848 మందికి రు.1180 లక్షలు ఇచ్చాము. ఈ సంవత్సరానికి రు.900 లక్షలు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాము.
మ. 12-50

శ్రీ ఎన్. నరసింహారావు:- అధ్యక్షా, ఈ రోజున వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులకు 1999-2000 సంవత్సరానికి స్కాలర్‌షిప్ రిలీజ్ గురించి చర్చ జరిగినందులకు చాలా సంతోషం. నేను గత రెండు రోజుల నుంచి ఈ విషయంలో విద్యార్థులకు కొంత మెసేజ్ ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ప్రయత్నం చేస్తున్నాను. కానీ అనుకోని పరిస్థితుల దృష్ట్యా ఇక్కడ జరిగిన కొంత జాప్యం దృష్ట్యా ఈ సమాచారం విద్యార్థులకు ఈ రోజు వెడుతుంది. ముఖ్యంగా సభ్యుల దృష్టికి తీసుకురావలసిన విషయం ఒకటి వున్నది. ఇంతకు ముందు మాట్లాడిన కొంత మంది సభ్యులు 1999-2000 సంవత్సరంలో స్కాలర్‌షిప్స్ శాంక్షన్ చేశామని చెప్పి ఎమౌంట్ రిలీజ్ చేయలేదని చెప్పడం జరిగింది. యాక్చువల్‌గా ఇది కరెక్ట్ కాదు. 1999-2000ల సంవత్సరాల నాటికి ప్రభుత్వం వెనుకబడిన తరగతులకు చెందిన స్కాలర్‌షిప్ ఎమౌంట్ 38 కోట్ల 2 లక్షల రూపాయలు కేటయించి అది జిల్లాల వారీగా ట్రెజరీలకు పంపించడం జరిగింది. కానీ ప్రభుత్వం దృష్టికి వచ్చిన విద్యార్థుల విజ్ఞాపనల దృష్ట్యా వాళ్లకు వేతనం చాలడం లేదనే దృష్టితోటి ఆ వేతనం పెంపుదల వలన సుమారుగా 14 కోట్ల 67 లక్షల రూపాయలు అదనమైన భారం పడింది. ఆ ఎమౌంట్ ఆగడం వలన దీనికి సర్దుబాటు చేయలేకపోవడమే తప్ప కావాలని ఇందులో చేయడం జరగలేదు. 3-5-99న స్కాలర్‌షిప్ రేట్లు పెంచి బడ్జెట్ రిన్యూవల్ కోసం విద్యార్థులకు పంపించడం జరిగింది. అదే విధంగా కొంత మంది విద్యార్థులకు మాత్రమే ఇందులో శాంక్షన్ కావడం వలన ఈ ఎమౌంట్ ఇవ్వవలసిన వాళ్లకు ఇవ్వలేదు. అది ఇవ్వమని మార్చి నెలలో పంపించగా అక్కడ జిల్లా ట్రెజరీలలో కొన్ని సాంకేతిక కారణాల వలన మరియు కొంత ప్రభుత్వ సవరణ అవసరం అయినందున పై మొత్తానికి సంబంధించిన బిల్లు పాస్ కాలేదు. దాని వలన కొంత మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ అందజేయడం జరగలేదు. ఈ

విషయాన్ని ఆర్థికశాఖతో సంప్రదించి జీరో బేస్డ్ బడ్జెట్‌లో అదనంగా ఈ 14 కోట్ల 67 లక్షల రూపాయలు సమీకరించడానికి మంత్రి మండలి ఉప సంఘాలు చర్చించి అంగీకారం తెలిపింది. తదనుగుణంగా ఈ వెనుకబడిన తరగతులకుచెందిన ఈ శాఖకు ప్రస్తుత బడ్జెట్‌లో 14 కోట్ల 67 లక్షల రూపాయలు పొందుపరచడం జరిగింది. ఇది అసెంబ్లీ ఆమోదం పొందిన వెంటనే ఎమౌంట్ రిలీజ్ చేసి వాళ్లందరికి ఇవ్వడం జరుగుతుంది.

గౌరవ సభ్యులు చాలా విషయాలు మాట్లాడారు. 1,20,000 మందికి శాంక్షన్ చేస్తామని చెప్పి 80,000 మందికే శాంక్షన్ చేశారని నోముల నరసింహయ్యగారు చెప్పడం జరిగింది. కానీ రెన్యూవల్స్ గత సంవత్సరం 1,24, 251 మందికి అదే విధంగా ఫ్రెష్ అప్లికేషన్స్ 67,633 మందికి కూడా శాంక్షన్ చేసి ఇవ్వడం జరిగింది. ఇప్పుడు ఈ 14 కోట్ల, 67 లక్షల రూపాయలలో కూడా ఇంకా 60 వేల మందికి ఇవ్వడం జరుగుతుంది. తద్వారా 2,51,883 మందికి 1999-2000 సంవత్సరంలో స్కాలర్‌షిప్స్ రిలీజ్ చేయడం జరుగుతుంది. 1998-99వ సంవత్సరం చూసుకుంటే 2,17,000 మందికిమాత్రమే ఇచ్చారు. ఈ సంవత్సరం అదనంగా 35,000 మంది దాక ఇప్పించడం జరిగింది. అదే విధంగా పి. లక్ష్మయ్యగారు మాట్లాడుతూ ఆరు మాసాలు జరిగిందని చెప్పడం జరిగింది.ఇక్కడున్న టెక్నికల్ ప్రాబ్లమ్ వలన , జీరో బేస్డ్ బడ్జెట్, అదే విధంగా ఓట్ ఆన్ ఎకౌంట్ తీసుకోవడం వలన వెంటనే బడ్జెట్ పెంపుదల చేయకపోవడం వలన ఆ ఇబ్బంది కలిగిన మాట వాస్తవం. అదే విధంగా ప్రెస్‌లో వచ్చిన దానికి కూడా కొంత వివరణ ఇవ్వవలసి వున్నది. 80 రోజుల నుంచీ విద్యా ర్థులు ఆందోళన చేస్తున్నారు. ఈ రోజున జిల్లాలలో వున్న కలెక్టర్ కార్యాలయం దగ్గర, ఆర్.డి.ఓ. కార్యాలయం దగ్గర ధర్నాలు చేయడానికి, అదే విధంగా రేపు, ఎల్లుండి అందరు ఎం.ఎల్.ఏ.లను, మంత్రులను కూడా ఘెరావ్ చేయడానికి, 15వ తారీఖున 'చలో అసెంబ్లీ' కార్యక్రమం నిర్వహించడం ద్వారా రాష్ట్రంలో వున్న విద్యార్థులందరు కూడా విద్య మీద దృష్టి కేంద్రీకరించకుండా , ఆ దృష్టి ఈ యాజిటేషన్ మీద వుంచుతారనే ఉద్దేశ్యంతో వాళ్ల నాయకులు నిన్న సాయంత్రం మాట్లాడడానికి వచ్చారు. ఆల్‌రడీ ఈ పేపర్లు అసెంబ్లీలో టేబుల్ మీద పెట్టాము, అసెంబ్లీ ఆమోదం పొందిన వెంటనే ఇది రిలీజ్ చేయడం జరుగుతుంది. అదే విధంగా ఉత్తరాలు వచ్చాయని చెప్పడం జరుగుతున్నది.అనుకున్న బడ్జెట్‌కన్నా కూడా ప్రతి సంవత్సరం పెంచే విధంగా ప్రయత్నం చేశాము. ఈ సంవత్సరం ఇంకా పెంచడానికి ప్రయత్నం చేస్తున్నాము.

లక్ష్మణ్‌గారు మాట్లాడుతూ పెండింగ్‌లో స్కాలర్‌షిప్స్ వున్నాయని చెప్పారు. యాక్చ్యువల్‌గా వీలైనంతవరకు మెరిట్ ప్రకారం వున్న బడ్జెట్ అంతా శాంక్షన్ చేసి అన్ని జిల్లాల వారికి ఇవ్వడం జరిగింది. అదే విధంగా స్కాలర్‌షిప్స్ గురించి కేంద్రప్రభుత్వం ఇచ్చిందని చెప్పడం జరిగింది. అది వాస్తవం కాదు. అలాగే పాలిటెక్నిక్, ఐ.ఐ.టి. వాళ్లకు కూడా స్కాలర్‌షిప్స్ మంజూరు చేసి కొంతవరకు ఇవ్వడం జరుగుతుంది. వారు పర్సనల్‌గా కావాలంటే ఏ జిల్లాకు ఆ జిల్లా వారిగా పంపించడం జరుగుతుంది.

పల్లె రఘునాథరెడ్డిగారు మాట్లాడుతూ హాస్టల్ బిల్డింగ్స్ పెంచవలసిన అవసరం వున్నదని చెప్పారు. ఆ మాట వాస్తవమే. రాబోయే కాలంలో హాస్టల్స్ కన్నా రెసిడెన్షియల్ స్కూల్స్ కట్టాలనే అభిప్రాయంతో జిల్లాకు ఒక రెసిడెన్షియల్ స్కూలు లెక్కన ప్రస్తుతం 5 రెసిడెన్షియల్ స్కూల్స్ కట్టే ఏర్పాటులో వున్నాము. అదే విధంగా హాస్టల్స్‌ను మోడల్ హాస్టల్స్‌గా తయారు చేసి అక్కడ వున్న ఫుడ్ న్యూట్రీషన్ ఫుడ్‌లాగా తయారు చేయడానికి గత నవంబర్ నుంచి ఒక కార్యక్రమం రూపొందించడం జరిగింది. అదే గాకుండా అక్కడ ఏవయినా అవకతవకలు వుంటే అక్కడి వార్డెన్నే గాకుండా దానికి సంబంధించిన వాళ్ల మీద చర్య తీసుకోవడం కూడా జరుగుతుందని చెప్పడం జరిగింది. అదే విధంగా రాబోయే 2000-2001 సంవత్సరానికి 20 కోట్ల రూపాయలు స్కాలర్‌షిప్స్ క్రింద రిన్యూవల్ విద్యార్థులకు గత జులై 27వ తారీఖున రిలీజ్ చేయడం జరిగింది. అదే విధంగా రాబోయే కాలంలో కూడా మార్చిదాకా ఆగకుండా నవంబర్‌లోనే ఈ స్కాలర్‌షిప్స్ పేమెంట్ చేయడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో వున్నదని తెలియజేస్తున్నాను. తెలుగుదేశ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ వెనుకబడిన తరగతుల విద్యార్థుల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్న మాట అందరు ఒప్పుకుని తీరాలి. సభ్యులందరు చేసిన సూచనలను దృష్టిలో

పెట్టుకుని రాబోయే కాలంలో కూడా వెనుకబడిన విద్యార్థుల అభివృద్ధి కోసం ఇంకా ఎక్కువగా కృషి చేస్తామని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

## అనధికార కార్యక్రమము

### 1.అనధికార బిల్లులు

### (అ) 2000, సమాచార హక్కు -- అవినీతి నియంత్రణకై ప్రజల అధికారం బిల్లు

Dr.M.V. MYSOORA REDDY: Madam, I beg to move:

"That leave be granted to introduce the Right to Information-Peoples' Power for the Control of Corruption Bill,2000."

MADAM SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Right to Information-Peoples' Power for the Control of Corruption Bill,2000."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

### (ఆ) 2000, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికుల సమగ్ర సంక్షేమ బిల్లు

SRI N. NARASIMHAIAH: Madam, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Agricultural Workers' Comprehensive Welfare Bill,2000."

MADAM SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Agricultural Workers' Comprehensive Welfare Bill,2000."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

### 2. అనధికార తీర్మానము

### ఆచార్య ఎన్.జి. రంగా శతజయంతి ఉత్సవాల నిర్వహణకై ప్రభుత్వానికి సిఫారసు చేస్తూ

SRI K. SURYAPRATAP REDDY:Madam, I beg to move:

"That this House resolves to recommend to the Government to celebrate the Birth Centenary Year of late Acharya N.G. Ranga, Kisan Leader, Great Parliamentarian and Veteran Freedom Fighter commencing from 7th November, 2000 to 7th November, 2001 under the aegis of State Level Committee headed by the Hon'ble Chief Minister with representatives of various Political Parties and People associated with him."

MADAM SPEAKER: Non-Official Resolution moved. Discussion.

మ.1.00

శ్రీ కె. సూర్యప్రతాపరెడ్డి: అధ్యక్షా, కొద్దిగా ఆలశ్యం అయినందుకు క్షమించాలి. కీర్తిశేషులు రంగా గారి గురించి , ఆయన ఈ దేశానికి, ఈ రాష్ట్రానికి చేసిన సేవల గురించి ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. ఆయన చేసిన సేవలను మనం ఒకసారి మననం చేసుకోవడం అవసరం . యన్.జి. రంగా గారు 1880 సంవత్సరం నవంబర్ 7వ తేదీన గుంటూరు జిల్లాలోని నిడదవోలు గ్రామంలో జన్మించారు. వారు గుంటూరులోని ఎసి కాలేజ్‌లో ఎఫ్ఎ పూర్తి చేసి, 1920లో ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం ద్వారా బిఏ పట్టా పొందారు. మద్రాస్‌లోని పచియప్పన్ కాలేజ్‌లో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నప్పుడే రాజీనామా చేసి స్వాతంత్ర్య సమర ఉద్యమంలో పాల్గొన్నారు. ఆయన తన భార్యామణియగు శ్రీమతి భారతి గారితో కలిసి అనేకమార్లు జైలుకు వెళ్లారు. 1930లో కేంద్రంలో ఎన్నికై 1946 వరకు శాసనసభ్యునిగా వున్నారు. 1946 - 50 సంవత్సరాల మధ్యకాలంలో రాజ్యాంగ నిర్ణాయక సంఘం సభ్యుడిగా వున్నారు. 1947-57 మధ్య పార్లమెంట్ తాత్కాలిక సభ్యుడుగా , 1952, 57, 77, 80 మధ్య కాలంలో రాజ్యసభ సభ్యుడిగా వున్నారు. 1957,1971, 80, 91 మధ్య కాలంలో లోక్‌సభ సభ్యుడిగా వుండి, 60 సంవత్సరాలకు పైన పార్లమెంట్ సభ్యుడిగా వున్నందుకు గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో ఎక్కారు. ఆంధ్ర రాష్ట్ర కమిటీ అధ్యక్షుడుగా, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ కార్యనిర్వాహక కమిటీ సభ్యునిగా వారు బ్రహ్మాండంగా పనిచేశారు. డాక్టర్ దాదాసాహెబ్ అంబేడ్కర్ ఆధ్వర్యంలోని రాజ్యాంగ నిర్ణాయక కమిటీలో ఎంపికై కృషి చేయడమే కాకుండా , స్వాతంత్ర్యానంతరం కేంద్ర న్యాయ శాఖ మంత్రిగా కూడా కృషి చేశారు. స్వాతంత్ర్య పోరాటం కేవలం పట్టణ ప్రాంతాలలోని ధనవంతులకే పరిమితం కాకుండా జాతిపిత మహాత్మా గాంధీ గారి సహకారంతో గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే వారు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనే విధంగా తరిఫీదు యిచ్చారు. స్వాతంత్ర్య సమరాన్ని ప్రచారోద్యమంగా మార్చిన ఘనత రంగాగారిదే . అందులో భిన్నాభిప్రాయం లేదు.

**మ.1.10**

రైతు ఉద్యమాన్ని దేశ వ్యాప్తంగా వ్యాపింప చేయడమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో పారిస్‌ను కేంద్రంగా చేసుకొని అంతర్జాతీయ వ్యవసాయ ఉత్పత్తిదార్ల సంఘం ఏర్పాటులో కృషి చేశారు. సోవియట్ యూనియన్ ప్రభావంతో జవహర్‌లాల్‌నెహ్రూ ప్రవేశపెట్టిన సహకార వ్యవస్థా బిల్లును పార్లమెంట్‌లో ఓడించి, రైతులు ప్రభుత్వ కూలీలుగా మారకూడదని అడ్డుకున్నారు. ఆ తరువాత సోవియట్ యూనియన్ యొక్క పతనం చూస్తే, ఆచార్య రంగాగారి ముందు చూపు మనకు తెలుస్తుంది. ఒకసారి జవహర్‌లాల్‌నెహ్రూ పార్లమెంటులో మాట్లాడుతూ, ఆచార్య రంగా సభ్యుడిగా ఉన్నంతవరకు భారత రైతుకు వ్యతిరేకంగా ఏ ప్రభుత్వం వ్యవహరించలేదని చెప్పారు. జాతీయ స్థాయిలో స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ, నేతాజీ, రాజాజీ,

పటేల్, రాజేంద్రప్రసాద్, శ్యాంప్రసాద్ ముఖర్జీ, వి.వి.గిరి, లాల్‌బహుద్దర్ శాస్త్రి వారితో కలిసి పనిచేశారు. కాంగ్రెస్ నాయకులతోనే కాకుండా, సోషలిస్టు, కమ్యూనిస్టు నాయకులు అయిన జయప్రకాష్‌నారాయణ్, రాంమనోహర్‌లోహియా, కమలాదేవిచటోపాధ్యాయ, అరుణా అసఫలీ, నంబూద్రిపాద్,సుందరయ్య, బసవపున్నయ్య, చంద్ర రాజేశ్వరరావులతో కలిసి పనిచేసిన ఘనత ఒక్క ఆచార్య రంగాగారికే దక్కింది అని చెప్పడంలో ఎవరికి భిన్నాభిప్రాయాలు ఉండవలసిన అవసరం లేదు. అంతేకాదు, సి.ఎన్. అన్నాదురై పచియప్పన్ కళాశాలలో ఆయన విధ్యార్థి. ఆయన పదవుల కోసం ఏనాడు ఆరాటపడలేదు. అనేకసార్లు ఆయనకు పదవులను ఇవ్వవజూపినా, వాటిని ఆయన తిరస్కరించారు. 1946లో కేంద్రమంత్రివర్గంలో మంత్రిపదవిని, 1952లో ఉమ్మడి మద్రాసు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పదవిని, 1953--55లో ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి పదవిని,ఆ తరువాత గవర్నర్ పోస్టులను, రాష్ట్రపతి పదవుల ను సహితం వద్దన్నారు. ఆచార్య రంగా రాజనీతిజ్ఞుడే కాకుండా, బహు గ్రంథకర్త. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ మీద, రాజ్యాంగం మీద అనేక గ్రంథాలు రచించారు. అంతేకాకుండా, కవులను, పండితులను కూడ ఆయన ప్రోత్సహించారు. ఆయన ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా ఉన్నప్పుడు రచయితల విభాగాన్ని ఏర్పాటు చేసి, గుర్రం జాషువా, తుమ్మల రామమూర్తి చౌధరీ, దువ్వూరి రామమూర్తి, ఏటుకూరి వెంకటనర్సయ్య, కన్నెగంటి వీరభద్రాచార్యులు వంటి కవులను సత్కరించారు. 1991లో భారతప్రభుత్వం ఆయనకు పద్మవిభూషణ్ బిరుదునిచ్చి, సత్కరించింది.ఆచార్య రంగాగారి శత జయంతోత్సవాలు ఈ సంవత్సరం మొదలై, 2001, నవంబర్7వ తేదీతో ముగుస్తాయి. ఈ సందర్భంగా వివిధ రాజకీయ వేత్తలతో, ఆయన సహచరులతో ఒక రాష్ట్ర స్థాయి కమిటీని వేసి ఉత్సవాలు జరిపించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి జి.అరుణకుమారి(చంద్రగిరి): అధ్యక్షా, రైతు నాయకులు రంగా గారి గురించి మాట్లేడేందుకు నా పేరు లేకపోయినా, నాకు సమయం ఇచ్చినందుకు మొట్టమొదటగా మీకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను.

మొదటి ప్రపంచ యుద్ధం సమాప్తం అయి, భారత జాతీయ కాంగ్రెస్‌కు గాంధీగారి నాయకత్వం లభించడం, భారత జాతీయోద్యమం 1920లో ఒక ఊపు అందుకుని, వేగం పుంజుకుంటున్న సమయంలో విద్యార్థిగా ఉన్నటువంటి రంగాగారిపై ఆ ఉద్యమ ప్రభావం పడి, ఆయనలో దేశభక్తికి బీజాలు నాటుకున్నాయి. ఇంగ్లాండు,జర్మనీ దేశాల్లో చదువు పూర్తి చేసుకొని, ఇండియాకు వచ్చి, మద్రాస్ పచియప్పన్ కళాశాలలో ఆర్థిక శాస్త్ర ఉపన్యాసకుడుగా చేరారు. తరువాత మద్రాస్ గవర్నమెంట్‌కు ఆర్థిక సలహాదారుగా ఉన్నా, ఆయన ధ్యాస అంతా జాతీయోధ్యమం పైనే ఉండేది.

( శ్రీ ఎం .వి.కృష్ణారావు అధ్యక్ష స్థానంలోఉన్నారు)

ఆనాడు ఉద్యమాలన్నీ పట్టణాలలోని మేధావులతోనే ఉంటే ...ఇండియా లీవ్స్ ఇన్ విలేజెస్ అనే గాంధీ గారి సూత్రం ఆధారంగా చేసుకొని గ్రామీణ ప్రాంత రైతులందరినీ బలోపేతం చేసి,వారిని కూడ ఉద్యమంలో ఇన్‌వాల్వ్ చేసి, వారిలో రాజకీయ అవేర్‌నెస్ కల్పించిన వారు రంగాగారే అని చెప్పడం లో అతిశయోక్తి లేదు. ఆ టైమ్‌లోనే వారు తిరుత్తణిలోనూ, *తూరు జిల్లా దిగువ మగువ గ్రామంలోనూ రైతాంగ పాఠశాలలు ఏర్పాటు చేసి, అందులో ఉండే యువకులను బయటకు తీసుకొనివచ్చి*, వారందరిలో రాజకీయ అవేర్‌నెస్ కల్పించి, ఎంతో మందిని రాజకీయ నాయకులుగా చేశారు . వారందరూ కుడ ఈ రోజున అనేక పార్టీల్లో అనేక ఉన్నత పదవుల్లో ఉన్నారు అంటే అతిశయోక్తి కాదు. రైతులపట్ల ఆయనకు ఉన్న అభిమానం ఏమిటంటే, రైతులే ఈ దేశానికి రక్ష అని ఎప్పుడూ చెపుతూ ఉండేవారు. ఆయన రైతుల గురించి ఒక పాట వ్రాశారు..

ఆగునా జీవాలు సాగునా లోకాలు
రాజుగా మన నుండి రైతు చూడకపోతే
దేశాలు తలెత్తునా, ధాన్యపు పాశాలు

తావిడునా.....

అని . అప్పటి మాజీ ఆర్థిక మంత్రి పెద్దిరెడ్డి తిమ్మారెడ్డిగారు ఎక్కడకూ పోయినా కూడ ముందు ఆ పాట పాడే మిగతా మీటింగ్ నిర్వహించేవారు . ఆ విధంగా తన శిష్యుల్లో ఎంతో మందిలో దేశభక్తి పెంపొందించి, రైతులే ఈ దేశానికి రక్ష అని చాటారు. ఇప్పటి ముఖ్యమంత్రిగారు గతంలో ప్రొఫెసర్ డివిఎల్.నారాయణ గారి దగ్గర చేరి ఎన్.జి.రంగాగారి ఆర్థిక దృక్పథం గురించి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో పిహెచ్‌డి చేసేందుకుగాను రిజిస్ట్రేషన్ చేయించుకొని, కొంతవరకు థీసెస్ వ్రాశారు. అయితే 1978లో ఎలక్షన్స్ వచ్చి, దానిని మధ్యలోనే ఆపివేయడం జరిగింది. నేను మీ ముఖంగా కోరుతున్నాను, మళ్లీ ముఖ్యమంత్రిగారు మధ్యలో ఆపివేసిన ఆ థీసెస్‌ను పూర్తి చేసి రంగాగారికి రైతుల పట్ల గల ఆపేక్షను గమనించి, పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించి రైతులను కాపాడాలని నేను కోరుతున్నాను.

ఛైర్మన్: ముగించండి.

శ్రీమతి జి.అరుణకుమారి: ఆ విధంగా చేసినట్లయితే ఆయన అంతిమ కోరిక నెరవేరుతుంది. రైతులకుసేవ చేసినట్లవుతుంది. రంగాగారి ఆత్మ శాంతిస్తుంది. రంగాగారి గురించి థీసెస్ వ్రాయడానికి పూనుకోవడం వల్లనే ఈనాడు వారు ముఖ్యమంత్రిగా రాణించడం జరుగుతున్నది.

ఆచార్య రంగాగారు రాజకీయవేత్త కాదు, వారు మంచి గ్రంథకర్త కూడ . తుమ్మల సీతారామయ్య చౌధరీగారు ఆయన గురించి ఇలా అనేవారు--

నిన్ను దేశభక్తునిగా మెచ్చినవారు కలరు
మహిళా అశేష ప్రజలు
కాని మీరు ఒనర్చిన భాషా సేవను
ఎరిగినవారు ఎన్ని వందలు కలరు?

అని చెప్పి వ్రాయడం జరిగింది. రంగాగారు చాల బుక్స్ వ్రాశారు.
మహిళల పైన ఆయనకు ఎంతో ప్రేమ, గౌరవం కలిగి ఉండేవాళ్లు. మహిళలు ఎప్పుడూ ఒక ప్రధాన పాత్ర వహించాలని చెప్పేవారు. స్త్రీ అంటే ఒక లీడర్‌గా భావించాలని చెప్పేవారు. ఎందుకంటే తన కన్న 10 ఏళ్లు పెద్ద అయిన మగవాడిని పెళ్లిచేసుకొని, కుటుంబ భారం మోస్తూ, అందరినీ తీర్చిదిద్దేటటువంటి శక్తి గలది ఆడది అని అనేవారు. ఆ విధంగా వారు మహిళలను ఎంకరేజ్ చేసేవారు. అదే విధంగా ఆయన భార్య అయిన శ్రీమతి భారతీదేవి రంగాగారిని ఎంతగానో గౌరవించేవారు. అప్పట్లో మగవాళ్లు తమ భార్యలను ఓసే, ఏపే అనే రోజుల్లో ఆయన తన భార్యను అమ్మా అని సంబోధించేవారు.
మ.1.20

వారికి మహిళలపై అపారమైన గౌరవం ఉండేది. మహిళలు కూడా ప్రముఖంగా పైకి రావాలనే ఉద్దేశంతో వారు ఉండేవారు. మేము కోరేది, గౌరవ ముఖ్యమంత్రి గారు తప్పకుండా వారి శతజయంతి ఉత్సవాన్ని ఘనంగా జరిపి, వారి తపాలా బిళ్లను ప్రవేశపెట్టాలని కోరుతున్నాను. ఎన్నో విలువలను కాపాడిన రంగా గారిని తలచుకోడానికి వారి శతజయంతి ఉత్సవాలు చాలా ముఖ్యమని, కాబట్టి ఘనంగా చేయాలని కోరుకుంటున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

డా.డి. శివరాం :- అధ్యక్షా, స్వర్గీయ ఆచార్య రంగా గారి గురించి మాట్లాడటానికి నాకు అవకాశం ఇచ్చినందువల్ల, నా ఎమ్మెల్యే పదవి పూర్తిగా సార్థకమైనదిగా నేను భావిస్తున్నాను. ఎందుకంటే, ఆయన ఆక్స్‌ఫర్డు విశ్వవిద్యాలయంలో విద్య నభ్యసించి, తిరిగి మన దేశానికి వచ్చి స్వాతంత్రోద్యమంలో పాల్గొని, స్వాతంత్ర్యం వచ్చేక రైతుల శ్రేయస్సు కోసం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడం కోసం వారు చేపట్టిన కార్యక్రమాలు, పోరాటాలు అందరికీ తెలుసు. సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుల

ప్రభావం వల్ల పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ సహకార వ్యవసాయాన్ని ఇంట్రడ్యూస్ చేయడానికి ప్రయత్నిస్తే పార్లమెంటులో రంగా గారు ఆనాడు ఎదుర్కొని, రైతుల హక్కులు కాపాడటానికి, రైతు కూలీల హక్కులు కాపాడటానికి ప్రయత్నించారు. ఆయన గురించి ఎవరు మాట్లాడినా వారిని 'రైతు రంగా' అన్నారు,' రైతు కూలీ 'అన్నారే గాని వేరే విధంగా మాట్లాడలేదు. నా అదృష్టం వల్ల నేను వారితో పర్సనల్‌గా కొంత కాలం గడిపే అవకాశం వచ్చింది. మన రాష్ట్రంలోనే గాక, దేశంలో కూడా ఎంతో మంది వారి ప్రభావం వల్ల పెద్ద రాజకీయ నాయకులు కాగలిగారు. వారు పోయినప్పటికీ, పెద్దలు కొందరింకా ఉన్నారు. వారి వద్ద ట్రైనింగు పొంది, వారి శిష్యులైన వారిలో వడ్డే శోభనాద్రీశ్వరరావు గారు, ఎడ్లపాటి వెంకట్రావు గారు, ఇప్పటి తరంలో ముఖ్యమంత్రి గారు ఉన్నారు. ఆయన శిష్యులుగా, పిల్లలుగా బ్రతికున్న వాళ్లల్లో మేమున్నాము ఈనాడు. మా నాన్నగారు కొండయ్య చౌదరి గారు వారి ప్రియశిష్యులలో ఒకరు. వారి జీవితాంతం మా నాన్న గారు వారి వెంట ఉండి, అన్ని కార్యక్రమాలలో పాల్గొనేవారు. అలాగే అరుణ గారి తండ్రి రాజగోపాలనాయుడు గారు కూడా వారి శిష్యులలో ప్రముఖులు. ఎంతోమందిని మంచి నాయకులుగా తయారు చేశారాయన.

ఇంకొకటి చెబుతాను. వారి వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడితే, దేశ క్షేమం కోసం, రైతుల సంక్షేమం కోసం కుటుంబ సౌఖ్యం కూడా త్యాగం చేసిన మహానుభావు డాయన. వారి ఎకనామిక్సు ద్వారా రైతుల గ్రామీణ వ్యవస్థ బాగా పటిష్టం కావడమే కాక, గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం కూడా పూర్తిగా వస్తుందని, ఆయన చెప్పిన విషయం ఈనాడు చెప్పుకుంటున్నాము.

ఆనాడు వారు కాంగ్రెసు మీద విరక్తి చెంది, దానిని విడిచిపెట్టి , రైతుల సంక్షేమం కోసం కొత్త పార్టీ పెట్టారు. తదుపరి కొన్ని కారణాల వల్ల కాంగ్రెసులో చేరడం జరిగింది. గ్రామీణ స్వరాజ్యం, ఆర్థిక విధానాలను రాజకీయ నాయకులు పార్టీలకు అతీతంగా చేపట్టాలని, రైతుల సంక్షేమం కోసం కార్యక్రమాలు చేపట్టాలని చెప్పిన శ్రీ రంగా గారిని గౌరవించాలి. కాబట్టి వారిని 'భారతరత్న' తో గౌరవిస్తే ఎంతైనా సమంజసంగా ఉంటుందని మీ ద్వారా ఈ అసెంబ్లీకి విజ్ఞప్తి చేస్తూ, యునానిమస్‌గా ఒక తీర్మానాన్ని పాస్ చేసి భారత ప్రభుత్వానికి పంపించాలని కోరుతున్నాను.

శ్రీ డి. నరేంద్ర కుమార్ :- అధ్యక్షా, ముందుగా, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఈనాడు స్వర్గీయ ఆచార్య రంగా గారిని మా ప్రాంతానికి చెందిన గొప్ప వ్యక్తిగా మేమెంతో గౌరవిస్తున్నాము. వారిది మా ప్రాంతమే. ఆయన నడిపిన ఉద్యమాలు కూడా మా ప్రాంతంలోనే మొదలైన విషయం గౌరవ సభ దృష్టికి తెస్తున్నాను. ఆయన ఒక గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు. సుప్రసిద్ధ పార్లమెంటేరియన్. అట్లాగే, రైతాంగ సంక్షేమం కోసం ఆనాటి నుండి ఈనాటి వరకూ పోరాడిన నాయకులెవరైనా ఉన్నారా అంటే అది ఈ దేశంలో మొట్టమొదటి వ్యక్తి ఆచార్య రంగా గారే ననడంలో సందేహం లేదు. ఆయన యొక్క దాదాపు 50 సంవత్సరాల పైబడి పార్లమెంటు జీవితంలో ఎన్నో తరాలకు వారధిగా వారున్నారు. స్వాతంత్రోద్యమంలో వారు ఆంధ్రలో గాంధీజీతో కలిసి మా పరిసర ప్రాంతాలలో ఎన్నో గ్రామాలు తిరిగి అస్పృశ్యత పోవాలని, వారిని జాతి జీవన స్రవంతిలోకి తేవడానికి ఎంతో కృషి చేశారు. అలాగే ఆయన ఎప్పుడూ కూడా ఒక రైతుగానే గుర్తింపు పొందాలని, విదేశాలలో ఎంతో ఉన్నత విద్యలను అభ్యసించినప్పటికీ కూడా, రైతుగానే బ్రతకాలనీ ఎప్పుడూ ఆశించేవారు. గాంధీజీ కోరుకున్న గ్రామ స్వరాజ్యం ద్వారా భారతదేశం అభివృద్ధి చెందాలంటే, గ్రామీణ వికాసం అవసరమనే విషయాన్ని గుర్తించిన మొట్టమొదటి వ్యక్తి రంగా గారు. దానికోసం శ్రమించిన గొప్ప ఆర్థిక శాస్త్రవేత్త ఆయన. వ్యవసాయ రంగంలో రైతాంగం ,వారి యొక్క ఆర్థిక స్థితిగతులు వంటి అనేక అంశాల మీద వారెన్నో గ్రంథాలు వ్రాసిన రచయితగా ముందున్నారు. మొట్టమొదటిసారిగా రైతాంగం శిక్షణ కోసం విద్యాలయాలలో రాజకీయ పాఠశాలలు స్థాపించిన వ్యక్తి స్వర్గీయ రంగా గారు. ఈనాడు గౌతు లచ్చన్న గారి వంటి గొప్ప రాజకీయ నాయకు లెందరో రాష్ట్ర వ్యాప్తంగా వారి అడుగుజాడలలో నడచిన వ్యక్తులున్నారు. అలాగే రంగా గారిజీవితంలో ఎన్నో సమస్యలున్నప్పటికీ ఎప్పుడూ కూడా వారు అధికారం కోసం పాకులాడలేదు, మంచి అవకాశాలు వచ్చినప్పటికీ వాటిని త్రోసి పుచ్చి కేవలం రైతాంగ సంక్షేమం కోసం, గ్రామీణ ప్రజల సంక్షేమం కోసం పాటుపడ్డారు. ఉన్నత పదవు లిస్తామని ఆశ

చూపినప్పటికీ వాటిని కాదని వారి వ్యక్తిత్వాన్ని నిలుపుకున్నారు.  ఆయన జీవించినంత కాలం రైతాంగ సంక్షేమం కోసం పాటుపడ్డారు.  ఆయన, ఆయనతో బాటు వారి సతీమణి భారతీదేవి గారు రాజకీయోద్యమాలలో సైతం భాగస్వాములై, దేశ సేవకు అంకితమైన విషయాన్ని మీ దృష్టికి తెస్తున్నాను.  అధ్యక్షా, ప్రతి వారికీ పిల్లల పట్ల, కుటుంబం పట్ల ఆసక్తి ఉంటుంది.  పిల్లలుంటే ఇబ్బంది ఉంటుందని, స్వార్థం ఎక్కువ అవుతుందని భావించి పిల్లలు లేకుండానే ఆ ఇద్దరు దంపతులూ తమ జీవితాన్ని రైతుల కోసం, ప్రజల కోసం అంకితం చేశారు.  జవహర్లాల్ నెహ్రూ గారితో విభేదాలు కలిగినప్పుడు వాటిని నిర్మొహమాటంగా చెప్పి, తన వ్యక్తిత్వాన్ని నిలుపుకున్న మహానుభావుడాయన. అటువంటి ఆ వ్యక్తి కోసం  మనం ఏమైనా చేయగలిగే పరిస్థితిలో ఉండాలి.  ఆ విధంగా ముందుకు రావాలని కోరుతున్నాను.

CHAIRMAN: The discussion will continue on the next non-offiial business day.

The House is adjourned to meet again at 4.30 p.m. today.

{ The House then adjourned at 1.30 p.m. to meet again at 4.30 p.m. }

(THE HOUSE REASSEMBLED AT 4.30 PM. WITH SRI M.V. KRISHNA RAO IN THE CHAIR.)

## 2000 - 2001 సం . నకు వార్షిక ఆదాయ - వ్యయ పట్టిక (బడ్జెటు)

## గ్రాంట్ల కొరకు అభ్యర్థన

| | | |
|---|---|---|
| అభ్యర్థన నెం . | **V** | – రెవన్యూ మరియు దిల్లాపరిపాలన |
| అభ్యర్థన నెం . | **VI** | – స్టాంపులు మరియు రిజిస్ట్రేషను |
| అభ్యర్థన నెం . | **XXIX** | – ప్రకృతి వైపరీత్యాల కారణంగా సహాయం |
| అభ్యర్థన నెం . | **XLVI** | – సర్వేలు మరియు గణాంకాలు |
| అభ్యర్థన నెం . | **VIII** | – వాణిజ్య పన్నుల నిర్వహణ |
| అభ్యర్థన నెం . | **VII** | – ఆబ్కారీ నిర్వహణ |
| అభ్యర్థన నెం . | **XXX** | – మత సంబంధ దేవాదాయాల నిర్వహణ |

**CHAIRMAN**: Now, I will take up discussion on revenue demands.

**SRI D.SRIDHAR BABU:** Hon'ble Chairman Sir, there has been persistent demand from our side for a discussion on these Demands and I thank you for accepting the Demand for discussion.

Primarily, I wish to state that after we got elected as representatives, I could see the functioning of the Government under a Plan Holiday. This is my personal experience and I believe that my fellow legislators too agree to it. Till now, no amount has been paid for the welfare activities, no special drive has been taken up for the new schemes. The Government on its behalf whiling away its time. The Hon'ble Chief Minister had a vision i.e., Vision-2020. I would like to remind him that already a year lapsed and only ninteen more years are left. One year elapsed without any functioning, without any development activity. I wish to remind him about this so that ultimately his vision would be materialised if these were taken up in a serious manner.

**SRI P.ASHOK GAJAPATHI RAJU**: I would like to know as to whether the Hon'ble Member is talking on a general discussion on the Budget or on a demand.

**SRI D.SRIDHAR BABU**: I am coming to the Demands because these are all inter-related. Basically, I want to speak on natural calamities wherein it requires general debate too. I would be enlightened if the senior ministers and legislators correct my speech properly.

There is no resource mobilisation in any department of the State. We have to have tax revenues and not tax revenues improperly balanced. What I mean to say is that we will be taking into account the land revenue in the tax revenue. Plainly speaking, the land revenue would not come into the subject of this land revenue viz., the amount that the Government collects from the water users or from the

farmers or from the lands which are cultivated under canals. I would like to know from the Hon'ble Minister as to what steps have been taken by this Government to earn the revenue and to enhance the cultivation under canals. No new canals have been taken up. There has been demand from the social and political groups for forming different canals. We have Ichampally project, we have Polavaram project, and we have Yellampally project. If all these projects are materialised the revenue can be attributed. This is a negative trend in the non-tax revenue system.

I would like to quote two examples wherein the State is losing its revenue. In case of APSRTC and APSEB the Government adopted a different methodology altogether by not improving the system of administration. The Government is resorting to writing off their loans or by writing off their equity. We are not going to do well for these two organisations and at the same time we are not going to get revenue.

Coming back to the district administration, these days the common man is encountering with lot of difficulties whenever they visit MRO office, RDO office or a Collector's office. All these officials are busily engaged in either video-conferences or tele-conferences or in wireless conferences. I would like to state that for the last forty years we have formed a system. This Government is delinking that system and entering into a new system, thus creating confusion and chaos amongst the poor people. As a legislator when I wanted to speak to either with a M.R.O. or R.D.O. I am unable to get them since most of the time they are busy in the conferences. What is the productivity? Is it inversely proportional or directly proportional? It is not giving due results. In the administrative system, the Collector is the head of thirty-three subjects. If he sits for 4-5 hours daily in video-conference then he is not able to manage the subjects in a set and proper way.

Secondly, we would definitely consider the Janmabhoomi as a good programme, provided it runs on a good note. As you know the corruption has peaked up to a new peak under Janmabhoomi programme. I believe that recently audit has been done on the Janmabhoomi programmes. I request the Hon'ble Minister to place the audit report and audited papers before this august House. I would also request the Hon'ble Minister that the Janmabhoomi programmes should be audited by the Comptroller and Auditor General of India.

The land assignment is a prime and important subject. For the past one and half years the programmes of land assignment and land alienation have not been implemented in the backward areas where there are social and economic problems. This is nothing but gross injustice meted out to the weaker sections or de-railed opportunities from the Government side to the poorer sections to have a piece of land. The officers of RDO and MRO are of no avail in this scheme. The second important element of problem in the lands is that the lands, which have been assigned to the weaker sections, are again been bought by few rich people under the pretext of farmers or orchardists, deprieving the

weaker sections of their own priority. In this regard, I would like to request the Hon'ble Minister to constitute a sub committee with a special officer or a district authority in each district for examining the same so that the Government can come to a conclusion and again shall distribute the surplus lands. The Land Ceiling Act which is a progressive one is not being properly pursued.

Primarily, there are many, many vacancies in the revenue department. The Village Administrative Officers are not been appointed and during the times of distress like natural calamities, floods and drought proper information is not at all reaching to the mandal and district head quarters. This has to be taken care of. The lack of staff and strength in the revenue department is resulting in miseries to the people.I would like to inform to the Minister that the MROs and RDOs are not functioning upto the mark when common people approach these officials to express their difficulties.

Till now, below poverty line survey has not been done correctly and no new ration cards are given to the needy people. I would like to stress two objectives here i.e., by not giving new ration cards to the needy and the genuine people, the Government will be encountering with the problems in economy. The basic objective of Public Distribution System is to transfer income and maintaining stability of prices, thus avoiding inflation. If proper steps are not taken then the very purpose of the scheme will be eroded.

In regard to the excise administration, an amount of six crores of rupees is being mentioned in the supplementry demand during 1998 for opening of new excise stations and for the payment of exgratia to the deceased toddy tappers but till now that demand is not met.

In the recently experienced natural calamities in the State the Government has not taken up many relief measures. The distribution of casual tools, clothing, housing, educational concessions, supply of medicines, supply of seeds, supply of fodder, deepening of open wells and the Government sanctioned schemes like IDC wells, desilting of wells and the breaching of panchayatraj and irrigation sources have not been taken care of.

**సా.4.40**

To meet the natural calamities effectively, I believe that there is a Disaster Management Committee under the department of disaster management. But there is no

coordination, resulting in huge loses to the economy as a whole. The contingency action plans have not been properly planned and the preventive measures are also not taken up properly. Some special attention has to be paid towards the disaste prone areas. My division has
recently experienced floods, resulting in huge number of problems. The people did not receive proper relief in terms of cash, in terms of getting concessions from the Government. Ours is a remote area and the people are even denied of basic medical facilities. Umpteen number of times, I have requested the Minister for Medical Education for the recruitment of doctors. Non filling up of doctor vacancies is causing much difficulty to the people during the times of natural calamities. Yesterday, two people have died in my constituency due to Gastroenteritis. This happened basically due to lack of medical facilities in my region. The location of these villages is on the banks of river Godavari and they have to be relocated. My area is totally covered with forests and we have very strict and stringent forest laws and the Government has to take special steps to relocate these villages under some plan.

My area has incurred a loss of Rs.25-00 crores in the recent floods and the Government has granted Rs.4-00 crores to our district, which is very, very minimal. I request the Hon'ble Minister to have a clear view on this matter and let him release the amount required atleast for the temporary reconstructions of the villages so that the remote and backward area people will be atleast having minimum necessities of the life.

In regard to the endowments, our area is having many temples and because of non-implementation of this C.G.F. scheme we are facing few hardships and many schemes have not been grounded. I would like to request the Hon'ble Minister to kindly consider the case.

The productivity is nil due to the implementation of Janmabhoomi and Video Conferences inspite of incurring heavy expenditure.

**SRI N.RAGHUVEERA REDDY**: The Minister for Excise is leaving the House while the discussion on Demands is in progress.

**SRI Y.RAMAKRISHNUDU**: We will note down the information and pass it on to the Minister and he will give his reply.

**SRI D.SRIDHAR BABU:** We have a very progressive plan of Vision-2020 where all these issues play a major role in conceptionalising the vision. Hence, I request, the Hon'ble Ministers and the Chief Minister to effectively implement the suggestions made on the Floor of the House. I thank you for giving me this opportunity.

శ్రీ కె.హరిబాబు : అధ్యక్షా, రెవిన్యూ డిమాండ్ల మీద చర్చలో పాల్గొనే అవకాశం కల్పించినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మీరేమో మొదలు పెట్టిన దగ్గర నుంచి బెల్ కొడుతున్నారు. ఇక్కడేమో 8 డిమాండ్లున్నాయి. నాకు ఇదంతా చూస్తుంటే ఒకటి గుర్తుకొస్తోంది. రాష్ట్రంలో 'ఎంసెట్', 'ఎం .బి.ఎ. సెట్', 'ఆసెట్' వంటి అనేక పోటీ పరీక్షలు నిర్వహిస్తున్నారు. వీటిలో 200 ప్రశ్నలు ఇచ్చి, 30 నిమిషాలలో ఆన్సర్ చెయ్యి అనే విధంగా వుంది. మా ముందు ఇన్ని డిమాండ్లు పెట్టి చర్చించమని చెప్పి 10 నిమిషాలకొకసారి బెల్ కొడితే మనసులో వున్న ఆలోచనలు అన్నీ పోతాయి. మాలో వున్న ఆలోచనలను, మేము ఇద్దామనుకున్న సూచనలను, మేము చెబుదామనుకున్న ప్రతిపాదనలను ప్రభుత్వానికి తెలియజేయకపోతే ఈ చర్చకు మేము న్యాయం చేసిన వాళ్లం కా ము.

ఛైర్మన్ : మీలో ఉన్న ఆలోచనలు పోతే టైమ్ ఎక్కువ కన్‌జూమ్ అవుతుంది.

శ్రీ కె.హరిబాబు : మిగతా విషయాల మీద చర్చ చేసాము. ప్రధానంగా ఈ సమావేశం ఎందుకు పెట్టుకున్నామో ఆ బడ్జెట్ ప్రతిపాదనల మీద చర్చించకపోయినట్లయతే, మా ఆలోచనలను తెలియజేయకపోయినట్లయితే మా విధులను మేము సక్రమంగా నిర్వర్తించిన వాళ్లం కాదు.

ఛైర్మన్ : 15 నిమిషాలు మించకుండా మాట్లాడండి.

సా. 4.50

శ్రీ కె. హరిబాబు :- అధ్యక్షా, మొట్టమొదటగా ప్రభుత్వానికి కొన్ని నిర్దిష్టమైన సలహాలు ఇస్తాను. రాష్ట్ర ముఖ్య మంత్రి గారు మొన్న సమావేశములో మాట్లాడుతూ సభ్యులందరూ వారి వారి నియోజకవర్గాలల్లో వారికి సంబంధించిన పనులను అడుగుతున్నారు. ప్రభుత్వం నుంచి ఖర్చు చేసే సూచనలే చేస్తున్నారు తప్ప ప్రభుత్వానికి ఆదాయం వచ్చే సూచనలు ఇవ్వడం లేదని ప్రస్తావించారు. ఈ సభ ద్వారా నేను మీ దృష్టికి తెచ్చె అంశమేమంటే, అర్థవంతమైన చర్చ జరగాలంటే, సరైన సూచనలు రావాలంటే, గత 15,16 రోజులుగా ఈ సభ జరుగుతున్న తీరుని పరిశీలిస్తే, ఈ సభలో అటువంటి సుచనలు వచ్చే అవకాశం లేదు. సంవత్సరానికి 45రోజులు మాత్రమే సభ సమావేశమౌతోంది. ఇది అతి తక్కువ సమయం. ఈ 45 రోజుల్లో 25 రోజులు వృధా అవుతుంది. సరైన ఆలోచనలతో సూచనలు చేసే అవకాశం లేకుండా పోతోంది. సరైన సూచనలు రావాలంటే, ప్రభుత్వ పనితీరు మెరుగుపరచాలంటే, సభ్యుల సహకారంతో అన్ని రకాలైన ఆలోచనలు చేయాలంటే, స్పష్టమైన సూచనలను ప్రతి డిపార్ట్‌మెంట్‌కీ శాసనసభ్యులతో కూడిన ***కన్‌సల్టేటివ్ కమిటీలని*** నియామకం చేయండి. దీంట్లో వీటన్నిటినీ చర్చ చేయండి. అప్పుడు సరైన ఆలోచనలు సూచనలు, వస్తాయి. ఈ శాసనసభ ద్వారా వచ్చే అవకాశం లేదు. ***స్టాండింగ్ కమిటీలు, కన్సల్‌టేటివ్ కమిటీలు*** ప్రతి మంత్రిత్వ శాఖలో ఏర్పాటు చేస్తే, బాగుంటుంది. ఈ రోజు శాసనసభలో మాట్లాడుతుంటే పత్రికల వారి దృష్టిని ఆకర్షించాలనో, టి.వి. కెమేరాల దృష్టిని ఆకర్షించాలనో ఉంటుంది. కమిటీ సమావేశములో ఇవి ఉండవు. కాబట్టి అసలు, సిసలైన చర్చ కమిటీ సమావేశాల్లోనే జరుగుతుందని తెలియజేస్తున్నాను. కాబట్టి శాసనసభా కమిటీలను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

ఈ రోజు రెవిన్యూ అడ్మినిస్ట్రేషన్ గురించి, డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ గురించి మాకు 348 కోట్ల రూపాయలు అవసరముందని మీరు మంజూరు చేయండని అడుగుతున్నారు. మంచిది. పరిపాలనా వ్యవస్థ మెరుగుపరచడానికి ఖర్చు చేయాల్సి ఉంది. ఈ ఖర్చు చేస్తే వచ్చే ఇబ్బందులేమిటి ? పరిపాలన సవ్యంగా అందుతోందా ? అనే విషయం ఆలోచించాలి. ప్రజల వద్దకు ప్రభుత్వ పాలన తీసుకువెళ్లాలని, అధికారులను ప్రజలకు జవాబుదారిగా చేయాలన్న మంచి లక్ష్యంతో మండల వ్యవస్థను ఏర్పాటు

చేసుకున్నాము. ఈ వ్యవస్థ ద్వారా ఏ ఉద్దేశ్యంతో అయితే, ప్రజల దగ్గరకు తీసుకువెళ్లాలనుకొన్నామో, ఏ ఉద్దేశ్యంతో అయితే ప్రజలు అధికారుల వద్ద నుండి పనులు తీసుకోవాలని చేశామో, ప్రస్థుతం ఉన్న అనేక మండలాలలో ఈ లక్ష్యం నెరవేరడం లేదు. ఉదాహరణగా ఒక గ్రామాన్ని తీసుకొంటే, ఆ గ్రామం ప్రక్కన 7 కి.మీ. దూరంలోఒక మండల హెడ్ క్వార్టర్ ఉంది. 9 కి.మీ. లలో మరో మండల హెడ్ క్వార్టర్ ఉంది. ఈ గ్రామాన్ని తీసుకు వెళ్లి 30 కి.మీ. దూరంలో ఉన్న మండల హెడ్ క్వార్టర్‌లో చేర్చారు. ఈ గ్రామంలొ ఉన్న వ్యక్తి ఎమ్.ఆర్.ఓ. దగ్గరకి వెళ్లాలంటే ప్రక్కన ఉన్న 9 కి.మీ. లో లేకపోవడం వల్ల 30 కి.మీ ప్రయాణం చేయాల్సి ఉంది. ఉదహరణ కూడా ఇస్తాను. ఈ విధంగా సరైన వ్యవస్థ లేకుండా మనం చేశాము. 10,15 సంవత్సరాల ఈ మండల వ్యవస్థని ఏర్పాటు చేసుకొన్నాము. ఇది ఎట్లా పనిచేస్తున్నదో, కష్ట నష్టాలు ఏమిటో మనకు తెలుసు. మనకున్న అనుభవం దృష్ట్యా ఈ మండల వ్యవస్థను పూర్తిగా పునర్వవస్థీకరించి, ఎక్కడైతే గ్రామాల వారు ఇబ్బందులకు గురౌతున్నారో, ఆ గ్రామాలను సరిచేసి దగ్గరగా ఉన్న మండల వ్యవస్థని పునర్వవస్థీకరించడానకి ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను. గ్రామం ప్రతిదీ మునిసిపాలిటీలోనో, మండలం లోనో, లేక కార్పోరేషన్ లోనో ఉంటుంది. విశాఖలోని ఒక విచిత్రమైన పరిస్థితి గురించి చెపుతాను. విశాఖపట్టణం లోని పరిసర గ్రామాలు అటు మునిసిపల్ కార్పోరేషన్‌లోనూ, మండల ప్రజాపరిషత్తు లోనూ లేక గాలిలో ఉన్నాయి. వీరికి ఎక్కడకి వెళ్లాలో తెలియదు. ఇటువంటి గ్రామాలకు క్రొత్తగా ఒక మండల ప్రజా పరిషత్తుని ఏర్పాటు చస్తారా ? ఆలోచించండి. మండల ప్రజా పరిషత్తుని ఏర్పాటు చేయడానికి అధిక వ్యయం ఔతుంది కాబట్టి మేము క్రొత్తగా పెట్టలేమంటే, ప్రక్కనే ఉన్న మండలంలో పెట్టండి. లేకపోతే, మునిసిపల్ కార్పోరేషన్‌లో పెట్టండి. అగమ్యగోచరమైన గాలిలో ఉన్న పరిస్థితిని మాత్రం మీరు దయచేసి కంటిన్యూ చేయకండి. ఏదో ఒక నిర్ణయం తీసుకోవాల్సినదిగా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మీరు కూడా గ్రామీణ ప్రాంతం నుండి వచ్చారు. రాష్ట్రములోని మండల వ్యవస్థలోని జనాభాని చూస్తే, 50 వేలో, 60 వేలో, 70 వేలో ఉండవచ్చు. విచిత్రమైన పరిస్థితి ఏమంటే, విశాఖపట్టణం నగరంలో 13 లక్షల జనాభా ఉంది. అంత జనాభాకీ ఒకే మండలం ఉంది. ఒకే ఎమ్.ఆర్.ఓ. ఉన్నారు. 5౦ వేల మంది ప్రజల అవసరాలను తీర్చడానికి ఎమ్.ఆర్.ఓ. పనిచేయాల్సి ఉంటే విశాఖపట్టణంలో 13 లక్షల మందికి గాను, ఒక ఎమ్.ఆర్.ఓ. ఉంటే ప్రజల సమస్యలను ఆయన తీర్చడం సాధ్యమా అని అడుగుతున్నాను. ప్రభుత్వం ఈ విషయమై ఎప్పుడైనా ఆలోచించిందా అని అడుగుతున్నాను.పరిపాలనను సరళీకృతం చేయాలని అనుకొంటున్నాము. పుట్టిన తేదీని ధృవీకరించలన్నా, బిలో పావర్టీ లైన్ వారికి ఇన్‌కం సర్టిఫికెట్ కావాలన్నా, ల్యాండ్ రికార్డుల విషయాలు పరిశీలించాలన్నా, లీగల్‌హెర్ సర్టిఫికెట్ కావాలన్నా, మ్యుటేషన్ తదితరాలన్నీ ఎమ్.ఆర్.ఓ.నే చూడాల్సి ఉంది. విశాఖపట్టణంలోని ఎమ్. ఆర్.ఓ. కి ఈ పనులన్నిటితోబాటు ఎవరైనా వి.ఐ.పి.లు వస్తే ప్రొటోకాల్ డ్యూటీ కై సగం కాలం విశాఖపట్టణం విమానాశ్రయంలోనే ఉండే పరిస్థితి ఉందని తెలియజేస్తున్నాను. అటువంటి పరిస్థితుల్లో ఈ విశాఖ ఎమ్.ఆర్.ఓ. 13 లక్షల మంది ప్రజల అవసరాలను తీర్చడం సాధ్యమౌతుందా ? తెలియజేయాలని కోరుతున్నాను. నా సూచన ఏమంటే, 13 లక్షల జనాభా విశాఖపట్టణంలో ఉందో, దానికనుగుణంగా కనీసం నాలుగు మండలాలనైనా ఏర్పాటు చేయాలి. నలుగురు ఎమ్. ఆర్. ఓ. లను నియమిస్తే తప్ప విశాఖపట్టణ ప్రజల సమస్యలు తీరవు. దీని విషయమై సీరియస్‌గా ఆలోచించాలని కోరుతున్నాను. జన్మభూమి కార్యక్రమంలో పాల్గొంటున్న సందర్భాలలో ప్రజలు రేషన్ కార్డులు ఇప్పించమనీ, ఇళ్ల పట్టాలు ఇప్పించమని అడుగుతున్నారు. వీరిచ్చిన అప్లికేషన్స్‌ని సరిగా చూసే వ్యవస్థ కుడా కనిపించడం లేదు. కాబట్టి, గౌరవ మంత్రిగార్ని వేడుకొనేదేమంటే విశాఖపట్టణం సమస్య పరిష్కరించడానికి తగు చర్యలను తీసుకోవాలని కోరుతున్నాను.

రేషన్ కార్డులు, కిరోసిన్ విషయంలో ఒక సూచన చేస్తాను. కి రోసిన్‌ని రేషన్ కార్డు ద్వారా ఇతనే, కూపన్స్ సిస్టం ప్రవేశపెట్టారు. దీనిని తీసుకోడానికి అనేక మంది రాకపోవడం వల్ల, కిరోసిన్ మిగులుతోంది. ఈ మిగులుతున్న కిరోసిన్‌ని ఏమి చేస్తున్నారు ? ఏ విధంగా పంపిణీ చేస్తున్నారు? ఈ విషయం ప్రభుత్వం ఆలోచించాలి. అనేక చోట్ల రేషన్ కార్డుల కోసం ధరఖాస్తులు చేసుకొన్నారు. వాటిని అధికారులు వెరిఫై చేశారు. ఎలిజిబిలిటీ క్రైటీరియాని నిర్ణయించారు. ఈ కూపన్ సిస్టం ద్వారా మిగులుతున్న కిరోసిన్‌ని, రేషన్ కార్డుల గురించి వెయిట్ చేస్తున్న వారికి ఇవ్వాలని కోరుతున్నాను. ఈ విషయంలో ఆలోచించాలని చెపుతున్నాను.

సా.5.00

ఇకపోతే ఇళ్ల స్థలాల రెవిన్యూ విషయంలో నేను మొన్న ఒక ప్రశ్న ద్వారా మంత్రిగారిని అడిగాను. ఈ విషయంలో చాలా చోట్ల కంప్లైంట్స్ వున్నాయి. అవేమంటే ప్రభుత్వం పట్టాలను యివ్వాలని మంజూరు చేసింది. పట్టాలు కూడా యిచ్చింది. పట్టాలు యిచ్చినప్పటికీ ఇళ్ల స్థలాలను చూపించడంలో ప్రభుత్వానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. జన్మభూమి కార్యక్రమాల విషయంలో ఈ పట్టాల విషయమై ప్రజలు అడుగుతున్నారు. వారు పట్టాలు తమకు యిచ్చినప్పటికీ భూములను తమకు చూపించడం లేదంటూ ఫిర్యాదులు చేయడం జరుగుతోంది. ఎక్కడయితే ఈ విధంగా పేదలకు పట్టాలను యిచ్చి, భూములను చూపించలేకపోతున్నారో , అటువంటి వారికి ముందుగా ప్రియారిటీ యిచ్చి స్థలాలను చూపించవలసిందిగా నేను మంత్రిగారికి మనవి చేస్తున్నాను. గౌరవ మంత్రిగారు తమ వివరణ పత్రంలో యిచ్చిన విధంగా భూములను మంజూరు చేయడంలో ముందుగా యిలాంటి వారికి ప్రియారిటీని యివ్వవలసిందిగా మనవి చేస్తున్నాను. అలాగే దాదాపు 18,686 ఎకరాల భూమిని రాబోయే సంవత్సరంలో ఇళ్ల కార్యక్రమాన్ని తీసుకుంటున్నామని మంత్రిగారు చెప్పారు. అందులో 2 లక్షల 60 వేల మంది షెడ్యూల్డ్ కులాలవారికి, లక్షా 11 వేల మందికి షెడ్యూల్డ్ జాతుల వారికి , 4 లక్షల 30 వేల మందికి వెనుకబడిన తరగతుల వారికి , లక్షా 72 వేలు ఇతర కులాలవారికి ఇస్తామని వారు తమ వివరణ పత్రంలో చెప్పారు. మంత్రిగారికి నేను మనవి చేసేదేమంటె, రాబోయే రోజులలో పట్టాలను యివ్వదలచుకుంటే యివ్వండి. అయితే ప్రాధాన్యం దృష్ట్యా ముందుగా పట్టాలు పంపిణీ చేసిన వారికి పట్టా భూములను యిచ్చి , మిగిలిన వారికి తరువాత యివ్వవలసిందిగా కోరుతున్నాను.

ఇక ఇనాముదారీ చట్టం చేయబడిన తరువాత,ఇనాముదారులు పోయిన తరువాత ఆ భూముల ఎసైన్‌మెంట్ చేయడం జరిగింది. విశాఖ పట్నం ప్రక్కన గల గాజువాక ప్రాంతంలో ఈ ఇనాము భూముల సమస్య చాలా ప్రధానమైనది. ఈ విషయమై గత శాసన సభలో ఒక హౌస్ కమిటీని కూడా వేయడం జరిగింది. ఆ కమిటీ కొన్ని సిఫారసులు కూడా చేసింది. అయితే ప్రభుత్వం ఈ భూముల విషయమై ఒక నిర్దిష్టమైన ప్రతిపాదనలు చేసి, వాటిని అమలు చేయడానికి ప్రయత్నం చేయలేదు. అక్కడ యజమానులు తమ భూములను అమ్ముకొనడానికి, కొనుక్కొనడానికి కూడా వీలు లేని పరిస్థితులున్నాయి. ఇళ్లు కట్టుకోవాలన్నా మునిసిపాలిటీ నుంచి పర్మిషను వచ్చే పరిస్థితిలేదు. రెవిన్యూ రావాలి అంటే భూముల క్రయ విక్రయాలు జరగాలి. లేక పోతే రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం ఎలా వస్తుందని నేను ప్రశ్నిస్తున్నాను. భూ క్రయ విక్రయాలు జరుపుకునే అవకాశం కల్పించకపోతే ప్రభుత్వానికి వచ్చే ఆదాయం రాదు. ఈ విషయంలో ప్రభుత్వం తగు చర్య తీసుకోక పోతే ప్రజలు ఇబ్బందులు పడుతరారు. ఎల్.ఐ.సి, బ్యాంకుల వారు అప్పులు యిచ్చే పరిస్థితిలేదు. కనుక ఈ భూముల మీద ప్రభుత్వం దృష్టిని పెట్టాలని, సమస్యను సత్వరం పరిష్కరించాలని మనవి చేస్తున్నాను.

భూ పరిమితి చట్టం గురించి చెప్పారు. లక్షా 41 వేల 810 ఎకరాల భూములు ఇంకా కోర్టులలో పరిష్కారం కాని కేసులుగా వున్నాయి. 1975 లో ఈ చట్టం అమలు లోకి వచ్చింది. దాదాపుగా 25 సంవత్సరాలు పూర్తి అయింది. అయినప్పటికీ ఇంకా లక్షలాది ఎకరాల భూముల కేసులు కోర్టులలో పెండింగులో వున్నాయి. వాటి గురించి ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకుని వాటిని పరిష్కరించాలి.

పట్టణ భూ పరిమితి చట్టం అమలులో వుంది. హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, వరంగల్ నగరాలలో ఈ పట్టణ భూ పరిమితి చట్టం అమలులోకి వస్తుంది. దీన మూలంగా పేదప్రజానీకానికిగానీ, ప్రభుత్వానికి గానీ ఉపయోగం లేని పరిస్థితి వుంది. నగర నడిబొడ్డున వున్న అనేక ఎకరాల భూమిలో వాణిజ్య సముదాయాలు వచ్చాయి వాటికి ఎగ్జెంక్షన్స్ లభించాయి. దీనితో పట్టణ భూ పరిమితి చట్టానికి అర్థం లేకుండా పోయింది . ఈరోజు భూముల ధరలు విపరీతంగా పెరిగాయి. ఈ చట్టాల వల్ల ఉపయోగం లేకుండా పోయింది. ఆశించిన మేరకు ఫలితాలు రావడం లేదు. అందువల్ల

కేంద్ర ప్రభుత్వం పట్టణ భూ పరిమితి చట్టం వల్ల లాభం లేదని దానిని రిపెల్ చేస్తున్నామని చట్టం చేయడం జరిగింది. కానీ మన రాష్ట్ర ప్రభుత్వం మేము ఒక చట్టాన్ని చేస్తున్నాం అంటున్నది. దీనిని క్రమబద్ధం చేస్తామని అంటున్నది. కాని దాని స్థానంలో ఇంతవరకు మార్పులు చేర్పులు ఏమీ చేయలేదు. నేను సభద్వారా ప్రభుత్వం దృష్టికి తెచ్చేదేమంటే, మీరు క్రియాత్మకమైన, ఆచరణ పథంలో నడవండి. దీనివల్ల ఫలితం వుందో లేదో ఆలోచించండి. కేంద్ర ప్రభుత్వం ఏ లక్ష్యాలతో, ఏ ఉద్దేశ్యాలతో ఈ అర్బన్ ల్యాండ్ సీలింగ్ విషయంలో చర్య తీసుకుందో మీరు కూడా ఆలోచించి చర్య తీసుకోండి. ప్రభుత్వానికి ఉపయోగ పడే విధంగా చేయండని మనవి చేస్తున్నాను.

ఇక పట్టాదారు పాసు పుస్తకాల గురించి చెప్పారు. వీటిని ఎన్ని సంవత్సరాలుగా తీసుకుంటున్నాము. ఇప్పటికి 95 శాతం పూర్తి చేశాము అంటున్నారు. ఈరోజు ప్రభుత్వం భూమి పట్టాదారులకు, హక్కుదారులుగా నిర్ణయించి , ఒక పరిమితితో కూడిన ప్రణాళికతో ఈ పట్టాదారు పాసు పుస్తకాలను 5 శాతాన్ని పూర్తి చేయడం కోసం ఎందుకు ప్రయత్నం చేయడంలేదని అడుగుతున్నాను. మంత్రిగారు దీనిని ఒక సవాలుగా, ఛాలెంజ్‌గా తీసుకుని మిగిలి పోయిన 5 శాతం భూ పట్టాదారు పాసు పుస్తకాలను వచ్చే బడ్జెటు సమావేశాల నాటికి పూర్తి చేయాలన్న లక్ష్యంతో చేయాలని, రాబోయే రోజులలో ఈ పాసు పుస్తకాలు పెండింగు వున్నాయన్న అంశం మీ వివరణ పత్రంలో లేకుండా చేయాలని మనవి చేస్తున్నాను.

ఇకపోతే ప్రధాన మైన విషయం స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్. ఇది రాష్ట్రానికి ఆదాయాన్ని తెచ్చేది. దీని వల్లే రాష్ట్రానికి ఎక్కువ ఆదాయం వస్తుంది. ఈ నాడు రాష్ట్ర ప్రభుత్వం వారు మేము కంప్యూటరీకరణ చేశాము. కార్డు సిస్టం ప్రవేశ పెట్టాము అంటున్నారు. రూ.778 కోట్లు టార్గెటుగా పెట్టుకుంటే, రూ.786 కోట్లు ఆదాయాన్ని తెచ్చాము. అంటే నూటికి నూట ఒక్క శాతం ఆదాయాన్ని తెచ్చామంటున్నారు. ఈవేళ ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. భూముల ధరలను పెంచడం జరుగుతోంది. కొన్ని ప్రాంతాలలో ఈ క్రయ విక్రయాలు ఎలావున్నాయంటే, ఈ లావాదేవీలు ఎకరానికి లక్ష రూపాయలు జరిగితే, ఆప్రక్కనే రోడ్డు మీద వున్న స్థలం గజాలలో వుంటుంది. రిజిస్ట్రేషను విషయంలో భూమికి ఎంత యిస్తున్నారో అంతే స్టాంపు డ్యూటీ పెట్టవలసి వస్తున్నది. వాస్తవానికి దూరంగా వుంటుంది కానీ, రోడ్ల ప్రక్కన వున్న భూమికి వాల్యూనుబట్టి ఎంత రిజిస్ట్రేషను రేటు పెడుతున్నారో, అంతే రేటును వ్యవసాయ భూములకు కూడా వర్తింప చేయడం మూలంగా ఈరోజు స్టాంపు డ్యూటీని కట్టలేక చాలా బినామీ లావాదేవీలు జరుగుతున్నాయి. ఈ బినామీ లావాదేవీలను మనం ప్రోత్సహించినట్ల అవుతున్నది. అలా కాకుండా తక్కువ రేటుతో, ఎక్కువ మందిని ఇందులో ఇన్వాల్వ్ చేసినట్లయితే మనకు ఎక్కువ రెవిన్యూ వస్తుంది. లేని పక్షంలో దుష్ఫలితాలను ఎదుర్కోవలసి వస్తుంది.

మరొక చిన్న సూచన, ఈనాడు ఈ భూముల క్రయ విక్రయాలలో రిజిస్ట్రేషను ఆఫీసుకు, భూమిని అమ్మేవాడు, కొనే వాడు ఇద్దరూ వెళ్లవలసే వస్తుంది. అయితే అక్కడ డాక్యుమెంట్స్ మీద సంతకాలు చేసేప్పుడు మాత్రం అమ్మే వాడే పెట్టడం జరుగుతుంది తప్ప, కొనే వాడి సంతకం అవసరం వుండదు. అయితే ఈ విధానం వల్ల భవిష్యత్తులో , ఇప్పుడు కొనుక్కున వాడు అమ్ముకో వలసి వచ్చినప్పుడు, ఆ డాక్యుమెంట్స్ మీద ఇతని సంతకం ఉండక పోవడం మూలంగా, అసలు భూమి అతనిదా, కాదా అన్న అనుమానానికి ఆస్కారం వుంటుంది. కాబట్టి అలా కాకుండా వుండాలంటే, ఇప్పుడే కొనుగోలు చేసే వ్యక్తిచేత కూడా ఈ డాక్యుమెంట్స్ మీద సంతకాలు పెట్టించినట్లయితే, భవిష్యత్తులో ఆ సంతకాన్ని వెరిఫై చేసుకునేందుకు అవకాశం వుంటుంది. గ్రామాలలో ఈ విధంగా జరగడానికి అవకాశం లేదు. కారణం వారికి పట్టాదారు పాసు పుస్తకాలు వుండటమేగాక, ఫొటోలు కూడా వుంటాయి. కానీ పట్టణ ప్రాంతాలలో ఇప్పుడు వున్న ఈ రిజిస్ట్రేషను విధానం బ్రిటిష్‌వారి కాలం నుంచి ఆనవాయితీగా వస్తున్నది. కనుక ఇందులో మార్పులు చేర్పులు చేయడానికి మనసు పెట్టి ఆలోచించాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఈరోజు రైల్వే స్టేషను ప్రక్కన వున్న భూములను కబ్జాచేసి అమ్ముకునే పరిస్థితులు వున్నాయి. దానిని మనం రైటాఫ్ చేసి, ఏవిధంగా చేస్తే బాగుంటుందన్నది కూడా ప్రభుత్వం ఆలోచించాల్సి వుంది.

మనకు 1030 కి.మీ తీర ప్రాంతం వుంది. ప్రకృతి వైపరీత్యాలకు ప్రతి సంవత్సరం మన రాష్ట్రం ఏదో విధంగా గురి అవుతూనే వుంది. వర్షాలు ఎక్కువగా పడి, అసలు పడక, వరదలు వచ్చి, కరువుకాటకాలు ఏర్పడి మనం ప్రతి సంవత్సరం ఏదోవిధంగా ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తోంది.

**సా.5.10**

ప్రకృతి వైపరీత్యాలకు గురయ్యే రాష్ట్ర ప్రజలను ఆదుకోవడానికి, విపత్కర పరిస్థితులను అజమాయిషీ చేసే ఒక పటిష్టమైన వ్యవస్థను రాష్ట్రంలో ఏర్పాటు చేసి, అమలు చేయవలసిన అవసరం ఉంది. అట్లాగే, ప్రకృతి వైపరీతాల్లో ఇళ్లు , ఆస్థులు కోల్పోయిన వారికి ఐ.ఎ .వై కింద ఇళ్లు కేటాయించే కార్యక్రమం చేపట్టవలసిన అవసరం ఉంది.

అట్లాగే, యాక్సిడెంట్ ఇన్స్యూరెన్స్ కవరేజ్ చేసే ఆపద్బంధు స్కీమ్ అమలులో చాల సమస్యలు మనం చూస్తున్నాం . గత సంవత్సరాల్లో ఆపద్బంధు క్రింద మీరు ఎన్ని కేసులకు అయితే ప్రీమియం కట్టి కవర్ చేయాలనుకొన్నారో, అంతకంటె ఎక్కువ కేసులు మీ దృష్టికి వచ్చాయి. ఆ కేసుల విషయంలో మీరు ఏమి చేయబోతున్నారు? ఆ విధంగా ఎక్సెస్ వచ్చిన కేసులకు కూడ మీరు ఆపద్బంధు స్కీమ్ క్రింద ఇన్స్యూరెన్స్ స్కీమ్ ఇంప్లిమెంట్ చేస్తారా, లేదా? లేకపోతే, ఇన్స్యూరెన్స్ కంపెనీ వాళ్లు, మేము చేయమని మీకు స్పష్టంగా చెపితే, మిగిలిపోయిన వారిని మనం గాలికి వదిలివేశామా? కొత్త కేసులకు మాత్రమే ఆపద్బంధు స్కీమ్ ఇంప్లిమెంట్ చేసే పరిస్థితి ఉందా? దీని గురించి రాష్ట్ర ప్రజలకు మీరు స్పష్టంగా సమాధానం చెప్పవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

ఇక మత సంబంధమైన దేవాలయాల గురించి నేను మాట్లాడితే మంత్రి రాజుగారు నన్ను కోపడతారు. నా నియోజకవర్గంలో సింహాచలం, కన్యకాపరమేశ్వరీ వంటి అనేక దేవాలయాలున్నాయి. వీటికి సంబంధించి అనేక సమస్యలను మంత్రిగారు చూస్తున్నారు. జీర్ణించిపోయిన దేవాలయాలను పునర్వ్యవస్థీకరించడానికి మంత్రిగారు అన్ని చర్యలు తీసుకొంటున్నారు. కాని ఒక్క సమస్యను వారు విడిచిపెడుతున్నారు. ఈవేళ అనాదిగా వృత్తిగా భావించి, దేవాలయాల్లో పూజలు చేసే అర్చకులకు అనేక సమస్యలున్నాయి. అర్చకులు అత్యంత దీనాతిదీనావస్థలో తమ జీవితాలను అనుభవిస్తున్నారు సరైనటువంటి ఆదాయం లేక. వీరి సమస్యల గురించి గౌరవ మంత్రివర్యులు ఆలోచించాలని నేను మనవి చేస్తున్నాను. దేవాలయాల్లో పనిచేసే అర్చకులకు విశాఖపట్టణంలో ఒక హౌజింగ్ స్కీమ్ చేపట్టాలని గతంలో ఆలోచించడం జరిగింది . అయితే అది ఇప్పటివరకు కార్యరూపం దాల్చలేదు. కాబట్టి ఈ విషయంలో కూడ దేవాదాయ శాఖ మంత్రిగారు తగు శ్రద్ధ వహించి ,అర్చకుల సమస్యలపై దృష్టి నిలిపి, పరిష్కరిస్తారని ఆశిస్తున్నాను.

ఎక్సైజ్ శాఖ గురించి ఒక మాట చెప్పాలి. ఈ శాఖ ద్వారా 1999-2000వ సం .లో 1038 కోట్ల రూ .ల ఆదాయం రాష్ట్రప్రభుత్వానికి వచ్చింది. అందుకుగాను సిబ్బంది మీద 81 కోట్ల రూ.లను వ్యయం చేసినట్లుగా చెప్పారు. అంటే 7.86 శాతం మాత్రమే ఖర్చు పెట్టారు. చాల సంతోషం . తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం తీసుకొని వచ్చారు. అయితే ఇంకా ఎక్కువ తెచ్చుకొనే అవకాశం ఈ శాఖకు ఉంది. వారి యొక్క వివరణ పత్రంలోనే చెప్పారు. మద్యంపై అమ్మకం పన్ను కూ డ ఆబ్కారీ శాఖే వసూలు చేస్తున్నదని . ఎం .ఎఫ్ .ఎల్ , బీరు తదితర భారతీయ తయారీ మద్యాల మీద మేము అమ్మకం పన్న వసూలు చేస్తున్నామని చెప్పారు. 1997--98లో 1064 కోట్ల రూ.లు ఆదాయం అమ్మకం పన్ను ద్వారా వచ్చింది. 1998--99లో 926

కోట్ల రు.లు , 1999--2000 సం .లో 578 కోట్ల రూ.లు మాత్రమే వచ్చింది . అంటే సగానికి సగం తగ్గిపోయింది ఈ మూడు సంవత్సరాల్లో . అంటే ఈ రాష్ట్రంలో ఎవరూ ఈ భారత తయారీ మద్యం సేవించడం లేదా? లేకపోతే బీరు సేవించడం లేదా? ఎందువల్ల మీకు రావలసిన అమ్మకం పన్ను తగ్గింది? లేకపోతే ఏదయితే రాష్ట్రంలో అమ్మకం జరుగుతున్నదో ఆ వస్తువుల మీద పన్ను కట్టకుండా దొంగతనంగా అమ్మకం జరుగుతున్నదా? లేకపోతే మీరు సేల్స్ ట్యాక్స్ తగ్గించారా? ఏ విషయం మీరు ఇందులో స్పష్టంగా చెప్పలేదు. కాబట్టి మీరు సవరణ వివరణ ఇవ్వవలసిన అవసరం ఉంది.

ఇకపోతే కల్లు గీత కార్మికుల సంక్షేమానికి సంబంధించి అర్హులైన వారికి ఎక్స్‌గ్రేషియా వంటి రాయితీలు, స్కీమ్‌ల విషయంలో శ్రద్ధ వహించి వారికి సహాయం చేయాలని మనవి చేస్తున్నాను.

ఈవేళ రాష్ట్రానికి ఆదాయం సమకూర్చే సూచనలు చేయమన్నారు. కోస్తా తీరంలో ఉన్న జిల్లాలతోబాటు మిగతా ప్రాంతాల్లో కూడ ఈవేళ రైతులు అధిక మొత్తంలో ధాన్యాన్ని పండిస్తున్నారు. అయితే ఈవేళ దానిని కొనుగోలు చేసేవారు లేరు. ధాన్యాన్ని అమ్ముకొనే పరిస్థితిలో రైతులు లేరు. ఈవేళ పర్మిషన్ తీసుకొని మిల్లర్లు ఇతర రాష్ట్రాలకు ధాన్యాన్ని పంపించే పరిస్థితి లేదు. ఎందుకంటే గతంలో ఏ రకం ధాన్యాన్ని అయినా లెవీ క్రింద మిల్లర్లకు ఇచ్చి, ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసుకొనేందుకు పర్మిట్లు ఇచ్చేవారు . కాని ఈ సంవత్సరం ఏ రకమైన ధాన్యానికి పర్మిట్ ఇస్తే, దానినే ఎగుమతి చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిబంధన పెట్టడం వల్ల మిల్లర్లు ఇతర రాష్ట్రాల్లో ఏ రకమైన బియ్యానికి డిమాండ్ ఉందో, ఆ బియ్యాన్ని ఎగుమతి చేసుకోవడంలో విఫలమయ్యారు. ఇప్పుడిప్పుడే కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాలు మన బియ్యాన్ని తినడానికి అలవాటు పడుతున్నారు. రాబోయే రోజుల్లో కూడ మనం ఈ విధానాన్ని అమలు చేసినట్లయితే మన రాష్ట్రంలో పండేటటువంటి ధాన్యాన్ని ఇతర రాష్ట్రాలకు పంపించే అవకాశం ఉండదు. రైతులకు నష్టం జరుగుతుంది ఈ పాయింట్ ఎందుకు చెపుతున్నాను అంటే...ధాన్యం అమ్మకాలు, కొనుగోలు జరగకపోవడం వల్ల 100 కోట్ల రూ.ల సేల్స్‌ట్యాక్స్ వసూలు కాలేదు. కాబట్టి ఇటువంటి సమస్యలపై మన రాష్ట్ర ప్రభుత్వం తగు శ్రద్ధ వహించి, ఆ విషయాలన్నింటిని ఆలోచించాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఇక అసెంబ్లీ సమావేశాల గురించి ఒక మాట చెప్పి సెలవు తీసుకొంటాను. ఈ మధ్య నేను నాగపూర్ వెళ్లాను. మహారాష్ట్ర లోని విదర్భ ప్రాంత ప్రజల కోరిక మేరకు అక్కడ ప్రతి సంవత్సరం కొన్ని రోజులు నాగపూర్‌లో అసెంబ్లీ సమావేశాలు జరుపుతుంటారు. నేను వాటిని చూశాను .అక్కడ బ్రహ్మాండమైన ఎం .ఎల్.ఏ .ల హాస్టల్స్ ఉన్నాయి. మన ముఖ్యమంత్రిగారు పదే పదే చెపుతూ ఉంటారు--విశాఖపట్టణాన్ని పారిశ్రామిక ,ఆర్థిక రాజధానిగా చేస్తానని, ఇంటర్నేషనల్ టూరిస్టులను ఆకర్షించడానికి విశాఖపట్టణాన్ని విహార కేంద్రంగా రూపొందిస్తామని. కాబట్టి విశాఖపట్టణానికి ఒక ప్రాముఖ్యం రావాలంటే, సముద్రతీర సౌందర్యంతో ఆహ్లాదకరంగా ఉండే విశాఖపట్టణంలో కనీసం 15 రోజుల పాటు శీతాకాల సమావేశాలు నిర్వహించడం కోసం చర్యలు తీసుకోండి. కోస్తా ప్రాంత ప్రజల ఆకాంక్ష నెరవేరుతుందని చెపుతూ , నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, రెవెన్యూ శాఖ పరిపాలన తీరుతెన్నులు చూస్తూ ఉంటే, ఎటు చూసినా అంతా మధరాతి మధురంగా కన్పిస్తుంది. ఒక్క మాటలో చెప్పాలంటే ....అశోక్‌గజపతిగారు బాధపడవద్దు, మీకు తెలుగు బాగా అర్థం అవుతుంది కాబట్టి.
గతంలో రెవెన్యూ సదస్సులు పెట్టినపుడు అప్పటి రెవెన్యూ మంత్రి దేవేందర్‌గౌడ్‌ను నేను, మా మాజీ శాసనసభ్యులు కలిసి చెప్పాం--అయ్యా, రెవెన్యూ సదస్సుల ఉద్దేశ్యం మంచిదే, అయితే మీరు ఇంకొక కార్యక్రమం ద్వారా అధికారులను ప్రత్యేకంగా రెవెన్యూ అధికారులను పంపడం వల్ల మీరు ప్రజల వద్దకు పోయి, వారికి ఉన్నటువంటి కనీస సమస్యల గురించి అడిగి తెలుసుకొంటున్నారు. అయితే, ఒకే రోజు మూడు, నాలుగు గ్రామాలు తిరగడం వల్ల ప్రయోజనం ఉండటం లేదు. ఇది ఎలా

ఉందంటే, 'అక్క ఆరాటామే తప్పు బావ బ్రతికేది లేదు' అన్న ట్లుగా ఉంది . అసలు ఆయా గ్రామాల్లో ఆర్.ఓ.ఆర్.ల్లో ఎటువంటి లోపాలున్నాయి మొదలైనవి ఒకే రోజు చూడాలంటే కష్టం . అదే విధంగా పెన్షన్స్ ఇస్తున్నారు . కాని పెన్షనర్‌ను పట్టుకొని నువ్వు బ్రతికే ఉన్నావా, ఉంటే, సర్టిపికేట్ పట్టుకొని రా అని తిప్పిస్తూ ఉన్నారు. అసలు వాళ్లకు వచ్చేదే అతి తక్కువ పెన్షన్. ఈ డిక్లరేషన్ సర్టిఫికేట్ కొరకు డబ్బులు పెట్టాలి, తిరగాలి . మీరు చెపుతున్న కార్యక్రమాలన్నీ ఉత్తగా ఆర్భాటాలు తప్ప ఏమీ కనబడటం లేదు. సమస్యలన్నింటినికి ఒక్క రోజులోనే అధికారులు విశ్లేషించి చేయాలంటే కష్టం . అనేక విషయాల్లో ఈనాడు ప్రజలను మధ్యదళారీలు మోసం చేస్తున్నారు. దయచేసి మంత్రిగారు ఈ విషయమై మాజీ రెవెన్యూ శాఖ మంత్రిగారి అనుభవాన్ని కూడ జోడించుకొంటే, ఉపయోగపడుతుందని తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

ఇంకొక విషయం--ఇళ్ల స్థలాలకు సంబంధించి మనవి చేసేదేమిటంటే ఇళ్లు కట్టుకోమని ప్రభుత్వ స్థలాల్లో పట్టాలిచ్చారు . అయితే వాస్తవ పరిస్థితి చాల అధ్వానంగా ఉంది. ఒక చిన్న ఉదాహరణ చెపుతాను--నల్గొండ జిల్లాలో పట్టా సర్టిఫికేట్లు ఇచ్చారు కాని, ఇంతవరకు భూమి పంపకం జరగలేదు. ఈమధ్యనే స్పెసిఫిక్‌గా జిల్లా అధికారులకు వ్రాతపూర్వకంగా ఫిర్యాదు ఇచ్చాం .
సా.5.20

ఇంకా విచిత్రం ఏమంటే నల్గొండలో డబ్బులు తీసుకున్నవాడు కోర్టుకు పోవడమేకాకుండా ఆ భూములను తనే సేద్యం చేస్తున్నాడు. కోట్లాది రూపాయలు విలువచేసే గాజువాక భూములను గురించి హరిబాబుగారు చెప్పారు. మిత్రుడు శ్రీహరి జిల్లాలో ఉన్న హనుమకొండకు సంబంధించి నగరం నడిబొడ్డున ఉన్న భూమిని కొంతమంది కాజేశారు. దాని వెనుక ఎవరెవరున్నారో కాస్త కదిలిస్తే బయటపడతారు. ఇది ప్రజాధనం, we are the safeguards. కాని ఆ ధనం మనకు తెలియకుండానే బయటకుపోతుంది. ఈ విషయాన్ని ఆలోచించాలి. ఇక భూసంస్కరణల విషయానికి వస్తే 16 లక్షల ఎకరాల మిగులు భూమి ఉంది. 6 లక్షల భూమి బయటపడిందని అంటున్నారు. 6 లక్షల్లో రెండున్నర లక్షల భూమి లిటిగేషన్‌లో ఉంది. ఇదెట్లా ఉందంటే ''పంచపాండవులు ఎంతమందంటే, మంచంకోడుల మాదిరిగా ముగ్గురని, ఆఖరుకు రెండు వేళ్లు చూపించి క్రింద కూర్చున్నారట''. చిత్తశుద్ధితో అట్టడుగున ఉన్న ప్రజల అభివృద్ధి కోసం, వారి జీవన విధానాన్ని మెరుగుపరచటం కోసం, కనీస ఆదాయం వారికి వచ్చేట్లు చూడాలి. నేను మాట్లాడుతుంటే రాజుగారు (శ్రీ పి. అశోక గజపతిరాజు) నావైపు కోపంగా చూస్తున్నారు. ఈరోజు మనం కార్పొరేట్ వ్యవసాయంవైపు చూస్తున్నాము. ఆవిధంగా కాకుండా దీనిపై శ్రద్ధ తీసుకోవాలి.

తరువాత అంశం గ్రామసేవకులు. వీరిగురించి మాట్లాడదామని రాజుగారివద్దకు వెళితే గ్రామసేవకులు ఈవిధంగా ఉంటున్నారా అని వారు అడుగుతున్నారు. గ్రామ సర్వెంట్, గ్రామ ఆఫీసర్ అతనే. గ్రామస్థాయిలో దాదాపు ఏ పని వచ్చినా అతనే చూసుకుంటున్నాడు. అన్నిచోట్లా అతనే ఊడిగం చేస్తున్నాడు. వీరికి టి.ఎ. పెంచుతామని, జీతం పెంచుతామని అన్నారు. కాని పెంచలేదు. తమరు దయతలచి పెంచితే వారు సంతోషి స్తారు. ఆవిధంగా కాకుండా వారు ఉద్యమాలకు పూనుకుంటే మీరు తుపాకులు చూపిస్తారనే భయం వారికి ఉంది. ఇది కొంచెం ఆలోచించాలి. ఆవిధంగా వారినుండి బెటర్ సర్వీసెస్ తీసుకోవటానికి అవకాశం ఉంది. వీరికి ఆల్టర్‌నేటివ్ సోర్స్ వేరే ఏదీలేదు, రెవెన్యూలో చెయ్యి చాపేవారు వేరు. తరువాతి విషయం భూమి రికార్డ్స్. దేవేందర్‌గౌడ్‌గారు మంత్రిగారి ప్రక్కనే కూర్చుని ఉన్నారు, వారిని అడగవచ్చు. పాస్‌బుక్స్ అన్నింటికీ ఆనాడు నక్షలు తయారుచేసి బ్రహ్మాండంగా చేశారు. తీరా పాస్‌బుక్స్ ప్రక్కనపెట్టి చూస్తే 90% attached with the pass books are erroneous. దానిగురించి దయచేసి ఒకసారి ఆలోచించండి. మనం ఇప్పుడు హైటెక్ యుగంలో ఉన్నాము. స్వర్గీయ రామారావుగారు గ్రామాధికారులైన పటేల్, పట్వారీలను తీసేశారు. భూమి సర్వే, భూమి రికార్డ్స్ విషయంగురించి చెబుతున్నారు. ముత్తాత పేరుచెప్పి కోట్ల రూపాయల ఆస్తి తింటారుగాని ఎక్కువమంది ముత్తాత పేరు చెప్పలేరు. ఆ రాయి అక్కడ ఉంది, ఈ రాయి ఇక్కడ ఉందని చెబుతున్నారు తప్పితే సరైన లెక్కలు చెప్పలేకపోవటంవల్ల తెలంగాణాలో ప్రజలు చాలా ఇబ్బందులుపడుతున్నారు. తరువాత అంశం సెటిల్‌మెంట్. సర్వేయర్ పిలిస్తే ఎప్పుడో వస్తాడు. ఎండాకాలంలో డబ్బులు కడితే

మంచి వర్షాకాలంలో వచ్చి భూములు కొలవాలి, గట్టు చూపించమంటాడు. గట్టు కొంచెం ఇవతలిది అవతలికి, అవతలిది ఇవతలికి అయితే దుర్మార్గమైన గొడవలు జరిగే అవకాశం ఉంది. ఆవిధంగా కాకుండా వాస్తవ పరిస్థితులు ఉండాలి. రెవెన్యూ వారికి ఒకటే ఒక విషయం తెలియచేయదలచుకున్నాను. లక్షలు, కోట్లు విలువచేసే ప్రభుత్వ భూములు కోల్పోయే పరిస్థితి ఉంది. దయచేసి దీనిపై దృష్టి కేంద్రీకరించాలి. 10వ శాసనసభలో ఈ సమస్యగురించి చర్చించాము. కోట్లాది రూపాయలు విలువచేసే ప్రభుత్వ భూములను, ప్రజాధనాన్ని రక్షించుకోవటంలో వెనుకడుగు వేయరాదు. అశోక గజపతిరాజుగారికి అన్నీ తెలుసు. He is an efficient Minister for Revenue. ఈ ఆస్తులను రక్షించుకోవటానిక ప్రయత్నించాలి. వాస్తవంగా చూడాలి.

రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ విషయానికి వస్తే ఒక మాట చెప్పాలి. రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్‌లో కంప్యూటర్స్ పెట్టాము, కంప్యూటరైజ్ అయిన తరువాత లంచం, అవినీతి ఉండదని చెప్పారు. మాకు తెలిసిన డాక్టరుగారు ఒకరు రిజిస్ట్రేషన్ కొరకు వెళితే రూ.10,000 ఇస్తే చేస్తాము, లేకపోతే లేదని చెప్పారు. నేను వెళ్లి తీసుకునేది కూడా కంప్యూటర్‌లోకి పోతుందా, అది కూడా కంప్యూటర్‌లోకి పోతే బాగుంటుందని చెప్పాను. వారెంత దుర్మార్గంగా తయారయ్యారో ఈ విషయం చూస్తే మనకు తెలుస్తుంది. అవినీతి అవినీతి తీరుగానే జరుగుతుంది, పని పనితీరుగానే జరుగుతుంది. నాచురల్ కెలామిటీస్ విషయానికి వస్తే కరువు, వరదలు మనకేమీ క్రొత్త కాదు. అవి ఎప్పుడూ వస్తూనే ఉన్నాయి, పోతూనే ఉన్నాయి. అధికారులు మాత్రం అవి ఎప్పుడు వస్తాయా అని ఎదురుచూస్తుంటారు. ఏరకంగా తిందామా అని వారు చూస్తుంటారు. నల్గొండ జిల్లాలో గత సంవత్సరం వడగండ్ల వానపడి వరిపైరు మొత్తం ఒక్క గింజ కూడా లేకుండా రాలిపోయింది. ఎకరానికి రూ.250 ఇస్తామంటూ అధికారులు ముందు వచ్చారు. తరువాత 5, 6 మాసాల దాకా వారు కన్పించలేదు. ''దొంగలుపడ్డ ఆర్నెళ్లకు కుక్క మొరిగినట్లు'' ఉంది ఇది. ఎకరానికి రూ.450 కలుపు తీస్తే ఇచ్చే కూలి. మీరు ఇచ్చేదే చాలా తక్కువ, అదైనా వెంటనే ఇవ్వాలని ఆనాడు చెప్పటం జరిగింది. 800 పైచిలుకు మండలాల్లో కరువు బియ్యం ఇస్తున్నారు. 100 కిలోల బ్యాగ్ ఇస్తామన్నారు. నల్గొండ జిల్లాలో 100 కేజీల బ్యాగ్‌కు బదులు రెండు 50 కేజీల బ్యాగ్‌లు ఎఫ్.సి.ఐ.కి తీసుకుపోతుంటే రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అక్కడ ఏమి జరిగింది? వారిపై ఎటువంటి చర్య తీసుకున్నారు? నేచరల్ కెలామిటీస్ వచ్చినప్పుడు ఈవిధంగా ఉండటంవలన ప్రజలకు ఇబ్బందులు ఎదురౌతున్నాయి. ప్రభుత్వం ఖచ్చితమైన ప్రతిపాదనలతో ముందుకురావలసిన అవసరం ఉన్నది. వరదలు క్రొత్తకాదు. డ్రైయినేజ్‌లు, నాలాలు ఆక్రమించుకోవటంవల్ల ఆవిధంగా జరిగిందంటూ మనం మాత్రం రెండు రోజులు హెలికాప్టర్లలో తిరిగటం, పేపర్లలో స్టేట్‌మెంట్స్ ఇవ్వడం, టి.వి.ల్లో ''మీకేమి ఫికర్ లేదు, మేమున్నాం'' అని చెప్పటం చూస్తుంటే ఎట్లా ఉందంటే ''పెట్టబోయినామె మూట తీసి ఒళ్లంతా చేసింది'' అన్నట్లుగా ఉంది. ఇప్పుడు కూడా వారు ఇబ్బందులుపడుతున్నారు, సరైన సహాయం అందలేదు.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: ఏం చేశామో నీ ప్రక్కన ఉన్న సభ్యుని అడుగు. ఇట్లా మాట్లాడటం సరికాదు.

శ్రీ నోముల నరసింహయ్య: నేను చెప్పేది పాజిటివ్‌గా రిసీవ్ చేసుకోండి. మంత్రిగారూ, నేను అన్ని విషయాలు చెబుతాను, మీరు ఇరిటేట్ కావద్దు. ఎవరైనా సహాయక చర్యలు చేపట్టవలసిందే. కాని అందులో కొన్ని లొసుగులు ఉన్నాయని చెబుతున్నాను. పాజిటవ్ దృష్టితో ఆలోచించండి, అప్పుడే ఇది సరైన పద్ధతిలో వెళుతుంది. కరవు సహాయం ఇంతవరకు ఇండివిడ్యువల్స్‌కు చేరని పరిస్థితి ఉంది. మీరు దీన్ని వేరే ఉద్దేశ్యంతో ఆలోచించవలసిన అవసరం లేదు. నేచురల్ కెలామిటీస్ సంబంధించి ఎట్లా కలెక్టివ్‌గా చేశారో, నా ప్రక్కన ఉన్న సభ్యుడు ఎట్లా తిరిగాడో, మీరెట్లా తిరిగారో కూడా నాకు తెలుసు. టి.వి.ల్లో కూడా చూపించారు. కొందరు అసంతృప్తితో ఉన్నామని అన్నారు. ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చింది కాబట్టి, అది మేము చూశాము కాబట్టే మాట్లాడాము. మా అభిప్రాయాన్ని పాజిటివ్‌గా రిసీవ్‌చేసుకోండి. ఇక వాణిజ్య పన్నుల విషయానికొస్తే మధురాతి మధురం, పాల మీగడే. ఎ.సి.టి.ఓ.లు, డి.సి.టి.ఓ.లు ఎక్కడెక్కడ లూప్‌హోల్స్ ఉన్నాయి, ఎవరిని పట్టుకోవాలి, మన మామూలు ఎట్లా

పెంచుకోవాలనేదే తప్ప మరొకటి లేదు. ఒకసారి స్టాటిస్టిక్స్ బయటకు తీసి చూడండి. ఎంత సేల్ చేస్తున్నారు, ఎంత టాక్స్ రూపంలోగవర్నమెంట్‌కు వస్తుంది, ఎంత చూపించకుండా పోతుంది, అధికారుల కళ్లు కప్పి ఎంత పోతుంది ఒక్కసారి చూడండి.
సా.5.30

వ్యవస్థ వుంది, గవర్నమెంట్ సెటప్ వుంది, కాని అందరి కళ్లల్లో కారం కొట్టి పోతున్నాడా? లేదు, ఎవరికి వాళ్లు వాళ్ల పద్ధతుల్లో నచ్చజెప్పి, కన్‌విన్స్ అయిపోతున్నారేమో తెలియదు గాని వాణిజ్య పన్నుల విషయంలో ప్రభుత్వానికి రావలసిన డబ్బు రావడం లేదు. ఇంతకుముందు కూడా అవినీతి మీద చర్చ జరిగినపుడు చెప్పాం, ఎంతోమంది లక్షల, కోట్ల రూపాయలను పోగు చేసుకుంటున్నారు. అక్కడ ఎక్కడో వున్నవాడు డెప్యుటేషన్ మీద నన్ను కమర్షియల్ డిపార్టుమెంటుకుగాని, ఎక్సైజ్ డిపార్టుమెంటుకు గాని వేయమంటున్నాడు, అందులో ఏమో వుంది, వుందో లేదో వాళ్లకే తెలియాలి, ఈవిషయాన్ని బయట ప్రజలు చెబుతున్నారు. మీరు ఈవిషయంపై ఆలోచించి చర్యలు తీసుకుంటే ప్రభుత్వానికి రావలసిన డబ్బు వస్తుంది, ప్రజలకు సేవ చేయవచ్చు, వారిమీద భారం వేయకుండా ఉపయోగకరంగా ఉంటుంది .

ఎక్సైజ్ పాలసీ విషయం చూసినట్లయితే, ఇది చాలా లోపభూయిష్టంగా వుంది, మంత్రిగారు ఇప్పటికే వేడెక్కినట్లుంది. దయచేసి మేము చెప్పే వాటిని పాజిటివ్‌గా రిసీవ్ చేసుకోవాలి. గీత కార్మికులకు సంబంధించి చెట్లు అలాట్ చేసేటపుడు ఇంతకుముందు అన్ని సంఘాల వారిని పిలిచేవారు. ఈ మధ్యకాలంలో పిలవడం మరిచిపోయారు, ఎందుకో అర్థం కావడం లేదు. దయచేసి దాన్ని యధావిధిగా సరిచేయండి. ఇంతకుముందు ఎన్.టి.రామారావుగారు ముఖ్యమంత్రిగా వున్నపుడు ఒక మంచి మాట అన్నారు ఎక్స్‌గ్రేషియాకు సంబంధించి. ఎవరైతే తాటిచెట్టు మీద నుంచి కిందపడి చనిపోతారో వారికి వెంటనే చెట్టువద్దకు వచ్చి రూ .25వేలు ఇస్తామన్నారు. మహాత్ముడు మంచి మాట అన్నాడు. చచ్చిపోయి ఇంత కాలం అయినా వాడికి ఎక్స్‌గ్రేషియా అందడం లేదు. చాలా ఇబ్బందులు పడుతున్నారు . మొన్న నల్గొండ కలెక్టరేట్ వద్ద ధర్నా కూడా చేశారు. వాళ్ల వల్ల ప్రభుత్వానికి కోట్ల రూపాయలు వస్తున్నాయి, అటువంటపుడు వాడి డబ్బులు వాడికి ఇవ్వడానికి ఇబ్బందేమిటి? అది వాడికి ఇవ్వకుండా పరోక్షంగా తిరస్కరిస్తున్నారు మీరు. అందువల్ల అనేక రకాలైన ఇబ్బందులకు గురవుతున్నాడు, దీన్ని గమనించవలసిన అవసరం వుంది.

ట్రీ మార్కింగ్ గురించి చెప్పాలంటే, దీనికోసం పోతే, వాడు ముందే చెబుతాడు, ట్రీ మార్కింగ్ వద్దు, నీవిన్ని నేనిన్ని తీసుకుందామని చెప్పి వెళ్లగొడతాడు, ఆఖరుకు వచ్చేసరికి గొడవ వస్తే మోయలేనంత పెనాల్టీ వేస్తున్నారు. సొసైటీలైతే ఒక్క దాన్ని రెండుగా చేశారు. ఒకే ఎలక్టెడ్ సొసైటీలో ఒక రాజకీయపార్టీకి కొంతమంది సభ్యులు, మరొక పార్టీకి కొంతమంది సభ్యులున్నారు. నల్గొండ సొసైటీలో పెద్ద బెడద ఏర్పడింది, కార్పోరేషన్ ఛైర్మన్ ఇదే పని చేస్తున్నాడని మంత్రిగారికి చెప్పాము, ముఖ్యమంత్రిగారికి కూడా చెప్పాం, అది ఏమైందోగాని, గీత కార్మికుల్లో మాత్రం యూనిటీ రావడం లేదు. రాజకీయాలు ఏమైనప్పటికీ వారికి మాత్రం యూనిటీ రావడం లేదు. ఫెడరేషన్ ద్వారా కూడా అనర్హులకు అప్పులు ఇస్తున్నారు, ఏనాడు చెట్టు ఎక్కని వాడికి ఇస్తున్నారు, కనీసం వాడు చెట్టు చూసిన పాపాన పోలేదు. ఎందుకు ఈవిధంగా జరుగుతోందని సూపరింటెండెంటును అడిగితే, నాకు సంబంధం లేదు, సంబంధం లేని విషయం చెబితే నేనేమి చేయగలనని అంటున్నారు. ఎన్ని ఇర్రెగ్యులారిటీస్ జరుగుతున్నాయో ఒకసారి చూడండి. అసలు నిజమైన ట్యాపర్‌కు పోయిందా? అది అతనికి ఎందుకు ఇవ్వడం లేదు? వారికి అన్యాయం జరుగుతోంది, ఇది బాగాలేదు, కావున మంత్రిగారు పాజిటివ్‌గా తీసుకుని రెక్టిఫై చేయాలని కోరుతున్నాను.

సారా గురించి చెప్పాలంటే, సారా లేదు , దేనినైనా జాతీయం చేశారో లేదో తెలియదు గాని, ఈ సారాను మాత్రం జాతీయం చేశారు. ఏ గ్రామంలో చూసినా ఏరులై పారుతోంది, ఏ కుండలోంచో, ఎక్కడునుంచో వస్తోంది. దానికొరకు వచ్చే వాళ్లు మఫ్టీలో వస్తారు, ఇంతకుముందైతే ఆర్‌టిఓ లు రోడ్లమీదకు వచ్చి నిలబడేవారు పైసలు లేనపుడు . కాని ఇపుడు అలా

కాదు, ఎక్సైజ్ వాళ్లు, పోలీసు వాళ్లు వారికి ఎపుడు డబ్బులు కావాలంటే అపుడు గ్రామాల మీద పడుతున్నారు, వాళ్లను వేధిస్తున్నారు. ఇది వాస్తవం కాదా? మంత్రిగారు ఆలోచించాలని కోరుతున్నాను. ఉదాహరణకు మాదగ్గర నకిరేకల్‌లో ఒక పేదవాన్ని పట్టుకుని నీవు సారా కాస్తున్నావని చెప్పి అణగ్గొట్టారు. మంత్రిగారికి కూడా ఈ విషయం చెప్పాను. ఆ పేదవాని భార్య సి.ఐ .కు వెయ్యి రూపాయలు ఇచ్చింది తన భర్తను విడిపించుకోవడానికి . నేను ఫోన్ చేసి అడిగితే ఆ సి.ఐ .గారు కూడా దీన్ని ఒప్పుకున్నారు. తర్వాత ఆ పేదవాడి భార్య నాదగ్గరకు వచ్చి, అయ్యా, ఆ సి.ఐ . మాదగ్గర వున్నదంతా తీసుకపోయాడు, అందుకే నాభర్త ఆత్మహత్య చేసుకున్నాడని చెప్పడం జరిగింది. సి.ఐ .డబ్బులు తీసుకుని వదలి పెట్టిన తర్వాత అతను ఆత్మహత్య చేసుకున్నాడు. అపుడు నేను సి.ఐ.తో , ఏమయ్యా, అతను ఆత్మహత్య చేసుకునే విధంగా తింటే ఎలా, పచ్చి రక్తాన్ని తాగుతున్నావు, మందికి మాత్రం కల్తీ సారా తాపుతున్నావని అన్నాను. ఈరోజు ఎన్నో రకాలైన ఇబ్బందులకు గురి చేస్తున్న సమస్య ఇది, కావున దీని గురించి ఆలోచించాలని కోరుతున్నాను.

ఎక్సైజ్ వాళ్లకు, పోలీసులకు సమన్వయం లేదు. ప్రతి వైన్ షాపు కూడా బార్ లాగానే వుంటోంది, మనం మాత్రం అది వైన్ షాప్ అనుకుంటాం . బయట వైన్ షాపు, లోపల బార్ వుంటుంది, బార్ అండ్ రెస్టారెంట్ల పర్మిషన్ ఫైవ్ స్టార్ హోటల్స్ కు మాత్రమే ఇస్తున్నట్లుంది. కాని ప్రతి వైన్ షాపు దగ్గర షెడ్లు వేసి బార్‌లను నడిపిస్తున్నారు. ప్రభుత్వానికి రావలసిన కోట్ల రూపాయలు దొంగలు తింటున్నారు, కావున ప్రభుత్వం దీనిపై ఆలోచించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఎండోమెంట్స్‌కు సంబంధించి నేను చెప్పదలుచుకున్నదేమంటే, ఈ రెలిజియస్ సంస్థలకు, వక్ఫ్ బోర్డుకు, దేవాలయాలకు సంబంధించి గాని వీటికి వేయబడుతున్న పాలకవర్గాల సభ్యులెవరు? వారు ఏమేరకు నమ్మి పని చేస్తున్నారు? దానికోసమే పని చేస్తున్నారా? లేదా? ఇక్కడ ఒక విషయం చెప్పదలుచుకున్నాను. ఒక గురువు పేద శిష్యుని ఇంటికి వచ్చాడు . అపుడు అయ్యా, నేను ఎక్కడ నుంచి భోజనం తెచ్చిపెట్టగలను అంటూ ఇంట్లోకి తీసుకెళ్లాడు శిష్యుడు. ఆ గురువుగారి దగ్గర ఒక దేవుని బంగారు విగ్రహం కూడా వుంది, ఆయన దాన్ని ఆ ఇంట్లో ఒక చోట పెట్టారు. ఆరోజు శిష్యుడు ఏదో ఒకటి చేసి మంచి భోజనం పెట్టాడు. విగ్రహం నుంచి ప్రతిరోజూ కొంత బంగారు ఒలవడం, డబ్బు చేసుకొని గురువుగారికి మంచి భోజనం పెట్టాడు శిష్యుడు. ఆవిధంగా పది రోజులు కూడా మంచి భోజనం పెట్టాడు. తర్వాత ఒకరోజు గురువు శిష్యుని పిలిచి, నేను పేదవాన్ని అన్నావు, మరి ఎక్కడి నుంచి నాకు రోజు మంచి భోజనం పెడుతున్నావని అడిగితే, నీకు నాకు ఆ దేవుడే దిక్కని విగ్రహాన్ని చూపించాడు. ఆ విగ్రహానికి వున్న బంగారమంతా ఒలవడం జరిగింది. కాబట్టి ఎండోమెంట్స్ డిపార్ట్‌మెంట్ అంత దుర్మార్గంగా వుంది . యాదగిరిగుట్టను చూస్తే, దానికి వచ్చే ఆదాయం ఎంతో, ఖర్చు కూడా అంతే. ఆ ఖర్చు ఎవరికోసం? ఆదాయం వస్తోంది కాని ఎందుకు అంత ఖర్చు అవుతోంది? అక్కడ అక్కర్లేనివి చేస్తున్నారు. నష్టం వచ్చేలా చేస్తున్నారు , దాని గురించి లెటర్స్ కూడా వ్రాస్తున్నారు. అక్కడ టెంపుల్‌కు ఒక ఇ.ఇ.వున్నారు, ఆ మహారాజు అక్కడే ఎపాయింట్ అయ్యారు, మరి అక్కడే రిటైర్ అవుతారేమో, ఆయనది అదే ఊరు. ఎండోమెంట్స్ కమిషనర్‌గారికి చెబితే, అలా జరిగిందా? నాకు తెలియదంటాడు. ఇక్కడ వున్న ఇ.ఇ. దేవాలయానికి ఒక పెద్ద '' మకిర'' లా తయారయ్యాడు. వేరుశనగ కాయ బయట చూడడానికి బాగానే వుంటుంది, కాని లోపల అంతా మకిర తినేసి వుంటుంది . ఆవిధంగా మకిరలా తయారయ్యాడు ఇ.ఇ. దీనిగురించి చెప్పినా చర్యలు తీసుకోలేదు. చిన్నచిన్న దేవాలయాల మీద మన పెత్తనం దేనికండీ? ఏమూలలో వున్న, సందులో వున్న గుడికి సంబంధించి అక్కడికి మన ప్రతినిధులను, ఫాలోయర్స్‌ను పంపిస్తాం . వాళ్లు చేసేదేమిటి అక్కడ? వచ్చిన కాడికి గిల్లుకుతినడమే వాళ్లు చేసే పని . ఎవరికున్న వ్యక్తిగత భావాల్తో దేవుళ్లను మొక్కుతారు, పూజలు చేస్తారు, అటువంటపుడు దానిమీద మీ పెత్తనం ఏమిటి? ఆవిధంగా వుండడం వల్ల నష్టం జరుగుతోంది . మేము సింహాచలం వెళ్లాం . సింహాచలం ఇ.ఇ.చాలా ఎఫిక్టివ్‌గా పని చేస్తున్నారు. దేవాలయాల్లో నామినల్ రేట్లును పెడుతున్నారు. వేములవాడలో స్టాఫ్ తక్కువగా వుంది, ఖర్చు కూడా తక్కువగా వుంది, కాని ఆదాయం ఎక్కువగా వుంది, అందుకనే మిగులుతోందని చెబుతున్నారు. అసలు ఖర్చు లేదు, దుర్వినియోగం జరుగుతోంది . తెలిసి చేస్తున్నారో తెలియక చేస్తున్నారో మనకు తెలియదు. అయితే మన ఇంట్లో తయారయ్యే లడ్డుకు ఎంత ఖర్చు అవుతుంది,

బయట తయారయ్యే లడ్డుకు ఎంత ఖర్చు అవుతుందనే విషయం మనకు తెలియదా? అలాగే మన ఇంట్లో తయారయ్యే పులిహోరకు ఎంత ఖర్చు అవుతుంది, బయట తయారయ్యే పులిహోరకు ఎంత ఖర్చు అవుతుందో మనకు తెలియదా? నిజంగా దేవుని ప్రేమ ఉంటే ఫర్వాలేదు. కాని అక్కడికి వచ్చిన వారికి ఆవిధంగా ఉండడం లేదు. ఆ ప్రసాదం ఎపుడు దొరుకుతుందా, ఎపుడు తీసుకొని పోదామా అనే ఆలోచనలో వుంటారు. దయచేసి దాన్ని రెక్టిఫై చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్ .ఇంద్రసేనారెడ్డి:- అధ్యక్షా, నర్సింహయ్యగారిని ఒకటి అడగదలుచుకున్నాను. అక్కడకి వచ్చే వాళ్లంతా ప్రసాదం గురించే ఆలోచించే వాళ్లని ఆయన అంటున్నారు . ఉద్యోగస్తుల విషయంలో ఆవిధంగా అంటే సరేగాని, దేవుని దగ్గరకు వచ్చే భక్తులు భక్తికోసం గాకుండా ప్రసాదం ఎపుడు తీసుకుని పోదామా అని ఆలోచిస్తారని ఆయన అన్నారు, దాన్ని సరిచేసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య:- ఇంద్రసేనారెడ్డిగారు చెప్పిన విషయం వాస్తవం . నా కంటెన్షన్ ఏమంటే భక్తి అంతా వచ్చే డబ్బు మీద, వచ్చే డబ్బు వారికి ఆదాయం, ప్రసాదం లాంటిది మేనేజ్మెంట్ వారికి. కావున దయచేసి దాన్ని సరిచేసి భక్తులకు సేవ చేసే ఆలోచన చేయాలి.అందుకే అంటారు,గ్రామాల్లో పూజార్ల గురించి, తప్పులు చేసే వారి గురించి మాట్లాడుతూ, వీరికి దేవుని మీద కంటె ప్రసాదం మీదే ఎక్కువ ఆసక్తి అని అంటుంటారు.
సా. 5.40

అందుకోసం చెప్పాను తప్ప , భక్తుల విశ్వాసంతో వస్తున్నారు. తప్పు ఏమిటి? వారి విశ్వాసం వారిది. ఈ విశ్వాసాలను పరిగణనలోకి తీసుకోకుండా ఉండటం వల్ల సర్కారుకు ఆదాయం రాకుండా చేయడం బాగలేదని అన్నాను. మిగిలిన సభ్యులు చెప్పిన పద్ధతులలో అనేక రకాలుగా ఉంది. తప్పుడు పద్ధతులలో ఇర్రెగ్యులారిటీస్ ఉన్నాయి. వాటిని రెక్టిఫై చేస్తే కోట్లాది రూపాయలు వస్తాయి. ఇంద్రసేనారెడ్డిగారు, అందరం చెప్పాము. మనం డిస్కషన్ చేసే దానిలో పెద్ద అవినీతి ఉంది. దీనిని అరికట్టగలిగితే ప్రజలను రక్షించగలుగుతాము. కాని మనం భక్షించకపోయినా, మనం అంగీకారం అనుకునే విధంగా బ్యూరోక్రసీనో, వేరెవరో భక్షిస్తారు. దీని విషయంలో చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

SRI ASADUDDIN OWAISI: Sir, I thank you for giving me this opportunity. I start with Commercial Tax. I want to know from the Hon'ble Minister. How many types of commercial taxes are there in the State? As far as I know, there are nine types of taxes. They are AP General Sales Tax, Central Sales Tax, Entertainment Tax, Luxury Tax, Professional Tax, AP Entry of goods into local area Tax, Horse-racing and Betting Tax, VAT and G Form. Commercial tax is the highest source of revenue in the State. I request through you that the Government may kindly simplify all these taxes. Let us have an uniform tax. Because, these nine taxes lay a huge burden not only on dealers but also on common-man. The target given to the Department for 2000-01 is Rs.7500 crores as against the achievement of Rs.5168 crores during 1999-2000. 90 per cent tax comes from top 20 assessees and only 10 per cent comes from small dealers who consist of 80 per cent.

Sir, AA9 scheme was introduced for smaller assessees having less than Rs.15 lakhs turnover and whose contribution to the total revenue is only 3 per cent. This was introduced with good faith by the Government. Under this scheme if a dealer files AA9 return, his assessment is deemed to have been completed and he gets acknowledgment. This was to save the small dealers from harassment of

the commercial tax officials and also to a large extent to free the officers from small dealers and concentrate on bigger assessees. But unfortunately the officers of the department who are responsible to implement the scheme are ensuring that the scheme fails with their own ulterior motives. First of all they are not receiving AA9 returns and not issuing acknowledgements unless dealers give them some bribe. They are harassing dealers who have filed their returns. They are not taking action against those dealers who have not yet filed. The small dealers who have filed their returns are put to dis-advantageous position. If AA9 scheme is implemented honestly, the officers at the rank of DCTO and ACTO who are running after small dealers whose contribution to the revenue is only 3 per cent will be free from this unproductive harassment and they can concentrate on more number of big dealers. My suggestion to the Hon'ble Minister through you is that the dealers may be allowed to file their AA9 returns not only before ACTO or DCTO, but before CTO, Asst. Commissioner or Deputy Commissioner of the area and even if it is feasible by registered post with the acknowledgement due and it should be deemed to have been accepted. Secondly, the officers should first take action against the dealers who had not filed their returns and then the dealers who had filed. Further, my request through you to the Hon'ble Minister is that this scheme should be extended to the dealers whose turn-over is upto Rs.50.,00 lakhs, so that more dealers can come forward and we can generate more revenue for the State. One more suggestion is that there are small restaurents and hotels whose turn-over is only Rs.2.00 lakhs or more and they have to pay 8 per cent tax. I hope that the Government examine this proposal. Let the turn-over be increased from Rs. 2.00 lakhs to Rs. 5.00 lakhs so that we will have two fold increase. Once it is increased to Rs.5.00 lakhs , they also come forward to pay at the rate of 8 per cent sales tax and automatically the dealer has to pay income tax also. This proposal should be looked into.

సా. 5-50

Regarding arrears collection. There is a huge amount of old arrears and most of the arrears are non-collectable. The reason for accumulation of arrears is because it has not been collected by the concerned officers. I want to know from the Hon'ble Minister why it is difficult to collect arrears now. Action should be taken against the officers who were responsible during the period it was not collected in each division or in each zone. Secondly if AA9 scheme is properly implemented, we will have more finances at our disposal. I request the Hon'ble Minister to look into this aspect and collect arrears.

The tax incentive given to the industrial units has proved to be counter-productive. In fact, it is encouraging to make the industrial unit become sick. Most of the arrears are due to deferment of taxes. My suggestion to the Government is instead of allowing deferment of tax to the new industries, let there be a total or partial tax holiday or tax exemption for a fixed initial period as is done in small scale units. By this way, these industries remain as industries functioning and they don't become sick and at the same time the beneficiaries do not abuse or misuse the tax availment.

Regarding Computerisation. I want to know from the Hon'ble Minister whether the computerisation had totally failed inspite of crores of rupees being spent. The Commercial Tax Department had made a humble beginning. It did not become successful initially also. A programme called 'Compact 96' was prepared by the officers of the Commercial Taxes Department and was functioning very well. But they decided to have another software. Rs.60.00 lakhs was given to Ram Infotec. This particular software system is not at all working properly. I request the Hon'ble Minister to kindly order an enquiry immediately into the order which was given to Ram Infotec. Not a single State-wide report is prepared on it. That cannot give a state-wide or commodity-wise or tax receipt or any information. I stand corrected if the Hon'ble Minister can show me a tax receipt. Rs.60.00 lakhs of amount has gone down the drain. This Ram Infotec has mis-used this money. The Government should appoint a high level enquiry with the persons knowing about hard-ware and software.

Regarding Horse-racing and Betting tax. The contribution by horse-racing and betting tax to the State Revenue was only Rs.13.00 crores. Numerous lives are being destroyed by this horse-racing and betting. I request the Hon'ble Minister as also the Government to examine whether there is any benefit to the society at large. At one time we had banned liquor though it was fetching huge revenue. This horse-racing and betting tax is generating only Rs.13.00 crores to the State Exchequer and hundreds of lives are being destroyed.

Regarding administration of the Department. Commercial tax has become milking cow to the Government. It is not paying proper attention to the infrastructure. They don't have proper vehicles. For whatever vehicles they have, there is no money for diesel or petrol. I want to give some specific example to the Hon'ble Minister. More than 2680 kgs. of old files were sold at Padmarao Nagar office for want of sufficient number of almirahs. There are many vacancies lying vacant and they are not being filled up. Regarding issuing of C forms and G forms, hundred leaves of C form cost only Rs.107.00. To get 100 forms the dealer has to pay Rs.500.00 instead of Rs.107.00. The Hon'ble Minister can send anybody in plain clothes and can get it verified. Further, whenever goods are coming from outside the State, or going outside the State, advance is being taken from the lorries and for this the officers are saying that they have been given targets and therefore they have to fulfil their targets.

Having regard to Sales Tax Registration Procedure. The rule 29 governs the registration procedure. I would like to know from the Hon'ble Minister what is the exact meaning of 'satisfaction of registering authority'. He asks for ration card, rental agreement etc. No norms are laid down. Registering authority is the ACTO. First of all he has no power to issue registration. That file goes to CTO. Again, there is exchange of money. Let the Government lay down the clear-cut rules. Nextly regarding offices. City has five divisions. At Nizam Sahi Road, Abids division is there. So also

Punjagutta division at Nizam Sahi Road. Let the offices of the Commercial Taxes Department exist in the same area. These are my suggestions and my views on Commercial Taxes Department.

Now, I come to Stamps and Registration. Stamp duty for sale deed is 8% and 6% on registration. Once again this is very important revenue yielding department for the State Government. I want to know from the Hon'ble Minister. Usually, on power of attorney no stamp registration is required. But in our State 6% stamp duty is imposed. People are going to the neighbouring State and getting the power of attorney done without any duty. For that he has to pay 6% in our State. I agree if a sale is going to materialise. When a person is going outside the country, why is there a need for imposing 6% stampt duty.

Regarding CAT scheme. I welcome it. But my suggestion to the Government is to go for networking if it computerises everything. If it goes for networking, middlemen and touts could be sent out completely. Secondly if it computerises everything, why should I go to a particular place. Let the Government establish these offices where I can go, and avail the facility. If a gift is made, there is a duty of 3%. Genuine charitable institutions are harassed. There are no clear-cut norms as to what are the charitable. It is left to the descrition of the Registrar and in many cases the Registrar does not exercise his authority in a very judicious way. There are apprehensions. I request the Government to look into this issue. Our stamp duty on registration is very high. It should be reduced.

Now, I come to Relief on account of Natural Calamities. I want to know from the Hon'ble Minister Sri Ashok Gajapathi Raju for whom I have great regards. He is an expert and an authority on Kaul and Shakdhar. At page 1 of the Demand it says that the State Government's share to Calamity Relief Fund is Rs.49.45 crores and the Government of India's share Rs.148.54 crores and the total comes to nearly Rs. 198.00 crores. On the last page it says that drought continued during first part of the year 2000-01 and as such Government has released a sum of Rs.21.366 crores till first August, 2000 towards drought relief and other measures. The 11th Finance Commission has given the State share of CRF of Rs.148.5 crores. It asked the Central Government to dis-continue the Natural Calamity Relief Fund which the Central Government accepted when they have tabled ATR in the Parliament. When a total comes to Rs.198.00 crores, the Government has already spent this year on drought nearly Rs.213.00 crores. I want to know from the Hon'ble Minister how he is going to bridge this gap. Secondly, two instalments in two quarters have been released to the State Government under CRF. Another two quarterly instalments are going to come. Recently we have had floods and heavy rainfall. The Note given by the Hon'ble Chief Minister in the august House says that damage was caused to the extent of Rs.770.00 crores. The State Government has requested the Central Government to immediately release Rs. 300.00 crores. Rs.20 crores is required for water supply. They have requested the Central Government for 30,000 houses to be constructed under IAY. Government of India has released Rs.100.00 crores under Ways and Means Advance which in other words is a over-

draft and that will be adjusted later on. How is Mr. Ashok Gajapathi Raju going to bridge this gap because he had already committed more than Rs.200.00 crores for drought. Our share under CRF is Rs.198.00 crores. The flood damage is Rs.770.00 crores. He has only received Rs.100.00 crores as Ways and Means Advance. He is expecting Rs.75.00 crores towards State Highway roads. A very difficult job he has to handle. I hope and pray that some relief will come to him.

Regarding Hyderabad I want to bring to the notice of the Hon'ble Minister. The MCH Commissioner Sri Manthy has gone on record and said that he would require Rs.90.00 crore. The MD of Hyderabad Metro Water Supply and Sewerage Board has also gone on record and said that he would require Rs.20.00 crores to rectify the faulty water lines. To rectify the faulty water lines viz., to ensure that sewerage lines are laid, a proposal has to be made, if not, he has gone on record and said, there will be heavy casualities. He used this term. Only a paltry sum of Rs.10.00 crores is released to Hyderabad. It is not at all sufficient. The Relief Camps have been closed. Every day in news papers it is coming that in Safilguda area,still more than 200 houses are under submergence. In Warsiguda area, not a single kg. of rice has been given. In my colleague's Constituency - in Sajjad's Constituency in Carvan still people are living in Relief Camps. I request the Hon'ble Minister to kindly pay special attention towards the needs of Hyderabad which is the Capital of the State and also to ensure that whatever MCH and HMWSSB require should also be given.

సా. 6.00

As respects Revenue and District Administration, I am raising a very old problem which I for the last six years,have been raising since Mr. Devender Goud was the Minister for Revenue. In my Constituency, there are areas called 'Fathima Nagar' and 'Farooq Nagar'. On 15th August, 1995 late Sri N.T. Rama Rao, the then Hon'ble Chief Minister of Andhra Pradesh distributed 700 pattas for the residents who are living in Fathima Nagar and Farooq Nagar. Then on 26th January, 1996 the programme called 'Prajala Vadhaku Palana' was started. Under this programme, 700 pattas were given near Quli Qutub Shah Stadium in Old City by the present Chief Minister at that time. More than 1400 pattas were given for the people in Fathima Nagar and Farooq Nagar. I have spent crores of rupees from MP funds in that area. I have sanctioned numerous works to MCH and Water Works for laying of roads and for laying of drianage lines. And out of the Blue in 1999 the Police Department has come over there claiming that this land belongs to survey No.266/1. They say in 1983 a GO was issued to this department giving them the area of 50 acres. Now they are claiming that land. Life has become miserable for more than 9,000 people who are residing in this area. There are police pickets for every two furlongs. Land Grabbers have sold this land to some pople. They are not denying that. The question is why was the Police Department sleeping all these years and why has the Revenue Department issued pattas when this land had already been given to the Police Department in 1983.

In the recent rainfall occurred on 24th and 25th August whatever small rooms or huts there have collapsed. When they were trying to re-build them, the police people are coming and stopping them. Many times I have taken Mr. Vijaya Rama Rao, the concerned Minister of Hyderabad and my good fried Sri Krishna Yadav the concerned Minister of Hyderabad and the Hon'ble Minister for Information Sri Siva Prasada Rao along with me. But nothing happened. In many DDRC meetings I have raised this issue. The Government had given pattas and these people have the right to live there and to construct their houses. I had seen the GO also. The GO says that the survey No. 266 is given to Police Department. Fine. But why the Police Department goes from survey No. 252 to survey No.266 claiming that this is the police land. At least people who are living in survey Nos. 252 to 265 should not be harassed by the police Department. I request the Hon'ble Minister to immediately call for this file and have a meeting with the Home Minister. I will also participate in that meeting. I request the Hon'ble Minister to kindly solve this problem immediately. These people have had the valid pattas and they should not be harassed by the Police personnel. Many times Janma Bhook took place and many works have been taken up in this area under Janma Bhoomi.

One more point I want to bring to the notice of the Hon'ble Minister. There is a lot of confusion within the Revenue Department and the Wakf Board. There were many hundreds of cases. The Revenue Department claims that this is Government property. The Wakf Board claims that this is Wakf Property. I request the Hon'ble Minister to have a meeting with the Wakf Board officials if not, both the Principal Secretaries of Land Revenue and Minority Welfare can sit down and exchange of records and views. Let us verify all the records. If this land belongs to the Government, the Government can protect it and if it is Wakf Board property, let it be remained with the Wakf Board without any interference.

I would like to give one small specific example. In Moosarambagh in front of TV Tower unnecessary controversy erupted about Moosarambagh Mosque. I am giving the Court judgment also. It has been proved by the Wakf Gazette that it is the Wakf Property in Survey No.6. The Government has appealed against that in 1979. The Judgment came in favour of Moosaram Mosque Committee. Once again they have gone to High Court in 1992. That was also struck down. The High Court has given directions clearly that this is Wakf property. Despite this, unnecessary controversy was created last month. The Revenue Department wanted to lay a road through a Graveyard by demolishing the graves. This is totally uncalled for. If the Revenue Department indulged in this sort of things, tomorrow there may be a breach of peace. I request the Hon'ble Minister to kindly call for the files of Moosarambagh and look into the same.

As actually pointed out by my Good friend from Karimnagar, whenever we go to the Collector Office, it is very difficult to get an appointment. Whenever we go, they say that the Janma Bhoomi meeting is going on and ask us to contact again. When we contact again, they say that the Collector

has meeting with the Nodal Officers and thereafter when we go again we will be told that MROs' meeting is going on. I request that specific time may be given to the MLAs to meet the Collector and concerned departmental Heads and also in CM's office viz., after 2 O' clock or 3 O' clock. We have so many works to attend to. If the Collectors are not accessible to the MLAs, then you can very well imagine how they are accessible to the common-man.

Lastly I request the Hon'ble Minister to kindly look into the allegations of corruption levelled against the MRO, Nampally. Kindly order an enquiry again. Unnecessary pressure is being brought on the Hon'ble Minister. Still enquiry is pending. Obviously cases were withdrawn. He is the most corrupt MRO the State has ever seen. He is openly challenging that nobody can touch him. I request the Hon'ble Minister to order an enquiry against him.

I thank you once again for giving me this opportunity.

శ్రీ శీతంశెట్టి వెంకటేశ్వర రావుః అధ్యక్షా, రెవెన్యూ, జిల్లా పరిపాలన, స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్స్, ప్రకృతి వైపరీత్యాలు, సర్వే, సాయిల్ కన్‌సర్వేషన్ వంటి వాటికి సంబంధించి ఈ డిమాండ్స్‌పైన మాట్లాడడానికి నాకు అవకాశం ఇచ్చినందుకు ముందుగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను. రెవెన్యూ పరిపాలన అనేది అత్యంత కీలకమైన శాఖ. రెవెన్యూ పరిపాలనలో ఈ ఆరు పద్దుల మీద సుమారు రు. 1,208 కోట్ల 31 లక్షల 61 వేల డిమాండ్‌ను ఓటింగ్‌కు పెట్టారు. గ్రామీణ స్థాయిలో కానీ ఇతర ప్రాంతాలలో కానీ ఈ పరిపాలన చాలా ముఖ్యమైనది. రెవెన్యూ అధికారులు సర్వే చేస్తేనే ఎక్కడయినా ఏదయినా చెల్లుతుంది. పుట్టినా రెవెన్యూ వారు సర్టిఫికేట్ ఇవ్వాలి. చనిపోయినా వారు సర్టిఫికేట్ ఇవ్వాలి. వారసత్వ ధృవ పత్రాలు కావాలన్నా, ఈ భూమి ఎవరిది అనే దానిలోనయినా సరే వారు ధృవీకరించాలి. ఈ భూమి నాది అనడానికి, రెవెన్యూ వారు పట్టాలు ఇవ్వాలి. పిల్లలు చదువుకోడానికి, తండ్రి ఇన్‌కం సర్టిఫికేట్ కావాలన్నా వారు ఇవ్వాలి. ప్రతి చిన్న విషయం నుంచి పెద్ద విషయం వరకూ రెవెన్యూ పరిపాలన చాలా ముఖ్యమైనది. అంతే కాక ఈ శాఖ వ్యవసాయ భూములు, ఇళ్ల స్థలాల పంపిణీ, భూసంస్కరణలు, పట్టణ భూగరిష్ట పరిమితి, భూమి రికార్డులు, గ్రామ పరిపాలనాధికారాలు, అసెట్స్, జాగీర్దారీల రద్దు, వంటి ఎన్నో విషయాలను చూస్తుంది. మన గౌరవ ముఖ్యమంత్రిగారు చరిత్రలోనే ఎక్కడా లేని విధంగా రెవెన్యూ సభలు ఏర్పాటు చేసి, గ్రామ గ్రామానికి వారి అధికారులను పంపి, వారికి గల రెవెన్యూ సమస్యలను, డబ్బు సమస్యలను అక్కడే పరిష్కరించాలని ఆదేశాలను జారీ చేశారు. రెండు సార్లు రెవెన్యూ సభలను నిర్వహించి, తద్వారా అనేక మంది లబ్ది పొందేట్లు చెయ్యడం జరిగింది.
సా. 6.10

1999లో రెవిన్యూ సదస్సు జరిగినప్పటి నివేదికలు కూడా వున్నాయి. కుల ధృవ పత్రాలు 94,651 జారీ చేశారు. ఇళ్ల స్థలాలు 3,25,185 జారీ చేయడం జరిగింది. గ్రామ రికార్డులను తనిఖీ చేసి అక్కడి సమస్యలను అక్కడే పరిష్కారం చేయడం కోసం 36,568 గ్రామ రికార్డులను తనిఖీ చేయడం జరిగింది. ఆ రకంగా ప్రజలకు న్యాయం చేయడం జరిగింది. వ్యవసాయ భూముల పట్టాలు 4299, ఇళ్ల స్థలాల క్రింద 36,100 పట్టాలు, ఇతరత్రా పట్టాలు 16324 యివ్వడం జరిగింది. ఈ రకంగా రెవిన్యూ సదస్సులు ప్రజలకు ఎంతో ఉపయోగపడ్డాయి. ఈ సదస్సులు తెలుగుదేశం పార్టీకి, ప్రభుత్వానికి ఎంతోమంచి పేరు తెచ్చి పెట్టాయని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. అంతే కాకుండా 18,686 ఎకరాల 16 సెంట్ల భూమిని యింకా పేద ప్రజలకు యివ్వడం కోసం సేకరించడం జరిగింది. షెడ్యూల్డ్ కులాల వారికి,షెడ్యూల్డ్ జాతుల వారికి , వెనుకబడిన వర్గాల వారికి , మైనారిటీలకు కేటాయించడం కోసం ప్రభుత్వం ఎంతో పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటోంది. షెడ్యూల్డ్ కులాల వారికి

సంబంధించి 2,67,085 మంది లబ్దిదారులకు యివ్వడం కోసం చర్యలు తీసుకుంటున్నారు. షెడ్యూల్డ్ తెగలకు సంబంధించి 1,14,888 మందికి, వెనుకబడిన తరగతుల వారికి సంబంధించి 4,30,736 మందికి, ఇతరులకు సంబంధించి 1,72,357 ంమందికి యివ్వడం కోసం కార్యక్రమం తీసుకుంటున్నారు. వీరంతా భూమిని పొంది లబ్ది పొంది భూమిని అనుభవిస్తున్నారని తెలియజేస్తున్నాను. అంతే కాకుండా భూసంస్కరణల క్రింద మనకు లభించిన భూమి 6,02,936 ఎకరాల 17 సెంట్స్ భూమి. దాన్ని 5,32,752 మంది లబ్దిదారులకు పంచడం జరిగింది. 30.12.99 వరకు కొంతమందికి, 1. 4.99 నుండి 31.1.2000 వరకు ఈ భూములను యివ్వడం జరిగిందని తెలియజేస్తున్నాను. ఇంత భారీ ఎత్తున గతంలో ఏ ప్రభుత్వం యివ్వలేదు. తెలుగుదేశం ప్రభుత్వమే చేసింది. ఈ ఘనత తెలుగుదేశం నాయకుడు చంద్రబాబు నాయుడు గారికే దక్కుతుందని సభాముఖంగా తెలియజేస్తున్నాను.

పట్టేదారు పాసు పుస్తకాలకు సంబంధించి , వాటిని జారీ చేయడం కోసం ఈ ప్రభుత్వం ఒక నిర్దిష్ట కార్యక్రమాన్ని పెట్టి , ఆ కార్యక్రమంలో భాగంగా పట్టేదారు పాసుపుస్తకాలను యివ్వడం మొదలుపెట్టింది. లక్ష్యం 1 కోటి 3 లక్షల 51 వేల 398 పట్టేదారు పాసుపుస్తకాలను యివ్వాలనేది. 98 లక్షల 35 వేల 518 పాస్ బుక్స్‌ను ఈనాటికి యివ్వడం జరిగిందని మీ ద్వారా తెలియజేస్తున్నాను. కొన్ని కారణాల వల్ల కొన్ని పాస్ బుక్స్ యివ్వలేదు. వాటిని త్వరగా యిప్పించేందుకు రెవిన్యూ శాఖామాత్యులు కృషి చేయాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. అంతే కాకుండా ముఖాసా ముఠాలను ఎవాల్వ్ చేశారు. ముఖాసా ముఠాలు మా కాన్‌స్టిట్యుయెన్సీలో వున్నాయి. వీటిని గతంలో రెవిన్యూ డిమాండ్‌లో పొందుపరచేవారు. కోర్టు కారణాల వల్ల కొంత ఆగాయి. తరువాత కోర్టు తీర్పు వచ్చింది. కోర్టు తీర్పు తరువాత సర్వే చేయించి పట్టాలు యివ్వాలని నిర్ణయించారు. కానీ నేటివరకు పట్టాలు యివ్వలేదు. ఊర్ల పేర్లు చెబుతాను, రెవిన్యూ మంత్రిగారు నోట్ చేసుకొని ఆ గ్రామస్థులకు పట్టాలు యివ్వాలని కోరుతున్నాను. ముఖాసా ముఠాలు వున్న గ్రామాలు, నెల్లిపూడి, పందిరిమామిడి, వాడపల్లి, ధరమడుగుల, మేరంగొంది గుడివలస మొదలైనవి . గుడివలసలో మొదటి నుండి బిసిలు చేస్తూ వుండగా మిగతా గ్రామాల్లో గిరిజనులు సాగుచేస్తున్నారు. కోర్టు పరిష్కారం జరిగినందున వారందరికీ పట్టాలు యివ్వవలసిందిగా కోరుతున్నాను. అంతే కాకుండా రెవిన్యూకి సంబంధించి క్రింది స్థాయిలో గ్రామాధికార్లు చాలా ముఖ్యం . వారి నిర్వహణ సక్రమంగా వుంటే ప్రభుత్వానికి ఆదాయం బాగా వచ్చే అవకాశం వుంటుంది. అడంగల్/ పహాణీ సక్రమంగా వ్రాస్తే ఆదాయం వచ్చే అవకాశం వుంది. గ్రామాధికారి పొలాలకు వెళ్లి ఏయే పంటలు వేశారో చూడకుండానే యింటి దగ్గర కూర్చొని వ్రాయడం అనేది సాధారణంగా జరుగుతూ వుంటుంది. పంటకు నీరు పెట్టే భూముల వల్ల ప్రభుత్వానికి ఆదాయం ఎక్కువగావస్తుంది. సాధారణంగా గత సంవత్సరం వ్రాసిందే ఈ సంవత్సరం కూడా వ్రాస్తారు. అలా కాకుండా గ్రామాధికారి స్వయంగా భూములకు వెళ్లి చూసి వ్రాసినట్లయితే ఎన్ని ఎకరాల భూమికి నీరు పెట్టారనేది కరెక్టుగా తెలుస్తుంది. అలా చేస్తే ఆదాయం పెరిగే అవకాశం వుంటుంది. చాల ప్రభుత్వ స్థలాలను ఇళ్ల స్థలాల క్రింద ఆక్రమించుకుంటూ వుంటారు. ఆక్రమణ భూములకు సంబంధించి " బి నమూనా ఫారం "పెట్టడం లేదు. సర్వే చేయడం లేదు . సర్వే చేస్తే సెక్షన్ 7 క్రింద ఆక్రమణదారుకు పన్ను వేసే అవకాశం వుంటుంది. ఆక్రమణదారు నుండి తిరిగి ప్రభుత్వం భూమిని తీసుకోవాలంటే సెక్షన్ 6 ద్వారా తీసుకోవచ్చు. సెక్షన్ 7 ద్వారా ఆక్రమణల మీద ఆదాయం వచ్చే అవకాశం వుంది. నీరు పెట్టే భూములకు సంబంధించి నీటితీరువా సక్రమంగా వేయవలసిన అవసరం వుంది. నీరు వాడుకోని భూములకు నీటి తీరువా వేస్తే రైతు మీద భారం పడుతుంది. నీటితీరువాను రు. 60నుండి రు. 200 కి రు. 40 నుండి రు. 150కి పెంచి వసూలు చేస్తున్నారు. సింగిల్ టైమ్ కట్టలేకపోతే పెనాల్టీ వేయడం వల్ల రైతు మీద అధిక భారం పడుతోంది. వారి మీద అధిక భారం పడకుండా చేయాలని కోరుతున్నాను. గ్రామ పంచాయతీలు వున్న చోట వాటికి రెవిన్యూ ఆస్థులను దఖలుపరిచే అవకాశం వుంటుంది. గవర్నమెంట్ అందుకు అనుగుణంగా జీవో కూడా యిచ్చింది. బంజరు భూములు కానీ, పోరంబోకు ఆస్థులు గాని, రహదారుల ఆస్థి గానీ వీటన్నింటికి సంబంధించి ఆ భూముల్లో ఫల వృక్షాలు వుంటే గ్రామ పంచాయతీలకు దఖలుపర్చవలసిందిగా ఉత్తర్వులు వున్నాయి. కానీ వాటిని యింప్లిమెంట్ చేయడం లేదు. దాన్ని యింప్లిమెంట్ చేస్తే గ్రామ పంచాయతీలు మంచి పరిస్థితిలో వుండే అవకాశం వుంటుంది. గ్రామ పంచాయతీలు ఆదాయం లేక కొట్టుమిట్టాడుతున్నాయి.

కొన్ని గ్రామ పంచాయతీలు కరెంట్ బల్బ్ వేసుకునే పరిస్థితిలో కూడా లేవు. ఈ రకంగా చేస్తే ఆదాయం వస్తుందనే విషయం సూచిస్తున్నాను. ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన చోట్ల 5-1 రెమిషన్ ఎకౌంట్ మెయిన్‌టెయిన్ చేయాలి. అతివృష్టి, అనావృష్టి వల్ల పంటలు దెబ్బతిన్నప్పుడు వారికి రెమిషన్ యిచ్చే అవకాశం వుంది. కానీ దాన్ని ఎక్కడా మెయిన్‌టెయిన్ చేయడం లేదనేది నగ్న సత్యం . రెమిషన్ ఎకౌంట్ మెయిన్‌టెయిన్ చేస్తే రైతులకు లాభదాయకంగా వుంటుందనేది నా సూచన. ఈ విధంగా చేయవలసిందిగా తమ ద్వారా మనవి చేస్తున్నాను. గ్రామాధికార్లు పొలాలకు వెళ్లి అడంగల్ వ్రాయవలసి వుంటుంది. గ్రామాధికారి వ్రాసిన దాన్ని బట్టి రెవిన్యూ యిన్‌స్పెక్టర్ 10 శాతం అయినా ఫీల్డ్ సర్వే చేయాలి. కానీ వారు ఫీల్డ్ సర్వే చేయకుండానే చేసినట్లుగా వ్రాస్తూ వుంటారు. నా కాన్‌స్టిట్యుయెన్సీలో ఒక గ్రామాధికారి 15 ఎకరాల భూమికి నీరు పెట్టినట్లు రికార్డు వ్రాశారు. ఆర్ఐ కూడా అదే వ్రాశారు. తహశీలుదారు కూడా అదే వ్రాశారు. రైతు మీద మొత్తం రు. 1500 భారం పడింది. వాస్తవంగా భూమి మీదకు వెళ్లి చూస్తే మెట్ట పంట వుంది. వరి పండించలేదు. అటువంటి ప్రమాదాలు కూడా వున్నాయి. గ్రామ పరిపాలనా వ్యవస్థ చక్కగా వుండే విధంగా చేసి పరిస్థితులను చక్కదిద్దవలసిందిగా కోరుతున్నాను.

సా. 6-20

స్టాంపు డ్యూటీ అంటే మనం రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి స్టాంప్ పేపర్ కొరకు కట్టే డబ్బు. రిజిస్ట్రేషన్ చేసుకొకపోతే న్యాయస్థానానికి కానీ ఎక్కడకు వెళ్లినా చెల్లదు కాబట్టి రిజిస్ట్రేషన్ ద్వారా బాగా ఆదాయం వస్తూ వుంటుంది. దాని వలన 1996-97వ సంవత్సరంలో 11.10 లక్షల మంది రిజిస్ట్రేషన్ చేసుకుంటే సుమారుగా రు.605.87 కోట్లు, 1997-98 వ సంవత్సరంలో 10.37 లక్షల మంది రిజిస్ట్రేషన్ చేసుకుంటే రు. 635.91 కోట్లు , 1998-99వ సంవత్సరంలో 13.74 మంది రిజిస్ట్రేషన్ చేసుకుంటే రు. 710. 03 కోట్లు , 1999-2000 సంవత్సరానికి 11. 41 మంది రిజిస్ట్రేషన్ చేసుకుంటే రు. 786 కోట్ల ఆదాయం వచ్చింది. ఇంకా ఈ రిజిస్ట్రేషన్ చట్టంలో బాగా ఆలోచించి కొంచెము సవరించినట్లయితే ఇంకా ఆదాయం వచ్చే దానికి అవకాశం వున్నది. రిజిస్ట్రేషన్ శాఖలో అడ్మినిస్ట్రేషన్ రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ అని కార్డ్ సిస్టాన్ని ఏర్పాటు చేశారు. దాని వలన త్వరితగతిన రిజిస్ట్రేషన్ చేసే అవకాశం వున్నది. ఆ విధంగా అందరికి అందుబాటులో రిజిస్ట్రేషన్ వుండాలి. రిజిస్ట్రేషన్ శాఖలో మాత్రం కొంత అవినీతి జరుగుతూ వున్నది. మామూళ్లు ఇవ్వకపోతే పనులు జరగవని వున్నందున దానిని ప్రక్షాళన చేయడం కోసం ఏదయినా నిఘా విభాగాన్ని రిజిస్ట్రేషన్ కార్యాలయం దగ్గర ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. అదే విధంగా ప్రకృతి మనకు 1956వ సంవత్సరం నుంచీ నేటి వరకు సంవత్సరాలు, సంవత్సరాలు ఎప్పుడుబడితే అప్పు దఫ, దఫాలుగా దెబ్బతీస్తున్నది. ఒక ప్రక్కన తుఫాను కానీ, ఉప్పెన కానీ, వరదలు కానీ, అతివృష్టి, అనావృష్టి , కరువు ఇలాంటి పరిస్థితులలో మన రాష్ట్రం కొట్టుమిట్టాడుతున్నది. దానిని కూడా సమర్థవంతంగా మన గౌరవ ముఖ్యమంత్రిగారు ఎదుర్కోవడం జరుగుతున్నది. నిన్న గాక మొన్న వచ్చిన వరద పరిస్థితులను పరిశీలించడానికి ముఖ్యమంత్రిగారు స్వయంగా ప్రతి వీధి, ప్రతి ప్రాంతం పర్యటన జరిపి ప్రజలను ఆదుకోవడం జరిగింది. ఎక్కడైతే నష్టపోయిన పల్లెలు వున్నాయో వాటన్నిటికి కూడా రు. 110 కోట్లు విడుదల చేసి సక్రమమైన రీతిలో ఆదుకోవడం జరిగింది. ఇదే విధంగా ఒరిస్సాలో తుఫాను వచ్చినప్పుడు అక్కడి గవర్నమెంట్ ఏమి నష్టం జరిగిందో చూసుకోకపోతే ఆంధ్రా నుంచి మన ముఖ్యమంత్రిగారు అక్కడి ప్రజలను ఆదుకోవడం కోసం సుమారు ఒక కోటి రూపాయల మేరకు సహాయం అందించినందులకు గౌరవ ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను. ఇక పోతే ఈ వరదలలో నష్టపోయిన వారికి కొంత సహాయం మన ప్రభుత్వం చేయవలసిన అవసరం వున్నది. ఎందుకంటే వరద వచ్చినప్పుడు ఇళ్లలోకి నీరు వెళ్లి ముఖ్యమైన డాక్యుమెంట్స్ కానీ, పట్టా సర్టిఫికేట్స్ కానీ, రేషన్‌కార్డులు కానీ, లైసన్సులు ఇలాంటివన్నీ వరదలలో కొట్టుకుని పోయిన వారికి డూప్లికేట్ ఇచ్చే సౌకర్యం కల్పించవలసిన అవసరం వున్నది. అలాగే వరద వచ్చినప్పుడు దెబ్బతిన్న గ్రామాలలో సహకార రుణాలను వాయిదా వేసి ఆ రుణాలపై వున్న వడ్డీని మాఫీ చేయండి. ప్రతి సంవత్సరం రైతు దెబ్బతింటూ వున్నాడు. కాబట్టి ఇది మాత్రం చాలా ముఖ్యమైన విషయం. 1986వ సంవత్సరంలో వరద వచ్చినప్పుడు రిలీఫ్ పాక్షికంగా దెబ్బతిన్న ఇంటికి రు. 500లు, పూర్తిగా దెబ్బతిన్న ఇంటికి రు. 1000లు ఇవ్వడం జరిగింది. ఈనాడు 2000 సంవత్సరంలో వున్నామంటే సుమారు 14 సంవత్సరాలు పూర్తి అయినా ఇంకా అదే రేటు ఇస్తున్నాము. దీనిని

పెంచవలసిన అవసరం వున్నది. పాక్షికంగా దెబ్బతిన్న ఇంటికి రు. 500ల నుంచి రు. 1000ల వరకు , పూర్తిగా దెబ్బతిన్న ఇంటికి రు. 1000ల నుంచి రు. 2000ల వరకు మానవతా దృక్పదంతో పెంచినట్లయితే వారికి ఉపయోగపడుతుంది. అలాగే వరద ప్రాంతాలలో ఫీజులు కట్టలేని విద్యార్థులకు ఫీజులలో రాయతీలు ఇవ్వవలసినదిగా కోరుతున్నాను.

వాణిజ్య పన్నుల శాఖలో చాలా వరకు ఆదాయం వస్తున్న విషయాన్ని నేను కాదనడం లేదు కానీ ఇది ఇంకా పకడ్బందీగా పని చేయవలసిన అవసరం వున్నది. ఎందుచేతనంటే 1-4-99 నాటికి రు 1,27,799.18 లక్షలు బాకీ వుంటే వారు రు. 5019.08 లక్షలు మాత్రమే వసూలు చేశారు. ఇది పేజ్ నెం.7 లో వున్నది. ఇంకా రు. 1,22,780.10 లక్షల మొత్తాన్ని వసూలు చేయాలని వారు నిర్ణయించుకున్నారు. ఇది కూడా త్వరితగతిన వసూలు చేసి రాష్ట్ర ఆదాయాన్ని పెంచాలని మనవిచేస్తున్నాను. చెక్ పోస్టుల దగ్గర సరైన విధంగా ప్రతి వాహనాన్ని తనిఖీ చేసి సక్రమంగా వసూలు చేసినట్లయితే ఇంకా ఆదాయం పెరుగుతుంది. ఆ చెక్ పోస్టుల దగ్గర తనిఖీ సక్రమంగా జరగని రకారణంగా ఆదాయం పెరగడం లేదు.

దేవాదాయ, ధర్మాదాయ శాఖలో దేవాలయాలకు ఈ రాష్ట్రంలో సుమారు 3,72,714 ఎకరాల 14 సెంట్లు మంచి భూములు వున్నాయి. ఇందులో పనికి వచ్చే భూములు ఎక్కువగా వున్నాయి. మాగాణి భూమి రాష్ట్రం మొత్తం మీద 82,971 ఎకరాల 30 సెంట్లు, మెట్ట 2,46,192.35సెంట్లు, పండ్ల తోటలు 4,638 ఎకరాల 26 సెంట్లు, అడవులు 19,890.73 ఎకరాలు. ఇతర స్థలాలు 19,022.44 సెంట్లు. ఈ భూముల వలన వచ్చే మొత్తం ఆదాయం 1:1000 అనుకుంటాను. అతి తక్కువ ఆదాయం వస్తుంది. కనీసం బయట రు. 1000, రు. 2000లు ఎకరానికి కౌలు వుంటే ఈ డిపార్ట్‌మెంట్‌లో మాత్రం రు. 10, రు. 50, రు. 100 లు వుంటుంది. ఎలాగు దేవాలయ భూములు చాలా వరకు అన్యాక్రాంతమైపోయి చాలా మంది చేతులలో మిగిలిపోయాయి. గౌరవనీయులైన మంత్రిగారు ఇచ్చిన పుస్తకంలోనివే నేను చెబుతున్నాను. ఈ భూములను చాలా కేసులలో ఎక్కువ భాగం వ్యక్తులకు కౌలుకు ఇవ్వడం జరిగింది. కౌలుదారీ చట్ట నిబంధన క్రింద ఎవరు కౌలులో కొనసాగుతున్నారో ఆ కౌలుదారులు చెల్లించే కౌలు నామమాత్రంగా వుంటున్నది కాబట్టి వివిధ ధర్మాదాయ సంస్థలకు చెందిన భూములను కౌలుదారీ చట్ట పరిధి నుంచి తొలగిస్తే తప్ప ఈ సంస్థకు లాభం రాదని గౌరవనీయులైన మంత్రిగారికి సెలవిస్తున్నాను. అందుచేత వీటిని తప్పకుండా సరిచేసి ఆదాయాన్ని పెంచడానికి చర్యలు తీసుకోవాలి. అంతేగాకుండా దేవాదాయ కమిటీలు వేసేటప్పుడు జాగ్రత్తగా ఆచీ, తూచీ వేయవలసిన అవసరం వున్నది. అలాగే డిబ్బీలు ఓపెన్ చేసేటప్పుడు ఇ.ఓ.గారు సి.ఐ.ని దగ్గర పెట్టుకుని ఓపెన్ చేస్తారు కానీ అందులో వున్న సొమ్మంతా ఖజానాకు జమ కావడం లేదు. ఇది ఎందుకు చెబుతున్నానంటే నేను ఒకసారి ఇ.ఓ.గారిని 'ఏమిటండీ ఇ.ఓ.గారు వచ్చిన సొమ్మును మొత్తం జమ చేయడం లేదు, కొంత మిస్ అప్రోప్రియేషన్ అవుతున్నదంటే అయ్యా, అమ్మవారు దేవత, ఆమె తల్లిలాంటిది, మనం పిల్లలలాంటి వాళ్లం, తల్లి సొమ్ము మనం తినకపోతే ఎవరు తింటారని ' చెప్పారు. 'పేద ప్రజలే దేవుళ్లు, సమాజమే ఒక దేవాలయం ' అని కీర్తిశేషులు పూజ్యులు, పెద్దలు ఎన్.టి.రామారావుగారు అన్నారు.అందుచేత ఆ డబ్బు అలా దుర్వినియోగం గాకుండా పేదలకు ఖర్చు పెట్టండి. నిత్య అన్నదానం చేయండి. తిరుమలలో, అన్నవరంలో నిత్య అన్నదానం చేస్తున్నారు. పేదరిక నిర్మూలనకు గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రయత్నం చేస్తున్నారు కాబట్టి ఆ డబ్బు పేదలకు ఖర్చు పెట్టడానికి సహకరించాలి.ఇది చేస్తే మంచి పేరు వస్తుంది. ఇది గాకుండా మా నియోజక వర్గంలో 13వ శతాబ్దపు చోళుల కాలం నాటి దేవాలయం వున్నది. ద్వాళబందుల చంద్రయ్య, గరిమెల మంగన్న మొదలగువారు ఆ నాడు ఉద్యమస్ఫూర్తి చేయడం జరిగింది. మల్లికార్జునస్వామి దేవాలయానికి నేను దర్శనానికి వెడితే డబ్బు కట్టమన్నారు. సంవత్సరం అయినా లక్ష రూపాయలు డిపార్ట్‌మెంట్ ఇంకా రిలీజ్ చేయలేదు కాబట్టి ఎక్కడయితే ఇలాంటి దేవాలయ సంస్థలు వున్నాయో వాటికి రిలీజ్‌చేయవలసిన అవసరం వున్నది. అలాగే తిరుమల, తిరుపతి దేవస్థానం మంచి కానీ, ఇతర దేవాలయాల నుంచగి కానీ డబ్బులు విడుదల చేసి ప్రతి గ్రామంలోని ప్రతి హౌసింగ్ కాలనీలో కూడా శివాలయాలు, రామాలయాలు కట్టే దానికి ప్రభుత్వపరంగా సహకరించాలని కోరుతున్నాను. అలాగే ఏజెన్సీ ప్రాంతాల్లో కానీ, పేదరికం వున్న ప్రాంతాలలో కానీ కొన్ని మినహాయింపులు

ఇవ్వాలి. ఎకరం భూమి కావాలి అంటే రు. 50,000లో, రు. 1,00,000 డిపాజిట్ చేయాలనే నిబంధనలు పెట్టవద్దని మనవిచేస్తున్నాను.
సా. 6 .30.

ప్రతిడివిజన్ హెడ్ క్వార్టర్‌లో కళ్యాణమండపము కట్టాలని మనవి చేస్తున్నాను . ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు హృదయపూర్వక నమస్కారములు తెలియచేస్తూ సెలవుతీసుకుంటున్నాను .

శ్రీ కాగిత వెంకట్రావు :- అధ్యక్షా, రాష్ట్రానికి ఆదాయం సమకూర్చేది కమ్మర్షియల్ డిపార్టుమెంటు. ఇప్పుడున్న దానికన్నా వెయ్యి కోట్లు అదనంగా రాబట్టాలనే ఉద్దేశ్యంతో ముందుకు వెళ్తున్నాము . అయితే నేను రెండు సూచనలు చేస్తున్నాను . ఏ వస్తువు కొన్నా కూడా బిల్లులు ఇవ్వడం లేదు . హైదరాబాదు నుంచి చీపురుపల్లి వరకు -- మండల కేంద్రం నుంచి కార్పొరేషన్ వరకు ఏ షాపులో తీసుకున్నా కూడా ప్రతి వస్తువుకు సక్రమంగా బిల్లు తీసుకోవాల్సి వస్తే ఆదాయం పెరిగే అవకాశం వుంది జనరల్‌గా బిల్లు అడిగితే దీనికి టాక్సు వుంటుంది అంటారు . అమ్మకం రేటులోనే టాక్సు వుంది అవి చాలావరకు తెలియదు . ఇది కూడా కంట్రోలు చేయాలి . గౌరవసభ్యులు చెప్పినట్లుగా, చెక్‌పోస్టులను పూర్తిస్థాయిలో కట్టుదిట్టంగా ఏర్పాటు చేస్తే తప్పనిసరిగా ఆదాయం పెరుగుతుంది . అవి మొక్కుబడిగా కాకుండా, కట్టుదిట్టంచేయాలి . ఒక విషయం గమనించాలి . మన రాష్ట్రంలో కార్లు, లారీలు, బస్సులు, ట్రాక్టర్లు , మోటార్లు కు సంబంధించిన విడి భాగాలు దగ్గర నుండి వైహికిల్స్ వరకు ఇతర రాష్ట్రాల నుండి మన రాష్ట్రానికి టాక్సు తక్కువ వుండడం వల్ల ఇక్కడికి తెస్తున్నారు . విచిత్రం ఏమిటంటె, రాష్ట్రానికి అయినాసరె సరిహద్దు రాష్ట్రం వుంటుంది . మన రాష్ట్రానికి మధ్య ఒక రాష్ట్రం వుంది . యానాం నుంచి లారీలు, తీసుకుంటె రు . 5 . 40 లక్షలు వుంటుంది, మన రాష్ట్రంలో తీసుకుంటె, రు . 7 లక్షలు వుంటుంది . సేల్సుటాక్సు ఒక పద్ధతిలో లేనందువల్ల వెహికిల్స్ మీద కొన్ని వందల కోట్లు మనం పోగొట్టుకుంటున్నాం . ఇతర రాష్ట్రాలలో కొనుక్కోవచ్చు -- గోవాలో కొనుక్కోవచ్చు . లేదా యానాం, పాండిచ్చేరిలో కొనుక్కోవచ్చు . కాని, మన రాష్ట్రానికి వచ్చినపుడు తప్పకుండా రిజిష్ట్రేషన్ చేసేటప్పుడు ఈ టాక్సు పూర్తిగా కట్టాల్సిందేనని నిర్బంధం చేయాలి . లేకపోతే ప్రసంవత్సరం కొన్ని వందలకోట్ల రూపాయలు మనకు తక్కువ వస్తుంది . ఇతర రాష్ట్రాలలో మన రాష్ట్రం కంటె తక్కువ టాక్సు వుంది . ఎక్కడ తక్కువ వుంటె అక్కడ కొనుక్కొంటారు . ఇతర రాష్ట్రాలకు వెళ్లి కొనుక్కోనవసరం లేదు . వారి డీలర్లు ఇక్కడ. వుంటారు . ఇక్కడి డీలర్లు అక్కడ డెలివరి ఇస్తున్నారు . ఇది కూడా అరికట్టాలి . దీనివల్ల వందలకోట్లు ఆదాయం వస్తుంది . బట్టలు విడిగా వుంటె, పన్ను లేదు . విపరీతంగా రెడిమేడ్ షాప్పు వున్నాయి . చిన్న పిల్లల నుంచి పెద్దవారికి సంబంధించి వున్నాయి . ఒక్కదానికి కుడా బిల్లులు ఇవ్వరు . దీనిమీద కూడా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి . ఈ రాష్ట్రానికి ఆదాయాన్ని పెంచాలి . మీకు తెలుసు . మీ నియోజకవర్గంలో కూడా విపరీతమైన జీడిపప్పు ఎక్సుపోర్టర్స్ వున్నారు . ఈ జీడిపప్పు విషయంలో కూడా ఒక విచిత్రం ఏమిటంటె, ఎవరి దగ్గర ఎన్ని వందల,వేల బస్తాల స్టాకు వుందో తెలియదు . లేని రైతుల పేరు మీద కూడా వ్యాపారం చేస్తున్నారు . రైతులు కొట్టుపెడితే టాక్సులేదు . ఆ రైతు పేరుమీద పెడతారు . పట్టాదారు పాసుబుక్‌లో ఎన్ని ఎకరాలు జీడిమామిడి తోటలు వున్నాయో ఎన్ని బస్తాలు పండుతున్నాయో అని పరిశీలించడం లేదు . దయచేసి, రైతులపేరు మీద ఎక్సుపోర్టు చేస్తున్నారో వారి పేరు మీద దాచిపెడుతున్నారు . రైతుల పేర్లమీద తరలిస్తున్నారు . అందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి . ఈ బిల్లులను మన ప్రింటింగు ప్రెస్‌లో ప్రింటు చేస్తున్నామన్నారు . కాబట్టి ఈ బిల్లులో కూడా ప్రైవేటు కంపెనీలు దొంగ బిల్లులు ప్రింటుచేయకుండా చూడాలి . దానిపై కమ్మర్షియల్ డిపార్టుమెంటు ముద్రలు వేస్తుంటారు – సంతకాలు పెడుతుంటారు . దయచేసి దానిని అరికట్టాలని మనివిచేస్తున్నాను . ఎందుకంటె, రాష్ట్రానికి ఆదాయాన్ని సమకూర్చేది – కుబేర సంస్థ లాంటి కమ్మర్షియల్ టాక్సు డిపార్టుమెంటు

ఒక్కటే .      ఆశాజనకంగా వుంది . ఎట్టిపరిస్థితుల్లో అయినా, దీనిని కట్టుదిట్టం చేసి, వెయ్యి కోట్లు – ఇప్పుడున్న దానికన్నా రు . 4 వేల కోట్ల రూపాయలు దాకా ఆదాయాన్ని పెంచాలి అని నేను అనుకుంటున్నాను . అదే కాకుండా, దేవాలయాల మీద రెండు విషయాలు చెపుతాను . మీకు తెలుసు – మొన్ననే అసెంబ్లి నుంచి హౌసు కమిటి వేశాము . హౌసు కమిటి కూడా రెండు సంవత్సరాలు తిరిగింది . సబ్‌కమిటి మంత్రులతో – అధికారులతో వేశారు . సింహాచలం దేవస్థానం గురించి ఒక మంచి నిర్ణయం తీసుకున్నారు . మంచిదే . కాని, 11 వేల ఎకరాలు కూడా ఎంతో ఆక్రమణ జరిగింది . సింహాచలం దేవాలయానికి ఎంతో ఆదాయం పోయింది . ఎన్నో వందలకోట్ల రూపాయలు పోయాయి . ఒకసారి ఆలోచించండి? ఈ రాష్ట్రంలో వున్న దేవాలయాల భూములు, తోటలు, స్థలాలు అన్నిటికి కూడా, సింహాచలం దేవస్థానంలో తీసుకున్న నిర్ణయంలగా తీసుకోవాలి . వాటిలో పేద కౌలుదారుల దగ్గర నుండి ఆక్రమణ దారులవరకు అన్నిటబికి అదేరకంగా చట్టాన్ని వర్తింపచేస్తే తప్పనిసరిగా కొన్ని వందల వేల కోట్లు ఆదాయం వస్తుందని మీద్వారా మంత్రిగారికి మనవిచేస్తున్నాను . ఇంకొక విచిత్రము ఏమిటంటె, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ గురించి చెప్పాలి . మన రాష్ట్రంలో వున్న మొత్తం దేవాలయాలు 33866 వున్నాయి . దీనికి ఎ . గ్రేడ్, బి . గ్రేడ్ సి .గ్రేడ్ అని వున్నాయి . దీంట్లో ఎ . గ్రేడుకింద 179, బి .గ్రేడ్ కింద 186, సి . గ్రేడ్ కింద 286 మొత్తం 651 మాత్రమే ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్సు ఉన్నారు . సుమారు 34 వేల దేవాలయాలకు 600 మంది మాత్రమే వున్నారు . దాంట్లో 135 పోస్టులు ఖాళీగా వున్నాయి . అంటే సుమారు 62 దేవాలయాలకు ఒక ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వున్నాడు . ఒక ఆఫీసరు అన్ని చోట్ల తిరుగగలడా? ఎట్టి పరిస్థితుల్లోనూ, ఏరకంగా అభివృద్ధి చేస్తారు -- ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్‌ను పెంచుతారా? దేవాలయాల ఆదాయం పోకుండా సరైన చర్యలు తీసుకోవాలని మనవచేస్తున్నాను . చివరగా , పేజి 7 లో 1994 – 95లో రు 4 కోట్ల 21 లక్షల చిల్లర ఆదాయం వచ్చింది . 1995-96లో 5 కోట్ల 34 లక్షలు ఆదాయం అయితే ఖర్చు 5 కోట్ల 49 లక్షల ఖర్చు వుంది . 1997-98లో , 8 కోట్ల 9 లక్షలు ఆదాయం వుంటె – ఖర్చు 10 కోట్ల 8 లక్షలు, 1998 –1999లో 8 కోట్లు ఆదాయం వుంటె, ఖర్చు 10 కోట్లు, వుంది . 1999లో 14 కోట్లు ఆదాయం అయితే, 10 ఖర్చు వుంది . మిగిలిన నాలుగు కోట్లు ఏమి చేస్తున్నారని అడుగుతున్నాను . ఈ నాలుగుకోట్లు మీరు ఎక్కడ జమచేస్తున్నారు . దేవాలయాల అభివృద్ధికి ఉపయోగిస్తున్నారా? నేను ఒకటి మనవిచేస్తున్నాను .

సా.6.40

ఆదాయం నుంచి 15 శాతం ఖర్చుపెట్టి మిగిలిన డబ్బుని దేవాదాయ శాఖ ద్వారా పాడైపోయిన, శిధిలావస్థలో ఉన్న ఆదరణ లేని దేవాలయాలకు ఖర్చు పెట్టి పునరిద్ధరించవలసిందిగా నేను మనవిచేస్తున్నాను. రెవెన్యూ గ్రామాలు వేరు, పంచాయితీ గ్రామాలు వేరుగా ఉండడంవల్ల కొంత డిస్‌ప్యూట్ మొదలవుతుంది. రెవెన్యూ గ్రామాలను, పంచాయితీ పరిధిని ఒకటి చేస్తే ఇబ్బందులు లేకుండా ఉంటాయి. ఉదాహరణకు ఒకటి చెబుతున్నాను. చీపురుపల్లి రైలేస్టేషన్, బస్ స్టాండ్ అన్నీ కూడా చీపురుపల్లి పేరు మీద ఉన్నాయి. కాని గ్రామం సుమిత్రాపురం పేరు మీద ఉన్నది. వాళ్లు అందరూ ఇది మాది ఈ పేర్లు అన్నీ మార్చాలని ఈ మధ్య పేపర్లో కూడా వచ్చింది. పోలీస్ స్టేషన్, రైల్వే స్టేషన్‌ను మాత్రం రెవెన్యూ గ్రామంలో ఉంది . రెండు పరిధిలను ఒకటి చేస్తే బాగుంటుందని నేను మనవి చేసుకొంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జె. రత్నాకరరావు: అధ్యక్షా, శ్రీ పి.వి .నరసింహారావు, రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ల్యాండ్ సీలింగ్ ప్రవేశపెట్టడం జరిగింది. ల్యాండ్ సీలింగ్‌కు సంబంధించిన కేసులు ఎన్నో కోర్టుల్లో ఉన్నాయి. ల్యాండ్ సీలింగ్‌కు సంబంధించిన అధికారులు కాని ఆఫీసులు కాని కనబడకుండా పోయాయి. హైకోర్టులో ల్యాండ్ సీలింగ్ భూములు డిసైడై వచ్చిన తరువాత ఇక్కడ దానికి సంబంధించిన అధికారులు పట్టించుకోవడం లేదు. బిలో పావర్టీ లైన్‌లో ఉన్న వాళ్లను అందరిని కూడా రెవెన్యూ సదస్సుల ద్వారా ఎంపిక చేయడం జరిగింది. ఒక్కొక రోజు 5,6 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చే శారు. ఎం ఆర్.ఒ.లు దానికి

సంబందించిన రెవెన్యూ అధికారులు ఆదరాబాదరగా చేసినప్పుడు తెలివి కలవాళ్లు, పైరవీకార్లు బిలో పావర్టీ లైన్ ఉన్న వాళ్ల పేర్లలో వాళ్ల పేర్లు రాయించుకొని ప్రభుత్వ పరంగా వచ్చే లాభం అంతా వాళ్లు పొందుతున్నారు. బిలో పావర్టీ లైన్ లోపల ఉన్న వాళ్ల గురించి గ్రామ పంచాయితీ ద్వారా గ్రామ సభలు ఏర్పాటు చేస్తే తప్పా దీంట్లో న్యాయం జరగదని తమరి ద్వారా వారికి తెలియచేస్తున్నాను. మండలి వ్యవస్థ చాలా మంచిది. నా నియోజకవర్గంలో 7 మండలాలు ఉన్నాయి. దాంట్లో ఒక మండలంలో ఒకే ఊరు ఉన్నది, ఇంకో మండలంలో 3 గ్రామాలు ఉన్నాయి. ఈ మండలాలు అన్నీటిని పునర్వ్యవస్థీకరణ చేసి ప్రతి నియోజకవర్గానికి 4 మండలాలు ఏర్పాటు చేస్తే అక్కడ ప్రజలకు సంబంధించిన సమస్య మీద ప్రతి ఒక్కరు కూడా కలసి మాట్లాడడం పరిష్కారం చేసేటటువంటి అవకాశం ఏర్పడుతుంది. ఎం ఆర్ఒ ఆఫీసులకు చాలా చోట్ల బిల్డింగ్స్ లేవు అద్దె ఇళ్లలో ఉంటున్నాయి. ఎం ఆర్ఒ ఆఫీసులో స్టాఫ్ ఉండడం లేదు. సాయంత్రం వరకు ఎం ఆర్ ఒ ఆఫీసుకు తాళం వేసి పాలనా అధికారం ఎవరికో అప్ప చెప్పి పోవడం జరుగుతున్నది. ప్రజల వద్దకే పాలనా అన్నారు ప్రజల ముందుకు పాలన తీసుకొని వెళ్లినప్పుడు గ్రామాలలో భూములకు సంబందించినవి, రేషన్ కార్డ్సుకు సంబంధించినవి, గ్యాస్‌కు సంబంధించినవి ఇళ్ల పట్టాలకు సంబంధించినవి పిటీషన్సు ఇస్తున్నారు. మళ్లా రెండవసారి ప్రజల దగ్గరకు వెళ్లి తే ప్రజలు అడిగితే రెవెన్యూ అధికారులు ఏమి చెబుతున్నారు అంటే ఇవి అన్నీ మా పరిధిలో లేవు జిల్లాకు రాసి పంపిస్తున్నాము , పరిష్కారం లేదు అనే మాట చాలా చోట్ల చెబుతున్నారు. కొన్ని పరిస్థితులలో ప్రజలకు నేను ఏమి చెబుతున్నాను అంటే ప్రభుత్వ పరంగా పెన్షన్సు, ఇళ్లు ఇచ్చే కార్యక్రమాలకు ఎం ఆర్ ఒకు ఇంటి మేషన్ వచ్చినప్పుడు ఏదన్నా చేయగల్గుతాము తప్ప వేరే కాదు అనే మాట చెబుతున్నాను. గ్రామీణ వ్యవస్థలో జరిగే కార్యక్రమాలకు చేసిన కార్యక్రమాలకు ఎక్కడా పొంతన లేదు. బిలో పావర్టీలైన్ లో అందరికి రకరకాలైన భూములు ఇచ్చాము, భావులు ఇచ్చాము మళ్లీ ఏ పరిస్థితి ఏర్పడింది అంటే డబ్బు ఉన్న వాళ్ల చేతుల్లోకి ఈ భూములు పోయాయి. ప్రభుత్వం పరంగా ఇచ్చిన భూములను ఎవరికి అమ్ముకొనే అధికారం లేదు. పావర్టీ లైన్ క్రింద ఉన్నవానికి భూమి ఇచ్చినప్పుడు ఏమి అనుకొన్నామంటే ఇందులో నుంచి అతన్ని తీసివేయడం జరిగిందని అనుకొన్నాం. ఈ రోజు జరుగుతున్నటువంటి కార్యక్రమం ఆయన భూమి అమ్ముకొన్నాడు మళ్లీ బిలో పావర్టీ లైన్ ద్వారా మనకు తల నొప్పిగా తయారు అయినది. కాబట్టి ఇటువంటి సమస్యలు ఎన్ని ఉన్నా మనం పరిష్కారం చేసుకోలేని పరిస్థితులు ఉన్నాయి. నిజాంసాగర్ ప్రాజెక్టు క్రింద సాగు అయ్యే భూములు కొన్ని లిఫ్ట్ ఇరిగేషన్, భావుల ద్వారా , కరెంటు మోటార్ల ద్వారా సాగు చేసుకొంటూవుంటే భూమి శిస్తులో మాత్రం తేడా లేకుండా ఉన్నది. ఇది అన్యాయం . కాలువల ద్వారా సాగుచేసుకొనే భూములకు కరెంటు మోటార్ల ద్వారా సాగు చేసుకొనే భూములకు శిస్తులో సమానంగా ఉన్నది. దానిని తగ్గించవలసిన అవసరం ఉన్నది. భూములు రిజిస్ట్రేషన్ ఫీజులు విపరీతంగా పెంచుతున్నారు. రిజిస్ట్రేషన్ ఆఫీసుకు వెళ్లడం అక్కడ రిజిస్ట్రేషన్ కావడంలేదు ఆర్.ఒ.ఆర్. చేస్తున్నారు. రిజిస్ట్రేషన్ ఆఫీస్‌లో అయ్యే ఖర్చులో సగం ఖర్చు ఎం ఆర్ఒ ఆఫీస్‌లో ఇస్తే ఇవి రిజిస్ట్రేషన్ అవుతున్నాయి. దేవాలయాలకు పాలక వర్గాలను వేస్తారు. పాలక వర్గాలు కొన్ని నియమాలు పాటించవలసిన అవసరం వుంది. దేవాలయాల ఆదాయం కన్నా ఎక్కువమంది ఉద్యోగులను పెడుతున్నారు. చైర్మన్ కొత్తగా వచ్చి ఆయనకు సంబంధించిన ఉద్యోగిని పెడితే ఆ హుండీ ఎప్పుడు విప్పుతారో ఆలోచన చేసి 4 నెలలు ఉండి జీతాలు తీసుకొని అవి సరిపోకపోతే మళ్లీ హుండీ విప్పేదాకా వుండి జీతాలు తీసుకొంటున్నారు. ప్రజలు దేవుని మీద నమ్మకంతో వేస్తే ఈ విధంగా జరుగుతున్నది. మంత్రిగారిని దీని మీద నిర్దిష్టమైన నిర్ణయం చేయవలసిందిగా కోరుతున్నాను. పురాతనంగా అనేక దేవాలయాలు ఉన్నాయి వెంకటేశ్వర దేవాలయం,హనుమంతుని దేవాలయం కట్టుకో డానికి పర్మిషన్ ఉన్నది 30 వేల రూపాయలు ఇస్తున్నారు. ఈ రోజు శ్రీకృష్ణయాదవ్‌కు సంబంధించిన వాళ్లు గౌడ్ ఇతర కులాలకు సబంధించిన వాళ్లు గ్రామాల్లో దేవాలయాలు కట్టుకొంటే ఈ దేవాలయాలకు నార్మ్సు లేవని అంటున్నారు, దీనిని పరిశీలించ వలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

మాదగ్గర గుడుంబా ఏరులైపారుతున్నది. ప్రతి ఒక ఇంటిలో గుడుంబా తయారు చేసి బజారులో విక్రయించే పరిస్థితి ఏర్పడింది. ఒక అధికారిని 3 సంవత్సరాల కన్నా ఎక్కువ ఉంచ కూడదని నిబంధన ఉన్నప్పటికి అధికారులు అందరూ అక్కడే

ఉండి లంచగొండి తనానికి విపరీతంగా అలవాటుపడి వేలకు వేలు, లక్షలకు లక్షల రూపాయలు తీసుకొంటున్నారు. ప్రభుత్వానికి ఆదాయం రావడం లేదు. ప్రభుత్వం మెట్టమొదటగా ప్యాకెట్లు పెట్టారు . సారాయి మేము భరించ లేమని ప్రజలు అంటున్నారు. మెదక్ జిల్లాలో బోగస్ సొసైటీస్ పేరు మీద కల్తీకల్లు తయారు చేసి అమ్మడం జరుగుతోంది. స్థానిక ఎం ఎల్‌ఏ ప్రభుత్వానికి ఎన్నో సార్లు చెప్పడం జరిగింది. నిజాంపేట కల్లేరులలో కల్తీకల్లు తయారు చేసి ప్రజలకు ఇవ్వడం వల్ల ప్రాణ నష్టం జరుగుతోంది. మేము చెప్పిన సూచనలను అర్ధం చేసుకొని వాటిని పరిష్కరించే దానికి ఆలోచన చేస్తారని మీ ద్వారా రెవెన్యూ మంత్రిగారికి నమస్కారం చెబుతూ సెలవు తీసుకొంటున్నాను.

సా.6.50

శ్రీ అల్లు వెంకట సత్యనారాయణ(పాలకొల్లు) :- అధ్యక్షా, దేవాదాయ శాఖకు సంబంధించి కొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను. ఈ రాష్ట్రంలో 3,72,714 ఎకరాలున్నాయి. అందులో మాగాణి 82,970 ఉంటే మెట్ట 2,46,192 ఎకరాలు, తోటలు 4,638 ఎకరాల 26 సెంట్లు, అడవులు 19,890 ఎకరాల 73 సెంట్లు, స్థలాలు 19,022 ఎకరాల 44 సెంట్లు ఉంది. అయితే మొత్తం 5 సంవత్సరాలకు సంబంధించినంత వరకు ఏవరేజ్ ఇన్‌కం చూస్తే రూ.285 కోట్ల 24 లక్షల 61 వేల 560 వచ్చింది. సంవత్సరాదాయం చూస్తే రూ.55 కోట్ల 4 లక్షల 92 వేల 312 వచ్చింది. అయితే ఈ వచ్చిన ఆదాయం చూస్తే ఇందులో చాలా వరకు మోసాలు, దగాలు జరిగాయి. ఇది సామాన్యుడి చేతిలో లేదు. స్థలాలు, పొలాలు దేవాలయాలకు సంబంధించినవి పెద్ద పెద్ద భూస్వాములు ఆక్రమించుకుని, చిన్న రైతుల పేరు మీద కౌలుదారీ చట్టం మీద ఉన్నాయి. మనం నికరంగా తీసుకుంటే సంవత్సరానికి రూ.57 కోట్లు వస్తోంది. రూ.157 కోట్లు వచ్చినా ఆశ్చర్యపోనక్కర్లేదు. మొత్తం అడ్మినిస్ట్రేషను కింద జీతభత్యాల నిమిత్తం, వచ్చిన ఆదాయంలో 50 శాతం ఆర్థిక శాఖకు ఇస్తున్నాము. అది ఈ 5 సంవత్సరాలలో రూ.42 కోట్ల 78 లక్షల 69 వేల 235 ఇస్తే జీతభత్యాలకు రూ.37 కోట్ల 15 లక్షల 6 వేల 324 ఇచ్చారు. మిగిలిన రూ.5 కోట్ల 63 లక్షల 62 వేల 911 ఆర్థిక శాఖకు వచ్చింది. అన్ని శాఖలూ ఆర్థిక శాఖ మీద పనిచేస్తూ వుంటే దేవాదాయ శాఖ మాత్రం స్వయంసమృద్ధితో నడుస్తోంది. దీనికి అధికారి అయిన కమీషనరు హైదరాబాదులో ఉంటారు. వారికి అసిస్టెన్సు గా డి.సి. 6 జిల్లాలకు ఒకరుంటారు. ఎ.సి. ఒకరు జిల్లాకు ఉంటారు. ఈయన ఎమ్మార్వో కేడరు. ఆర్డీవో కేడరు డి.సి. ఆర్థిక శాఖకు రూ.5 కోట్లు మిగిలింది ఈ 5 సంవత్సరాలలో. ఇది జీతాలు పోగా మిగిలింది. మరి ఎ.సి., డి.సి.లు జిల్లాలలో తిరగడానికి ఆ డబ్బుతో వెహికిల్సు ఇస్తే, ఇంకా ఆదాయం వచ్చే పరిస్థితి. ఎమ్మార్వో పరిధిలో వెహికిల్ ఉంది. జిల్లాలో 31,561 దేవాలయాలుంటే, ఇ.ఓ.లకు ఒక్కొక్కరికి రెండేసి, మూడేసి ఉండే పరిస్థితి. డి.సి. 6 జిల్లాలు తిరగాలంటే ఎంత వరకూ న్యాయం? ఆలోచించాలి. ఆ రకంగా నా ఉద్దేశంలో రెవెన్యూ మండలానికి ఒక ఎ.సి.ని వేస్తే ఆదాయం వస్తుంది. అలాగే ఒక జిల్లాకు ఒక డి.సి.ని వేస్తే దీని మీద ఆదాయం వచ్చే అవకాశం ఉంది. ఇ.ఓ.లు 600 మందిలో 136 ఇంకా తక్కువ ఉన్నారు. ఎందుచేత ఈ పోస్టులను ఫిలప్ చేయడం లేదు?

ఈ మధ్య సింహాచలం దేవస్థానం విషయంలో మంత్రి గారు పులిలాగా తిరిగేడు. గతంలో ఆయన, నేను కలిసి 1983లో ఒక దేవాలయాన్ని పట్టుకున్నాం . 1989 వరకూ ఆయన రాజ్యసభ సభ్యుడిగా, నేను ఎమ్మెల్యేగా ఓడిపోయాం. మా నియోజకవర్గంలో నౌడూరులో క్షీరారామలింగేశ్వరస్వామి దేవాలయం ఉండేది. దానికి 16 ఎకరాలుంటే, ట్రస్టీ పేరినీడు 20 ఎకరాల పొలం సంపాదించుకున్నాడు. దేవాలయం డబ్బు పట్టుకుపోయాడు. టేకు తో కట్టిన పూజారి బిల్డింగును విప్పుకు పట్టుకుపోయాడు. ఇద్దరం కలిసి దెబ్బలాడేము. అయినా లాభంలేదు, చేతులెత్తేసే పరిస్థితి. మంత్రి గారికి ఇటువంటివి పట్టుకోడంలో అనుభవం ఉంది. వారికి మంత్రి పదవి ఇచ్చినందుకు నేను ముఖ్యమంత్రి గారిని అభినందిస్తున్నాను. సింహాచలం దేవాలయం విషయంలో హౌసు కమిటీ వేశాం, ★★★*

CHAIRMAN: House Committee is the creation of this House. I will expunge the remarks.

---

* Expunged as ordered by the Chair

శ్రీ అల్లు వెంకట సత్యనారాయణ ః-హౌసు కమిటీ చేయలేని పరిస్థితి, 3 నెలల్లో మన మంత్రి గారు సింహాచలం దేవస్థానంకి సంబంధించి రిపోర్టు ఇచ్చినందుకు మీద్వారా వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. స్థలాల విషయంలో, పొలాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ఆఫీసులో రికార్డ్సు, నాకైతే అనుమానమే, ఉన్నాయో లేవో. అవికూడా అమ్మేసే పరిస్థితి. జ్యూయెలరీ ఉంది, డూప్లికేటో ఒరిజినల్లో ఎప్పటికప్పుడు చెకింగ్ చేసుకోవాల్సిన పరిస్థితి. గతంలో సింహాచలం దోపిడీ విషయంలో ప్రజలలో ఒక అపోహ ఉంది. అవి నకిలీవని, ఒరిజినల్సు దొంగలెత్తుకుపోయారని. కాబట్టి ప్రజలకు ఈ దేవస్థానాల మీద ఒక నమ్మకం కలగాలి. ఎమ్మెల్యేగా నాకు నమ్మకం లేదు. బయట ప్రజలకు లేదు. మినిస్టరుగారు సిన్సియర్‌గా తీసుకున్న నిర్ణయాలకు పత్రికలలో కూడా ప్రచారం బాగా జరిగింది. వీరు తీసుకున్న నిర్ణయాలకు ఈవేళ ఒక నమ్మకం కలుగుతుంది. ఆ నమ్మకాన్ని వమ్ము చేయవద్దని కోరుతున్నాను.

అలాగే తిరుపతి లడ్డూల విషయంలో చాలా దారుణాలున్నాయి. రోజూ జరిగే కుంభకోణాలున్నాయి. వీటి వల్ల దేవుడి మీద నమ్మకం పోకూడదు. వెంకటేశ్వరస్వామి కేవలం మన రాష్ట్రానికి సంబంధించిన దేవుడు మాత్రమే కాదు. పక్కనున్న కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్రల నుంచి వేలాదిమంది భక్తులు వచ్చి లడ్డూలు తీసుకువెడతారు. ఈ లడ్డూల విషయంలో అపఖ్యాతి పాలవుతున్నాము. ఇప్పుడక్కడి అడ్మినిస్ట్రేషను బాగు చేశారు. రూమ్సు విషయంలో కూడా బాగుంది. ఎన్నాళ్ల నుంచో పాతుకుపోయిన ఉద్యోగులను ట్రాన్స్‌ఫర్ చేసి యాక్షను తీసుకుంటారని ఆశిస్తూ, శివరామరాజు గారికి అభినందనలు తెలియజేస్తూ, వ్యవసాయం విషయంలో రికార్డులను వెరిఫై చేయాలని కోరుతున్నాను. చాలా చోట్ల రాసి ఇచ్చి, తిరిగి మాకే ఇవ్వమని అప్లికేషన్సు పెట్టుకున్నారు. దేవస్థానాలలో అమ్మరు. వారి నుంచి రాబట్టరు. ఎవరైనా ఇస్తామని అంటే తీసుకోలేని పరిస్థితి. పరిస్థితి అలా ఉంది.

అలాగే రెవెన్యూకి, ఎండోమెంట్సుకి సంబంధం లేని పరిస్థితి. ఎండోమెంట్సు నుంచి ఫైలు సెక్రటేరియట్‌లో రెవెన్యూకి వస్తే వాళ్లు కొర్రి వేసే పరిస్థితి. దానిలో మార్పు రావాలి. ఇద్దరికీ సమన్వయం ఉండాలి. మంత్రిగారు, ఈ మూడు డిపార్టుమెంట్సు కలిస్తేనే అభివృద్ధి జరుగుతుంది. దాని వల్ల ఆదాయం వస్తుంది. ఆ రకంగా తప్పనిసరిగా కృషి చేస్తారని ఆశిస్తూ నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ ఎన్. దివాకరరావు(లక్సెట్టిపేట) ః- అధ్యక్షా, జిల్లా యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఆనాడు మాండలిక వ్యవస్థను తీసుకువచ్చిన మాట వాస్తవమైనప్పటికీ అనుకున్నంత మేరకు అది సాధ్యపడలేదు. ఈ రోజు మాండలిక వ్యవస్థ, ఆనాడు కొంతమంది రాజకీయ లబ్ధి కోసం ఒక మండలంలో, ఆ ప్రాంతంలో దగ్గరగా ఉండే విలేజీలను వారి లబ్ధి కోసం దూరంగా ఇతర ప్రాంతాలకు వేసిన మాట వాస్తవం. మరి, ఒక నియోజకవర్గంలో గాని, ఒక మండలంలో గాని, ఒక గ్రామం దాదాపు 50 – 60 కిలోమీటర్ల దూరంలో ఉంటే ఆ శాసనసభ్యుడు ఆ గ్రామానికి వెళ్లగలిగే అవకాశం ఉండదు. ఇప్పటికైనా దగ్గరగా ఉండేవాటిని ఒక మండలంలోకి, నియోజకవర్గంలోకి వచ్చేలాగా రీఆర్గనైజు చేసి, ఆనాటి రాజకీయ లబ్ధికి స్వస్తి చెప్పి నియోజకవర్గ పరిధిలో చేయాలని సభను కోరుతున్నాను.

రా . 7 .00

ముఖ్యంగా ఈ రోజు ప్రజల కోసం ప్రభుత్వం తీసుకున్న కార్యక్రమాలు వీళ్లు చెప్పేది అవాస్తవం, ఏదో కాంగ్రెస్‌పార్టీ విమర్శ అనే ఆలోచనకు పోకుండా వాస్తవంగా జన్మభూమి అనే కార్యక్రమం పెట్టినపుడు ఇది చెడ్డ కార్యక్రమం అనడంలేదు మంచి కార్యక్రమమే . అయితే ఏంఆర్‌వోలు, ఎండివోలు ఎన్నో సందర్భాలలో ఆయా ప్రజలకు అందుబాటులో లేకుండా పోతున్నారనే విషయం వాస్తవం . ఎన్నో సందర్భాలలో అధికారులు కూడా జన్మభూమి

కార్యక్రమంలో ప్రజలకు అందుబాటులో ఉండడంలేదు, ప్రజలకు సేవచేయడంలేదు చీటికి మాటికి జిల్లా హెడ్‌క్వార్టర్స్‌కు వెళ్లి రిపోర్టు ఇవ్వాల్సిన అవసరం ఉంది కాబట్టి మేము చేయలేకపోతున్నామనే విషయం చెప్పడం మనం గుర్తుంచుకోవాలి .

మా జిల్లా చివరి ప్రాంతం నుండి ఆదిలాబాదు జిల్లాకు పోవాలంటే దాదాపు 300 కిలోమీటర్లు పోవాలి. ఒక సందర్భాలలో అప్పటి గౌరవ ముఖ్యమంత్రిగారు యన్ . టి . రామారావుగారు వచ్చినపుడు మంచిర్యాలలో రెవిన్యూ డివిజన్ పెడతామని, జాయింట్ కలక్టరు క్యాంపు ఆఫీసు పెడతామని చెప్పడమే కాకుండా జెసి క్యాంపు ఆఫీసుకు ఫౌండేషన్ కూడా వేశారు కేవలం ఫౌండేషన్ ఉండి క్యాంపు ఆఫీసు లేనందున ఎందరో దూరప్రాంతాల వారు ఆదిలాబాద్ జిల్లాకు పోవాలంటే ఒకరోజు ముందుగానే పోవలసిన పరిస్థితి, మళ్లీ వారు గ్రామానికి రావాలంటే మరుసటి రోజు రావలసిన పరిస్థితి వుంది దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు అందుబాటులోకి పరిపాలన తేవాల్సిన అవసరం ఉంది . ఎందరో నిరుపేదలు ప్రతిరోజు రెవిన్యూ కార్యాలయం చుట్టు తిరుగుతూ అనేక కష్టనష్టాలకు గురౌతున్న విషయం మీ దృష్టికి తెస్తున్నాను . రేషన్ కార్డులకు గాని, ఇండ్లపట్టాలకు గానీ మరే ఇతరపనులకు గానీ ఆఫీసులకు వెళ్లినపుడు సిబ్బంది లేక, కొంతమంది రిటైరయితే మరల సిబ్బందిని నియమించకుండా, మాండలిక వ్యవస్థ వచ్చి 10 సంవత్సరాలవుతున్నా కేంద్రాలలో ఎంపిటివో ఆఫీసులకు పక్కా బిల్డింగులు లేవు . ప్రభుత్వం దీనిని దృష్టిలో పెట్టుకొని పక్కా బిల్డింగులు చేయాలి . ఇది కాకుండా మరొక విషయం సభముందు పెడుతున్నాను మొన్న వచ్చిన భారీవర్షాల మూలంగా మాప్రాంతంలో పెద్దఎత్తున భారీనష్టం జరిగింది మంచిర్యాల ప్రాంతంలో 120 మీటర్ల ఎత్తుగల ప్రాజెక్టు పిల్లర్లతో సహా కొట్టుకొని పోవడం జరిగింది దీనివలన 1 లక్ష జనభా కలిగిన మంచిర్యాల పట్టణం 60, 70 మంది డాక్టర్లు వుండి, ఇంజనీరింగ్ కాలేజి అక్కడ వుండి దాదాపు 10 రోజుల వరకు రహదారి లేకుండా పోయినప్పుడు గౌరవ ముఖ్యమంత్రిగారు అక్కడకు రావడం జరిగింది. ప్రస్తుతం అక్కడ టెంపరరీగా రోడ్డు వేయడం జరిగింది ఎప్పుడయినా భారీగా వర్షాలు పడినపుడు ఆ రోడ్డు ఉండదు . అది లేకపోతే ఎన్‌హెచ్ కు చాలా ఇబ్బంది కలుగుతుంది . ఇంతకుముందు బాలేబ్రిడ్జి నిర్మించేందుకు డిఫెన్స్‌వారు సర్వేచేశారు కొత్త బ్రిడ్జి కట్టాలంటే రెండు సంవత్సరాలు పడుతుంది . వర్షాలు వచ్చినపుడు పట్టణానికి ఇతర ప్రాంతాలతో ఎటువంటి సంబంధం లేకుండా పోతుంది కాబట్టి డిఫెన్స్‌వారితో మాట్లాడి ఆ కార్యక్రమం చేస్తే ఆ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేసినట్లవుతుంది . మొన్న ఇంజనీరింగ్ కాలేజీలో వర్షాల సమయంలో పరీక్షలు రాగా వారు దానిని పోస్ట్‌పోన్ చేసుకొన్న పరిస్థితి వుంది . ఈ సందర్భంలో మందమర్రి, మంచిర్యాల, ఖాజీపేట ప్రాంతాలకు గోదావరి బ్యాక్‌వాటర్ వస్తుంది దీనివలన వేలాది ఎకరాలలో ఇసుకమేట వేసి, ఒండ్రుమట్టి పెట్టడమే కాకుండా మొన్న కురిసిన భారీవర్షాల వలన గట్టుకూడా ఎక్కడున్నాయో తెలియని పరిస్థితి ఏర్పడింది . ఆ ప్రాంతంలో ని ఎస్‌సి,ఎస్‌టిల కరంటు మోటార్లు అడ్రసు లేకుండా కొట్టుకొని పోవడం జరిగింది . ఇటువంటి పరిస్థితిలో ప్రభుత్వం తప్పకుండా ఆదుకోవలసిన అవసరం ఉంది . ముఖ్యమంత్రిగారు వచ్చారు, మేము తిరిగాము, ఆ రిపోర్టు ఏమయిందో తెలియదు, ముఖ్యమంత్రిగారు వచ్చినపుడు అక్కడి ప్రజలు కన్నీరు మున్నీరుగా బాధపడడం జరిగింది, పెద్దఎత్తున సహాయం జరుగుతుందని మేమంతా భావించాము . ఇప్పుడు ప్రకటించిన ఆర్థిక సహాయం రు 500,1000 లు ఏమాత్రము సరిపోదు, దీనిని పెంచవలసిన బాధ్యత మనమీద వుంది . ఈ రకంగా సస్యశ్యామలమైన భూములలోని వరిపంట పూర్తిగా కొట్టుకొనిపోవడం జరిగింది . వారి భూములను లెవెల్ చేయించే బాధ్యత తప్పకుండా ప్రభుత్వం తీసుకోవలసిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను .

చివరగా ఇంకొక మాట చెబుతున్నాను . మంచిర్యాలలో చాలా ఏండ్లుగా కొందరు ఎస్‌సిలు భూములు సాగుచేసుకొంటున్నారు . ప్రభుత్వం ఆ భూములను 13వ బెటాలియన్‌కు అప్పగించడం జరిగింది పట్టణ ప్రాంతాలలో వ్యవసాయం చేసుకోడానికి అవకాశం లేదు వ్యవసాయం చేసుకొంటున్నంత మాత్రాన ఆ భూమిని ప్రభుత్వానికి అప్పగించితే వారు దాదాపు 30 సంవత్సరాల నుండి దానిని సాగు చేసుకొంటున్నారు . ప్రభుత్వ పరంగా వారికి భూమి కొనివ్వాలని కోరుతున్నాను . ఎన్నో సంవత్సరాల నుండి ఎస్‌సిలు సాగు చేసుకొంటున్న భూములను ఇతరులకు పట్టాలు

ఇవ్వడం జరిగింది ఇది సరైన పద్ధతి కాదు ఈ విధంగా వారికి సంబంధించిన భూములు ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం అన్యాయమని చెబుతూ, సిగం చెరువు క్రింద మా ప్రాంతంలోని ఎస్‌సిలు ఎడ్లు, అరకలు, ఉపయోగించకుండా కేవలం పారతో చెక్కుకొని తలా ఎకరం సాగు చేసుకొంటున్నారు . ప్రజలకు ఏవిధంగా సహాయం చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉండాలి తప్ప, మా గౌరవ సిపిఎం నాయకులు ప్రభుత్వానికి సహరించుదామని పోతున్నదానిని దృష్టిలో పెట్టుకొని ఇండ్లు కూలిపోయినవారికి, భూములు, పంటలు దెబ్బతిన్నవారికి సహాయంచేసి ఆదుకునే బాధ్యత ప్రభుత్వం మీద ఉందని చెబుతూ సెలవు తీసుకొంటున్నాను .

**శ్రీ గురునాథ రెడ్డి :** అధ్యక్షా, నేను తమద్వారా ఎక్సయిజ్ మంత్రిగారికి కొన్ని సూచనలు చేయదలచుకున్నాను . నా నియోజకవర్గం కర్ణాటక బార్డరు గుల్బర్గా జిల్లాకు దగ్గరగా ఉంది . మాకు కేవలం రోడ్డు మాత్రమే బార్డరుగా ఉంటుంది .

రా.7.10

ఆ రోడ్డుపైన 3 చెక్‌పోస్టులున్నాయి. బోర్డర్‌లో చెక్‌పోస్ట్ పెట్టకుండా, కర్ణాటక రాష్ట్రంలోని మెదక్ అనే గ్రామంలో పెట్టకుండా, 8 కిలో మీటర్ల ఇవతల చెక్‌పోస్ట్ పెట్టారు. దాని తరువాత కానుపర్తిలో చెక్‌పోస్ట్ పెట్టారు. నేను ఎప్పుడు నా నియోజక వర్గానికి తిరగాలన్నా రెండు చెక్‌పోస్టులు దాటి పోవాలి. అటువంటప్పుడు నేను ఎన్నోసార్లు చూసాను, ఏ ఒక్క అధికారి కూడా ఏ ఒక్క చెక్‌పోస్ట్‌లో లేడు. అటువంటప్పుడు మీరు సారా నిషేధాన్ని ఎట్లా అమలు చేస్తారు?

మీకు తెలుసు, మొన్ననే గద్వాల్ నియోజకవర్గంలో దాదాపు రు.2.00 లక్షల విలువైన సారాను పట్టుకోవడం జరిగింది. ఈ రోజే కాదు, ఐ.ఎం .ఎఫ్.ఎల్.లో ఎంతో స్మగ్లింగ్ జరిగింది. కొడంగల్‌లో మీరు సీజ్ చేసినవి 30 వెహికిల్స్ వున్నాయి. అటువంటి వెహికిల్స్‌ని మీరు ఇప్పటివరకు కూడా ఆక్షన్ చేయలేదు. అవి పట్టుకున్న స్థలంలోనే తుప్పు పట్టిపోతున్నాయి. 1997లో బ్యాన్ ఎత్తివేసిన తరువాత కొన్ని కోట్ల రూపాయల ఆదాయం ప్రభుత్వానికి వస్తోంది. దాదాపు రు.1038.00 కోట్ల ఆదాయం మన రాష్ట్ర ప్రభుత్వానికి వస్తోంది. ఈ రోజు మీరు సారాను సరిగా కంట్రోల్ చేయలేకపోతున్నారు.

మన దగ్గర ఎంతో కల్తీ కల్లు తయారవుతోంది. రోజూ పేపర్లలో చూస్తున్నాము. ఇది కంట్రోల్ కాదనుకున్నప్పుడు ఈ సారామీద కూడా మీరు బాన్ ఎత్తివేస్తే ఇంకొక రు.1000/- కోట్ల ఆదాయం వచ్చే అవకాశం వుంది. ప్రభుత్వం దీనిని దృష్టిలో పెట్టుకోవాలి. ఎందుకంటే ఎక్కడైతే నష్టాలు వస్తున్నాయో అక్కడ మీరు ఆదాయాన్ని చూస్తున్నారు. కరెంట్ విషయంలో ఇంత గొడవ చేస్తే మీరు తగ్గించలేకపోతున్నారు. గతంలో మీరు – బాన్ విధించాము, ఆదాయం పోయిందని ప్రతి వస్తువుపైనా సేల్స్ టాక్స్ పెంచడం జరిగింది. అటువంటపుడు ఐ.ఎం .ఎఫ్.ఎల్. పై నిషేధం తీసివేసిన తరువాత రేట్లను తగ్గించలేదు. ఎక్సైజ్ ఆదాయం పెరిగిన తరువాత ఆ సేల్స్ టాక్స్ తగ్గించే ప్రయత్నం చేయాలి. అంతేకాకుండా కల్లును కోస్టల్ ఏరియాలో కాని రాయలసీమలో కాని వాడరని తెలిసింది. కేవలం దానిని తెలంగాణా ప్రాంతంలో మాత్రమే వాడతారు. పేద ప్రజానీకం, రైతులు వాడే కల్లును మీరు కల్లుగా సరఫరా చేస్తున్నారా? ఎక్కడకు పోయినా కల్తీ కల్లే తప్ప మంచి కల్లు అనేది తెలంగాణాలో ఇవ్వడంలేదు.

మా మహబూబ్‌నగర్ జిల్లాలో ఎక్కడ చూసినా కల్తీ కల్లే. ఈ కల్తీ కల్లు వల్ల ఎంతోమంది ఎన్నో గ్రామాలలో చనిపోతున్నారు. మీరు ప్రతి గ్రామానికీ కొన్ని చెట్లు కేటాయించారు. ఈ గ్రామానికి ఇన్ని చెట్లని కేవలం కాగితాల మీదనే

కేటాయించారు తప్ప భూమి పైన చెట్లు లేనే లేవు. మీరు ఎక్కడైనా ఎంక్వైరీ చేయండి. ఒక గ్రామాన్ని తీసుకుంటే, ఆ గ్రామంలో చెట్లు ఇచ్చినట్లుగా మీ రికార్డులలో వుంటాయి తప్ప వాస్తవంగా భూమిపై చెట్లు లేవు. ఎక్కడో అనంతపురంలో చెట్లు వుంటే, అనంతపురం నుంచి హైదరాబాదుకు కాని, మహబూబ్‌నగర్ జిల్లాకు కాని కల్లు తీసుకువస్తున్నారు. ఒక లారీ కల్లు తీసుకువస్తే, 20 లారీల విషపదార్థాన్ని అందులో కలిపి పేద ప్రజానీకానికి కల్లు త్రాగిస్తున్నారు. దాని విషయంలో బ్యాన్ పెట్టకుండా బీద ప్రజల ప్రాణాలతో ప్రభుత్వం చెలగాటమాడుతోంది.

మేము ఎన్నోసార్లు కమిషనర్ గారి దగ్గరకు వెళ్లి పిటిషన్ కూడా ఇచ్చాము. విపరీతమ్మైన కల్తీ కల్లు వుంది, ప్రతి గ్రామంలో, ప్రతి చోటా కల్తీ కల్లు వుందని చెబితే, దానిని కప్పిపుచ్చుకోడానికి అధికారులు ప్రయత్నించారు. అయ్యా, మీరు కల్లు సీజ్ చేస్తున్నారు, కెమికల్ ఎగ్జామినేషన్‌కు పంపిస్తున్నారు, కాని వారు అక్కడకు వెళ్లి 'నిల్' రిపోర్ట్ తెప్పించుకుంటున్నారు.

మీరు టి.ఎఫ్.టి.లు కాని, సొసైటీలు కాని ఇచ్చారు. ఏ సొసైటీ వారు కూడా ఈ రోజు సొంతంగా పనిచేయడంలేదు. పెత్తందార్లు అనేకమంది గ్రామాలలో ఎక్సైజు కాంట్రాక్ట్ చేస్తున్నారు. కాని బీదవాడు చేయడంలేదు. వాళ్లు కెమికల్ ఎగ్జామినేషన్‌లో 'నిల్' రిపోర్ట్ తెప్పించుకుంటున్నారు, ఎంతో డబ్బు ఖర్చు పెట్టి అందులో విషపదార్థం లేదని సర్టిఫికెట్ తెచ్చుకుని వ్యాపారం కొనసాగిస్తున్నారు. అటువంటప్పుడు మేము కమిషనర్ గారి దగ్గరకు వెళ్లి కల్తీ కల్లు గురించి చెప్పి, స్పెసిఫిక్‌గా కొన్ని గ్రామాలను కూడా వారి దృష్టికి తీసుకెళ్లాము. ఇక్కడ ప్రాణాలు కోల్పోయారు, ఇక్కడ కల్తీ కల్లు అమ్ముతున్నారని నేను, కిష్టారెడ్డిగారు వెళ్లి వారికి చెప్పడం జరిగింది. కాని ఎక్కడా ఆయన ఒక్క రోజూ ఎంక్వైరీ వేయించి ఆ గ్రామాలలో కల్తీ కల్లు పట్టుకున్న వార్త మేము వినలేదు. అందుచేత కల్తీ కల్లును అమ్మకుండా చేయవలసిన బాధ్యత ప్రభుత్వం పైన వుంది.

అంతే కాకుండా గీత కార్మికులు లేని అనేక గ్రామాలలో మీరు సొసైటీలను ఏర్పాటు చేసారు. కిష్టారెడ్డిగారు కొన్ని గ్రామాలను గురించి చెప్పారు, రత్నాకర్‌గారు కొన్ని చెప్పారు, నేను 10 గ్రామాల గురించి మీకు ఇచ్చాను. గీత కార్మికులు లేని చోట్ల మీరు సొసైటీలను కేటాయించి, కల్లు సొసైటీలను నడుపుతున్నారు.

మొన్న మనం రెవిన్యూ ఇన్‌పుట్ సబ్సిడీలను ఇచ్చాము. కరువు ప్రాంతంగా మహబూబ్‌నగర్ జిల్లాను ప్రకటించినపుడు కొన్ని కోట్ల రూపాయలను ఇచ్చారు. గతంలో ఖరీఫ్‌లో పంటలు వేసినపుడు, వి.ఎ.ఒ.లకు వాటిపైన సబ్సిడీలు ఇవ్వమని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. వారికి చెక్ రూపేణా ఇచ్చారు. ఆ రైతు కాని, పట్వారీ కాని వి.ఎ.ఒ. కాని ఊహించలేదు డబ్బు వస్తుందని. వి.ఎ.ఒ.లు తమ ఇష్టం వచ్చిన పద్ధతిలోనే వ్రాసుకున్నారు కాని నిజంగా పంట వేసుకున్న వాడికి ఇవ్వలేదు. పట్వారీలు ఎవరికి వ్రాసారో వారికి మాత్రమే చెక్కులు ఇచ్చారు. పంటవేసుకున్న వారికి తీరని అన్యాయాలు గ్రామాలలో జరిగాయి. తమకు కావలసిన వ్యక్తులకు చెక్కులు ఇచ్చారు.

నేను ఎన్నోసార్లు కలెక్టర్ గారికి స్పెసిఫిక్‌గా చెప్పడం జరిగింది. ఉదాహరణకు హకీంపేట అనే గ్రామంలో ఒక వి.ఎ.ఒ.గారు మొత్తం డబ్బు తన సొంత ఇంటికే వాడుకున్నారు కాని ఒక్క రైతుకు కూడా ఇవ్వకపోతే మేము కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా, అతనిని సస్పెండ్ చేయడం జరిగింది. ఆయన ఇంట్లో చిన్న పిల్లలు, భార్య, మొత్తం సభ్యులందరికి 22 మందికి చెక్కులు తీసుకున్నారు. ఈ విధంగా ప్రతి గ్రామంలో కూడా దుర్వినియోగం జరిగింది. ఎక్కడా కూడా డబ్బు సరిగా పంచలేదు, ఎక్కడా కూడా నిజంగా రైతుకు సహాయం రాలేదు. భూమి లేని వారికి కూడా చెక్‌లు ఇవ్వడం

జరిగింది. కావాలంటే మీరు ఎంక్వైరీ వేయిస్తే నేను ప్రూవ్ చేయడానికి సిద్ధంగా వున్నాను. మీరు తప్పకుండరా దీని పైన ఎంక్వైరీ వేయాలని కోరుతున్నాను.

ఇప్పటికీ మేము ఎన్నోసార్లు ముఖ్యమంత్రిగారికి చెప్పడం జరిగింది. వారు దొంగ రేషన్ కార్డులను ఏరివేస్తామని చెప్పడం జరిగింది. అటువంటి గ్రామాలు ఎన్నో వున్నాయి. వాటి విషయంలో చెప్పడమే, అవి పేపర్లకే పరిమితం కాని అక్కడ ఎంక్వైరీ వేయించి దొంగ రేషన్ కార్డులను తొలగించడానికి ప్రభుత్వం ఎటువంటి ప్రయత్నం చేయలేదు. వాస్తవంగా ఎవరికి రావాలో వారికి కార్డు రాలేదు. అవసరమైన వ్యక్తులకు ఇప్పటికీ ఈ రేషన్ కార్డులు లేవు. దయచేసి ఇటువంటి దొంగ రేషన్ కార్డుల ఏరివేతను మీరు చేపట్టి, లేని వారికి మీరు రేషన్ కార్డులను ప్రొవైడ్ చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.
రా.7.20

శ్రీ వి. వేణుగోపాలరెడ్డి(కావలి): అధ్యక్షా, డిమండ్స్ మీద మాట్లాడటానికి అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు. డిమండ్స్ మీద ఎక్కువసేపు మాట్లాడటానికి అవకాశం లేదు కాబట్టి కొన్ని సూచనలు మాత్రమే ప్రభుత్వానికి ఇవ్వదలచుకున్నాను. ఇంతవరకు మాట్లాడిన గౌరవసభ్యులందరూ కూడా రెవెన్యూ సదస్సులపైన మాట్లాడుతూ పాజిటివ్‌గా ఉన్నదన్నారు. రెవెన్యూశాఖకు సంబంధించి అనేక సమస్యలు, అనేక ఫిర్యాదులను పరిష్కరించటానికి ఈ రెవెన్యూ సదస్సులు ఎంతగానో ఉపయెగపడ్డాయి. జూన్, 1999 వరకు జరిగిన సదస్సుల్లో ప్రజలు బాగా స్పందించారు. వారివారి సమస్యలు తీర్చుకోగిలిగారు. జన్మభూమి కార్యక్రమం ఏవిధంగా తీసుకున్నారో ఆవిధంగా కనీసం 3 నెలలకు ఒకసారైనా ఈ రెవెన్యూ సదస్సులు జరిపితే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుంది. 1989కి ముందు ఉన్న అగ్రిమెంట్స్ ప్రకారం రెగ్యులరైజ్ చేసుకోవటానిక అవకాశం కల్పించారు. కొంతమంది ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవటానికి వీలుపడలేదు. అటువంటి వారి కోసం మరలా అవకాశం ఇవ్వటానికి వీలుందా అని రెవెన్యూ మంత్రిగారిని అడిగుతున్నాను. భూ జలాక్రమణ నిరోధక చట్టం, 1982 ఉంది. ఈరోజు ఎక్కడ చూసినా చెరువు ప్రాంతాలు ఆక్రమణలకు గురవుతున్నాయి. ఈ ఆక్రమణల విషయంలో శ్రద్ధ తీసుకుని చెరువులను దురాక్రమణలనుండి రక్షిస్తారా? చాలా గ్రామాల్లో పట్టాదారు పాస్‌బుక్స్, టైటిల్ డీడ్స్ మంజూరుచేయటంలో ఆలస్యం జరుగుతుంది. ఈ విషయంలో కూడా రెవెన్యూశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి. రెవెన్యూకు సంబంధించిన సమస్యలే ప్రతి గ్రామంలో రగులుతున్న అశాంతికి కారణం. వి.ఎ.ఓ.లు, ఆర్.ఐ.ల వల్లే సమస్యలు ప్రధానంగా వస్తున్నాయి. గతంలో స్వర్గీయ ముఖ్యమంత్రి రామారావుగారు సదుద్దేశ్యంతో వి.ఎ.ఓ. సిస్టమ్‌ను తీసుకునిరాగా తరువాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌వారు తమ రిలేషన్స్‌వారిని వి.ఎ.ఓ.లుగా వేసుకున్నందువల్ల ఈ సమస్యలు ఉత్పన్నమౌతున్నాయి. వి.ఎ.ఓ.లు అందరినీ వేర్వేరు గ్రామాలకు ట్రాన్స్‌ఫర్ చేసినట్లయితే సమస్యలు పరిష్కారం అవుతాయి.

ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి రెండు, మూడు సూచనలు చేయదలచాను. ఈనాడు ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌వారి అడ్మినిస్ట్రేషన్ బాగుంది. లూజ్ ఎండ్స్ కొన్నే ఉన్నాయి. అవి కూడా టైట్ చేస్తే ఎక్కువ ఆదాయం రావటానికి అవకాశం ఉంది. ఈ సంవత్సరంలో సుమారు రూ.1,038 కోట్ల ఎక్సైజ్ ఆదాయంలో అడ్మినిస్ట్రేషన్ ఖర్చు 7.8% మాత్రమే ఈనాడు ఉందంటే నిజంగా సంతోషదాయకం. ఎన్నో డిపార్ట్‌మెంట్స్‌లో ఆదాయానికి మించి ఖర్చు ఉన్నది. అయితే కొన్ని లూజ్ ఎండ్స్ ఉన్నాయి. ఎక్సైజ్ స్టేషన్స్ సంఖ్య 310 మాత్రమే ఉన్నది. గతంలో మండలానికి ఒకటి ఉండేది. ఒక్కొక్క స్టేషన్ క్రింద ప్రస్తుతం నాలుగు మండలాలు ఉంటున్నాయి. ఇన్ని మండలాలు ఒకే స్టేషన్‌తో కంట్రోల్ చేయాలంటే కొంత కష్టం. కాబట్టి రెండు మండలాలకు ఒక స్టేషన్ చొప్పున కనీసం 550 స్టేషన్స్ పెట్టి కంట్రోల్‌చేయాలని భావిస్తున్నాను. కమ్యూనికేషన్ సిస్టమ్ కూడా కొంతవరకు ఇంప్రూవ్‌చేయాలి. వైర్‌లెస్ సెట్స్ పరిస్థితి బాగోలేదు. 1986 సంవత్సరం నాటి జీప్స్ ప్రస్తుతం డిపార్ట్‌మెంట్‌లో ఉన్నాయి. ఈరోజు వారికి మంచి కమ్యూనికేషన్ సెట్స్, మంచి వెహికిల్స్ ప్రొవైడ్ చేస్తే కంట్రోల్ ఇంకొంచెం బెటర్‌గా ఉంటుంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ విషయానికొస్తే

ఇది మంచి ఉద్దేశ్యంతోనే నెలకొల్పారు. అయితే దీనిని మరికొంచెం స్ట్రెంతెన్ చేయాలి. 14 ఎన్‌ఫోర్స్‌మెంట్ డివిజన్స్‌లో అసిస్టెంట్ కమిషనర్ స్థాయి ఉద్యోగిని పెట్టారు. అయితే వీరందరినీ డైరెక్ట్‌గా కమిషనర్ హేండోవర్‌లో పెట్టడంవల్ల వీరిపై కంట్రోల్ తక్కువగా ఉంది. కాబట్టి ఈ 14 డివిజన్స్‌పై హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్‌గా వేరే కమిషనర్‌నో లేక మరొక అధికారినో నియమించితే బాగుంటుంది. ఎక్కువ షాప్స్ కూడా ఇచ్చినట్లయితే ప్రభుత్వ ఆదాయం పెరుగుతుంది. ఈనాడు రూ.1100 కోట్లుగా ఉన్న ఆదాయం షాప్స్ పెంచినట్లయితే రూ.3000 కోట్ల వరకు వస్తుంది.

**రా.7.30**

అదే విధంగా కల్లు గీత విధానం గూర్చి తెలియజేస్తాను. ఈరోజు గీత కల్లు పై విధించే పన్ను విధానంలో కొన్ని ఇబ్బందులు వున్నాయి. నేషనల్ విధానం కాకుండా సొసైటీల ద్వారా ఇస్తున్నారు. అయితే ఒక చెట్టుకు దాదాపు రూ. 28 నుంచి రూ. 40 వరకూ వసూలు చేస్తూ వుంటే, మధ్య దళారులు రూ. 2000 నుండి రూ.3000 వరకు ఈ గీత కార్మికుల నుండి వసూలు చేస్తున్నారు. కాబట్టి ఈ మధ్య దళారులను ఏ విధంగా అయినా సరే తొలగించి , ఆ కార్మికులకు డైరెక్ట్‌గా లాభాలు వచ్చేట్లు చేయాలి. అలాగే కల్లు అమ్మకం విధానంపై ఎక్సైజు విధానం కాకుండా, సొసైటీల విధానం పెట్టినట్లయితే, ఇప్పుడు వున్న ఇబ్బందులు రావడానికి వీలుండదు మరియు ఈ గీతకార్మికులు బాగా లాభ పడడానికి వీలుంటుంది. ఒక గీత కార్మికుడు చెట్టు మీద నుంచి పడి చనిపోయినట్లయితే రూ. 50,000 లు , శాశ్వత అంగవైకల్యం ఏర్పడితే, రూ. 25,000 లు, తాత్కాలిక అంగవైకల్యం ఏర్పడితే రూ. 10,000 లు చొప్పున నష్ట పరిహారాన్ని పొందుతున్నాడు. కానీ దానిని చనిపోయిన కార్మికుని కుటుంబానికి ఒక లక్ష రూపాయలుగాను, శాశ్వత అంగవైక్యానికి రూ.50 వేలు , తాత్కాలిక అంగవైకల్యానికి రూ. 20 వేలు 'ఆపద్బంధు' పథకంలో యిస్తున్నట్లుగా యివ్వాలని మనవి చేస్తూ, ఈ విధంగా నష్టపరిహారం వారికి చెల్లించడంలో ఎటువంటి అవకతవకలు జరుగకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని తమ ద్వారా కోరుతూ, నాకు అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

CHAIRMAN: Hon'ble Minister for Revenue to reply to the debate on Demand Nos. V, VI and XXIX.

శ్రీ పి అశోక గజపతి రాజు:- అధ్యక్షా, 7 డిమాండ్స్ ఈ రోజు చర్చించబడుతున్నాయి. అందులో మూడు డిమాండ్స్ మా శాఖకు చెందినవి. Revenue and District Administration, Registration and Stamps and Relief on account of Natural Calamity. Revenue basically consists of District administrtion of Agriculture, House-sites, Land Reforms, Urban Land Ceiliing, Land Grabbing, Prohibition, ROR, Inam Estate and Jagir Abolition, Freedom Fighters Service and Land Records.ఇన్‌టిగ్రేటెడ్ అఫిషియల్ కాంప్లెక్స్ కూడా యిందులో చేర్చడం జరిగింది. , రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ కొన్ని చట్టాలను అమలు చేస్తూ వుంటుంది. They are Registration Act, Indian Stamps Act, Notaries Act, Hindu and Indian Christian Marriage Act, Indian Partnership Act, Societies Act, Non-trading Companies Act and Chit Fund Act ముందుగా ప్రకృతి ఎప్పుడు ఆగ్రహిస్తే అప్పుడు మనం మానవతా దృక్పథంతో ముందుకు వెళ్లి ప్రజలకు రిలీఫ్ ఇవ్వడానికి ప్రయత్నించాలి. ఇటీవల మనకు పెద్దగా వర్షాలు వచ్చినప్పుడు అన్నివిధాలుగానూ అడ్మినిస్ట్రేషను కదలి వారికి వెంటనే రిలీఫ్ ఇచ్చి ఆదుకోగలిగినందుకు ఒక విధంగా సంతోషంగా వుంది. ఇంకో ప్రక్కన రీహేబిలిటేషన్ జరగవలసి వుంది. దానికి ఇంకా కొంత సమయం పడుతుందని పెద్దలకు మనవి చేస్తున్నాను.

గౌరవ సభ్యులు మాట్లాడుతూ ఈ పరిధిలో లేని చాలా విషయాలు చర్చించారు. వాటిలోకి నేను వెళ్లను. కాని కొన్ని విషయాలను మాత్రం వారికి చెప్పదలచుకున్నాను. We set certain targets for ourselves which probably no State has done. We set a target for House sites. 10 lakh houses have been given in the recent past in the State. We were able to give pattas to 99,189 families and out of which physical possession was given to 9,44,252 ie., 94.6 per cent.

SRI ASADUDDIN OWAISI: Not even one has been given in Hyderabad.

SRI P. ASHOK GAJAPATHI RAJU: If I remember correctly my good friend Sri Owaisi took a sermon from me on those names.కానీ దీంట్లో కొంత కొంత హెచ్చు తగ్గులు కనిపిస్తున్నాయి. ఎస్.సిల విషయంలో చూసినట్లయితే వారి ఎలాట్మెంట్ టార్గెట్ ప్రకారం 54.2 శాతం ఇచ్చాము. ఎస్.టి.లకు 116.7 శాతం యిచ్చాము. బి.సి.లకు 146.93 శాతం యిచ్చాము. These are overall in the State. District-wise we have the particulars.అలాగే కొంత హెచ్చు తగ్గులు అవుతూ వచ్చాయి. ఇది కూడా కొంత సర్దుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. Because justice has to be done to all the communities. Where performance has been good we appreciate and where we have fallen short of performance we will try to take steps there to improve the performance.

అధ్యక్షా, కొన్ని కట్ మోషన్స్ కూడా మాకు వచ్చాయి. అందులో ' వికార్ మంజిల్, ప్రకాశ్ నగర్, బేగంపేట్ కు చెందిన ల్యాండ్ గ్రాబింగ్ గురించి ఇంద్రసేనా రెడ్డిగారు కట్ మోషన్ యిచ్చారు. అక్కడ కొందరు ఇల్లీగల్ స్ట్రక్చర్స్ను నిర్మించడానికి ప్రయత్నించారు.Two Structures have been demolished. తమరి ద్వారా గౌరవ సభ్యుల దృష్టికి తెస్తున్నాను. అలాగే హైదరాబాద్, మలక్ పేటలో ప్రభుత్వ భూమికి ప్రొటెక్షను యివ్వడం లేదని వారు ఇంకో కట్ మోషన్ యిచ్చారు. నా సబ్మిషన్ ఏమంటే మేము ప్రొటెక్ట్ చేయడానికి ప్రయత్నిస్తున్నాము. MRO, Saidabad has taken septs to protect Government lands by filing Land Grabbing Cases as well as removing encroachments physically.కట్ మోషన్ యిచ్చారు. For not issuing Pattedar Passbooks to the farmers అని 5 సంవత్సరాల తరువాత కూడా పాస్ బుక్స్ ఇవ్వలేదని చెప్పారు. అయితే కొందరు గౌరవ సభ్యులు మాట్లాడుతూ, 95 శాతం పట్టాదారు పాస్ బుక్స్ యిచ్చామని, అయితే ఈ 5 శాతం మాత్రం ఎందుకు యివ్వలేకపోతున్నారో చెప్పమని అడిగారు. ఈ 5 శాతం ఇవ్వలేక పోతున్నామంటే, చాలా చోట్ల లిటిగేషన్స్ వుండటమేనని తెలియజేస్తున్నాను. ఓనర్స్కి ఆక్యుపెంట్స్కి మధ్య చాలా డిస్ప్యూట్స్ వుండటంతో లీగల్ ప్రాసెస్లో అడ్డు వస్తున్న మాట వాస్తవం .

రా.7.40

అతి త్వరగా ప్రయత్నించడానికి ప్రయత్నిస్తావున్నాము. పట్టాదారు పాస్ పుస్తకాలు 1,03,51,398 ఇవ్వడానికి ప్రయత్నం ఇస్తే 98,35,518 ఇప్పటికే ఇవ్వగలిగాము. టైటిల్ డీడ్సు 1,35,09,155 ఇవ్వడానికి ప్రయత్నిస్తే 97,05,390 మనం ఇవ్వగలిగామని తమరి ద్వారా గౌరవ సభకు తెలియచేస్తున్నాను. అర్బన్ ల్యాండ్ సీలింగ్ చట్టాలు ఎందుకు అమలు కావడం లేదని అన్నారు. ఎయిమ్స్ అండ్ ఆబ్జెక్టీవ్స్ ఎచీవ్ కాలేదని అందరికి తెలుసు. There is a Cabinet Sub-Committee

looking into it. What can we do? What are the alternatives before us? We have to see. రిజిస్ట్రేషన్ స్టాంప్సు మీద కట్ మోషన్సు శ్రీ బసవరాజు సారయ్య, శ్రీ పి .వీరయ్య ఇచ్చారు They said that there is a rampant corruption in the Registration Department. కరప్షన్ లేదని మనం ఎవరం అనడంలేదు ఈ జబ్బు నుంచి తీసిపారవేయడానికి విశ్వప్రయత్నాలు చేస్తున్నామని గౌరవ సభ్యులకు తెలుసు. We will take action. నెట్‌వర్కు,చేస్తే బాగుంటుందని ఇది తగ్గడానికి ఆస్కారం ఉంటుంది. సిస్టమ్స్ ఇంప్రూవ్ అవుతాయి ఈ దిశలోనే ప్రయాణం చేస్తున్నాము . తమరి ద్వారా గౌరవ సభ దృష్టికి తీసుకొస్తున్నాను. ఇంకో కట్ మోషన్ శ్రీ వనమా వెంకటేశ్వరరావు, శ్రీ యూనిస్ సుల్తాన్ ఇచ్చారు for the abnormal increase in the registration charges. ఇది నా అభిప్రాయంలో కాస్త సత్యదూరం, చార్జీలు ఇటీవల రివైజ్డు కాలేదు అర్బన్ ఏరియాస్‌లో స్ట్రక్చర్సు రేట్సు ప్రతి సంవత్సరం చేయాలని అనుకొన్నాము . గ్రామీణ ప్రాంతాలలో 2 సంవత్సరాలలో ఒకసారి రేట్సు రివైజ్ చేయాలని అనుకొన్నాము. కాని from 1/8/2000 only structure rates were revised. ధరలు ఎలా పెరుగుతున్నాయి అనేది to bring it close to the actual costs . ఇంకొక కట్ మోషన్ ఇచ్చారు for non-availability of certain stamp papers in the market. మార్కెట్‌లో అన్నీ డినామినేషన్స్‌లో స్టాంప్సు దొరుకుతున్నాయి. ఇంకొక కట్ మోషన్ ఇచ్చారు for shifting Registration office to a private building at a higher rate of rent. ఆఫీసులు షిఫ్టు అవడం వాస్తవం ఎక్కువ ప్లేస్ తీసుకోవడం వాస్తవం . రూ.4.50 నుంచి రూ. 5 వరకు రూపాయలకు స్క్వేర్ ఫీట్ పెరిగిన మాట వాస్తవం . సౌకర్యాలు కూడా పెరిగాయి, ఆదాయాలు కూడా పెరిగాయి. ఇవి అన్నీ పెరిగినా it is not done with any malafide intention in mind. ఈ కట్ మోషన్సు విత్‌డ్రా చేసి ఈ రెండు డిమాండ్సు పాస్ చేయమని కోరుతున్నాను. అయితే నేచరల్ కలామిటీస్‌కు వచ్చేసరికి ఎవరు మాకు కట్ మోషన్సు ఇవ్వలేదు. This is a good indication. Because this House probably realised that this State is probably the best performing State in our country as far as Natural Calamity Relief Fund given to the victims is concerned. Probably we do have a scope for improvement and we intend to harness with scope and go ahead.ý

SRI ASADUDDIN OWAISI: No money for relief now, the Finance Minister said.

SRI P. ASHOK GAJAPATHI RAJU: We have already crossed our Budget even before the Budget is passed as Sri Owaisi has pointed out. Not that he has not pointed it out. He also asks me how and where I will get money from. I will of course ask my colleague Finance Minister. I am sure we will be able to balance the books at the end of the year. But as of now definitely we have shortage of budget. There is no doubt about it. We have now made certain requests to Government of India. They have informed us that they would release Rs.100.00 crores as Ways and Means Advance. Of course we all know that we have to adjust by the end of the year. They did release Rs.2.00 crores

through the Ministry of Surface Transport for the repairs of the National Highways. Like this, there are lot of things including IAY etc., So, we are working at it.

SRI ASADUDDIN OWAISI: Hyderabad Sir?

SRI P. ASHOK GAJAPATHI RAJU: Hyderabad is also a part of the State of Andhra Pradesh and will definitely receive attention.

SRI ASADUDDIN OWAISI: Rs.100 crores required. Only Rs.10 crores were given for Hi-tech City.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Requirements are very much higher. There is no doubt about it.

SRI ASADUDDIN OWAISI: Kindly enlighten us about remaining Rs.90 crores.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Rehabilitation is under process. It has to happen. We are now closing certain schemes meant for rehabilitation in certain places. Because we don't have money we are not going to sit down and allow things to happen. We will try and raise funds and see what happens. More or less similar things have been mentioned here. But there has been a stress on ration cards. I am sure that when the Civil Supplies Demand comes up, my colleague will naturally give his reply. Of course, the Revenue Administration helps in identifying the people. Sri Narasimhaiah has talked about Revenue Sadassu. We have achieved substantial work through Revenue Sadassu. Of course in his usual way he was thinking about our efficiency. He is entitled to hold his own opinion.

SRI ASADUDDIN OWAISI: What about Reconciliation of Revenue and Wakf Board records?

SRI P. ASHOK GAJAPATHI RAJU: I think it is a good idea. Among Government, Endowments and Wakf a number of disputes are going on. We will see what can be done on that line.

On Certification certain difficulties have been brought to our notice. We are trying to develop data bank so that the things can become very easy here. There is a suggestion that duplicate certificate should be done in the affected areas.

Sri Ratnakar Rao garu has talked about land which has been assigned moving from the poor assignee to people who are ineligible. If any specific case comes up, it is our duty to protect the

weaker sections and we shall have to do it. He had also talked about banning of racing which is not the subject matter of these Demands.

Sri Venugopala Reddy suggested that the Sadassu should be held once in three months. We do understand all these things. The sentiment as expressed by the Members will have to be taken into consideration. I would like to bring to the notice of my good friend Sri Asaduddin Owaisi that a comprehensive project is under formulation and is going to be posed to DFID for assistance, for resoration and rehabilitation work in the twin cities with an outlay of about Rs. 5 crores. It will be a sizeable amount. The DIFD team is currently holding discussions with the State Officials.

I request the Hon'ble Members to withdraw their cut mot ions and pass these demands. Thank you.

రా.7.50

CHAIRMAN: The Hon'ble Minister for Finance to reply to the debate on Demand No.XLVI - Surveys and Statistics.

శ్రీ వై.రామకృష్ణుడు :- అధ్యక్షా, సర్వే అండ్ స్టాటిస్టిక్స్ డిమాండ్ నెం.46 ని సభముందుంచడం జరిగింది. ఎవరూ దీనిపైన స్పందించ లేదు. కట్‌మోషన్స్ కుడా దీనిపైన ఏమీ లేవు. ఈ శాఖపై కోట్లాది యాపాయలు ఏవైతే ఖర్చు చేస్తున్నామో, ఆ ఖర్చు చేసిన దాని ఫలితాన్ని ' డేటా' రూపములో కలెక్ట్ చేసి దానిని కంపైల్ చేసి రాష్ట్రాభివృద్ధి ఎట్లా ఉంది, సోషల్ ఇండికేటర్స్, ఎకనమిక్ ఇండికేటర్స్, ఎకనమిక్ సర్వే రూపంలో ఒక బుక్ పబ్లిష్ చేసి సభముందుంచబోతున్నాము. దీని ఎఫెక్టివైజ్ రూ.20 కోట్లు ప్లాన్ క్రింద, నాన్ ప్లాన్ క్రింద పాస్ చేయాలని కోరుతున్నాను.

CHAIRMAN: Hon'ble Minister for Commercial Taxes to reply to the debate on Demand No. VIII.

శ్రీమతి జె.లక్ష్మీ పద్మావతి :- అధ్యక్షా, కమర్షియల్ ట్యాక్స్ శాఖ మన ప్రభుత్వానికి ముఖ్యమైన ఆదాయం సమకూర్చే శాఖ. దీనిపైన కొన్ని కట్‌మోషన్స్ ఇవ్వడం జరిగింది. దీంట్లో మొదటిది కొన్ని కంపెనీలకు అమ్మకపు పన్నులను మినహాయించామని గౌ. రాజశేఖరరెడ్డి, కన్నా లక్ష్మీనారాయణ, సురేష్‌రెడ్డి గార్లు అడగడం జరిగింది. దీనిని నోటీస్ చేసిన వెంటనే స్పందించి ధృవ పత్రాలను రద్దు చేసి ప్రభుత్వానికి ఒక్క పైసా కూడా నష్టం రాకుండా వాటిపైన చర్యలు తీసుకోని వసూలు చేయడం జరిగింది. సభ్యులు శ్రీ ఇంద్రసేనారెడ్డి గారు కల్చరల్ క్లబ్స్ గురించి అడిగారు. కొన్ని కొన్ని క్లబ్బులకు మెమోరండం ఆఫ్ ఆర్టికల్స్ ఉండడం వల్ల అన్ని అంశాలను పరిశీలించి వాటి నుండి కూడా కలెక్ట్ చేయడం జరుగుతోంది. గౌరవ సభ్యులు శ్రీ టి.జీవన్‌రెడ్డి, రామనారాయణరెడ్డి, వివేకానందరెడ్డి గార్లు వాణిజ్య పన్నుల శాఖలో ఎక్కువగా అవినీతి ఉందని ఆరోపణలు చేయడం జరిగింది. ఈ ఆరోపణలలో నిజం లేదు. వాటిని పరిశీలించి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం జరుగుతోంది. సామాన్య ప్రజలకు ఉపయోగపడే సరకులపై అమ్మకపు పన్ను పెంచారని శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మీ, గల్లా అరుణ, కె. సురేఖ గార్లు అడగడం జరిగింది. సామాన్య ప్రజలకు ఉపయోగపడే సరకులపై రేట్లు పెంచారని అనడంలో నిజం లేదు. 1-1-2000న యూనిఫాం ఫ్లోర్ రేటుని సెంట్రల్ గవర్నమెంట్ అమలు చేసినప్పుడు, సామాన్య ప్రజలకు ఉపయోగించే పాలు, ఉప్పు మొదలైన రేట్లు పెంచినందుకు మన ప్రభుత్వం స్పందించి కేంద్రముతో పోరాడి వాటిని తగ్గింపజేసిందని తెలియజేస్తున్నాను. సామాన్యులపై భారం వేయడం జరిగిందని వారు చెప్పడం వాస్తవం కాదు. శ్రీ డి.నాగేందర్, డి. శ్రీధర్‌బాబు, బొమ్మా వెంకటేశ్వర్లు , పెద్ద వర్తకుల

నుంచి, మిల్లర్ల నుండి అమ్మకపు పన్నుని సక్రమంగా వసూలు చేయడం లేదని చెప్పారు. దీంట్లో నిజం లేదు. ఈ సంవత్సరం మొదటి క్వార్టర్‌లో వంట నూనెల నుంచి పన్ను వసూలు పోయిన సంవత్సరం కంటే 4 కోట్ల రూపాయలు ఎక్కువగా వసూలు చేయడం జరిగింది. 1999 జూలై నుండి 2000 సంవత్సరం జూలై వరకు పోలిస్తే తనిఖీలు సక్రమంగా నిర్వహించి రూ.296 కోట్ల మేర ఆదాయం పెంచామే తప్ప తగ్గించలేదని తెలియజేస్తున్నాను. 17 శాతం వరకు పెంచామని తెలియజేస్తున్నాను. ఇతర వస్తువుల వర్తకుల విషయంలో కూడా ఇదే మాదిరిగా చర్యలు తీసుకోవడం జరుగుతోంది. అవసరమైన చోట జరిమానాలు విధించడం జరుగుతోంది. అసదుద్దీన్ ఒవైసి 15 లక్షల కంటె తక్కువ టర్నోవర్ కల డీలర్స్ నుండి అసెస్‌మెంట్ తీసుకోవడం లేదని అన్నారు. రాష్ట్రములో 2 లక్షల 58 వేల 880 మంది డీలర్లు ఉంటే 2 లక్షల 9 వేల 629 మంది దగ్గర నుండి ఎ.ఎ.9 రిటర్న్ తీసుకోవడం జరిగింది. మిగతా వారికి కబురు చేసి పూర్తి చేయడం జరుగుతోంది. ఇప్పటికి రూ.19.67 లక్షలు వసూలు చేయడం జరిగింది. ఫ్లోర్ రేటుని అమలు చేస్తున్నాము కాబట్టి డిఫరెంట్ టైప్స్ ఆఫ్ రేట్లు ఉన్నాయి. లోకల్‌గా వ్యాపారము జరిగితే ఎ.పి.జి.ఎస్.టి, క్రింద, ఇతర రాష్ట్రాలలో వ్యాపారం జరిగితే సి.ఎస్.టి క్రింద వసూలు చెస్తున్నాము. రాజ్యాంగ ప్రకారం రెండూ కలిపి చేయడం సాధ్యం కాదు. సినిమా థియేటర్ల గురించి, ఎంటర్‌టేన్‌మెంట్ ట్యాక్స్, ప్రొఫెషనల్ ట్యాక్స్, హోటల్స్ నుండి లగ్జరీ ట్యాక్స్, హార్స్ రేస్ పై బెట్టింగ్ ట్యాక్స్ రాజ్యాంగ పరంగా రకరకాల పన్నులు వసూలు చేయడం జరిగింది. వ్యాపారస్థులపై వివిధ రూపంలో వసూలు చేయడం జరుగుతోంది. అన్నిటినే కలిపి ఒకే రకంగా పన్నులు వేయడం కుదరదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

కంప్యూటరైజేషన్ విషయమై, రామ్ ఇన్‌ఫోటెక్‌వారు కంపాక్ట్ 2020 ప్రోగ్రాం తయారు చేశారు. దీనిని ఈ శాఖలో అమలు చేస్తున్నాము. గతంలో ఫాక్స్‌ప్రో లో ప్రోగ్రామ్‌ని మా శాఖ స్వయంగా తయారుచేసింది. దీంట్లో వై2కె సమస్య ఎదురు కావడం వల్ల, కంపాక్ట్ 2020 ప్రోగ్రాంని నిపుణులు సజస్ట్ చేశారు. ఇది 'ఒరాకెల్' ల్యాంగ్వేజీలో తయారు చేయడం జరిగింది. ఇది బాగానే పనిచేస్తోంది. దీనికి సభ్యులు చెప్పినట్లు రు. 50,60 లక్షలు ఇవ్వలేదు. కేవలం రు.15 లక్షలు మాత్రమే ఇవ్వడం జరిగింది. దీని ద్వారా అన్ని కేంద్రాలనుండి, డివిజినల్ ఆఫీసర్లనుంచి, చెక్ పోస్టుల నుంచి వచ్చే సమాచారం కంప్యూటర్ ద్వారానే వచ్చే పరిస్థితి నేడు ఉంది. సభ్యులు ఓల్డ్ ఎరియర్స్ గురించి చెప్పారు. చాలా చోట్ల వివిధ కోర్టుల్లో ఉండడం వల్ల చాలా బకాయిలు రావాల్సి ఉంది వీటి విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి వసూలు చేయడం జయగుతోంది. హోటల్స్ విషయంలో కొన్ని నిబంధనలకు లోబడి 5 లక్షల టర్నోవర్ ఉన్న వాటికి రెండు శాతం పన్ను చెల్లించాలి. వసూలు చేయాల్సిన బాకీలను సక్రమంగానే వసూలు చేస్తున్నాము. 1-4-2000 నుండి ట్యాక్స్ హాలిడే ఇవ్వడం లేదు. సెంట్రల్ ఫ్లోర్ రేట్లకి అనుగుణంగా 'వే బిల్స్' ' సి 'ఫామ్స్ ఇవ్వడానికి స్పష్టమైన నార్మ్స్ ఇవ్వడం జరిగింది. గెజిటెడ్ అధికారులు మాత్రమే ఇస్తారు. రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్స్ గురించి కూడా స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అధికార్లకు డిస్‌క్రిమినేషన్ లేకుండా ఎంత సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాలో నిర్ణయం చేయడం జరిగింది. సిటిజన్ చార్టర్ కూడా ప్రకటించారు. 7 రోజులలో ఇవన్నీ ఇవ్వాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

రా.8.00

బెట్టింగ్ ట్యాక్స్ తీసుకోవాలన్నారు, ప్రస్తుతానికి అటువంటి ఆలోచన లేదు. అన్ని ఆఫీసుల్లో నెట్‌వర్క్ సదుపాయం ఏర్పాటు చేయాలన్నారు, ఇది చాలా మంచి సలహా . నెట్ వర్కింగ్ చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి . అలాగే చెక్‌పోస్టుల్లో తనిఖీలు సరిగా జరగడం లేదని చెప్పారు. స్వయంగా నేను చాలా చెక్‌పోస్టులను తనిఖీ చేసి పరిస్థితులను బట్టి ఏదైనా ఎవేషన్ వుంటే పనిష్ చేయడం జరిగింది . అలాగే చెక్‌పోస్టుల్లో అడ్వాన్సులు తీసుకుంటున్నారని చెప్పారు. ఎలాంటి అడ్వాన్సులు తీసుకోరు, సంబంధిత కాగితాలు లేనపుడు, అనుమానాలున్నపుడు వాళ్ల దగ్గర ఫైన్ వసూలు చేయడం జరుగుతోంది . గద్దె బాబూరావుగారు మాట్లాడుతూ, షాపుల్లో బిల్లులు ఇవ్వడం లేదన్నారు. బిల్లులు తప్పకుండా తీసుకోవలసిన బాధ్యత వినియోగదారుల మీద వుంది . చెక్‌పోస్టులను ఇంప్రూవ్ చేయడం గురించి చాలా మంది చెప్పారు. వాటిని తప్పకుండా

ఇంప్రూవ్ చేస్తాం . యానాం సమస్య గురించి చెప్పారు, దాని గురించి కూడా మనం అక్కడ గట్టి భద్రత పెట్టి చెక్‌పోస్టును అరేంజ్ చేయడం వల్ల, అక్కడి నుంచి వాళ్లు మనతో చర్చలు జరపడానికి రావడం జరుగుతోంది, ఆ సమస్య కూడా త్వరలోనే పరిష్కారం అవుతుందని మనవి చేస్తున్నాను. వెహికిల్స్ గురించి చెప్పారు, దాని గురించి మనం ఎంట్రీ ట్యాక్స్ పెట్టడం జరిగింది . దాని ద్వారా మనకు ట్యాక్స్ నష్టమేమీ రాకుండా చర్యలు తీసుకుంటున్నాం . అందరూ మాట్లాడుతూ చాలా సలహాలు ఇవ్వడం జరిగింది . వీటన్నంటినీ సక్రమంగా అమలుచేసి, మేము కూడా పటిష్టమైన చర్యలు తీసుకుని, చెక్‌పోస్టుల దగ్గరే గాకుండా రోడ్ల మీద కూడా ఉదయం నుంచి సాయంత్రం వరకు తనిఖీలు చేసి ఎక్కువ రెవెన్యూ తేవడానికి ప్రయత్నం చేయడం జరుగుతుంది. పోయిన మార్చి ఆఖరివరకు రూ.6.40 కోట్ల ట్యాక్స్‌ను వసూలు చేయడం జరిగింది . ఈ సంవత్సరానికి రూ .7202 కోట్ల వరకు టార్గెట్‌ను నిర్ణయించడం జరిగింది .17 శాతం గ్రోత్‌తో మనం ముందుకు పోతున్నాం. ఈ విషయంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ముందు వుంది . అందువల్ల అవినీతితో మనం ట్యాక్స్ పోగొట్టుకుంటున్నామని చెప్పడం సరైంది కాదు. సరైన ఆధారాలతో చూపిస్తే తప్పకుండా చర్యలు తీసుకుని వాటిని సరిదిద్ది యింకా ఎక్కువ వసూలు చేయడానికి ప్రయత్నం చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటూ, ఇచ్చినటువంటి కట్ మోషన్స్‌ను ఉపసంహరించుకొని ఈ డిమాండ్‌ను పాస్ చేయవలసిందిగా గౌరవసభ్యులను కోరుతున్నాను.

CHAIRMAN: Hon'ble Minister for Excise to reply to the debate on Demand No. VII - Excise Administration.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- అధ్యక్షా, ఈ రెవెన్యూ డిమాండ్ల మీద, రెండుమూడు ఎక్సైజ్ డిమాండ్స్ మీద గౌరవ సభ్యులు కొన్ని అమూల్యమైన సలహాలు ఇవ్వడం జరిగింది . ఈ ఎక్సైజ్ పాలసీని గత కాలంలో చూస్తే, కొన్ని రోజులు ఒకే సైడ్ ఎక్స్‌ట్రీమ్‌గా వెళ్లడం, మరికొన్ని రోజులు మరొక సైడ్ ఎక్స్‌ట్రీమ్‌గా వెళ్లడం జరిగింది . ఇది ప్రాక్టికల్‌గా వీలు కాదనిచెప్పి మధ్యే మార్గంగా ప్రాక్టికల్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పాలసీని అమలు చేస్తూ, దేశంలో మంచి ఎక్సైజ్ పాలసీని అమలు చేస్తున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌కు గుర్తింపు తీసుకరావడమే గాకుండా ప్రక్క రాష్ట్రాలు కూడా ఈ పాలసీని వాళ్ల రాష్ట్రాల్లో అమలు చేయడానికి ఆ శాఖా మంత్రులు, సెక్రట రీలు కూడా ఇక్కడికి వచ్చి అధ్యయనం చేసుకుంటున్నారని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులు ఇచ్చిన సూచనలను, వారి అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఈశాఖలో ఉండే కరప్షన్‌గాని, ఐ.డి.లో జరుగుతున్న విధానాలు గాని, గురునాథరెడ్డి, నర్సింహయ్యగారు చెప్పినట్లుగా కల్లులో జరుగుతున్న కల్తీని కాదనలేమని ఈసందర్భంగా మనవి చేస్తున్నాను. అయినంత మాత్రాన కాంగ్రెస్ పార్టీ కోరినట్లుగా సారా పెట్టే ఉద్దేశ్యం ఈ ప్రభుత్వానికి లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్ .రఘువీరారెడ్డి:- అధ్యక్షా, మేము సారాను పెట్టమని అడిగామా? ఎందుకు అంత దుర్మార్గంగా మాట్లాడతారు?

శ్రీ టి .జీవన్‌రెడ్డి:- అధ్యక్షా, అబ్కారీ శాఖామంత్రిగారు తన మనసులో వున్న మాట, వారు ఏమి చేయద లుచుకున్నారో దాన్ని మా నోటి నుంచి చెప్పించాలని ఆయన ప్రయత్నం చేస్తున్నారు, అది సమంజసం కాదు. సంపూర్ణ మద్య నిషేధం వారే పెడతారు, పాక్షిక మద్య నిషేధం వారే పెడ తారు, ఇప్పుడేమో మధ్యే మార్గంగా అని కొత్త పదం వాడుతున్నారు, ఇదేంటో తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- గురునాథరెడ్డిగారు తన స్పీచ్‌లో ఈ విషయం గురించి మాట్లాడారు, అప్పుడు మీరు హౌస్‌లో లేరు.

శ్రీ టి .జీవన్‌రెడ్డి:- సారా పై నిషేధాన్ని అమలు చేస్తున్నామని చెబుతున్నారు , కాని ప్రతి గ్రామంలో అక్రమంగా సారా లభిస్తోంది, అది ఏరులై పారుతోంది, మీరు నిషేధాన్ని అమలుచేయడంలో విఫలమయ్యారని చెప్పే సందర్భంలో ఆయన ఆవిధంగా అన్నారేమో గాని సారా పెట్టాలని మాత్రం అనలేదు.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- అలాంటి ఆలోచనేమీ ప్రభుత్వానికి లేదని జీవన్‌రెడ్డిగారికి మనవి చేస్తున్నాను. ఈశాఖకు సంబంధించిన కల్లు గురించి, రియల్ ట్యాపర్స్ గురించి గౌరవ సభ్యులు చెప్పారు. ఈసభకు, రియల్ ట్యాపర్స్‌మీద అభిమానం ఉన్న సభ్యులకు, అనుభవం వున్న సభ్యులకు, అదేవిధంగా గతంలో బిజెపి సభ్యులకు, జీవన్‌రెడ్డిగారికి, సిపిఐఎం సభ్యులు నర్సింహయ్యగారికి, వీళ్లంతా వచ్చినపుడు కూడా చెప్పాను, రియల్ ట్యాపర్స్ నుంచి ఈప్రభుత్వం ఒక్క పైసా కూడా ఆశించడం లేదు. బెనామి సొసైటీలనుగాని, మధ్య దళారీలనుగాని, చెట్లు లేని చోట్ల సొసైటీల పేరుతో కల్తీ కల్లు అమ్ముకునే సొసైటీలను పోషించాలని, రక్షించాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదు. చెట్లను కొట్టేసినప్పుడల్లా కూడా పల్లెల నుంచి కార్మికులను తీసుకొచ్చి, అనంతపూర్, మహబూబ్‌నగర్ నుంచి వచ్చి హైదరాబాదులో కల్లును అమ్ముకుంటున్న విషయాల గురించి కూడా చెప్పుకునే అవకాశాలు వున్నాయి . రియల్ ట్యాపర్స్ మీద అభిమానం వున్న సభ్యులు, లక్షలాది మంది నిజమైన గీత కార్మికులకు సహాయం చేయదలుచుకున్న సభ్యులు కొన్ని మంచి సలహాలు ఇవ్వండి, నేరుగా సహాయం చేసే అవ కాశం ఏదైతే వుందో, దాన్ని చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది, ఒక్క పైసా కూడా వారినుంచి ఆశించకుండా రియల్ ట్యాపర్స్‌కు సహాయం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందని, ఎప్పుడూ ఆవిధంగా కట్టుబడి వుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ పి .కిష్టారెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు చాలా మంచి మాట చెప్పారు. నిజమైన గీత కార్మికులకు సహాయం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందని అన్నారు. మంత్రిగారు తన ప్రసంగంలో కూడా చెప్పారు. రియల్ ట్యాపర్స్‌కు సంబంధించి అందులో బోగస్ సభ్యులున్నారని చెప్పి వాళ్లకు టెస్ట్ పెట్టించమని పాపం కమిషనర్‌గారు మెదక్ ఎక్సైజ్ సూపరింటెండెంటుకు వ్రాసినా ఆయన ఎటువంటి చర్యలు తీసుకోలేదు. సూపరింటెండెంట్ వారితో కుమ్మక్కై టెస్ట్ పెట్టడం లేదు. ఫలానా వారు వున్నారని కూడా చెప్పాం . నిజాంబాద్ జులుందారులకు ఈ సొసైటీలను పదిలక్షల రూపాయలకు అమ్ముకుంటున్నారు. ఈవిధంగా చేయడం వల్ల నిజమైన గీత కార్మికులకు ఉపాధి దొరకడం లేదు. ఫలానా వాళ్లను సొసైటీల్లో చేర్చుకోమని మేము పేర్లు యిచ్చినా ఆయన చేర్చుకోవడం లేదు.కలేర్, నిజాంపేటలో వుండే పెద్ద సొసైటీలను ప్రతి సంవత్సరం రూ .25లక్షలకు పెద్దపెద్ద కాంట్రాక్టర్లకు అమ్మి నిజమైన గీత కార్మికుల నోరు కొడుతున్నారు. కావున మంత్రిగారిని అడుగుతున్నాను, ఈ బోగస్ మెంబర్స్‌కు ఎన్నిరోజుల్లో టెస్ట్ పెడతారు, వారు నిజమైన వారైతే మాకు అభ్యంతరం లేదు. నిజమైన కార్మికుల నోరుగొట్టి, అన్యాయంగా డబ్బులు సంపాదించుకోవడాని చేర్చుకున్న బోగస్ మెంబర్స్ గురించి మీరు ఎన్ని రోజుల్లో చర్యలు తీసుకుంటారు? నాకు రోజులు, టైమ్ కూడా చెప్పాలి .

రా.8.10

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- గౌరవసభ్యులు శ్రీ నర్సింహారెడ్డిగారు, రాఘువరెడ్డిగారు వున్నప్పుడు చాలా సందర్భాలలో డిస్కషన్‌క వచ్చింది . సహాయం చేయాలంటె, కరెక్టు ప్రపోజల్స్ ఎక్సైజు డిపార్టుమెంటు నుంచి రావాలి . వారి దగ్గర నుండి ఒక్క పైసా కూడా ఆశించకుండా ఆ పాలసి తయారుచేయడానికి సిద్ధంగా వున్నాము . దానికి తగినట్లుగా రావాలని చెపుతున్నాను . ఆ రకంగా ఎప్పుడు వచ్చినాసరే ఆ పాలసీకి కట్టుబడి వుంటాము . అది ఇవ్వండి మేము ఏక్షన్ తీసుకుంటాము .

శ్రీ పి. కిష్టారెడ్డి :- నేను మెదక్ జిల్లా గురించి స్పెసిఫిక్‌గా చెప్పాను. ఎక్సైజు సూపరింటెండెంటుగారు చేయడం లేదు.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- మిగతా విషయాలు కూడా రిజనబుల్‌గా, ప్రాక్టికల్‌గా వుండాలి. ఎక్కడకూడా ఏరకమైన ఇబ్బంది లేకుండా ప్రాక్టికల్‌గా ప్రొహిబిషన్‌ను నడిపిస్తున్న చిన్న ఎమౌంటు రు 102 కోట్లు – ఎక్స్‌గ్రేషియా, అబ్కారిలో మెర్జ్ చేశాము. సెపరేట్‌గా గీత కార్మికులకు ఒక పాలసిని ఎడాప్టు చేసి రిజిష్టరు అయిన సభ్యులను ప్రభుత్వంగాని, మేము గాని కాపాడుకునేవిధంగా రెన్యుయల్ చేసి అందరికి వెంటనే వచ్చేటట్లుగా ఆ సంఘం తరపున చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. కట్‌మోషన్స్‌ను కొంతమంది ఇచ్చారు. ఐ.డి. మీద శ్రీ రాజశేఖరరెడ్డిగారు, శ్రీ సురేష్‌రెడ్డిగారు, శ్రీ రెడ్యానాయక్‌గారు, ఇచ్చారు. శ్రీ జె.సి. దివాకరరెడ్డిగారు కర్షన్ మీద ఇచ్చారు. ఐ.డి. మీద శ్రీ దివాకరరెడ్డిగారు, శ్రీ సురెష్‌రెడ్డిగారు, పొన్నాల లక్ష్మయ్యగారు ఇచ్చారు. డా. ఎం.వి. మైసూరారెడ్డిగారు, శ్రీ ఎన్. రఘువీరారెడ్డిగారు, ఎంఆర్‌పి మీద ఇచ్చారు. ఎంఆర్‌పిలో అవకతవకలు జరుగుతున్నాయని చెప్పారు. అవకతవకలు ఏమీ జరుగలేదు కాని, 30 పర్సెంటు ఎక్స్‌గ్రేషియాగా ఇచ్చిన మాట వాస్తవం. అవకతవకలు నిరూపిస్తే సరిచేసుకోవడానికి సిద్ధంగా వున్నామని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. శ్రీ ఇంద్రసేనారెడ్డిగారు చీప్ లిక్కర్ మీద కట్‌మోషన్స్ ఇచ్చారు. చీప్ లిక్కర్ అయితే లేదు కాని, ఓన్లీ లిక్కర్ అమ్ముతున్నారు. ఆర్.ఎస్ ఇ.. బెస్టు లిక్కర్ అమ్మడం లేదు. ఈ కట్ మోషన్స్‌ను విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను. రు. 102 కోట్ల 24 లక్షలు, 71 వేలుకు ఈ డిమాండును పాసుచేయాలని గౌరవసభ్యులకు మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. శివరామరాజు :- అధక్షా, పవిత్రతను సంతరించుకున్న శాఖ ఇది. ఎవరు అయినా నాస్తికులు వుంటె చెప్పలేము కాని, గౌరవసభ్యులందరూ, భగవంతుని దర్శించుకుని, పూజలు చేసుకొని, నామినేషన్లు వేస్తారు. ఆ ఎలక్షన్స్ ముందు భక్తిప్రపత్తులతో పూజచేసి ఎన్నిక అయిన తరువాత మళ్లీ భగవంతుని దగ్గరికి వెళ్లి కృతజ్ఞతలు తెలుపుకుంటారు. అటువంటి శాఖ గురించి గౌరవసభ్యులు ఏడుగురు మాట్లాడారు. ఈ శాసనసభ్యులు భక్తి భావంతో, దాని ఆస్తులను ఎంతవరకు కాపాడుతున్నారనేది ప్రశ్న. దురదృష్టం – ఎవరో మహానుభావులు ఎప్పుడో ఆలయాలు కట్టించి కోట్లాదిరూపాయలు ఆస్థిపాస్తులు దానం చేయడం జరిగింది దేవాలయాలలో ధూపదీప నైవేద్యాల కోసం దానం చేసిన ఆస్థిపాస్తులను కౄరంగా అన్యాక్రాంతం చేస్తుంటే మనమందరం ఏమి చేస్తున్నామని ప్రశ్నిస్తున్నాను. అది మన బాధ్యత కాదా? దానిని రక్షించుకోవలసిన అవసరం వుంది. మచ్చుకు రెండు,మూడు విషయాలు చెపుతాను. ఎం.ఎస్ఎన్. ఛారిటీస్ అని కాకినాడలో వున్న సంస్థకు చుట్టుప్రక్కల 124 ఎకరాలు వుంది. దానికి, ఎకరానికి 196 రూపాయలు ఇస్తున్నారు. పన్ను 200 రూపాయలు కట్టాలి. దానికి 4 రూపాయలు వేసి 200 రూపాయలు పన్ను కడుతున్నది. అంటే లాభం కాదు కదా, చేతినుంచి మరో నాలుగు రూపాయలు కలిపి పన్ను కట్టి హక్కులను కాపాడుతున్న దురవస్థ కొనసాగుతున్నది. భద్రాచలం దేవాలయానికి ఆస్థిపాస్తులు లేవు. 1874లో శ్రీ పురుషోత్తమదాసు అనే ఒక మహానుభావుడు 917 ఎకరాలు దానం చేశాడు. 1874 నుంచి నేటివరకూ 917 ఎకరాలపై వచ్చిన రాబడి రు. 5, 126 వుంది. తరువాత ఇంతవరకు ఒక్క పైసా రాలేదు. మొన్ననే కోర్టులో డిక్రీ అయింది. ఇప్పటికి దక్కింది ఆ భూమి. దానిని ఎండోమెంటు డిపార్టుమెంటు తీసుకోబోతోంది అలాగే, చాలామంది పెద్దలున్నారు. ఈ ఎంఎస్ఎన్ ఛారిటీస్ ఒకటి – తునిలో 240 ఎకరాలు వుంది. ఎకరాకు రూ. 16.30 పైసలు వుంది. రెండు పంటలు పండించుకున్న సందర్భం వుంది. ఇంకా చెప్పాలంటె సింహాచలంలో ఎకరానికి 52 పైసలు మాత్రమే వుంది. ఒక అనాసకాయ ఖరీదు ముట్టలేదు. ఆ రకంగా వుంది. కాబట్టి, దేవాదాయశాఖను కాపాడవలసిని బాధ్యత పార్టీరహితరగా అందరి మీద వుంది. దాన్ని మనమందరం ఎవరి నియోజకవర్గంలో వారు ఒకసారి ఆ దేవాలయాల ఆస్థిపాస్తులు క్రమపద్ధతిలో కాపాడాలి. పెద్దలు చెప్పారు.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్సు 65౦ మంది వున్నారనారు. ఇంకా వుండాలి. 6౦ దేవాలయాలకు ఒకరు వున్న మాటవాస్తవం. ఆక్షన్ టైమ్‌కు పెట్టడానికి అవకాశం లేది. ఇ.వో. లసంఖ్యను బాగా పెంచాలి. అలాగే కొందరు సభ్యులు చెప్పారు. టెంపుల్స్‌లో అనేక మంది ఎక్సెస్ స్టాఫ్ వున్న మాట వాస్తవం. వచ్చే రాబడి జీతాలకు సరిపోతుంది. ఎక్సుపెండిచరు ఒక విచిత్రమైన విషయం. కమిట్‌మెంట్సు కూడా వున్నాయి. ఈశాఖకు ఆదాయం భక్తుల ద్వారా వస్తుంది. ఈ విషయంలో ఒకసారి ఆర్థికశాఖామాత్యులు కనికరించాలి. 1999లో 14 కోట్ల 48 లక్షలు 9 వేల 593 రూపాయలు ఇచ్చినవి ట్రెజరిలో నుండి జీతాలు కోసం రు. 10 కోట్ల 48 లక్షల 81 వేల 896 ఇవ్వడం జరిగింది. అంటె దాదాపు 4 కోట్లు శ్రీ యనమల రామకృష్ణుడి ఖజానాలో నిల్వ వుండిపోయింది. రామాలయానికి రినోవేషన్‌కు, ఖర్చుచేయడానికి లేదు. ఆ ఖజానాలోంచి మొత్తం మీద నాశాఖలో ఖర్చుపెట్టడానికి లేదు. పెద్దలు శ్రీ యనమల రామకృష్ణుడుగారు తీసుకున్నారు. అది తిరిగి ఇవ్వాలి. మేము ఖర్చుచేయడానికి ఈ భక్తులు తీసుకోకుండా, వుంటె, ఈ రినోవేషన్స్ వాటికి ఇవ్వడానికి అవకాశం కలుగుతుంది. ఆ ప్రకారంగా ఏడుగురు మాట్లాడారు. వారు ఇచ్చిన సూచనలు పరిగణలోకి తీసుకుని ఈ శాఖను, దేవాలయాల ఆస్థులను రక్షించడంలో మీ అందరి సహకారం కావాలి తప్పనిసరిగా ఈ ఆదాయాన్ని పెంచడానికి ప్రయత్నం చేస్తాము. కాని మీ అందరి సహకారం కావాలి. దానికి ఏడుగురు కట్‌మోషన్స్ ఇచ్చారు. ఇది చిన్న శాఖ – దీనికి ఏడుగురు కట్‌మోషన్స్ ఇవ్వడం న్యాయంగా వుందా? కాబట్టి, దయవుంచి, ఎండోమెంటు డిమాండును 16 కోట్ల 5 లక్షల 77 వేల రూపాయలుతో పాసుచేయాలని కోరుతున్నాను. కట్‌మోషన్స్ కూడా విత్‌డ్రా చేసుకుంటె, లోగడ ఎస్యూరెన్సు ఇచ్చిన ప్రకారం లడ్డూను తప్పనిసరిగా అందచేస్తాను. దీనిని పాసుచేయవలసిందిగా గౌరవసభ్యులను కోరుతున్నాను.
రా. 8 .20

శ్రీ వై. రామకృష్ణుడు :- నేను రికార్డును సరిచేస్తాను. ఎండోమెంటు మినిష్టరుగారు యనమల రామకృష్ణుడుకు కోట్ల రూపాయలు ఇచ్చామన్నారు. అది నిజము కాదు. గవర్నమెంటు ట్రెజరికి వచ్చింది అధ్యక్షా ......

శ్రీ టి. జీవన్‌రెడ్డి :- గౌరవ అబ్కారిశాఖమాత్యులుగారు ఏ విధానం అమలు చేసినా అది మంచి విధానం అనడం సరైంది అనుకోవడం లేదు. వాస్తవంగా ....

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- శ్రీ టి. జీవన్‌రెడ్డిగారు అంతకంటె మంచి పాలసి తీసుకువస్తే ఇంప్లిమెంటు చేయడానికి సిద్ధంగా వున్నాం.

శ్రీ టి. జీవన్‌రెడ్డి :- ఇప్పుడే సజెస్టు చేస్తున్నాను. 1994 శాసనసభ ఎన్నికలప్పుడు రాష్ట్రంలో సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి విచ్చారు 5 ంవత్సరాలు పూర్తికాకముందే దానిని పాక్షికంగా సడలించారు. పాక్షిక సడలింపు అంటే, మాకు అర్థం కావడం లేదు. గౌరవ ముఖ్యమంత్రిగారు రిటేల్ సైన్ షాపులకు అనుమతి ఇస్తున్నారు. అది కేవలం మండల కేంద్రాలలో మాత్రమే ఇస్తున్నారు. దాని వల్ల ప్రతి గ్రామాలలో బెల్టు షాప్పుల్లాగా ఏర్పడుతున్నాయి. ప్రతి గ్రామంలో విస్కీ, బ్రాంది, బీరు దొరుకుతున్నదా – అంటే అతిశయోక్తి కాదు. ప్రతిగ్రామంలో దొరుకుతుందని మీకు తెలిసినప్పుడు దానిని అరికట్టలేకపోయినప్పుడు అక్కడ లైసెన్సులు ఇవ్వండి? లైన్సులు ఇచ్చినట్లయితే ప్రభుత్వానికి ఆదాయం వచ్చే అవకాశం వుంటుంది. ఐఎంఎఫ్ ఎల్. అరికట్టండి. అవినీతి పెరగడానికి ఇది ఒక కారణమని చెపుతున్నాను. దానికి తోడు బార్లకు లైసెన్సులు ఇవ్వడంలేదంటున్నారు. కేవలం మూడు నక్షత్రాలు, 5 – 7 నక్షత్రాల పెద్ద పెద్ద హోటల్స్‌కు ఇవ్వడం జరుగుతున్నది. గౌరవ ముఖ్యమంత్రిగారు మొత్తం రాష్ట్రంలో ఎన్ని బార్లు వున్నాయో, మేయిన్ రోడ్ల మీద ఓపెన్ గా కూర్చుని

తాగుతున్నారు. హోటల్స్‌లో, బార్లలో కూర్చుని తాగడం అరికట్టలేకపోతున్నారు. అటువంటప్పుడు బార్లకు లైసెన్సులు ఇస్తే, ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. రెగ్యులరైజ్‌చేయడానికి అవకాశం వుంటుంది. ఈ విధానం లోపభూయిష్టం కాదాయని అంటున్నాను. రాష్ట్రప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బంతధులు పడుతున్నది. అందుకు విద్యుచ్ఛక్తి భారం వేస్తున్నారు. ఆబ్కారిశాఖ కోల్పోతున్న ఆదాయాన్ని రాబట్టగలిగితే విద్యుత్ ఛార్జీలు పెంచడానికి వీలు లేదు. సారాయి గురించి చెప్పారు. మొత్తం రాష్ట్రంలో, అక్రమ సారా దొరకని గ్రామం వుంటె వారిని చెప్పమనరి? ఇక్కడ నుంచే, శాసనసభ నుంచి వారిని ఆ గ్రామాలకు తీసుకెళ్తాను. మీకు సారాయి పొట్లాలు ఇప్పిస్తాను. వారిని ఎందుకు అరికట్టలేకపోతున్నారు. దీనికి బాధ్యులు ఎవరు? దయచేసి ప్రభుత్వం ఏదైనా చట్టాన్ని రూపొందించాలి. ఆ చట్టాన్ని అమలుచేయడానికి ఖచ్చితమైన చర్యలు తీసుకోవాలి గీత కార్మికుల గురించి రాష్ట్రప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు తీసుకోవడానికి సిద్ధంగా వుందన్నారు – సంతోషం. ఎస్‌సిలకు లాండు పర్చేజింగు ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా చేయడం జరుగుతుంది. అదేవిధంగా, బ్యాంకుల ద్వారాగాని, బిసి కార్పొరేషన్ ద్వారాగానది, 5౦ పర్సెంటు సబ్సిడీ ఇచ్చి, 50 పర్సెంటు గవర్నమెంటు రుణాలుగా ఇచ్చి కొనుక్కోవడానికి ప్రభుత్వం సహాయపడాలి. ప్రభుత్వ భూములు అందుబాటులో లేకుండా పోతున్నాయి. ఇతర భూములను గీతకార్మికులు కొనడానికి రుణాలు ఇచ్చే విధంగా ఏయాలి. రెవిన్యూ శాఖమంత్రిగారు అందరికి పాసుబుక్కు ఇచ్చారన్నారు. ఇబ్బంది ఏమిటంటె, రిజిస్ట్రేషన్ ఆఫీసులో పాసుబుక్ లేనిదే చేయడం లేదు. కాబట్టి, మీరు 100 శాతం పాసుబుక్కు ఇచ్చేవిధంగా చర్యలు తీసుకోండి. 11 కాలం అంటె, పట్టాదారు కాలం – 16 కాలం అంటె, ఆక్రమణదారు కాలం. ఆక్రమణదారుకు పట్టాదారు రిజిస్ట్రేషన్ చేద్దామంటె, కుడా పాసుబుక్స్ ఇవ్వడం లేదు. ఈ పాసుబుక్కు మొత్తం ఇచ్చేవరకు రిజిస్ట్రేషన్ ఆఫీసులో పాసుబుక్ కావాలని ఇన్‌సిస్టు చేయకుండా గవర్నమెంటు ఆర్డర్స్ ఇవ్వాలి. దానిని ఎక్సుటెండుచేయండి?

శ్రీ బుచ్చయ్య చౌదరి:– రెండు శాఖలకు సంబంధించి రెండు సలహాలు, ఇస్తూ, వివరణ కూడా కోరుతున్నాను. దేవాదాయశాఖకు సంబంధించి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్, డిపార్టుమెంటు సైడ్‌గాని కొంతమందితో కొల్యూడ్ కావడం వల్ల రావలసిన ఆదాయం రావడం లేదు. తూర్పు గోదావరి జిల్లాలో కౌలుకు ఇచ్చిన భూములను అమ్మేటప్పుడు గ్రామ సభలు పెట్టి అమ్మడం జరిగింది. తూర్పుగోదావరి జిల్లా కలక్టరుగారు ఇలా నిర్ణయం తీసుకుని గ్రామ సభల ద్వారా అమ్మడం వల్ల సత్ఫలితాలు వచ్చాయి. గ్రామ సభలు నిర్ణయం చేసే విధానాన్ని అమలు చేస్తారా? రెండవది –– దేవాదాయ భూముల్లో ఎన్నో సంవత్సరాల నుంచి నివసిస్తున్నారు. పేద వారు వున్నారు – 5౦ గజాలలో, 100 గజాలలో ఇళ్లుకట్టుకుని వున్నారు. వారికి రిజిస్ట్రేషన్ చేసేటప్పుడు తక్కువ ధర నిర్ణయించి వారికి న్యాయం చేయాలని కోరుతున్నాను. పేదవారు ఒక్కరూపాయి కూడా కట్టలేని స్థితిలో ఉన్నారు. రాష్ట్రంలో ఆబ్కారి విధానంలో ఇల్లిసిట్ సారాయి వల్ల చాలా నష్టం జరుగుతోంది . చీప్ లిక్కర్ కు అనుమతి ఇవ్వడం జరిగింది ఈ చీప్ లిక్కర్‌తోబాటు వేరే సారాయిని కూడా తయారు చేస్తున్నారు. ఈ చీపి లిక్కర్‌ను అక్రమంగా తయారు చేసి రోజు అనేక చోట్ల, ప్రతి టౌనులో వ్యాపారస్తులు సిండికేట్లుగా ఏర్పడి అమ్ముతున్నారు. ఫలితంగా పేదవారు నాటుసారాను తాగి ఆరోగ్యాన్ని పాడుచేసుకుని నష్టపోతున్నారు. కనుక, ఈ సిండికేటు విధానాలను తగ్గించి చీప్ లిక్కర్ తక్కువ అమ్మేలాగా చూడాలి. మీరు ఇచ్చినది మార్కెట్ కావడం లేదు . మార్కెట్‌లో తక్కువ రకమైనవి అందుబాటులో వుండడం వల్ల అవి అమ్ముడుపోవడం లేదు. వారు నాటుసారాకు వెళ్లకుండా వుండడానికి తగిన కార్యాచరణ కార్యక్రమాన్ని తీసుకోవలసినదిగా కోరుతున్నాను.
రా. 8.30

శ్రీ ఎన్ . రఘువీరారెడ్డి :- కమ్మర్షియల్ టాక్సు మంత్రిగారిని క్లారిఫికేషన్స్ అడుగుతున్నాను . మళ్లీ టాక్సులు పెంచము అనేటటువంటి ఖచ్చితమైన హామీ ఇస్తారా? రెండవది- రెవిన్యూశాఖామాత్యులు చెప్పాలి . రాష్ట్రంలో కొత్తగా జిల్లాలు ఏర్పాటు చేసే ఆలోచనవ ఏదైనా వుందా? ఆవిధంగా ఎన్ని జిల్లాలు తీసుకోవాలి . ఎలక్షన్స్ ముందు కొత్తగా రెవిన్యూ డివిజన్స్ చేస్తామనే మాట ప్రభుత్వం ప్రకటించింది . దాదాపు అయిపోయింది అనేది చెప్పారు . చేస్తే ఎప్పటిలోగా చేస్తున్నారు? ఎన్ని చేస్తున్నారు - రాష్ట్రం అంతటా, మూడవది - సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో కంప్యూటరైజేషన్ అయిన తరువాత కొంతవరకు కరప్షన్ తగ్గింది . రాష్ట్రంలో మిగితా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో కంప్యూటరైజేషన్ ఎప్పటిలోగా చేస్తారు? నాలుగవది ఇ- ఎసెస్‌మెంటు కమిటిలో చాలా అవకతవకలు జరుగుతున్నాయి . గతంలో కాంగ్రెసు ప్రభుత్వం ఉన్నప్పుడు ఎసెస్‌మెంటు కమిటిలో అన్ని రాజకీయ పార్టీలకు సంబంధించిన ప్రతినిధులు వుండేవారు .

(అంతరాయం )

శ్రీ జి . హనుమంతరావు :- అది కరెక్టు కాదు ....

ఛైర్మన్ :- మీరు చెప్పండి? ......

శ్రీ ఎన్ . రఘువీరారెడ్డి :- అక్రమాలను అరికట్టడానికి - హెడ్ఏక్‌ను తగ్గించడానికి ఈ ఎసైన్‌మెంటు కమిటిలో అన్ని పార్టీలకు సంబంధించిన ప్రతినవిధులను సభ్యులుగా వుండేవారు . వరదలు వచ్చిన సందర్భంలో మీరు రిలీఫ్ - బట్టలు, డబ్బులు ఇస్తున్నారు . అందులో చాలా దుర్వినియోగం అవుతోంది . కాబట్టి, గ్రామస్థాయిలి, మండలస్థాయిలో ఆల్ పార్టీకి సంబంధించినటువంటి ఒక మానిటరింగు కమిటిని ఏర్పాటుచేస్తే అది బాగా తగ్గడానికి అవకాశం వుంటుంది . కాబట్టి, దానిని ఏర్పాటు చేస్తారా?

(అంతరాయం )

గౌరవ సభ్యులు :- ఉపన్యాసం ఏ మిటి?

శ్రీ ఎన్ . రఘువీరారెడ్డి :- నేను ఉపన్యాసం ఇవ్వడం లేదు . నేను ఏమి అడుగుతున్నాను . స్ట్రేట్‌గా అడుగుతున్నాను . మీ ఆలోచనల గురించి చెప్పవద్దు అంటె ఖచ్చితంగా చెప్పండి? అరక్ మళ్లీ ఇంట్రడ్యూస్ చేయము అని ఖచ్చితంగా హామీ ఇవ్వవలసిందిగా నేను కోరుతున్నాను . ఇంకొకటి, బార్లు మళ్లీ ఓపెన్ చేయము అని చెప్పండి - ఎందుకంటె, మీ విధానం అది . ఈ ఇల్లిసిట్ లిక్కర్‌ను ఖచ్చితంగా కంట్రోల్ చేస్తామని కూడా మీరు హామీ ఇవ్వాలి . అది ఇంప్లిమెంటు కూడా చేయాలి . దేవాదాయశాఖ మంత్రిగారిని చూస్తే కరెక్టుగా దేవుడున్నట్లు ఉన్నాడు . కొంతమందికి పూనకం వస్తుంది . కాని, ఇక్కడ మాత్రము ఉపన్యాసం చెప్పాల్సి వస్తోంది . మా దగ్గర అప్పుడప్పుడు పూనకం వస్తుంది . మంత్రిగాకి పూనకం వచ్చినట్లు వుంది . దేవుడున్నట్లు వున్నాడు . దేవున్ని చూసినట్లు వుంటుంది . మా వేంకటేశ్వర స్వామిని చూసినట్లు వుంది . దేవాలయాల భూముల్లో హౌసు సైట్స్ పేదవారికి డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగింది . ఆ టెంపుల్స్‌లో నైవేద్యం పెట్టడానికి , పూజలు చేయడానికి దిక్కులేని పరిస్థితి వుంది . ఆ లాండ్సు ఏవి అయితే అమ్మారో ఆ డబ్బును ఆయా టెంపుల్స్ ఖాతాల్లో డిపాజిట్ చేయవలసిన అవసరం వుంది . ఆవిధంగా డిపాజిట్‌చేస్తే వచ్చిన ఇంటరెస్టుతో టెంపుల్స్ నిర్వహణ చేయడానికి మీరు ఏమి చర్య తీసుకుంటారు?

డా . ఎం .ఎస్ . పార్థసారథి :- రెవిన్యూ శాఖలో రెస్పాన్సు లేనికారణంగా ఎవరు అప్లికేషన్స్ ఇచ్చినా దానికి సంబంధించిన రికార్డు లేనికారణంగా అది ఎంఆర్‌వొ ఆఫీసు నుంచి జవాబు లేదు . ఏమి చర్యలు తీసుకోవడం లేదు . 4 – 5 సార్లు, రిప్రజెంటు చేస్తే, చర్య తీసుకోవడం లేదు . ఖచ్చితంగా 10 – 15 రోజులలో దనిని శాంక్షన్‌గాని, రిజెక్టు గాని చేయాలి . ఆ విధమైన విధానాన్ని తీసుకువస్తారా? 95 పర్సెంటు పట్టాదారు పుస్తకాలు ఇచ్చామని రెవిన్యూ మంత్రిగారు చెప్పారు . కాని వాస్తవంగా వి .ఎ . వొ దగ్గర వేలాది, వందలాది పుస్తకాలు అట్లాగే పంచకుండా వున్నాయి . గ్రామ రైతులు వెళితే, పాసుబుక్ లేదని చెప్పే పరిస్థితి వుంది . చాలా మందికి ఈ పాసుబుక్కు అందలేదు . అది మాత్రం వాస్తవం . 5 పర్సెంటు మాత్రమే అందలేదు అంటున్నారు . ఆ 5 పర్సెంటు రాని వారి లిస్టును ఆయా సంబంధిత అధికారులకు ఇచ్చి మిగతా వారందరికి కూడా పాసుబుక్కు కంపల్‌సరిగా ఇస్తే బవరం తీరుతుంది . మొన్న అనంతపూర్ జిల్లాలో వేరుశనగ విత్తనాలుకోసం పాసుబుక్కు తీసుకొని రావాలన్నారు . లేకుంటె, ఎంఆర్‌వొ సర్టిఫికెట్ తీసుకునిరావాలన్నారు . నిజమైన రైతులు వేరుశనగ విత్తనాలను కొందామంటె, దళారులు అడ్డు వస్తున్నారు . కాబట్టి టైమ్ బౌండు ప్రోగ్రామ్ పెట్టి ఎవరికి అయితే ఇవ్వలేదో వారి లిస్టు తయారుచేసి పాసుపుస్తకాలు ఇవ్వాలని కోరుతున్నాను . అందరికి పాసుపుస్తకాలు అందంచి అన్ని సదుపాయాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటారని మీద్వారా అభ్యర్థిస్తున్నాను .

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, ఎక్సైజు మినిష్టరుగారు ఏ మన్నారంటె, గీత కార్మికులకు సంబంధించి ఏరకమైన టాక్సు లేకుండా చెట్లను ఇవ్వడానికి సిద్దంగా వున్నట్లు చెప్పారు . దయచేసి, వెంటనే ఫ్లోర్ లీడర్స్‌ను పిలిచి, గీత కార్మికుల సంఘాలద్వారా ఎప్పటిలోగా రియల్ టాపర్స్‌కు ఇవ్వడానికి సిద్ధంగా వున్నారో స్పెసిఫిక్‌గా చెప్పాల్సిందిగా వారిని తమద్వారా కోరుతున్నాను .

రా. 8.40

మరొక విషయం అధ్యక్షా, బయట స్టేట్స్ నుంచి వచ్చే లిక్కర్‌ని గౌరవ శాసన సభ్యులు గత శాసన సభ సమావేశాలలో ఇక్కడ చూపించినప్పుడు అందరమూ ఎంతో కొంత ఇబ్బంది పడడం జరిగింది. మంత్రి గారు కూడా చూశారు. అది ఏరులై పారుతోంది. దాని వల్ల మన రాష్ట్ర ఎక్సైజుకు ఎంతో గండికొడుతున్నది. అలాంటివి ఇంకా జరుగుతున్నాయి. దానిని అరికట్టడానికి ఖచ్చితమైన చర్యలు ఉన్నాయా, లేదా? మరొక విషయం. ఎక్సైజు శాఖా మంత్రి గారు చెప్పినట్లు గీత కార్మికులకు మంజూరు చేసిన ఎక్స్ గ్రేషియా రాకుండా దాదాపు ఒకటి, రెండు సంవత్సరాల నుంచి ఇబ్బంది పడుతున్నారు. అలాగే కార్పొరేషన్ ఇచ్చిన అప్పులు అవసరం లేని, అర్హత లేని వ్యక్తులకు వచ్చాయి. ఇది వాస్తవం ఔనా కాదా? దయచేసి స్పెసిఫిక్‌గా చెప్పాలని కోరుతున్నాను.

రెవిన్యూ మినిస్టరు గారికి సంబంధించి తండ్రి చనిపోయిన తరువాత పిల్లలకు చెందవలసిన ఆస్థుల విషయంలో ఎమ్ఆర్‌ఓలు రెవిన్యూ సిబ్బంది అనేక రకాలుగా ఇబ్బందులు పెడుతున్నారు. ఆ సంబంధించిన జనన మరణాల రిజిస్టర్ మన దగ్గర ఉంటుంది. ఆస్థులను వారి పేరు మీద మార్చడానికి ఇబ్బంది జరగదు. అలాంటిది వారి దగ్గర ఉన్న రికార్డుల ప్రకారం ఎందుకు చేయడం లేదు? ప్రతి వారం రెవ్యూలు చేస్తున్నారు. ఎప్పుడు చూసినా రెవ్యూలు అంటున్నారు. స్పెసిఫిక్‌గా తెలియజేయవలసినదిగా కోరుతున్నాను. మిత్రులు ఇప్పుడే చెప్పారు. 95 శాతం పాస్ పుస్తకాలు రాలేదు అని. గౌరవ మంత్రి గారి వద్దకు నేను, మా మాజీ శాసన సభ్యులు వెళ్లినప్పుడు చెప్పాము ఈ మధ్యనే. అయ్యా ఇవి దాదాపు గా 25, 30 శాతం పాసు పుస్తకాలు రాకుండా విఎఓల దగ్గర ఇతరుల దగ్గర ఉన్నాయి అని. దానిని క్లారిఫై చేయండి. కొత్త పాసు పుస్తకాలు లేనందువల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారు. వీటిని ఇమీడియట్‌గా చేయమని గత నెలలో కోరాము. మీరు ఇచ్చిన స్టాటిస్టిక్స్ తప్పు అని

చెప్పాము. ఉన్న తప్పును చెప్పినందుకు తప్పు పట్టవద్దు. దానిని చూడవలసినదిగా కోరుతున్నాను. ఈ ఆర్ఓఆర్ కు సంబంధించిన విషయాలలో ఫామ్స్ కొన్ని ఇష్యూ చేశారు. వారికి ఎంత హోల్డింగ్ ఉంది అని తరువాత ఇచ్చిన దానిలో తప్పు ఉంటే ఇవి రెక్టిఫై చేయమని అంటే చేయడం లేదు. దయచేసి వీటిని చూడండి. హౌస్‌హోల్డ్ పట్టాలు ఎవరెవరికి ఇవ్వాలో చెప్పాము. మా జిల్లాలో స్పెసిఫిక్‌గా జిల్లా కలక్టరును కలిసి అనేక ఫోరమ్స్ ద్వారా రిటెన్‌గా ఇచ్చాము. మనం డబ్బులు ఇచ్చాము. కానీ లబ్ది దారుడికి ప్లాటు హేండోవర్ చేయలేదు. మన ప్రభుత్వ భూమి. ప్లాటు సర్టిఫికెట్ ఇచ్చారు. వాటిని హేండోవర్ చేయలేదు. స్పెసిఫిక్‌గా చెబుతున్నాను. నల్గొండ జిల్లాలో దాదాపు 30 గ్రామాలు, 40 గ్రామాలు స్పెసిఫిక్‌గా కలక్టరు గారికి నేను రిటెన్‌గా ఇచ్చాను. దయచేసి వాటిని చేస్తే ఉపయోగం ఉంటుంది. ఎసైన్‌మెంట్ కమిటీలలో ఇచ్చిన ల్యాండ్స్ కూడా ఇవ్వకుండా ఎమ్ఆర్ఓలు తొక్కి పెట్టడం వల్ల లబ్ధిదారులకు జరగవలసిన లబ్ది జరగడం లేదు. వెంటనే జరిగేట్లుగా చూడాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పి. బ్రహ్మయ్య:- అధ్యక్షా, తమరి ద్వారా రెవిన్యూ మంత్రి గారిని అడుగుతున్నాను. చాలా చోట్ల రెవిన్యూ విషయాలలో ఆర్ఓఆర్‌కు, గ్రామ లెక్కలకు చాలా తేడాలు ఉన్నాయి. కడప జిల్లాలో మీకు తెలుసు. గత సంవత్సరంలో దాదాపు 48 మంది వివిఓలు సస్పెండ్ అయ్యి సెలవులు పెట్టి ఇళ్ల దగ్గర ఉండే పరిస్థితి వచ్చింది. ఎందుకంటే గతంలో చేసిన వివిఓలు కొన్ని తప్పులు చేశారు. కొత్తగా వచ్చిన వివిఓలు జాయిన్ కాకుండా చాలా చోట్ల ముఖ్యంగా పెనగలూరు మండలంలో రీసెటిల్‌మెంట్ గురించి ప్రభుత్వం ఏదైనా ఆదేశాలు జారీ చేస్తున్నదా? అక్కడ 6 సార్లు ఒకే గ్రామంలో పిఓలు సస్పెండ్ అయ్యి ఆ మండలంలో ఇంతవరకు పరిష్కారం కాలేదు. గత 5 సంవత్సరాల నుంచి కొత్తగా పట్టాలు ఇవ్వలేదు. మొత్తం పెనగలూరు మండలంలో, కడప జిల్లాలో రీ సెటిల్‌మెంట్‌కు ఆదేశాలు జారీ చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

చాలా చోట్ల ఇరిగేషన్ ల్యాండ్ అక్విజిషన్ చేసేటప్పుడు అంతా రెవిన్యూ వారిదే ఉంది. రెవిన్యూ దానిలో ల్యాండ్ అక్విజిషన్‌లో లొసుగులు ఉన్నాయి అంటున్నారు. చాలా కాలం వరకు ముఖ్యంగా కడప జిల్లాలో తెలుగు గంగ, సోమశిల ప్రాజెక్టులో చాలా చోట్ల డి ఎన్ అండ్ డిడి లు చేసి ల్యాప్స్ అయ్యి అవార్డు కూడా పాస్ చేయకుండా మళ్లీ డి ఎన్ అండ్ డిడి లు చేసి ల్యాప్స్ అయిన పరిస్థితి ఉంది. ప్రత్యేకంగా కమీషనర్ ఆఫ్ ల్యాండ్ రెవిన్యూ 172 జిఓ ఇష్యూ చేసి పేదరికం ఉన్న వారికి ఎక్స్‌గ్రేషియా పే చేసి పట్టాలు ఇవ్వాలని చెప్పడం జరిగింది. గత సంవత్సరానికి కడప జిల్లా కలక్టరు ఇంప్లిమెంట్ చేయలేదు. తెలుగుగంగ, సోమశిల ప్రాజెక్టు ఎక్స్ గ్రేషియా క్రింద 20 సంవత్సరాల నుంచి నివాసం ఉన్నటువంటి వారికి పట్టాలు ఇస్తేనే ఇరిగేషన్ డిపార్టుమెంటు పేమెంట్ చేస్తాము అన్నారు. వీటిని అన్నిటిని దృష్టిలో పెట్టుకుని జిల్లా కలక్టరు గారు ఆదేశాలు జారీ చెయ్యాలి.

దేవాదాయ శాఖ మంత్రి గారు గత అసెంబ్లీలో తిరుమల తిరుపతి దేవస్థానం కడప జిల్లాలో ఉండే తాళ్లపాక అన్నమాచార్య గ్రామంలో ఏర్పాటు చేయమని చర్చ జరిగింది.అసెంబ్లీలో అస్యూరెన్సు ఇచ్చారు. సెప్టెంబర్ 99న గవర్నమెంటు జిఓ ఇచ్చింది. రాజంపేటలో ఇచ్చిన రెండు టిటిడి కళ్యాణ మంటపాలకు కనీస పనులు కూడా ప్రారంభం కాలేదు. అన్నమయ్యకే అలా జరిగితే ఎలా? మంత్రి గారికి తెలుసో, లేదో అన్నమయ్య గారు ఈ రోజుకు కూడా వెంకటేశ్వర స్వామికి కోట్ల రూపాయలు ఆదాయం వచ్చే హుండీని 1497 లో ప్రవేశ పెట్టారు. ఆ హుండీలో వచ్చే ఆదాయం ఆయన పేరు ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం కావడానికి 32 వేల కీర్తనలు కారణం. ఆ కీర్తనల క్యాసెట్స్ అమ్మినా దానిలో వచ్చే రాయల్టీలో 5 శాతం ఇచ్చినా ఆ గ్రామంలో అన్నమయ్య పందిరి వేయవచ్చు. దేవాదాయ మంత్రి గారు దీనిని దృష్టిలో పెట్టుకోవాలి. కళ్యాణమంటపం కట్టడానికి కంట్రిబ్యూషన్ కూడా కట్టాము. దానిని వెంటనే ప్రారంభం చేయాలి. వెంటనే టిటిడి అధికారులకు ఆదేశాలు జారీ చేయమని కోరుతున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

డా. ఎమ్. పెదరత్తయ్య:- అధ్యక్షా, తమరి ద్వారా రెవిన్యూ మంత్రి గారికి ఒక విన్నపం చేస్తున్నాను. ఇరిగేషన్‌కు సంబంధించి డ్రైనేజ్ వర్క్స్ చేసినప్పుడు ఆ ల్యాండ్ అక్వయిర్ చేస్తూ ఇరిగేషన్ డిపార్టుమెంటు వారు ఫండ్స్ ఇచ్చినప్పటికీ కూడా ఈ రెవిన్యూ డిపార్టుమెంటు వారు అక్విజిషన్ ప్రొసీజర్ చేపట్టకపోవడం వల్ల మేము చాలా గ్రామలలో పోవాలంటే చాలా ఇబ్బంది ఫీల్ అవుతున్నాము. ఉదా. గుంటూరు జిల్లాలో పత్తిపాడు కాన్‌స్టిట్యుయన్సీలో మేకల వాగు, బండ వాగు నక్క వాగు అప్పరాము వీటి అన్నిటికి కలిపి 1992, 93 లో పనులు చేస్తే ఇంతవరకు ల్యాండ్ అక్విజిషన్ ప్రొసీజర్ కొన్ని గ్రామాలలో కాలేదు. మేము ఆ గ్రామాలకు వెళ్లి రైతులను ఫేస్ చేసే పరిస్థితి కూడా లేదు. జిల్లాలో డిడిఆర్‌సి లలో రెయిజ్ చేస్తే సపరేట్‌గా డెప్యూటీ తహసిల్దారు చేసిన అవకతవకలు వల్ల డిపార్టుమెంటు ఎత్తి వేసి తరువాత ఆర్‌డిఓ కి ఇచ్చారు. ఆ సమస్య అదే విధంగా ఉంది. మినిస్టరు గారు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని ఈ అక్విజిషన్ ప్రొసీజర్ టైం లిమిట్ పెట్టి చేస్తే బాగుంటుందని చెప్పి కోరుతున్నాను. పేద రైతులు ఎంతో ఇబ్బంది పడి డబ్బు కోసం ఎదురు చూస్తున్నారు. ఎండోమెంట్స్ మినిస్టరు గారికి ఒక సూచన. దాదాపు ప్రతి దేవాలయంలో కొంత ఖాళీ స్థలం ఉంటుంది. ఎటు తిరిగి వచ్చే ఆదాయం రావడం లేదు. మింగేసే వారు మింగేస్తున్నారు. చాలా గ్రామాలలో దేవుడికి కనీసం పూలు కూడా ఉండవు పూజ చేసేడానికి. తళుకు కాగితాల దండలు వేస్తున్నారు. ఏ పూలు లేకుండానే అక్కడ పూజలు చేయడం జరుగుతోంది. ప్రొద్దున సాయంత్రం దేవుడికి సరిపోయే పూలు దొరికే విధంగా పూల మొక్కలు నాటే ఒక కార్యక్రమం పెట్టండి. రాష్ట్ర వ్యాప్తంగా ఒకకంపల్సరీ ప్రోగ్రాం పెట్టి చేసినట్లయితే ఇది పెద్ద ప్రాబ్లమ్ కాదు. ఎటు తిరికి వాచ్‌మన్ ఉంటాడు. అతను మెయింటెయిన్ చేయవచ్చు. దానిని అమలుచేయాలని చెప్పి మంత్రి గారికి నేను మనవి చేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు:- అధ్యక్షా, కమర్షియల్ టాక్సెస్ మంత్రి గారిని మూడు క్లారిఫికేషన్స్ అడుగుతున్నాను. తరువాత ఫైనాన్స్ మినిస్టరు గారిని ఒక క్లారిఫికేషన్ అడుగుతాను. కమర్షియల్ టాక్సెస్‌లో ఎరియర్స్ రు.1227 కోట్లుగా చూపిస్తున్నారు. అందులో కోర్టుల స్టే ల ద్వారా కవర్ అయినవి రు.288 కోట్లు. ఈ రు.288 కోట్లు ఇంటరెస్టుతో కలిపి చూపిస్తున్నారా? లేక ఇంటరెస్టు కాక అసలు మొత్తం చూపిస్తున్నారా?

**రా.8.50**

గత సంవత్సరం ఇచ్చిన ఫిగర్స్, ఫర్మ్స్ పేర్లే దాదాపు 70 శాతం ఇచ్చారు ఇక్కడ.. అయితే అవి కోర్టు స్టే క్రింద కవర్ అయ్యాయని చెపుతున్నారు . స్టే క్రింద కవర్ అయిన వాటిని వెకేట్ చేయించడానికి డిపార్టుమెంట్ ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదనిపిస్తున్నది. ప్రస్తుతం రాష్ట్రం గడ్డు ఆర్థిక పరిస్థితులను ఎదుర్కొంటున్న పరిస్థితిలో అయినా డిపార్టుమెంట్ వారు తగిన శ్రద్ధ తీసుకొని స్టే క్రింద కవర్ అయిన కేసుల విషయంలో స్టే వెకేట్ చేయిస్తారా? చేస్తే, ఎప్పటిలోగా చేస్తారు?

రెండవది, చెక్‌పోస్టుల ద్వారా ప్రభుత్వానికి రావలసిన అమౌంట్స్ మిస్‌యూజ్ అవుతున్నాయి . ఇన్‌కమ్‌లో లీకేజ్ కనిపిస్తున్నది. మూడు చెక్‌పోస్టుల ద్వారా వచ్చే ఇన్‌కమ్ 39 శాతం పెంచామన్నారు. కాని అధ్యక్షా, 1998--99 వ సం .లో 76 లక్షల వెహికల్స్ ఆ చెక్‌పోస్టుల ద్వారా వెళ్లినట్లుగా చూపించారు. కాని 1999--2000 వ సం .లో ఆ సంఖ్య పెరగడానికి బదులుగా, 56 లక్షల వెహికల్స్ తగ్గించి చూపించారు. సాధారణంగా ప్రతి సంవత్సరం వెహికల్స్ మూవ్‌మెంట్ కనీసం 20 శాతం అయినా పెరుగుతుంది. కాని ఇక్కడ రెడ్యూస్ చేసి చూపించారు. కాబట్టి ఇందులో ఏదో లీకేజ్ ఉన్నట్లుగా అనుమానం కల్గుతున్నది. కాబట్టి డిపార్టుమెంట్ యొక్క విజిలెన్స్ స్క్వాడ్‌ను ఏర్పాటు చేసి, చెక్‌పోస్టులను తనిఖీ చేయిస్తారా?

మూడవది ఎంటర్‌టేయిన్‌మెంట్ ట్యాక్స్. ఈనాడు సినిమా థియేటర్స్ చాల దీనావస్థలో ఉండి మూసివేసుకొనే పరిస్థితి కనిపిస్తున్నది . ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే మన ఎంటర్‌టేయిన్‌మెంట్ ట్యాక్స్ యొక్క పాలసీ విధానాన్ని కొంచెం మార్చుకోవలసిన పరిస్థితి కనపడుతున్నది. సినీ పరిశ్రమ వారు కూడ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొని రావడం జరిగింది. అట్లాగే

ఎ.సి.థియేటర్స్‌కు, ఆర్డనరీ థియేటర్స్‌కు ఒకే రకమైన ట్యాక్స్ ఉండటం వల్ల ఎ.సి.థియేటర్స్ మూతపడుతున్నాయి. కాబట్టి ఎంటర్‌టేయిన్‌మెంట్ ట్యాక్స్ తగ్గించే ప్రతిపాదన ఏదైన మీరు చేస్తారా?

ఇక ఫైనాన్స్ మినిస్టర్‌కు సంబంధించి ఒక చిన్న క్లారిఫికేషన్ అడుగుతాను. హోమ్ మినిస్టర్‌గారుంటే రిలేటివ్‌గా ఉండేది. బెట్టింగ్ ట్యాక్స్ అని ఇందులో చూపించారు . మనం, పేకాట, కోడి పందాలు, ఎడ్ల పందాలు బ్యాన్ చేశాం . ఎక్కడయితే రైతులు ఇటువంటి ఆటలు ఆడుతారో, వాళ్ల మీద కేసులు బుక్ చేస్తున్నాం . అయితే హైదరాబాద్‌లో మాత్రం విచ్చలవిడిగా గుర్రపు పందేలు ఇంకా నడుస్తూనే ఉన్నాయి. టిక్కెట్ ధర 5 రూ లు పెట్టి, అందులో పూర్ పీపుల్ కూడ పార్టిసిపేట్ అయ్యేటట్లు ప్రోత్సహిస్తున్నాం . అంతటిలో ఆగకుండా, దీని తాలూకు బ్రాంచీని విశాఖపట్టణంలో కూడ పెట్టడానికి ఆలోచిస్తున్నారని తెలిసింది . అంటే, విశాఖ చుట్టు ప్రక్కల ప్రజలు కూడ చెడిపోవాలనా?

శ్రీ గద్దె బాబూరావు: అధ్యక్షా, మీ ద్వారా ఆబ్కారీ శాఖామాత్యులను రెండు క్లారిఫికేషన్స్ అడుగుతాను.

అధ్యక్షా, ఆబ్కారీ విధానం ప్రవేశపెట్టినపుడు ఒకే వ్యక్తి పేర రెండేసి బ్రాందీ షాపులున్నాయి. అయతే ఆ తరువాత ఒక ఏరియాలొ ఒకే వ్యక్తి పేర ఉన్న రెండు లైసెన్సుల్లో ఒక దానిని క్యాన్సిల్ చేయమని చట్టంలో పెట్టారు. అధ్యక్షా, సాధారాణంగా ఒకే వ్యక్తి నాలుగైదు వ్యాపారాలు చేస్తూ ఉంటే, అతనికి ట్యాక్స్‌లో కన్‌సెషన్ ఇచ్చి, ఎన్‌కరేజ్‌మెంట్ ఇస్తారు. కాని ఇక్కడ దానికి వ్యతిరేకంగా ఉంది. కాబట్టి చట్టం తీసుకొని రాక ముందు రెండు లైసెన్సులుంటే, ఒక దానిని క్యాన్సిల్ చేయకుండా, చట్టం వచ్చిన తరువాత కల్గి ఉంటే, అప్పుడు ఒక లైసెన్సు క్యాన్సిల్ చేయండి.

రెండవది, లూజ్ సేల్స్ అమ్ముతుంటే కొన్ని షాపులను సీజ్ చేశారు. ఆ షాప్ పేర మీద ఉన్న ఫిక్సెడ్ డిపాజిట్లను, లైసెన్సు ఫీజులను ఫర్‌ఫీట్ చేశారు. ఆల్‌రెడీ లై సెన్స్ రద్దు చేస్తూ ఒక శిక్ష విధించారు. తిరిగి డిపాజిట్లను ఫర్‌ఫీట్ చేయడం అంటే, ఒక తప్పుకు రెండు శిక్షలు అనుభవించాలా? కాబట్టి ఈ విషయంలో మీరు ఏదైన కన్సిడర్ చేస్తారా?

శ్రీ ఎం .హనుమంతురావు: అధ్యక్షా, మొన్న కురిసినటువంటి భారీ వర్షాల వల్ల, గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గంలో అధికంగా నివసించే చేనేత కార్మికుల కుటుంబాలు ఆర్థికంగా బాగా నష్టపోయాయి. ఈ రోజు వరకు మా జిల్లాకు సహాయం అందలేదు. కాబట్టి ఆ కుటుంబాల వారికి నష్టపరిహారం క్రింద బియ్యం, ఆర్థిక సహాయం చేయవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా , వర్షపు నీరు ఇళ్లల్లోకి రావడం వల్ల యూజ్‌లో ఉన్న మగ్గాలు అన్నీ చెడిపోయాయి. కాబట్టి కొత్త మగ్గాలు కొనుక్కొనేందుకు నష్టపరిహారం చెల్లించవలసిందిగా రెవెన్యూ శాఖ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎం .ఎ .వేము: అధ్యక్షా, మలక్‌పేట్ నియోజకవర్గంలోని చాదర్‌ఘాట్ వద్దగల జగన్నాధస్వామి మఠంకు సంబందించి, 1992వ సం . నుండి దాదాపు 45 వేల రూ .ల ఎలక్ట్రిసిటీ ఛార్జీలు కట్టవలసి ఉంది . దానిని దేవాదాయ శాఖ ద్వారా కడతారా? రెండవది, నా నియోజకవర్గం అయిన నగరంలోని మామిడికుదురు గ్రామంలో టిటిడి కళ్యాణమండపం నిర్మాణం కోసం 15 సంవత్సరాల క్రితం అప్పటి టిటిడి బోర్డు మెంబర్, మాజీశాసనసభ్యులైన ఉండ్రు కృష్ణారావుగారి ఆధ్వర్యంలో శంఖుస్థాపన చేయడం జరిగింది .దానిని ఇంతవరకు చేపట్టి, పూర్తి చేయలేదు. కాబట్టి వెంటనే దానికి అనుమతినిచ్చి, నిర్మాణం చేయిస్తారా?

శ్రీ పి.అశోక్‌గజపతిరాజు:అధ్యక్షా, జీవన్‌రెడ్డిగారు ఒక క్లారిఫికేషన్ అడిగారు. వచ్చేటటువంటి ట్యాక్స్ 100 శాతం వచ్చే వరకు ఇన్‌సిస్ట్ చేయవద్దన్నారు....

శ్రీ టి.జీవన్‌రెడ్డి: 100 పర్సెంట్ చేయడం సంతోషం వద్దనడం లేదు...

SRI P. ASHOK GAJAPATHI RAJU: I don't think it is practicable. We shall try and attempt to reach 100 per cent as soon as possible. రఘువీరారెడ్డిగారు మాట్లాడుతూ, కొత్త జిల్లాలు, కొత్త రెవెన్యూ డివిజన్స్ ఏర్పాటు గురించి అడిగారు. ఇటువంటి ప్రతిపాదనలను చాల మంది గౌ.సభ్యులు, ప్రజలు చేస్తూనే ఉన్నారు. కాని ప్రస్తుతానికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మీద కాన్‌సన్‌ట్రేషన్ చేస్తున్నాం . ఆప్టిక్ ఫైబర్ కనెక్టివిటీ బట్టి, అవసరాల్ని బట్టి we can examine and take decision. ఇప్పటికే 214 సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు కంప్యూటరైజ్ చేశాం .. ఈ 214 సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు ల పరిధిలోని రెవెన్యూ పర్టిక్యులర్స్ తీసుకోవాలనే నిర్ణయంతోనే కంప్యూటరైజ్ చేయడం జరిగింది. ఇకపోతే, ల్యాండ్ అసైన్‌మెంట్ కమిటీల గురించి అడిగారు. ఈ కమిటీలో అన్ని పార్టీల వారిని తీసుకున్నాం Agricultural Land Assignment Committees are chaired by the concerned MLAs అని తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: ఛైర్మన్‌గా ఎం .ఎల్. ఏ ఉంటాడని మాకు తెలుసు. కమిటీ మెంబర్స్ గురించి చెప్పాను.

SRI P. ASHOK GAJAPATHI RAJU: I think if there is anything గౌ.ప్రజాప్రతినిధి చేయగల్గుతారని నా భావన. రిలీఫ్ మెజర్స్ విషయం మాట్లాడుతూ, మిస్‌యూజ్ అండ్ వేస్ట్ అవుతున్నదని పాయింటవుట్ చేశారు. Wherever it is coming to our notice, we are taking action. We see that this does not occur. But wishing is one thing and specific instances are coming to light and action is being taken. Dr. Parthasarathi asked about revenue records. They will become accessible to all citizens if networking and data banking are done and it will become reality. It is also pointed out that the VAOs are keeping the pass-books. This problem we will see. వీవర్స్‌కు సహాయం చేయమన్నారు. We will try and find solution.

శ్రీ ఎం .హనుమంతురావు: ఎం .ఆర్.ఓ . రికార్డుల ప్రకారం గ్రామ సభల్లోనే లిస్ట్ అనౌన్స్ చేస్తే, ఇక వి.ఎ.ఓ.లు ఏమి అవకతవకలు చేయడానికి అవకాశం ఉండదు.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Probably that might be a good solution. We will work on it beause it should be made public. The idea is to make it transparent. ఇక బ్రహ్మయ్యగారు మాట్లాడుతూ, ఏదో మండలం పేరు చెప్పి, అక్కడి వి.ఎ.ఓ. సర్వే ఆఫ్ ల్యాండ్స్ విషయంలో ఏదో చేస్తున్నారని చెప్పారు....

శ్రీ పి.బ్రహ్మయ్య: సర్వే రాళ్లను ఛేంజ్ చేశారు.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Somebody has tampered with survey stones. We will see what can be done. As regards land acquisition problem, I will interact with the Irrigation and Revenue Departments through their Ministers and I will try to sort out this problem.

రా.9.00

నర్సింహయ్య గారు చనిపోయిన కుటుంబాలలో ది నెక్స్ట్ ఆఫ్ కిన్ కి ఈ అసెట్స్ ట్రాన్స్ ఫరింగ్ ఆఫ్ రికార్డ్స్‌లో ప్రాబ్లమ్ ఉంది అన్నారు. If there are some specific cases I will ask the administration to look into them. He also talked on ROR and also pointed out that the assignment Committee's decisions are not carried out. This must be a very rare thing. Genereally wherever the decisions are taken, they are being carried out.

We will have to look into them. Sri Pedda Rattaiahiah asked about Irrigation and drianage works and acquisition process and disputes. We will look into them. Sri Hanumantha Rao asked about Weavers' relief for the looms damaged. We are giving Rs. 500-00 for looms and even if yarn is damaged,we are giving Rs.500.00 and also ten kgs. rice. This is my clarification to all the points raised.

శ్రీ నోముల నర్సింహయ్య:- విలేజ్ సర్వెంట్స్‌కు 10 శాతం ఇచ్చే డిఎ కూడా రాలేదు.

శ్రీ పి. అశోకగజపతిరాజు:- ఎవరెవరికి ఏమేమి పే చేయాలో అవన్నీ మేము పే చేస్తాము.

శ్రీమతి జె. లక్ష్మీ పద్మావతి:- అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు వీర భద్రరావు గారు పాత బకాయిల గురించి అడిగారు. కోర్టులో ఏవైతే కేసులు ఉన్నాయో వాటికి ఇంటరెస్టు వసూలు చేయడం వీలు కాదు. వాటిని కోర్టుల ద్వారా గవర్నమెంట్ కూడా ప్రొసీడ్ అయ్యి వసూలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. వసూలు చేసేటప్పుడు వడ్డీతో సహా వసూలు చేస్తాము. సినిమా హాల్స్‌లో స్లాబ్‌లు ప్రస్తుతానికి తగ్గించే ఆలోచన లేదు. ఎ.సి థియేటర్స్‌కు ఆర్డినరీ థియేటర్స్‌కు సపరేట్ స్లాబ్స్ ఉన్నాయి.

చెక్ పోస్టుల గురించి అడిగారు. ఒరిస్సాలో 1999-2000 సంవత్సరంలో పెద్ద తుఫాను రావడం వల్ల అనేక రోజులు చెక్ పోస్టుల ద్వారా లారీలు పోవడం జరగలేదు. అందువల్ల లారీలు అక్కడ చెక్ పోస్టు ద్వారా తక్కువ రావడం జరిగింది. రఘువీరా రెడ్డి గారు టాక్సులు పెంచము అని హామీ ఇస్తారా అన్నారు. పెంచము అని హామీ ఇవ్వడం అంటే ఏ ప్రభుత్వం ఎక్కడా హామీ ఇవ్వడం జరగలేదు. ఇప్పుడు కూడా జరగదు.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:- పోనీ పెంచుతాము అని చెప్పండి.

శ్రీమతి జె. లక్ష్మీ పద్మావతి:- అది కూడా చెప్పం. ప్రస్తుతానికి సెంట్రల్ గవర్నమెంట్ ఇచ్చిన ఫ్లోర్ రేట్స్ ప్రకారం రూల్స్ ఫిక్స్ చేయడం జరిగింది. ప్రస్తుతానికి ఆ ఆలోచన లేదు. గౌరవ సభ్యులు పెంచమంటే మాత్రం పెంచుతాము.

శ్రీ డి.శివరామ రాజు:- అధ్యక్షా, బుచ్చయ్య చౌదరి గారు మాట్లాడుతూ ఆఫీసర్స్ కొల్యూడ్ అయ్యి మిస్ అప్రాప్రియేషన్ ఎక్కువ జరుగుతోంది అన్నారు. మొత్తం కొల్యూడ్ అయితే తెలియడం కష్టం. ఏమైనా స్పెసిఫిక్ కేసులు ఉంటే చెబితే చర్య తీసుకుంటాము. పేదవారికి బాగా తగ్గించి ఇవ్వాలి అన్నారు. తమరికి సవినయంగా మనవి చేసేది సింహాచలం దేవస్థానం విషయంలో మేము ఒక పాలసీని తయారు చేశాము. దానికి క్యాబినెట్ సబ్ కమిటీ ఉంది. దానిలో అశోకగజపతి రాజు, రామకృష్ణుడు గారు, నేను సభ్యులం. లోగడ జరిగిన హౌస్ కమిటీ రిపోర్టు, సబ్ కమిటీ రిపోర్టు, అఫిషియల్ కమిటీ రిపోర్టు, అడ్వకేట్ జనరల్ సలహా, లా సెక్రటరీ సలహా, ఇతర ప్రిన్సిపల్ సెక్రటరీస్ తో అన్నీ జాగ్రత్తగా ఆలోచన చేసి ఎక్కడ ఆక్యుపై చేసి ఇళ్లు కట్టుకున్నారో వారు బిలో పావర్టీ లైన్, ఏమీలేని వారైతే వారికి ఉచితంగా పట్టా ఇవ్వమన్నాము. సోషల్ వెల్ఫేర్ ద్వారా మా దగ్గర డబ్బులు తీసుకుని అటువంటి వారికి ఫ్రీగా పట్టా ఇచ్చే అధికారం కలక్టరు గారికి ఇచ్చాము. సోషల్ వెల్ఫేర్ దానికి సరిపడా డబ్బు పే చేసే పద్ధతి ఏర్పాటు చేశాము. మిడిల్ క్లాస్ ఫ్యామిలీస్ కొంతమంది ఉన్నారు. 1998 లో అక్కడ గజం రు.2800 లు ఉంది. 1988 లో రిజిస్ట్రార్ రేటు కేవలం రు.1100 లు ఉంది. ఆ రు.1100 లలో 30 శాతం బెనిఫిట్ ఇచ్చి ఓన్లీ 70 శాతం పే

చేయమన్నాము. గజం రు.2800 లు ఖరీదు చేసే దానిని రు.770 లకు ఇచ్చి రెగ్యులరైజ్ చేస్తున్నాము. ఈ హౌస్‌లో గౌరవ సభ్యులు అందరూ ఒక్కసారి ఆలోచించవలసిందిగా సవినయంగా మనవి చేస్తున్నాను. మనం దేవాలయాలలో ఇంకా దీనికన్నా తగ్గిస్తే రఘువీరా రెడ్డి గారు చెప్పినట్లు దేవాలయాలలో దీపం కూడా కరువవుతుంది. గద్దె బాబూరావు గారు ఒక సలహా ఇచ్చారు. ఈ నిర్ణయం ఈ రాష్ట్రంలో ఉన్న అన్ని దేవాలయాలకు వర్తింప చేస్తారా అన్నారు. ఆ ప్రకారంగా అయితే ఆస్థులు, భూములవల్ల కొంత మేరకు దేవాలయాలు ఆర్థికంగా బాగుపడే అవకాశం ఉంది అని సలహా ఇచ్చారు. ఐ యామ్ అస్యూరింగ్ టు దిస్ హౌస్ – అదే పాలసీని ఇతర దేవాలయాలలో వర్తింప చేస్తాము. ఇంత కన్నా తక్కువ రేటు ఇచ్చి చేసే భగవంతుడికి మనం అందరమూ కలసి అన్యాయం చేసినట్లు అవుతుంది. భగవంతుడు ఈ హౌసేని చూస్తున్నారు. వీరు నన్ను కాపాడతారా, లేదా అన్న విషయం చూస్తున్నారు.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి:– ఆఫీసర్స్ అంతా కొల్యూడ్ అవుతున్నారు. ఫలితం సరిగా రావడం లేదు. ఆక్షన్ వేస్తే ఆదాయం పెరుగుతుంది.

శ్రీ డి. శివరామ రాజు:– తూర్పు గోదావరి జిల్లా కలక్టరు గారు చాలా ఉత్సాహంగా జాగ్రత్తగా చేస్తున్నారు. ఇటీజ్ ఎ టెనెన్సీ యాక్ట్. అదే హర్డిల్. ఇది లేకపోతే ఎంతైనా ఈ దేవాదాయ ఆస్థులలో ఆదాయం వచ్చే పరిస్థితి ఉంది. నేను ఢిల్లీలో వారం రోజులు మకాం వేసి అన్ని రాష్ట్రాల వారి సలహా తీసుకున్నాను. తిరుపతి లోని హతిరామ్ మఠ్‌కు కోట్లాది రూపాయల ఆస్థి ఉంది. కర్నాటకలో, మహారాష్ట్రలో, ఎ.పి లో ఎనలేని కోట్ల రూపాయల ఆస్థి ఉంది. దానిని రక్షించడం కోసం అన్ని రాష్ట్రాల హైకోర్టులకు వెళతాము. కాబట్టి సుప్రీం కోర్టు నుంచి ఈ ఆస్థిపాస్తులను రక్షించడం కోసం ఒక రిసీవర్‌ని వేయమని అడగడానికి వారం పట్టింది. ఇటువంటి పరిస్థితులు ఉన్నాయి. దానిని కాపాడుకోవలసిన అవసరం ఉంది .

**రా.9.10**

గౌరవ సభ్యులు చెప్పినట్లుగా దేవస్థానాల ల్యాండ్ ఎక్విజిషన్ విషయంలో శ్రద్ధ తీసుకొని ఉంటే, ఈపాటికి దేవాస్థానాల ఆస్థిపాస్తులు రెండింతలు అయ్యేది. కాని ఈనాడు దేవస్థానాలకు చెందిన స్థలాలే అన్ని అవసరాలకు తీసుకొంటున్నారు . సాధారణంగా రిజిష్ట్రేషన్ రేటులో 80 శాతం అయినా ధర చెల్లించాలి. కాని ఆ విధంగా చెల్లించడం లేదు. మామూలు రేటు అయినా ఇప్పిస్తే, మాకేమి అభ్యంతరం ఉండదు. ఇందాక గౌ.సభ్యులు చెప్పినట్లుగా దేవాలయాల భూముల విక్రయం ద్వారా వచ్చే మొత్తాన్ని బ్యాంక్‌లో డిపాజిట్ చేసి తద్వారా వచ్చే ఇంటరెస్టుతో దేవాలయాల్లో ధూప, దీప, నైవేధ్యాలు పెట్టడానికి తప్పకుండా ప్రయత్నం చేస్తామని మనవి చేసుకొంటున్నాను. ఇకపోతే మా బ్రహ్మయ్యగారు చెప్పారు, తాళ్లపాక గ్రామంలో అన్నమయ్య పేరు మీద కళ్యాణమండపం కట్టాలని. వారు నాకు ఇంతవరకు చెప్పనే లేదు. బహుశా చెప్పి ఉంటే, నేను మరచిపోయిఉంటాను. తాళ్లపాక గ్రామంలో కళ్యాణమండపం నిర్మాణానికి ఇంత రాద్ధాంతం అంటే నేను చాల విచారిస్తున్నాను. ఎందుకంటే అన్నమయ్యగారు శ్రీ వేంకటేశ్వరస్వామి ఔన్నత్యాన్ని చాటి చెప్పాడు . ఆయన వేంకటేశ్వరస్వామికి, ప్రజలకు వారధిగా సంకీర్తనలు వ్రాసి కష్టపడ్డాడు. అటువంటి ఆయన పేరు మీద ఆయన ఊరిలో కళ్యాణమండపాన్ని ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా ఖచ్చితంగా కట్టి తీరుతామని హామీ ఇస్తున్నాను. అదే విధంగా వారు రెండవ కళ్యాణమండపం గురించి కూడ చెప్పారు....

శ్రీ పి.బ్రహ్మయ్య: రాజంపేట మొత్తం డివిజన్‌లో ఒక్క కళ్యాణమండపం కూడ లేదని చెప్పాం . అదే విధంగా అన్నమయ్యగారే ఈ హుండీని ఇంటర్‌డ్యూస్ చేశారు కాబట్టి, అందులో వచ్చే ఆదాయంలో కనీసం 10 శాతం చొప్పున అయినా ఇచ్చి, తాళ్లపాకలో కళ్యాణమండపం కట్టమంటూ ఆ గ్రామస్థులు కొందరు హైకోర్టుకు వెళ్లారు . 1999 ఫిబ్రవరి 28వ తేదీ నాటికి అది 738 కోట్ల రూపాయలవుతుంది. అందులో 10 శాతం అయినా ఇవ్వమని గ్రామస్తులు కోర్టుకు వెళ్లారు. అంతేకాకుండా అన్నమయ్య రచించిన సంకీర్తనలను క్యాసెట్ రూపంలో టిటిడి అమ్ముతున్నది . అందులో వచ్చే రాబడిలో కూడ రాయల్టీ

ఇచ్చినట్లయితే, అదొక 177 కోట్ల రూ లు అవుతుంది. అందులో నుండి కనీసం 30 లక్షల రూ.లు అయిన ఇచ్చి రాజంపేటలో ఒక కళ్యాణమండపం కట్టమని అప్పటి దేవాదాయ శాఖ మంత్రి దామరచర్ల ఆంజనేయులు కు చెప్పగా, వారు చేస్తామన్నారు . జి.ఓ కూడ ఇచ్చారు. కాబట్టి ఈ రెండు కళ్యాణమండపాలను తొందరగా పూర్తిచేయాలని మా కోరిక.

శ్రీ డి.శివరామరాజు: ఆయన అన్నమయ్య, ఆయన ఊరు తాళ్లపాక. మీరు అంతగా బాధపడనక్కర్లేదు. మనం ఇద్దరం కూర్చొని, అక్కడ ఏమేమి కావాలో చేద్దాం ..తరువాత పెదరత్తయ్యగారు చెప్పినదానిని మేము లోగడే నిర్ణయం తీసుకున్నాం. దేవాలయాల్లో ఖాళీగా ఉండే స్థలాల్లో పూల తోటలు పెంచి, సదరు దేవుళ్లకు కావలసిన సరిపడ పువ్వులను ఆ తోటల నుండే తీసుకోవాలని నిర్ణయించాం . మంచి సలహా చెప్పారు.

ఇక వేమ గారు మాట్లాడుతూ జగన్నాధస్వామి గుడికి చెందిన కరెంట్ ఛార్జీలను మమ్మల్ని కట్టమంటున్నారు. అందుకు రూల్స్ ఒప్పుకొంటాయా? దానిని ఎగ్జామిన్ చేసి, వెంటనే చర్యలు తీసుకొంటాం .తరువాత మామిడికుదురు గ్రామంలో కళ్యాణమండపం గురించి చెప్పారు. దీనికి కొన్ని నిబంధనలు ఉంటాయి. ఎకరం పొలం ఇవ్వాలి, 20 పర్సెంట్ కాంట్రిబ్యూషన్ ఇవ్వాలి. అవన్నీ చేసి ఉంటే ఇమ్మిడియేట్‌గా యాక్షన్ తీసుకొంటాం .

శ్రీ ఎం .ఎ వేమ: భూమి ఇచ్చాం, కాంట్రిబ్యూషన్ కూడ కట్టాం . 15 సంవత్సరాల క్రిందటే శంఖుస్థాపన జరిగింది. తమరు ఒకసారి పాతరికార్డులు చూస్తే తెలుస్తుంది.

శ్రీ డి. శివరామరాజు: అధ్యక్షా, మీ ద్వారా వేమగారికి తెలియచేసుకొంటున్నాను ఇన్నాళ్లు ఆయన ఎందుకు ఊరుకొన్నారు? ఇప్పుడు ఈ సభలో చెపుతున్నారు? నేను మంత్రి పదవి చేపట్టి 9 నెలలు అయింది . డబ్బు కట్టామని, భూమి ఇచ్చామని నాకు చెప్పలేదు. అయినా తప్పకుండా పరిశీలిస్తాం .

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: అధ్యక్షా, నా శాఖకు సంబంధించి జీవన్‌రెడ్డిగారు, రఘువీరారెడ్డి గారు మాట్లాడుతూ, కొన్ని ఆచరించదగ్గవి, కొన్ని ఆచరించలేనివి, కొన్ని ఆలోచించేవి, కొన్ని ఆలోచించలేనివి చెప్పారు. తప్పకుండా మీ అందరికీ సంతృప్తికరంగా ఉండేటట్లు, సంతోషపడేటట్లు ఈ శాఖను నేను నిర్వహిస్తానని ఈ సందర్భంగా మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

(Pause)

The motion was nagatived and the Cut Motions were lost.

CHAIRMAN: The question is:

"That the Government be granted a sum not exceeding Rs. 348,61,04,000/- under Demand No. V - Revenue and District Administration"

"That the Government be granted a sum not exceeding Rs. 51,85,18,000/- under Demand No. VI - Stamps and Registration"

"That the Government be granted a sum not exceeding Rs. 420,76,68,000/- under Demand No. XXIX - Relief on Account of Natural Calamities"

"That the Government be granted a sum not exceeding Rs. 82,43,83,000/- under Demand No. XLVI - Surveys and Statistics"

"That the Government be granted a sum not exceeding Rs. 186,33,40,000/- under Demand No. VIII - Commercial Taxes Administration"

"That the Government be granted a sum not exceeding Rs. 102,24,71,000/- under Demand No. VII - Excise Administration"

"That the Government be granted a sum not exceeding Rs. 16,05,77,000/- under Demand No. XXX - Administration of Religious Endowments"

(Pause)

The Motion was adopted and the Demands were granted.

CHAIRMAN: The House is adjourned to meet again at 8.30 a.m. tomorrow i.e. Saturday, the 09th September, 2000.

(The House then adjourned at 9.18 p.m. to meet again at 8.30 a.m. on Saturday, the 09th September, 2000.)

****